వారం (గత సంచికలపై విహంగ వీక్షణం)
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha

PUBLISHED FROM VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM

10-6-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 130, పేజీలు : 10+6 వెల : 6.50


మణిపూర్ బిజెపి ఎమ్మెల్యే ఇంటిపై బాంబు దాడి 13లో

అక్రమ బొగ్గు గని కూలి ముగ్గురు మృతి

# ఉద్యోగులే కీలకం

**విజయవాడ,జూన్9,ప్రభాతవార్తప్రతినిధి:**ప్రభుత్వం సంక్షేమ పథకాలను విజయవంతంగా ముందుకు తీసుకుని వెళ్తున్నామంటే అందుకు ఉద్యోగులు అందిస్తున్న సహకారమే కీలకంగా నిలిచిందని సీఎం జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.ప్రభుత్వ నిర్వహణలో ఉద్యోగులు భాగస్వాములన్న విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. ప్రభుత్వంనుంచి జరగాల్సిన మంచి ఏదైనా ఉద్యోగులకు చేస్తామన్నారు. ఉద్యోగులు బాగుంటేనే ప్రజలు బాగుంటారని విశ్వసించిన ప్రభుత్వం తమదన్నారు.మీ మనసులో కష్టం ఉండకుండా చూడాలన్నదే తమ ఉద్దేశం ఉన్నారు. ప్రతి ఉద్యోగి చిరునవ్వుతో ఉండాలన్నారు. తాడేపల్లిలోని సీఎం జగన్ మజిలీ కార్యాలయంలో శుక్రవారం ఉద్యోగ సంఘాల ప్రతినిధులు ఆయనను కలుసుకున్నారు.కాంట్రాక్ట్ ఉద్యోగుల రెగ్యులరైజేషన్,జీపీఎస్ ప్రకటించడం పట్ల వారు సీఎం జగన్‌కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఉద్యోగ సంఘాల నాయకులతో సీఎం జగన్ సమావేశమయ్యారు.వారితో ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉద్యోగుల విషయంలో రాష్ట్ర మంత్రివర్గం తీసుకున్న నిర్ణయాలను 60రోజుల్లోగా అమలు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీచేసినట్లు తెలిపారు. తమ ప్రభుత్వం అందరి సంక్షేమానికి కృషిస్తోందన్నారు.ప్రతి ఒక్కరికి న్యాయం చేయాలన్నదే తమ ప్రభుత్వం కీలక లక్ష్యమన్నారు.ఉద్యోగుల ప్రభుత్వాన్ని అన్ని పరిస్దితుల్లోను అండగా నిలుస్తున్నారన్నారు.సంక్షేమ కార్యక్రమాలను అడ్డంకులు లేకుండా ముందుకు తీసుకుని వెళ్తున్నామన్నారు.వారికి ప్రభుత్వం అభినందనలు తెలుపుతుందన్నారు.వారి సమస్యలు పరిష్కరించడం తమ లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు.ఎన్నికల సమయంలో తాను వాగ్దానం చేసినట్లు ఉద్యోగుల సమస్యలపై పూర్తి దృష్టి పెట్టామన్నారు.సీపీఎస్ పెన్షన్ విధానం వలన ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను తమ పాదయాత్ర సందర్భంలో తాను విన్నానన్నారు. వారి సమస్యలను పరిష్కరిస్తానని హామీని ఇచ్చానన్నారు.సీపీఎస్‌ను రద్దు చేస్తే,పాత పెన్షన్ విధానానికి సమాంతరమైన విధానాన్ని అమల చేయాలని భావించామన్నారు.అందుకే పెన్షన్‌తో సహా కొన్ని సమస్యలు పరిష్కారాల కోసం రెండేళ్ళుగా తపన పడ్డామన్నారు.గతంలో ఎవ్వరు కుడా ఈ సమస్యలకు పరిష్కారం చూపించడానికి తపనపడ్డ సందర్భాలు లేవన్నారు. ఉద్యోగులకు పరిష్కారం దొరకాలి,అంతే కాకుండా భావితరాలకు కుడా దృష్టిలో ఉంచుకుని ఆ పరిష్కారం ఉండాలనుకున్నామన్నారు.దీన్ని దృష్టిలో ఉంచుకోవాలన్నారు.దీన్ని దృష్టిలో ఉంచుకుని జీపీఎస్ విధానాన్ని తీసుకుని వచ్చామన్నారు. రిటైర్డ్ ఉద్యోగుల జీవన ప్రమాణాలను కుడా నిలబెట్టేదిగా జీపీఎస్‌ను రూపొందించామన్నారు. 62 యేళ్ళకు రిటైర్ అయితే 82 యేళ్లలో కూడా అదే ≫2



## వారు ప్రభుత్వంలో భాగస్వాములు
## వారి సహకారంతోనే ప్రజలకు సంక్షేమం
## ఉద్యోగులతో భేటీలో సిఎం జగన్



# అమరావతే ఏకైక రాజధాని

## అధికారంలోకి రాగానే నిర్మాణ పనులు: చంద్రబాబు

**విజయవాడ,జూన్9,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతి ఏకైక రాజధానిగానే కొనసాగుతుందని విషయంలో ఎవ్వరు ఆందోళన పడనవసంలేదని ఏపీ విపక్షనేత నారా చంద్రబాబు వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో మళ్లీ తెలుగుదేశం అధికారంలోకి వస్తోందన్నారు.అధికారం రాగానే రాజధాని నిర్మాణ పనులు వేగవంతంగా కొనసాగిస్తామని స్పష్టం చేసారు. పార్టీ రాష్ట్ర కార్యాలయంలో శుక్రవారం ఐటీడీపీ కార్యకర్త సదస్సును నిర్వహించారు.ఈ సదస్సులో చంద్రబాబు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఎన్నికల ప్రణాళికలో ప్రకటించిన ప్రతి విషయం చాలా విలువైందన్నారు. ప్రతి ఒక్కరికి వీటిని చేరువ చేయాలని ఐటీడీపీ కార్యకర్తలకు సూచించారు. ప్రజలకు పార్టీ సిద్ధాంతాలను చేరవేసే విధానం మారుతోందన్నారు. ఐ-టీడీపీ ఆర్గనైజెషన్ పనితీరు బాగుందని కితాబిచ్చారు. ఏ సందేశమైనా కార్యకర్తలకు వెంటనే చేరిపోతుందన్నారు.పార్టీ సభ్యత్వ నమోద కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించారన్నారు.ఐటిడీపీ కృషి వల్ల 21లక్షల మంది సభ్యత్వం నమోదైందని ప్రశంసించారు. ఏ కంటెంట్ ఎవ్వరికి పంపాలో వారికి చేరేలా కృషి చేస్తున్నారన్నారు.18నుంచి 59యేళ్ళ మహిళలకు ఆడబిడ్డ నిధి ప్రకటించామన్నారు. అమ్మకు వందనం పథకం కింద రూ.15000లు ≫2

# మరింత ముందుకు నైరుతి

## మూడు రోజుల పాటు వర్ష సూచన

**హైదరాబాద్, జూన్ 9, ప్రభాతవార్త:** కేరళలోకి ప్రవేశించిన నైరుతి రుతుపవనాలు మరింత ముందుకు కదులుతున్నాయి. రాబోయే 12 గంటల్లో దేశంలోని పలు ప్రాంతాల్లోకి రుతుపవనాలు ముందుకు సాగడానికి పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని భారత వాతావరణ శాఖ వెల్లడించింది. మరో నాలుగు రోజుల్లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ≫2



శుక్రవారం గుంటూరులో అల్ట్రా, టిఫా స్కానింగ్ సేవలను ప్రారంభించిన మంత్రి రజని

## 'ఆరోగ్యశ్రీ' ద్వారా గర్భిణులకు
# అల్ట్రా స్కానింగ్ ఉచితం
### గుంటూరు నుంచి ప్రారంభించిన ఆరోగ్య మంత్రి రజని

**గుంటూరు, జూన్ 9, ప్రభాతవార్త ప్రతినిధి:** సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ఆరోగ్యశ్రీ ఆసుపత్రుల్లో గర్భిణీలకు అల్ట్రా, టిఫా స్కానింగ్ సేవలు ఉచితంగా అందిస్తున్నామని వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ మంత్రి విడదల రజని అన్నారు. డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకంలో చేర్చబడిన రెండు అల్ట్రాసౌండ్, ఒక టిఫా స్కాన్ గర్భిణీలకు ఉచితంగా అందించే కార్యక్రమాన్ని శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా గుంటూరులోని వేదాంత ఆసుపత్రి నుంచి మంత్రి రజనీ, జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి, కుటుంబ సంక్షేమశాఖ కమిషనర్ నివాస్, డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ ట్రస్టు సిఇఒ హరింధర్ ప్రసాద్,ఎమ్మెల్యేలు ముస్తఫా, మద్దాళి గిరిధర్‌తో కలిసి ప్రారంభించారు. తొలుత మంత్రి గర్భిణీలకు, అల్ట్రా,టిఫా స్కానింగ్ సేవలను అధికారికంగా ప్రారంభించారు. స్కానింగ్‌లు చేస్తున్న తీరును దగ్గరుండి పరిశీలించారు.గర్భిణీలతో ప్రత్యేకంగా ముచ్చటించారు. వారికి పౌష్టికాహార కిట్‌లను అందించారు.ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి రజని మాట్లాడారు. ఎంతో ఖరీదైన ఈ సేవలను ఇప్పటి వరకు రోగులు డబ్బులు చెల్లించి చేయించుకోవాల్సి ఉండేదని, ఇపుడు ప్రభుత్వమే ఈ ఖర్చును భరిస్తుందని తెలిపారు. యేటా 64వేల మందికిపైగా టిఫా స్కానింగ్ అవసరం ఉంటుందని భావిస్తున్నామన్నారు.అందుకు దాదాపు రూ.7కోట్లు ఖర్చవుతుందని, ఆ మొత్తాన్ని ఇకపై ప్రభుత్వంమే భరిస్తుందని అన్నారు.. ఈ రాష్ట్రంలో పేద రోగులకుసిఎం జగన్ ఎంతో మేలు చేస్తున్నారని అన్నారు. గత ప్రభుత్వ హయాంలోకాన్పులకు ఆరోగ్యశ్రీ వర్తించేదికాదని, ఇపుడు ఆరోగ్యశ్రీ ద్వారా అన్ని ≫2

# విద్యార్థులపైనే దేశభవిష్యత్

## టెక్నాలజీకి అనుగుణంగా ముందున్న సవాళ్లను అధిగమించాలి

### మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు పిలుపు



శుక్రవారం గుంటూరు ఆర్వీఆర్ అండ్ జెసి కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ప్రసంగిస్తున్న మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు

**గుంటూరు విద్య, జూన్9, ప్రభాతవార్త:** దేశ భవిష్యత్ విద్యార్థుల మీదనే ఆధారపడి ఉందని, అందుకు విద్యార్థులు మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా తమ ముందున్న సవాళ్లను అధిగమించాలని మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు అన్నారు. శుక్రవారం ఆర్‌విఆర్ అండ జెసి ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన కళాశాల 8వ గ్రాడ్యుయేషన్ డే వేడుకలకు వెంకయ్యనాయుడు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం విసి ప్రొఫెసర్ పి.రాజశేఖర్ పాల్గొన్నారు. కళాశాల అధ్యక్షుడు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వెంకయ్యనాయుడు మాట్లాడుతూ, అంకుర పరిశ్రమల స్థాపనలో ప్రపంచంలోనే భారతదేశం 3వ స్థానంలో నిలవటం ఆనందదాయక మన్నారు. ప్రథమ స్థానానికి చేరే విధంగా విద్యార్థులు కృషిచేయాలన్నారు. ప్రపంచం వేగంగా ముందుకు దూసుకుపోతున్న తరుణంలో భారతదేశ కీర్తిని ప్రపంచ దేశాల్లో చాటే విధంగా విద్యార్థులు తమ నైపుణ్యాన్ని ప్రదర్శించాలన్నారు. విద్యార్థులు మాతృభాషను ≫2

# వివేకానంద రెడ్డి హత్య కేసు

## భాస్కర్ రెడ్డి బెయిల్ పిటిషన్ డిస్మిస్

**హైదరాబాద్, జూన్ 9, ప్రభాతవార్త:** మాజీ మంత్రి వివేకానంద రెడ్డి హత్య కేసులో నిందితుడుగా వున్న కడప ఎంపి అవినాష్ రెడ్డి తండ్రి భాస్కర్ రెడ్డి బెయిల్ పిటిషన్‌ను నాంపల్లి సిబిఐ కోర్టు డిస్మిస్ చేసింది. ఈ మేరకు శుక్రవారం నాడు సిబిఐ కోర్టు ఆదేశాలు జారీ చేసింది. గత ఏప్రిల్ నెల 16వ తేదీన భాస్కర్ రెడ్డిని సిబిఐ అధికారులు కడపలో అరెస్టు చేయడం తెలిసిందే. అంతకు ముందు పలుమార్లు ఆయనను సిబిఐ విచారించడం విదితమే. అప్పటి నుంచి చంచల్‌గూడ జైల్లో రిమాండ్ ఖైదీగా వున్న భాస్కర్ రెడ్డి వివేకా హత్య కేసులో ఏ7గా వున్నారు. విచారణ తరువాత భాస్కర్ రెడ్డిని ఎ8గా మార్చారు. అయితే తనను అకారణంగా సిబిఐ అరెస్టు చేసిందని, తన ఆరోగ్య కారణాల రీత్యా బెయిల్ మంజూరు చేయాలని భాస్కర్ రెడ్డి గత వారం సిబిఐ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. అయితే భాస్కర్ రెడ్డి బెయిల్ పిటి షన్‌ను సిబిఐ తరపు న్యాయవాదులు విబేధించారు. ఈ కేసులో భాస్కర్ రెడ్డి కీలక నిందితుడని, ఆయనకు అన్ని విషయాలు తెలుసునని, కేసు విచారణ కీలకదశలో వున్న తరుణంలో భాస్కర్ రెడ్డికి బెయిల్ ఇవ్వడం మంచిది కాదని, ఒకవేళ బెయిల్ లభిస్తే సాక్ష్యాలు తారుమారయ్యే ప్రమాదం వుందని సిబిఐ తరపు న్యాయవాదులు వాదించారు. ఇదే అభిప్రాయాన్ని వివేకా తనయ డాక్టర్ సునీతారెడ్డి తరపు న్యాయవాదులు కూడా వెల్లడించారు. దీనిపై భాస్కర్ రెడ్డి, సిబిఐ, సునీతా రెడ్డి తరపు న్యాయ వాదుల వాదనలు గత వారం విన్న సిబిఐ కోర్టు తీర్పును శుక్రవారానికి వాయిదా వేయడం తెలిసిందే. కాగా భాస్కర్ రెడ్డి బెయిల్ పిటిషన్‌పై తీర్పు విషయమై శుక్రవారం ఉదయం నుంచి ఉత్కంఠ నెలకొంది. ఈ పిటిషన్‌పై సిబిఐ కోర్టు సిబిఐ తరపు న్యాయవాదుల వాదనలు, వివేకా తనయ డాక్టర్ సునీతా రెడ్డి తరపు న్యాయవాదుల వాదులతో ఏకీభవించి భాస్కర్ రెడ్డి బెయిల్ పిటిషన్‌ను డిస్మిస్ చేసింది. భాస్కర్ రెడ్డికి బెయిల్ ఇవ్వరాదన్న సిబిఐ వాదనలతో పాటు సునీతా రెడ్డి తరపు న్యాయవాదు ల వాదనలతో ఏకీభవిం చినట్లు సిబిఐ కోర్టు స్పష్టం చేసింది.

**అవినాష్ రెడ్డికి ముందస్తు బెయిల్‌పై సుప్రీం కోర్టులో సునీతా రెడ్డి సవాల్: మంగళవారా నికి విచారణ వాయిదా:** ఇదిలావుండగా వివేకా హత్య కేసులో కడప ఎంపి అవినాష్ రెడ్డికి తెలంగాణ హైకోర్టు ముందస్తు బెయిల్ ఇవ్వడాన్ని ≫2

# రూ.8వేల కోట్లతో వైద్య కళాశాలలు

## అందుబాటులోకి రానున్న 750 ఎంబిబిఎస్ సీట్లు: ఎం.టి.కృష్ణబాబు

**విజయనగరం, జూన్ 9 ప్రభాతవార్త:** ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న వైద్య కళాశాలల్లో అన్ని రకాల ఆధునిక సదుపాయాలను కల్పిస్తున్నట్లు రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి. కృష్ణబాబు చెప్పారు. రాష్ట్రంలో సుమారు రూ.8వేల కోట్లతో ప్రభుత్వ వైద్య కళాశాలలను దశలవారీగా ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని వెల్లడించారు. తొలివిడతగా నిర్మిస్తున్న విజయనగరం, రాజమండ్రి, ఏలూరు, మచిలీపట్నం, నంద్యాల వైద్య కళాశాలలను వచ్చే విద్యా సంవత్సరం నుంచే ప్రారంభిస్తామని తెలిపారు. నేషనల్ మెడికల్ కౌన్సిల్ ఆదేశాలకు అనుగుణంగా జులై 15 నాటికే ఈ కళాశాల తరగతి గదుల నిర్మాణ పనులను పూర్తి చేసి, ఆగస్టు నాటికి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. ఎపిఎంఎస్ఐడిసి ఎండి మురళీధరరెడ్డి, జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, ఇతర అధికారులతో కలిసి, విజయనగరం గాజులరేగ వద్ద నిర్మితమవుతున్న ప్రభుత్వ వైద్య కళాశాల పనులను ఆయన శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కృష్ణబాబు మీడియాతో మాట్లాడుతూ వైద్య,ఆరోగ్య రంగంలో అన్ని రకాల మౌలిక వసతులను కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందని చెప్పారు. ప్రతీ పార్లమెంటు నియోజకవర్గంలో ఒక ప్రభుత్వ వైద్య కళాశాల ఉండాలన్నదే ప్రభుత్వ నిర్ణయమని చెప్పారు. దీనిలో భాగంగా తొలివిడత ఐదు కళాశాలలను వచ్చే విద్యా సంవత్సరం నుంచే ప్రారంభిస్తున్నామని చెప్పారు. వీటిలో నాలుగు కళా శాలలకు ఇప్పటికే అనుమతి లభించిందని, రాజమండ్రి వైద్య కళాశాలకు మాత్రం కొద్ది రోజుల్లో అనుమతులు రానున్నాయని తెలిపారు. పాడేరు, పులివెందుల, ఆదోని వైద్య కళాశాలలు 2024-25 విద్యా సంవత్స రంలో, మరో 9వైద్య ప్రభుత్వ వైద్య కళాశాలలు 2025-26లో ప్రారంభం కానున్నాయని తెలిపారు. ప్రతీ ఆసుపత్రికి అవసరమైన అన్ని రకాల వసతులతో పాటుగా, లక్షా, 20వేల చదరపు అడుగుల విస్తీర్ణం గల భవన సముదాయం, 330 పడకలతో నిర్వహణలో ఉన్న ఆసుపత్రి కావాలన్నారు. కొత్తగా ప్రారంభం కానున్న ఐదు వైద్య కళాశాలల వల్లరాష్ట్రంలో అదనంగా 750ఎంబిబిఎస్ సీట్లు అందుబాటులోకి ≫2





సమయానికి పేమెంట్ | ఇంటి వద్దే ఇవేల్యూయేషన్ | ఇబ్బందులు లేని డాక్యుమెంటేషన్

ఇతర వివరాల కోసం స్కాన్ చేయండి

వివరాల కోసం 1800 102 1800కి కాల్ చేయండి | www.marutisuzukitruevalue.com ని సందర్శించండి.
*Black glass on the vehicle is due to lighting effect. Creative visualization. Terms and condition apply.

**VISAKHAPATNAM:** VARUN MOTOR: 9966739777 | **JAYABHERI:** 8919907003, 7780636899 | **PENDURTHI:** VARUN MOTOR: 7799224440 | **GAJUWAKA:** VARUN MOTOR: 9642225148 | **MURALINAGAR:** VARUN MOTOR: 9885555857 | **SRIKAKULAM:** VARUN MOTOR - PEDDAPADU: 8886521999 | **VIZIANAGARAM:** JAYABHERI-BALAJI JUNCTION: 8886662205 | **RAJAHMUNDRY:** SB MOTOR: 9701681124 | VARUN MOTORS: 9885808444 | **KAKINADA:** SB MOTOR: 8886661920.

10-06Pg2exHMNWJQE:Layout 1 6/10/23 12:13 AM Page 1





శుక్రవారం క్యాంపు కార్యాలయంలో ఉద్యోగుల సంఘ నాయకులతో సమావేశమైన సీఎం జగన్

# ఉద్యోగులే కీలకం

>> స్థాయిలో జీవన ప్రమాణాలు ఉండాలన్నారు.అందుకే ద్రవ్యోల్బణాన్ని దృష్టిలో ఉంచుకుని డీఆర్లు ఇచ్చేలా జీపీఎస్ పొందుపరిచామన్నారు.ఉద్యోగులకు న్యాయం జరగాలన్నారు. మరో వైపు నడవలేని పరిస్థితులు కుడా రాకుండా ఉండాలన్నారు. సీపీఎస్‌లో లేనివి జీపీఎస్‌లో ఉన్నాయన్నారు. కాంట్రాక్ట్ ఉద్యోగుల క్రమబద్ధీకరణపైన కుడా మంచి ఆలోచన చేసామన్నారు. సుప్రీం కోర్టు తీర్పులను కుడా పరిగణనలోకి తీసుకున్నామన్నారు.ఉద్యోగులకు మంచి చేయాలన్న ఆలోచనతో అడుగులు ముందుకేసామన్నారు.వైద్య విధాన పరిషత్ ఉద్యోగులను కుడా ప్రభుత్వంలో విలీనం చేసామన్నారు.వారి మనం మంచి పరిష్కారం చూపించే దిశగా చర్యలు తీసుకుంటున్నారు.సుదీర్ఘకాలం నుంచి పర్మినెంట్ కోసం ఎదురు చూస్తున్న 10వేల మందికిపైగా కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీకరించామన్నారు. క్రమం తప్పకూడదనే విషయాన్ని దృష్టిలో ఉంచుకుని 12 పీఆర్సీకి అమలుకు సంబంధించి చర్యలు తీసుకుంటున్నామన్నారు.ఉద్యోగులు వైద్య ఆరోగ్య సేవలను విస్తృతం చేస్తున్నామన్నారు. గ్రామ సచివాలయాల ఉద్యోగుల విషయంలోను ప్రభుత్వం ఒక క్రమ విధానాన్ని అమలు చేస్తో ందన్నారు.ఈ సమావేశంలో సీఎం జగన్ ఉద్యోగుల సమస్యల పట్ల తీసుకుంటున్న శ్రద్ధకు పలు ఉద్యోగ సంఘాల నాయకులు ధన్యవాదాలు తెలిపారు.ఆయా శాఖల్లో ముఖ్యంగా వైద్య ఆరోగ్య రంగంలో సీఎం జగన్ తీసుకున్న సంస్కరణలు గత నాలుగు దశాబ్దాలుగా ఎవ్వరు తీసుకోలేదన్నారు.డీపీ పెంపు తదితరంశాల్లో సీఎం తీసుకున్న చర్యలు హర్షణీయం అన్నారు.ఆర్థికంగా సంక్షోభ పరిస్థితులున్నాయనుకున్న దశలో సంక్షేమ పథకాలను సీఎం అమలు చేస్తున్న విధానం అద్భుతమన్నారు.ప్రభుత్వరంగ వ్యవస్థలంటే ఒక గౌరవ భావాన్ని సీఎం జగన్ ప్రజల్లో కలిగించారన్నారు.దీని వలన తమకు మంచి గుర్తింపు వస్తుందన్నారు. ప్రజా సంక్షేమం కోసం చిత్తశుద్ధితో పనిచేస్తున్న ప్రభుత్వానికి ఉద్యోగ సంఘాల మద్దతు ఉంటుందన్నారు.ఉద్యోగులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చినందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంలో సీఎం జగన్ మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి సంబంధించి కొన్ని విషయాల్లో లోతైన అధ్యయనం చేయాల్సి వచ్చిం దన్నారు.ఈ ప్రభుత్వానికి వాగ్దానం చేసి, అమలు చేయకుండా వదిలి వేయడం ఇష్టంలేదన్నారు.అందుకే ఆయా అంశాల అమలుపై ఒక స్పష్టతకు వచ్చిన తరువాత కార్యచరణ చేపడతామన్నారు.ఏపీ గ్యారెంటీడ్ పెన్షన్ బిల్లు-2023 కొత్త పెన్షన్ విధానం ఉద్యోగులకు మేలు చేకూరుస్తుందన్నారు. ఉద్యో గుల సమస్యలన్నింటిని ప్రభుత్వం ఒక్కొక్కటిగా పరిష్కరిస్తామనే వాగ్దానానికి కట్టుబడి సమస్యలను లేకుండా చేసామన్నారు.ఇతర సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు.

# భాస్కర్ రెడ్డి బెయిల్ పిటిషన్ డిస్మిస్

>> వివేకా తనయ డాక్టర్ సునీతా రెడ్డి సుప్రీం కో ర్టులో సవాల్ చేశారు. ఈ మేరకు ఆమె తరపు న్యాయవాదులు శుక్రవారం నాడు సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. తెలంగాణ హైకోర్టు వెకేషన్ బెంచ్ అవినాష్ రెడ్డికి ముందస్తు బెయిల్ ఇవ్వడాన్ని వారు తప్పుపట్టారు. అనేక విషయాల ను హైకోర్టు పరిగణలోకి తీసుకోలేదని, ఈ నేపథ్యంలో ముందస్తు బెయిల్‌ను రద్దు చేయాలని వారు కోరారు. అవినాష్ రెడ్డికి ముందస్తు బెయిల్ లభించడంపై సిబిఐ కూడా వ్యతిరేకిస్తోందని వారు సుప్రీం కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై వాదనలను మంగళవారం వింటామని ప్రకటించిన ధర్మాసనం కేసు విచారణను ఆ రోజుకు వాయిదా వేసింది.

# అల్ట్రా స్కానింగ్ ఉచితం

>> ఆసుపత్రుల్లో ఉచితంగా కాన్పులు చేస్తున్నారని తెలిపారు. ఇపుడు వైద్యుడు సిఫార్సు చేసిన ప్రతి ఒక్కరికీ టిఫా స్కానింగ్ కూడ ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా చేస్తారని చెప్పారు. ఈస్కానింగ్ కోసం ఒక్కొక్కరికి రూ.3వేలకు పైగా ఖర్చవుతుందని అన్నారు. పేద గర్భిణీలకు ఇకపై ప్రభుతమే ఉచితంగా చేస్తుందని తెలిపారు. ఈ టిఫా స్కానింగ్ ద్వారా జన్యు లోపాలు, శిశువు అవయవ లోపాలు, పిండంలో లోపాలు, పిండం ఎదుగుదల వంటి వాటిని పూర్తిస్థాయిలో తెలుసుకుంటారని పేర్కొన్నారు. పిండం ఎదుగుదలలో ఏవైనా అనుమానాలు ఉన్నా, గర్భిణీల కుటుంబ నేపథ్యం, వారి మెడికల్ హిస్టరీ ఇలా పలు అంశాలను పరిగణలోకి తీసుకుని ఈ టిఫా స్కానింగ్‌ను వైద్యులు సిఫార్సు చేస్తూ ఉంటారని వెల్లడించారు. అల్ట్రా స్కానింగ్ ప్రతి గర్భిణీలకు రెండు సార్లు చేయాల్సిన అవసరం ఉంటుందని , ఈ స్కానింగ్‌లను కూడ పూర్తి ఉచితంగా ఆరోగ్యశ్రీ ద్వారా అందించేలా సిఎం జగన్‌నిర్ణయం తీసుకున్నారని మంత్రి రజనీ తెలిపారు. ఇవాల్టి నుంచే రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ఆరోగ్యశ్రీ ఆసుపత్రుల్లో గర్భిణీలకు ఉచితంగా ఈ సేవలు అందుతాయని తెలిపారు. సిఎం జగన్ పాలనలో ఆరోగ్యశ్రీ పూర్తిగా బలోపేతం అయ్యిందని అన్నారు. 2019కి ముందు తెదేపా పాలనలో కేవలం 1,059 చికిత్సలకు మాత్రమే ఆరోగ్యశ్రీ ద్వారా వైద్యం అందేదని, ఇపుడు ఆసేవలను సిఎం జగన్ ఏకంగా 3,257కు పెంచారని అన్నారు. ఆరోగ్యశ్రీద్వారా 2022-23 సంవత్సరంలో ఏకంగా రూ.3,400 కోట్ల రూపాయాలకు పైగా ఖర్చు చేశామని తెలిపారు. 2022-23 లో ఆరోగ్యశ్రీ కింద ఏకంగా 2.32 లక్షల కాన్పులు ఉచితంగా చేశామని, కేవలం గర్భిణీలకు చికిత్స అందించేందుకే రూ.247 కోట్లు వెచ్చించామని తెలిపారు.. సంపూర్ణ పోషణ, పోషణ ప్లస్ లాంటి పథకాల ద్వారా గర్భిణీలకు నాణ్యమైన ఆహారాన్ని ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు.. ఫ్యామిలీ డాక్టర్ వైద్య విధానాన్ని సిఎం జగన్ తీసుకొచ్చారని, ఈ విధానం ద్వారా ప్రతి గ్రామంలో గర్భిణీలకు ప్రత్యేకంగా వైద్యసేవలు అందేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. ప్రభుత్వ వైద్యులు గ్రామాలకు వెళ్లి చికిత్స అందించే సమయంలో గర్భిణీలను పూర్తిస్థాయిలో పర్యవేక్షిస్తారని వెల్లడించారు. ఏదో ఒక రోజు ఈ దేశం మొత్తం ఆరోగ్యశ్రీ ఆసరా పథకాన్ని అమలు చేయటం ఖాయమని అన్నారు. దివంగత సిఎం వైఎస్ ప్రారంభించిన ఆరోగ్యశ్రీ, 104, 108 వాహనాలు ఇపుడు దేశవ్యాప్తంగా ఎలా అమలవుతున్నాయో,అలాగే ఆరోగ్య ఆసరా పథకం కూడ ప్రభుత్వాలు అమలు చేసి తీరుతాయని వెల్లడించారు. ఈ పథకం కింద రోగి కోలుకునే సమయంలో ప్రభుత్వం ఆర్థిక భరోసా కల్పిస్తోందని చెప్పారు. ఈపథకం ప్రారంభమైన నాటినుంచి ఇప్పటి వరకు 17,54,000 మందికి పైగా ఆర్థిక ఆసరా అమలు చేశామని తెలిపారు. అందుకోసం ఏకంగా రూ.1075 కోట్లు వెచ్చించామని తెలిపారు. గుంటూరు సర్వజన ఆసుపత్రిని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తున్నామని మంత్రి తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే ముస్తఫా అభ్యర్థన మేరకు క్రిటికల్ కేర్ యూనిట్ ఏర్పాటుకు కృషిచేస్తామన్నారు. నాడు-నేడు కింద జిజిహెచ్‌కు రూ.500 కోట్లు కేటాయించామన్నారు. ఇప్పటికే రూ.40కోట్ల విలువైన పనులు పూర్తయ్యాయని తెలిపారు. జిజిహెచ్‌లో ఎంసిహెచ్ బ్లాక్ నిర్మాణానికి అనుమతి ఇచ్చామని,శరవేగంగా భవన నిర్మాణం జరుగుతోందన్నారు. త్వరలోనే ఈబ్లాక్‌ను ప్రారంభించుకోబోతున్నామని తెలిపారు. రాష్ట్రకుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ నివాస్ మాట్లాడుతూ దేశంలోఎక్కడాలేని విధంగా గర్భిణీలకు అత్యంత అవసరమైన అల్ట్రా, టిఫా స్కాన్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ఉచితంగా అందించి దీనికి అయ్యే ఖర్చు నుంచి పేదలకు విముక్తిని ప్రభుత్వం కల్గించిందన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి,డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ సిఇఒ హరింధరప్రసాద్, గుంటూరు తూరు, పశ్చిమఎమ్మెల్యేలు ముస్తఫా, మద్దాళి గిరిధర్, జిడిసిసి ఛైర్మన్ రాతంశెట్టి సీతారామాంజనేయులు, నగరపాలకసంస్థ డిప్యూటీ మేయర్ సజీలా, వైద్యఆరోగ్యశాఖ అదనపు సంచాలకులు డాక్టర్ అనిల్‌కుమార్, సంయుక్త సంచాలకులు డాక్టర్ హనుమంతరావు, జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రావణబాబు, ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ జయరామకృష్ణ, డిసిఎం డాక్టర్ చుక్క రత్నమన్మోహన్, వేదాంత ఆసుపత్రి నిర్వాహకులు డాక్టర్ రామకృష్ణ, వైద్యఆరోగ్యశాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈసందర్భంగా అల్ట్రాసౌండ్, టిఫా స్కాన్ గర్భిణీలకు ఉచితంగా అందించే కార్యక్రమానికి సంబంధించిన ప్రచార పోస్టర్లను మంత్రి రజనీ విడుదల చేశారు.

# రూ. 8వేల కోట్లతో వైద్య కళాశాలలు

>> రానున్నాయని చెప్పారు. సుమారు రూ.500 కోట్లతో నిర్మితమవుతున్న ఒక్కో వైద్య కళాశాలలో మొత్తం 722 మంది ఉద్యోగులను నియమిస్తామని, వీరే కాకుండా మరో 280 అదనపు సిబ్బందిని నియమించేందుకు ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపించామని తెలిపారు.



ఇంటర్నేషనల్ ఆర్కివ్స్‌డే సందర్భంగా శుక్రవారం న్యూఢిల్లీలో ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న కేంద్రమంత్రి మీనాక్షి లేఖి

# అమరావతే ఏకైక రాజధాని

>> అందిస్తామన్నారు.దక్షిణ భారతంలో జనభా తగ్గిపోయే పరిస్థితి ఉందన్నారు.స్థానిక సంస్థల్లో పోటీ చేసే వారికి ఇద్దరు పిల్లలు కంటే ఎక్కువ మంది ఉంటే వారు పోటీకి అనర్హులు అని తెలిపారు, తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ఆ చట్టాన్ని తొలిగిస్తామన్నారు. ఏడాదికి మూడు గ్యాస్ సిలెండర్లు ఉచితంగా అందిస్తామన్నారు.సంపద సృష్టించి ఉద్యోగాలు కల్పించిన పార్టీ తెలుగుదేశం పార్టీ అన్నారు.పేదలకు సంపద పంచడం తెలిసిన పార్టీ అన్నారు. నిరుద్యోగులకు నెలకు రూ.3వేల భృతి అందిస్తామన్నారు.రూ.20లక్షల మంది యువతకు ఉద్యోగాలు కల్పిస్తామన్నారు.బీసీల కోసం భద్రత చట్టం తీసుకుని వస్తామన్నారు. ప్రతిఇంటికి సురక్షితంగా మంచినీరు అందిస్తామన్నారు.ఏపీ సీఎం జగన్‌కు కోర్టులో మేలు జరగాలని దేవాదాయశాఖ మంత్రి పూజలు చేస్తున్నారని ఆరోపించారు. ప్రతి మతానికి కొన్ని సంప్రదాయాలుంటాయని,వాటిని దెబ్బతీసేలా ప్రవర్తించడం మంచిది కాదన్నారు. వైకాంగ్రెస్‌లో అంతాజోకర్లు అన్నారు.ఎన్నికలకు కార్యకర్తలు అస్త్రాలు సిద్ధంచేయాలని పిలుపునిచ్చారు. ప్రతి వ్యక్తి శక్తివంతమైన ఐటి సాధనంగా మారాలన్నారు.కార్యకర్తలు సొంత ఊరిలోంచే పని చేసేందుకు వారికి ఆన్‌లైన్‌లో శిక్షణ ఇస్తామన్నారు.ప్రతి కార్యకర్త ఐటిడీపీలో క్రియాశీలకం కావాలన్నారు.

# విద్యార్థులపైనే దేశభవిష్యత్

>> ప్రేమించాలని, భారతదేశంలో నూతనంగా 14 కళాశాలల్లో మాతృభాషలో విద్యా కోర్సులను ప్రవేశ పెట్టటం జరిగిందన్నారు. విద్యార్థులు తాము ఎంచుకున్న కోర్సులను ఇష్టంగా కష్టపడాలని అపుడే విజయాలు సులభతరం అవుతాయన్నారు.. భారతదేశ కుటుంబ వ్యవస్థకు సంస్కృతీ సంప్రదాయాలకు విదేశాల్లో ఒ క ప్రత్యేక గౌరవస్థానం కలిగి ఉందని తెలిపారు. తానూ విద్యార్థి దశ నుంచే కష్టపడుతూ సమాజంలో ఉన్నత విలువలు కలిగిన వ్యక్తులను ఆదర్శంగా తీసుకుని ముందుకు వెళ్లటం వలనే దేశంలో అతు న్నత స్థానాలకు చేరుకోగలిగామన్నారు.. ఈ కార్యక్రమంలో ఆచార్య నాగార్జున వర్సిటీ విసి ప్రొఫెసర్ పి.రాజశేఖర్ మాట్లాడుతూ, విద్యార్థులు ఆధునిక రగంలో మారుతున్న టెక్నాల జీకి అనుగుణంగా నూతన ఆవిష్కరణలు చేయాలని, వచ్చిన ప్రతి అవకాశాన్ని అందిపుచ్చుకుంటూ ముందుకు వెళ్లాలని అన్నారు. కార్యక్రమంలో కళాశాల 2019-23 సంవత్సరంలో 35వ బ్యాచ్‌కు చెందిన 1177 మంది విద్యార్థుల్లో డిగ్రీ పూర్తిచేసుకున్న 991 మంది విద్యార్థులకు డిగ్రీ పట్టాలు, సివిల్, మెకానికల్, కెమికల్, కంప్యూటర్ సైన్స్, కంప్యూటర్ సైన్స్ అండ్ బిజినెస్ సిస్టమ్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఇంజనీరింగ్ విభాగాల్లో అత్యధికమార్కులు సాధించిన విద్యార్థులకు బంగారు పతకాలను అతిథుల చేతులమీదుగా అందజేశారు.

**ఐటిబిఐ ప్రాజెక్టు ప్రారంభం:** కళాశాలలో నూతనంగా ఏర్పాటుచేసిన 'ఇంక్లూసివ్ టెక్నాలజీ బిజినెస్ ఇంక్యూబేటర్' ప్రాజెక్టును వెంకయ్యనాయుడు ప్రారంభించారు. నూతన ఆలోచనల ఆవిష్కరణలకు, అవసరమైన అవగాహన సదస్సులు, శిక్షణను అందించటం జరుగుతుందని కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ రాయపాటి గోపాలకృష్ణ తెలిపారు. కళాశాల ట్రెజరర్ డాక్టర్ కొండబోలు కృష్ణప్రసాద్‌మాట్లాడుతూ, డిగ్రీ పట్టాలు చేపట్టిన విద్యార్థులు తలిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా వచ్చిన అవకాశాలను సద్వినియోగంచేసుకోవాలన్నారు.. కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యక్షుడు జాగర్లమూడి మురళీమోహన్,. డాక్టర్ జగదీష్ కుమార్, మద్దినేని కళాశాల పాలక మండలి సభ్యులు మాజీ మంత్రి డాక్టర్ కామినేని శ్రీనివాస్, గద్దె మంగయ్య, పి.గోపీచంద్, వి.కుప్పుస్వామి, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్, కళాశాల అకాడమిక్ అండ్ ఆర్ అండ్ డి డైరెక్టర్ డాక్టర్ కె.రవీంద్ర, కళాశాల డైరెక్టర్ ఫైనాన్స్ అండ్ అడ్మినిస్ట్రేషన్ డాక్టర్ ఎన్‌వి శ్రీనివాసరావు, కళాశాల డీన్స్, వివిధ శాఖల విభాగాధిపతులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఈటలకు బిజెపి హైకమాండ్ నుంచి పిలుపు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జూన్9:** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలపై బిజెపి ఫోకస్ చేయనుంది. బిజెపి నేత, ఎమ్మెల్యే ఈటల రాజేందర్ ఢిల్లీకి బయలుదేరారు. ఈటల రాజేందర్‌కు బిజెపి హైకమాండ్ నుంచి పిలుపు వచ్చింది. రాజేందర్‌కు ప్రచార కమిటీ ఛైర్మన్ పదవి ఇస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. ప్రస్తుతం చేరికల కమిటీ ఛైర్మన్‌గా ఆయన ఉన్నారు. ఈటలతో పాటు డికె అరుణకు కూడా కీలక పదవి దక్కనున్నట్లు సమాచారం. మొత్తంగా తెలంగాణ బిజెపిలో కీలక పరిణామం చోటు చేసుకునే అవకాశం ఉందని పలువురు అంటున్నారు.

## వారం - వర్జ్యం

**10-6-2023 శనివారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం

జ్యేష్ఠ మాసం, కృష్ణ పక్షం, కార్తె మృగశిర

సప్తమి సా.05-47; శతభిషం రా.07-34

వర్జ్యం రా.01-34 ల 03-04

రా.కా.ఉ.9-00-10.30 వ

యమగండం మ.1-30 ల 3-00 వ

దుర్ముహూర్తం ఉ.6-00 ల 7-36 వ

## వార్తాఫలం

**మేషం:** వృథా కాలక్షేపం చేస్తారు. ఆకస్మిక ధన లాభ సూచనలున్నాయి.

**వృషభం:** భోజన సౌఖ్యం. ఆరోగ్య సమస్యలుంటాయి. ధన లాభం.

**మిథునం:** క్రయ-విక్రయాలు లాభసాటిగా సాగుతాయి. ఆకస్మిక ప్రయాణం చేస్తారు.

**కర్కాటకం:** కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి. ఆరోగ్యం కుదుట పడుతుంది.

**సింహం:** ధార్మిక చింతన అలవడుతుంది. కోర్టు వ్యవహారాలు సానుకూలం.

**కన్య:** వ్యాపారులకు లాభం. ఉద్యోగాభివృద్ధి సంతృప్తినిస్తుంది.

**తుల:** ముఖ్యమైన పనులు సకాలంలో పూర్తి చేస్తారు. ఉద్యోగ ప్రయత్నం ఫలిస్తుంది.

**వృశ్చికం:** ఉద్యోగం లభిస్తుంది. కుటుంబంలో శుభ కార్య ప్రస్తావన వస్తుంది.

**ధనుస్సు:** సాహస నిర్ణయాలు అమలు చేస్తారు. శుభ కార్యాల్లో పాల్గొంటారు.

**మకరం:** ఉన్నతాధికారం లభిస్తుంది. కుటుంబంలో ఐకమత్యం ఏర్పడుతుంది.

**కుంభం:** ఆలోచనల్లో స్థిరత్వం ఏర్పడుతుంది. వ్యాపారులకు యథాతథం.

**మీనం:** తీర్థ యాత్రలు చేస్తారు ఆర్థికంగా బాగుంటుంది. పనులు సకాలంలో పూర్తి.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# మరింత ముందుకు నైరుతి

>> రాష్ట్రాల్లోకి నైరుతి రుతుపవనాలు విస్తరించనున్నాయి. కాగా తెలంగాణలో మూడు రోజుల పాటు వర్షాలు కురిసే అవకావం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. రాష్ట్రంలో రెండు రోజులు ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన వర్షాలు అక్కడక్కడా కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఇదే సమయంలో గంటలకు 30 నుండి 40 కిలో మీటర్ల వేగంతో గాలులు వీచే ఛాన్సు ఉందని తెలియచేసింది. మరోపక్క దక్షిణ చత్తీస్‌గఢ్ పరిసర ప్రాంతాల్లోని ఒడిశాలో ఆవర్తనం సగటు సముద్ర మట్టం నుండి 1.5 కిలో మీటర్ల ఎత్తు వరకూ వ్యాపించి ఉంది. దిగువ స్థాయిలోని గాలులు ముఖ్యంగా వాయువ్య మరియు పశ్చిమ దిశల నుండి తెలంగాణ రాష్ట్రం వైపునకు వీస్తున్నాయని వివరించింది. దీంతో తెలంగాణలో అక్కడక్కడ రేపు, ఎల్లుండి కొన్ని చోట్ల తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని స్పష్టం చేసింది.

# ప్రియురాలిని హత్య చేసిన పూజారి

## పెళ్లి చేసుకోమని పట్టుబట్టడంతో హత్య

## వివాహేతర సంబంధమే కారణం

## హత్య శంషాబాద్‌లో చేసి సరూర్‌నగర్ సెప్టిక్ ట్యాంక్‌లో వేశాడు

## తహసిల్దార్ కార్యాలయం వెనక వెలికి తీసిన మృతదేహం

**హైదరాబాద్ (ఎల్.బి.నగర్) జూన్ 9 ప్రభాతవార్త :** ఓ యువతితో అక్రమ సంబంధం పెట్టుకున్న పూజారి ఆమెను హత్య చేశాడు. వివాహితుడైన పూజారి మరో యువతితో ప్రేమాయణం సాగించగా వివాహం చేసుకోవాలని యువతి పట్టుబట్టడంతో పూజారి హత్య చేసేందుకు బరితెగించాడు. ప్రతిరోజు దేవాలయానికి వచ్చే ఓ యువతిపై పూజారి కన్నేశాడు. చాలాకాలంగా ఆమెతో చనువుగా ఉంటున్నాడు. ఈ నేపథ్యంలో ఇరువురి బంధం బలపడి స్నేహంగా మారింది. స్నేహం కాస్త వివాహేతర సంబంధంగా మారింది. ఈ సంఘటన సరూర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సరూర్‌నగర్ బంగారు మైసమ్మ దేవాలయంలో వెంకటసాయికృష్ణ(37) పూజారిగా పనిచేస్తున్నాడు. వెంకటసాయికృష్ణకు వివాహమై ఇద్దరు పిల్లలు ఉన్నారు. అయితే సరూర్‌నగర్ డివిజన్ వెంకటేశ్వరకాలనీలో నివాసం ఉంటున్న అప్సర(30) ప్రతిరోజు దేవాలయానికి వచ్చేది. దీంతో వీరి ఇద్దరి మధ్య పరిచయం ఏర్పడి అది కాస్త ప్రేమగా మారింది. పూజారి నిత్యం అప్సర నివాసానికి కూడా వెళ్లేవాడు. స్నేహం కాస్త ప్రేమగా మారడంతో అప్సర తనను వివాహం చేసుకోవాలని కోరింది. దీంతో ఇద్దరి మధ్య భేదాభిప్రాయాలు వచ్చి గొడవ పడ్డారు. అప్సర తరచు తనను పెళ్లి చేసుకోవాలని తీవ్రంగా వత్తిడి తీసుకురావడంతో వెంకటసాయికృష్ణ ఆమెను ఎలాగైనా అంతం అందించాలనే నిర్ణయానికి వచ్చాడు. కాగా ఈనెల మూడో తేదీన తన స్నేహితులతో కలిసి భద్రాచలం వెళ్తున్నానని తనను శంషాబాద్ వద్ద వదిలి పెట్టాలని వెంకటసాయికృష్ణను కోరడంతో అతను కారులో అప్సరను తీసుకొని సుల్తాన్‌పల్లి వద్ద వదిలిపెట్టాడు. సుల్తాన్‌పల్లి వద్ద తనను వివాహం చేసుకోవాలని అప్సర ఒత్తిడి తేవడంతో ఇరువురి మధ్య వాగ్వాదం పెరిగింది. ఈ క్రమంలో కోపోద్రిక్తుడైన వెంకటసాయికృష్ణ బండరాయితో అప్సర తలపై మోదడంతో ఆమె తీవ్ర గాయాలపాలై అక్కడికక్కడే మృతి చెందింది. వెంటనే అప్సర మృతదేహాన్ని తన కారులో పెట్టి ఈనెల 4వ తేదీన సరూర్‌నగర్ మండల కార్యాలయం వద్ద ఉన్న సెప్టిక్ ట్యాంకులో అమృతదేహాన్ని పడేశాడు.

కురుగంటి అరుణ, శ్రీధర్ దంపతులకు ఇద్దరు కుమార్తెలు. తండ్రి కాశీలో ఉంటుండగా, పెద్ద కుమార్తె తన భర్తతో చెన్నైలో స్థిరపడగా, చిన్నకుమార్తె అప్సర తల్లితో కలిసి సరూర్‌నగర్ వెంకటేశ్వరకాలనీ రోడ్‌నంబర్ 15లోని బంగారు మైసమ్మ ఆలయ సమీపంలోని ఓ అద్దె ఇంట్లో ఉంటుంది. అప్సర పుట్టింది నగరంలోనే అయినా విద్యాభ్యాసంఅంతా చెన్నైలో కొనసాగింది. నటనపై ఉన్న ఆసక్తితో చిన్న తనంలోనే కొన్ని సీరియల్స్‌లోనూ నటించింది. షేర్‌మార్కెటింగ్‌లో కొంతకాలం పాటు పని చేసింది. ప్రస్తుతం ఖాళీగా ఉంటుంది.

**గోశాలకు వెళ్లివస్తామని చెప్పి...** ఈ నెల మూడో తేదీన స్నేహితులతో కలిసి శంషాబాద్ సమీపంలోని సుల్తాన్‌పల్లి గోషాలకు వెళ్తున్నట్లు చెప్పి, అప్సరను కూడా వెంట తీసుకెళ్లాడు. మరుసటి రోజు ఉదయం ఇంటికి వచ్చి అప్సర స్నేహితుల కారులో వెళ్లిందని ఆమె తల్లితో నమ్మబలికాడు. అలాఎలా పంపిస్తావని తల్లి నిలదీసి పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేసేందుకు ఆమెతో కలిసి శంషాబాద్‌కు వెళ్లాడు. అప్సర కనిపించడం లేదని ఫోన్ కూడా పనిచేయడం లేదని ఫిర్యాదు చేశారు. ఈ విషయమై పోలీసులు దర్యాప్తు ప్రారంభించగా వెంకటసాయికృష్ణపైనే పోలీసులకు అనుమానం వెంకటకృష్ణసాయి అప్సర ఫోన్‌లను, సిసి కెమెరా ఫుటేజీలను కూడా పోలీసులు పరిశీలించారు. పోలీసులు సాయికృష్ణను విచారించగా అసలు విషయం బయటపడింది.సరూర్నగర్ మండల కార్యాలయం వెనక భాగంలో ఉన్న సెప్టిక్‌ట్యాంకు వద్ద అప్సర మృతదేహాన్ని ఉంచినట్లు నిందితుడు చెప్పడంతో మృతదేహాన్ని వెలికి తీసేందుకు పోలీసులు పెద్ద ఎత్తున అక్కడికి చేరుకున్నారు. సరూర్‌నగర్ తహసిల్దార్ జయశ్రీ సమక్షంలో పంచనామా నిర్వహించి సెప్టిక్‌ట్యాంకును జెసిబి సహాయంతో తవ్వి మృతదేహాన్ని బయటకు తీశారు. **వెంటనే ఉరితీయాలి: మృతురాలి తల్లి అరుణ:** అభం శుభం తెలియని నా బిడ్డకు మాయమాటలు చెప్పి మోసం చేశాడు. చివరకు పొట్టన పెట్టుకున్నాడు. వాడిని బహిరంగంగా ఉరి తీయాలని మృతురాలు అప్సర తల్లి అరుణ డిమాండ్ చేశారు.

SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:09/06/23

| DAY - SINGAM SERIES Dr No:190 | DAY - KUIL SERIES Dr No:190 |
|---|---|
| 1st Prize Rs.100000/- 132459 | 1st Prize Rs.100000/- 836836 |
| 2nd Prize Rs.7000/- 36490 | 2nd Prize Rs.7000/- 78997 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 10076 14097 24629 25630 26715 | 04206 11851 23360 26939 29470 |
| 38203 47981 59569 77953 83111 | 35797 70184 70737 74100 98394 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0562 0605 2812 4180 5192 5632 8387 | 0324 0664 2186 2783 6269 7364 7571 |
| 8548 9647 9924 | 8279 8909 9912 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1562 2674 3026 3171 4367 6077 7374 | 0797 1249 2168 3107 3658 4887 5199 |
| 8730 9266 9672 | 6522 7368 9287 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0032 1463 3251 4262 5498 6973 8805 | 0008 1636 3759 4508 5880 7324 9033 |
| 0491 1532 3345 4417 5743 7109 8878 | 0080 1797 3773 4514 5920 7633 9039 |
| 0644 1578 3405 4454 5813 7226 9163 | 0172 2264 3943 4576 6028 8029 9063 |
| 0743 1755 3408 4635 5882 7299 9256 | 0393 2343 3982 4592 6030 8085 9106 |
| 0762 1884 3432 4817 5883 7609 9297 | 0425 2349 3988 4652 6053 8154 9331 |
| 0899 1907 3602 4850 6004 7794 9467 | 0445 2414 4053 4695 6063 8250 9402 |
| 0956 2275 3651 4890 6018 8052 9543 | 0515 2434 4086 4745 6274 8319 9493 |
| 0982 2403 3729 4917 6131 8152 9878 | 0704 2492 4212 4772 6306 8341 9582 |
| 1008 2450 3776 4982 6218 8404 9920 | 0747 2609 4286 4803 6370 8440 9638 |
| 1061 2561 3811 5055 6546 8454 9948 | 0856 2742 4326 5257 6443 8545 9986 |
| 1136 2729 3903 5144 6598 8455 | 0886 2749 4358 5472 6725 8588 |
| 1141 2770 3942 5176 6617 8508 | 1047 3096 4369 5525 6776 8590 |
| 1159 3200 3976 5248 6760 8527 | 1359 3263 4396 5734 6790 8804 |
| 1221 3219 4118 5415 6938 8766 | 1447 3282 4409 5827 6918 8840 |
| 1236 3248 4168 5481 6955 8790 | 1629 3676 4440 5870 7214 8854 |

ROSA DEAR GOLD FRIDAY
DrawDate on:09/06/23

| DAY - ROSA SERIES Dr No:190 | DAY - DEAR SERIES Dr No:190 |
|---|---|
| 1st Prize Rs.100000/- 717767 | 1st Prize Rs.100000/- 485321 |
| 2nd Prize Rs.7000/- 66470 | 2nd Prize Rs.7000/- 08886 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 28913 38813 48926 49460 54705 | 07488 33096 35578 40928 54814 |
| 62326 63630 77456 82838 97464 | 72385 77381 91692 97326 98270 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0276 0729 1121 1628 3386 4905 4926 | 0903 2698 3361 4436 4714 7098 7525 |
| 5452 8154 9596 | 7642 9646 9760 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1003 1230 1669 1818 2379 3675 4280 | 0130 0186 2394 3912 4115 4467 5598 |
| 7226 8451 9811 | 6595 7820 8900 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0073 2140 3678 4949 6553 7530 9005 | 0018 1614 3371 4645 6017 7409 8679 |
| 0100 2191 3784 4970 6587 7608 9036 | 0346 1881 3392 4996 6094 7480 9101 |
| 0306 2277 3786 5280 6678 7678 9271 | 0349 1916 3433 5021 6157 7503 9233 |
| 0602 2278 3873 5344 6813 7681 9416 | 0552 2291 3437 5074 6302 7583 9422 |
| 0622 2289 3915 5346 6866 7808 9604 | 0575 2369 3547 5084 6310 7604 9434 |
| 0881 2314 3948 5596 6903 8222 9647 | 0601 2568 3672 5206 6489 7786 9717 |
| 0988 2647 3982 5608 6988 8304 9767 | 0855 2647 3727 5425 6523 7926 9860 |
| 0994 3017 4150 5680 7007 8338 9781 | 1033 2735 3985 5450 6600 7927 9926 |
| 1083 3094 4421 5815 7069 8488 9880 | 1073 2796 4057 5502 6649 7985 9936 |
| 1097 3180 4489 5850 7072 8538 9952 | 1134 2984 4187 5559 6661 7989 9960 |
| 1266 3220 4512 5871 7082 8585 | 1197 3053 4309 5711 6718 8115 |
| 1361 3455 4545 5941 7164 8804 | 1258 3165 4325 5738 6805 8380 |
| 1627 3501 4680 5972 7212 8953 | 1263 3254 4425 5744 6934 8514 |
| 1927 3538 4743 6381 7373 8987 | 1293 3308 4430 5791 7235 8575 |
| 2088 3669 4899 6427 7529 8998 | 1466 3345 4497 5806 7402 8587 |

THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:09/06/23

| DAY - THANGAM SERIES Dr No:190 | DAY - VAIRAM SERIES Dr No:49 |
|---|---|
| 1st Prize Rs.100000/- 597487 | 1st Prize Rs.50000/- 229548 |
| 2nd Prize Rs.7000/- 15428 | 2nd Prize Rs.7000/- 75990 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 25083 29219 34895 44223 55902 | 07462 08235 16310 22966 24636 |
| 56642 56878 64691 76951 90628 | 49690 53581 68101 74098 83219 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0770 1101 1152 1735 2157 2720 3138 | 0187 1922 2494 3306 3957 4591 5787 |
| 3958 8573 9937 | 6631 6777 7945 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 2614 3139 3974 4355 4922 4945 5800 | 0238 0952 1008 1412 4416 4502 4739 |
| 6534 7683 8729 | 7025 7101 9481 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0066 1221 2721 4870 6111 7521 8935 | 0010 1249 2927 4642 6482 7656 8925 |
| 0105 1258 2793 5073 6117 7791 9186 | 0030 1281 2946 4772 6507 7827 8959 |
| 0220 1418 3137 5132 6368 7832 9194 | 0121 1293 3147 5009 6565 7861 8979 |
| 0280 1525 3241 5212 6587 7841 9265 | 0231 1563 3712 5014 6596 7962 9079 |
| 0284 1637 3308 5270 6614 7920 9293 | 0367 1775 3727 5379 6625 7985 9310 |
| 0414 1667 3537 5285 6630 8054 9328 | 0382 1938 3810 5404 6651 8014 9382 |
| 0467 1716 3551 5346 6707 8251 9349 | 0560 1965 3837 5580 6946 8158 9388 |
| 0479 1736 3955 5697 6947 8291 9388 | 0600 1985 3846 5606 7024 8248 9405 |
| 0490 1871 4179 5701 6963 8500 9772 | 0628 2001 4059 5704 7112 8304 9648 |
| 0517 1982 4198 5771 7037 8523 9989 | 0767 2155 4173 5830 7373 8393 9748 |
| 0565 2207 4228 5779 7131 8547 | 0822 2187 4182 5935 7392 8394 |
| 0590 2318 4325 5781 7157 8621 | 0903 2554 4260 5963 7455 8472 |
| 1127 2340 4594 5812 7207 8657 | 1099 2644 4287 6240 7527 8623 |
| 1142 2375 4674 5911 7375 8801 | 1176 2645 4457 6343 7596 8670 |
| 1157 2443 4740 6000 7519 8859 | 1207 2751 4625 6438 7612 8679 |

NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:09/06/23

| DAY - NALLANERAM SERIES Dr No:190 | DAY - MANI SERIES Dr No:49 |
|---|---|
| 1st Prize Rs.50000/- 719267 | 1st Prize Rs.50000/- 536346 |
| 2nd Prize Rs.7000/- 13391 | 2nd Prize Rs.7000/- 91785 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 20120 25194 34891 37957 62240 | 08633 10501 21113 37401 47088 |
| 75858 80957 89764 92820 94109 | 54967 68523 97037 99337 99424 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1062 3532 4552 5512 5575 5648 6318 | 0543 1977 2340 3477 3700 4604 5693 |
| 8259 8492 8790 | 8158 8313 9225 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 2654 2735 5735 6695 7752 8194 8981 | 1516 2190 3871 4740 5280 5397 7811 |
| 9345 9852 9988 | 7880 9214 9892 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0158 2031 3333 4681 6326 7645 8474 | 0024 2119 3352 4928 6115 7339 9054 |
| 0161 2227 3605 4696 6366 7668 8710 | 0110 2139 3438 5206 6195 7371 9124 |
| 0567 2283 3715 4831 6430 7734 8756 | 0170 2184 3621 5229 6323 7381 9293 |
| 0635 2286 3720 4929 6443 7770 8786 | 0219 2336 3706 5265 6327 7397 9446 |
| 0665 2369 3749 5063 6454 7771 8868 | 0370 2391 3889 5299 6353 7399 9538 |
| 0829 2605 4010 5129 6680 7846 9107 | 0868 2582 3930 5357 6368 7595 9568 |
| 0863 2659 4033 5301 6844 7931 9119 | 0936 2778 4138 5443 6378 7711 9643 |
| 0969 2726 4097 5459 7109 7954 9236 | 1036 2837 4166 5617 6402 7882 9667 |
| 1009 2770 4122 5678 7132 8241 9628 | 1064 2900 4212 5650 6488 7935 9843 |
| 1025 2871 4331 5809 7205 8260 9989 | 1111 3068 4305 5683 6710 8006 9967 |
| 1159 2915 4335 5959 7211 8344 | 1125 3086 4439 5760 6933 8330 |
| 1468 3093 4416 6030 7227 8364 | 1173 3223 4573 5791 6961 8960 |
| 1621 3160 4525 6214 7343 8375 | 1701 3228 4601 5885 7108 8984 |
| 1746 3224 4651 6222 7484 8402 | 1773 3256 4823 5915 7170 8997 |
| 1864 3256 4659 6272 7528 8456 | 1932 3262 4828 6071 7292 9041 |

KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:09/06/23

| DAY - KUMARAN SERIES Dr No:190 | DAY - VISHNU SERIES Dr No:190 |
|---|---|
| 1st Prize Rs.50000/- 558626 | 1st Prize Rs.50000/- 667714 |
| 2nd Prize Rs.7000/- 49407 | 2nd Prize Rs.7000/- 38645 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 14121 27673 30113 39589 39930 | 00914 01353 16226 23227 32197 |
| 43288 43315 68835 75260 94348 | 35107 37546 51546 74831 89262 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0555 0807 1177 1671 3586 5699 5706 | 1106 1413 1936 2653 3402 4095 6317 |
| 6331 6485 7747 | 6585 7142 8021 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 2444 2522 2816 4132 4293 4931 6468 | 0745 2293 3116 4241 5072 6105 7101 |
| 6573 6997 8759 | 7855 8065 8280 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0007 1273 3244 4735 6516 8143 9302 | 0111 1573 2599 3911 5196 6680 8751 |
| 0436 1379 3329 4840 6628 8203 9548 | 0262 1664 2603 3919 5202 6726 8977 |
| 0440 1514 3425 4847 6649 8253 9613 | 0269 1704 2836 4059 5287 6974 9058 |
| 0446 1625 3445 5066 6734 8304 9636 | 0273 1719 2923 4150 5681 7051 9067 |
| 0572 1778 3529 5163 6985 8335 9674 | 0294 1823 3123 4380 5742 7067 9166 |
| 0624 1799 3657 5179 7023 8433 9703 | 0316 1828 3126 4464 5951 7155 9322 |
| 0690 1824 3844 5281 7175 8475 9824 | 0785 1837 3246 4571 5978 7442 9476 |
| 0709 1892 3860 5334 7199 8536 9851 | 0902 1844 3389 4681 6056 7667 9557 |
| 0710 1992 4094 5447 7369 8544 9854 | 1226 1954 3432 4691 6096 7747 9798 |
| 0785 2104 4147 5553 7518 8580 9859 | 1277 2036 3487 4711 6117 8020 9976 |
| 0832 2273 4327 5689 7589 9079 | 1340 2084 3518 4719 6153 8060 |
| 0875 2416 4382 5904 7833 9103 | 1390 2117 3722 4812 6161 8165 |
| 0964 3055 4418 5918 7875 9155 | 1403 2144 3763 4851 6316 8253 |
| 0983 3068 4478 6232 7933 9185 | 1497 2226 3806 4861 6399 8434 |
| 1088 3111 4557 6314 8041 9245 | 1508 2363 3819 5044 6674 8640 |

SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:09/06/23


| SWARNALAXMI SERIES Dr No:190 | DAY - LION SERIES Dr No:49 |
|---|---|
| 1st Prize Rs.50000/- 417907 | 1st Prize Rs.50000/- 351326 |
| 2nd Prize Rs.7000/- 52993 | 2nd Prize Rs.7000/- 62437 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 17609 28429 28898 39806 41337 | 16304 27256 38189 49820 51894 |
| 52417 63504 74791 85452 96560 | 62657 73275 84495 95320 95987 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0706 2259 3116 3711 5027 5635 6097 | 1570 2476 2642 3014 4548 4963 5233 |
| 6417 6720 8895 | 5502 8513 8585 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0320 0374 2788 3478 4132 4711 4893 | 1638 2159 2708 3639 4282 6224 6962 |
| 5430 7315 9486 | 7693 8557 9071 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0038 2152 3271 4654 5656 7343 8876 | 0077 0909 2554 4397 5628 7341 8727 |
| 0046 2254 3339 4842 5853 7438 8922 | 0104 1093 2732 4463 5761 7412 8745 |
| 0241 2307 3387 4899 5877 7569 9085 | 0230 1142 2842 4541 5962 7583 8909 |
| 0510 2355 3410 4951 5918 7573 9378 | 0271 1261 2973 4946 6056 7723 8984 |
| 0603 2386 3584 5026 6115 7925 9428 | 0358 1331 3053 5003 6140 7910 9036 |
| 0850 2412 3653 5030 6420 8021 9498 | 0394 1404 3292 5082 6268 7975 9189 |
| 0910 2516 3681 5063 6652 8184 9619 | 0409 1668 3495 5278 6290 7993 9290 |
| 1130 2523 3846 5138 6832 8208 9621 | 0414 1713 3540 5283 6629 8030 9757 |
| 1176 2566 3865 5185 6863 8368 9837 | 0419 1885 3963 5286 6697 8122 9930 |
| 1183 2699 3874 5246 6912 8403 9898 | 0463 1946 3987 5305 6732 8309 9993 |
| 1282 2810 4030 5284 6982 8584 | 0470 2015 4195 5321 6749 8455 |
| 1416 2811 4044 5429 7052 8772 | 0506 2336 4241 5404 6788 8534 |
| 1442 3018 4118 5431 7123 8803 | 0698 2369 4285 5428 6887 8579 |
| 1443 3043 4144 5501 7160 8809 | 0750 2434 4314 5465 6987 8586 |
| 1520 3171 4227 5554 7258 8814 | 0860 2469 4328 5466 7108 8660 |

## ప్రజాప్రతినిధి కూడా కాని లోకేష్‌కు బ్లాక్ కమాండో భద్రత కావాలా?: మాజీ మంత్రి పేర్ని నాని



**విజయవాడ,జూన్ 9,ప్రభాతవార్త ప్రతినిధి:** నారా లోకేష్ కనీసం ప్రజా ప్రతినిధి కాకుండానే ,తనకు భద్రత కరువైందంటూ డ్రామాలాడటం ఏమిటనీ ఏపీ మాజీ మంత్రి, ఎంఎల్ఏ పేర్ని వెంకట్రామయ్య (నాని) ప్రశ్నించారు.ఆయన పాదయాత్ర చేస్తూ నోటికొచ్చినట్లు భద్రతా సిబ్బందిని ఇష్టం వచ్చినట్లు తిడుతున్నారన్నారు. సెల్ఫీ దిగనివ్వలేదని ఆయన పార్టీ కార్యకర్త కోడిగుడ్డు విసిరితే భద్రత కల్పించాలని గవర్నర్ ఫిర్యాదు చేయడం విడ్డూరమన్నారు.ఇటువంటి చవకబారు ట్రిక్కులతో జనాన్ని నమ్మించలేరన్నారు.పది మనుషులు కనబడితే ఇష్టం వచ్చినట్లు మాట్లాడే సంస్కారం లేని వ్యక్తి లోకేష్ అన్నారు.ఆయన మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుకు కొడుకు మాత్రమేనన్నారు. కనీసం పవన్ కల్యాణ్, కేఏ పాల్ మాదిరిగా ఏ పార్టీకి అధ్యక్షుడు కాదన్నారు.శుక్రవారం నాని మీడియాతో మాట్లాడుతూ ఏ హోదాలో నారా లోకేష్‌కు బ్లాక్ కమాండోలు ఇవ్వాలన్నారు. పోలీసులను అరేయ్,ఒరేయ్, పోరా అని ఆగౌరవంగా మాట్లాడే లోకేష్‌ను ఎవ్వరు గౌరవిస్తారన్నారు. సీఎం జగన్ మచిలీపట్టణం దగ్గరలో పాదయాత్ర చేస్తున్నప్పుడు ఉద్యోగులకు సీపీఎస్ రద్దు చేస్తానని వాగ్దానం చేసారన్నారు.అన్నట్లుగానే సీపీఎస్ రద్దు చేసి,వారికి మంచి చేసే రీతిలో జీపీఎస్‌ను అందుబాటులోకి తీసుకుని వచ్చారన్నారు.ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పినట్లు కాంట్రాక్టు ఉద్యోగుల సర్వీసులను రెగ్యులర్ చేస్తున్నారన్నారు.12వ పీఆర్సీని వేసారన్నారు. ఉద్యోగుల పట్ల ఇంత సానుకూల నిర్ణయం తీసుకున్న ప్రభుత్వం గతంలో ఏదీ లేదన్నారు. రాజకీయం కోసం తెలంగాణలో ఎవరో సీఎం చేసారని ఇక్కడ చేయడం లేదని స్పష్టం చేసారు. వైద్యవిధాన పరిషత్‌లో పనిచేసే ఉద్యోగులు గతంలో చాలా కష్టాలు పడేవారన్నారు. వైద్య విధాన పరిషత్ ఉద్యోగులకు పెన్షన్ రావాలంటే నరకం చూసేవారన్నారు.రాష్ట్రంలో 13వేల మంది వైద్య విధాన పరిషత్ ఉద్యోగులను ప్రభుత్వంలో కలిపారని వెల్లడించారు. సీఎం జగన్ ఎన్నిక ప్రణాళికను పవిత్ర గ్రంధంగా భావిస్తామన్నారు. ప్రణాళికలోని వాగ్దానాలన్నింటిని అమలు చేయాలనే లక్ష్యంతో ముందుకు అడుగులు వేస్తున్నామన్నారు. 98శాతం వాగ్దానాలను నేరవేర్చామన్నారు.

## సీఎం జగన్‌కు కృతజ్ఞతలు తెలిపిన ఉద్యోగ సంఘాల నేతలు



శుక్రవారం సీఎం జగన్‌తో ఉద్యోగ సంఘాల నాయకులు

**విజయవాడ,జూన 9ప్రభాతవార్తప్రతి నిధి:** ఏపీ ఎన్జీవోస్‌తో సహా వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు శుక్రవారం సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డిని కలుసుకున్నారు. 12వ పీఆర్సీ ఏర్పాటు,సీపీఎస్ రద్దు, జీపీఎస్‌ను అందుబాటులోకి తీసుకుని రావడం కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యల పరిష్కారం,పలురాయితీలు కల్పన తదిత రంశాల పరిష్కారం చేసేందుకు నిర్ణయం తీసుకున్నందుకు సీఎం జగన్ ఉద్యోగ సం ఘాల నాయకులు కృతజ్ఞతలను తెలిపారు. ఆయనను సత్కరించి, తమ అభిమానాన్ని చాటుకున్నారు.అనంతరం ఏపీ ఎన్జీవో అధ్యక్షుడు బండి శ్రీనివాస్ మీడియాతో మాట్లాడుతూ కేబినేట్‌లో కొత్త వేతన సవరణ కమిటీని ప్రకటించినందుకు సీఎం జగన్‌కు కృతజ్ఞతలు తెలి పారు.కాంట్రాక్ట్ ఉద్యోగుల సర్వీసులను క్రమబద్ధీకరించడంలో కృషి చేసిన మంత్రుల కమిటీ సభ్యులకు,సీఎస్ కెఎస్ జవహర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.కాంట్రాక్ట్ ఉద్యో గులు 25 యేళ్ళుగా పనిచేసినా చనిపోతే మటి ఖర్చులు ఇవ్వలేని పరిస్థితి గతంలో ఉందన్నారు. కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరించినందుకు సీఎం జగన్‌కు ధన్యవాదాలు తెలిపారు. జీపీఎస్ ద్వారా ఫించన్ ఇస్తామని సీఎం చెప్పారన్నారు. ఉద్యోగసంఘాలు అమ్ముడు పోయాయని కొందరు విమర్శలు చేసారన్నారు.వారందరు ఒక్కటి గుర్తుంచు కోవాలన్నారు.సమస్యలపై ఉద్యోగసంఘాలు అంకితభావంతో పనిచేస్తాయన్నారు.తాము సమస్యలపరిష్కారంకోసం ఎలాంటి త్యాగాలకైనా సిద్ధమ న్నారు. ఉద్యోగులసంఘం నాయకులు శివారెడ్డి,సచివాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు వెంకట్రామిరెడ్డి తదితర నాయకులు సిఎంకు ధన్యవాదాలు తెలిపారు.



శంకర మఠంలోకి పీఠాధిపతికి స్వాగతం పలుకుతున్న దృశ్యం

## కంచి కామకోటి పీఠాధిపతుల ఆధ్వర్యంలో విజయయాత్ర

**కర్నూలు కలెక్టరేట్,జూన్ 9,ప్రభాతవార్త:** కంచి కామకోటి పీఠం పీఠాధిపతులు జగద్గురు శంకర విజయేంద్ర సరస్వతీ శంకరాచార్య స్వామి వారు సంకల్పించిన విజయయాత్ర శుక్రవారం కర్నూలుకు చేరుకుంది. ఈ సందర్భంగా స్వామి వారికి జిల్లా బ్రాహ్మణ సంఘం, అఖిల భారత కరివేణ నిత్యాన్నదాన సత్రం వారు స్వామి వారికి పూర్ణకుంభంతో కర్నూలులోని శంకరమఠంలోకి ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా జిల్లా బ్రాహ్మణ సంఘం సెక్రటరీ రాజశేఖర్‌రావు మాట్లాడుతూ విజయేంద్ర సరస్వతి శంకరాచార్య స్వామి వారు జూన్ 8వ తేదీ నుండి సెప్టెంబరు 29వ తేదీ వరకు విజయయాత్ర బెంగళూరు నుండి వారణాసి వరకు జరుగుతుందని తెలిపారు. స్వామి వారు 25సం॥ల క్రితం కర్నూలుకు విచ్చేశారని మళ్లీఇప్పుడు వచ్చి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారన్నారు. స్వామి వారి విజయ యాత్రలో భాగంగా కర్నూలులో మొదట గోరక్షణశాలను సందర్శించి గోపూజ నిర్వహించారు. అనంతరం ఉదయం 10గంటల నుండి శ్రీ మహాత్రిపుర సుందరి సమేత చంద్రమౌళేశ్వర స్వామి పీఠం పూజ అలాగే సాయంత్రం 6గంటలకు పూజ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పెద్దఎత్తున భక్తులు పాల్గొని స్వామి వారి ఆశీస్సులు పొందారు. విచ్చేసిన భక్తులకు అన్నదాన వసతి కల్పించారు.

**విజయయాత్ర సాగేది ఇలా..:-** జూన్ 10,11వ తేదీల్లో జుండిగల్ మహావిద్య పీఠం నందు,11 నుండి 13వరకు వరంగల్ శ్రీ విద్యారసస్వతి దేవాలయంలో,14 నుండి 17వ తేదీ వరకు నిజామాబాద్ కన్యకాపరమేశ్వరి దేవాలయం,18న నిర్మల్ బ్రాహ్మణ సేవా సంఘం కళ్యాణ మండపంనందు, 19 నుండి 20వరకు అదిలాబాద్ రామాలయంనందు స్వామివారు తెలంగాణలో పర్యటించడం జరుగుతుంది. స్వామి విజయయాత్ర తెలంగాణ, మహారాష్ట్ర,మధ్యప్రదేశ్,ఉత్తరప్రదేశ్ మీదుగా కొనసాగుతుంది.అలాగే జూలై3న ప్రయాగ్ రాజ్ క్షేత్రంలో వ్యాసపూజ నిర్వహి స్తున్నారు. సెప్టెంబరు 29న చతుర్మాసంపూజా కార్యక్రమం వారణాసిలో జరుగుతుం దని అఖిలభారత కరివేణ నిత్యాన్నదాన సెక్రటరీ డాక్టర్ వేణుగోపాల్ తెలిపారు.

## నో ఫ్లైజోన్..నిబంధనలు హుష్!

### పదిరోజుల్లో మూడు సార్లు తిరుమల ఆలయంపై విమానం చక్కర్లు: ఆందోళనలో భక్తులు



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** ఉన్నతాధికారుల ఉదాసీనత, నిబంధనలు అతిక్రమించినా పట్టించుకునేవారే లేకపోతుండటం, పైకి ధర్మోపన్యాసాలు చేస్తూ లోలోపల వైఖరిని ఆగమాలను తిలోదకాలిస్తున్నా కనీసంగా ప్రశ్నించేవారే సాహసం చేయలేకపోవడం వెరసి కలియుగప్రత్యక్షదైవమ్ ఏడుకొండల వెంకన్న ఆలయంపైభాగాన పదిరోజుల్లో మూడుసార్లు విమానం చక్కర్లు కొట్టడం దుమారం రేపుతోంది. తిరుమల ఆలయంపై భాగాన విమానాలు, హెలికాప్టర్లు ప్రయాణించడం మాటల్లో నిషేధించిన ఆచరణలో అమలుకు నోచుకోలేకపోతోంది. అయితే తరచూ విమానాలు కడప,తిరుపతి రేణిగుంట విమానాశ్రయాల నుంచి టేకాఫ్ అయ్యి హైదరాబాద్, విజయవాడ, చెన్నైవైపు ప్రయాణించే సమయంలో దిశమార్చి తిరుమల ఆలయం మీదుగా వెళుతున్నాయి. ఇది పూర్తిగా ఆలయ నిబంధనలకు విరుద్ధం. అంతేగాక ప్రసిద్ధ హిందూపుణ్యక్షేత్రం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయం ఆనందనిలయం ఉత్తరంవైపు సాక్షాత్తు స్వామి వారు విమానవేంకటేశ్వరుడుగా కొలువై ఉండటం ఒకటయితే తిరుమల ఆలయ భద్రత దృష్ట్యా విమానాలు ఆలయం పైభాగాన ప్రయాణించడం పూర్తిగా నిషేధించారు. ఇదే నేపథ్యంలో రెండు దశాబ్ధాల క్రిందట కేంద్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ,రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు తిరుమల ఆలయంపై నోఫ్లైజోన్‌గా ప్రకటించాయి. అయితే కొంతకాలం ఈ నిబంధనలు పక్కాగా అమలయ్యాయి. ఆ తరువాత తరచూ విమానాలు తిరుమలేశుని ఆలయంపైభాగాన చక్కర్లు కొడుతుండటం భద్రత వైఫల్యాలను కొట్టొచ్చినట్లు తెలియజేస్తోంది. ఇప్పటికే తిరుమల ఆలయంలోపల ఏకంగా ఓ భక్తుడు సెల్‌ఫోన్‌తో ఆనందనిలయంలో బంగారువాకిలి దాటుకుని జయవిజయుల వరకు రావడం, ఆ తరువాత ఆనందనిలయాన్ని పూర్తిగా సెల్‌ఫోన్‌లో వీడియోచిత్రీకరించడం తెలిసిందే. ఈ ఘటన 24గంటల తరువాత వెలుగుచూడటంతో అప్పట్లో పెద్ద సంచలనం కలిగించింది. అంతేగాక ఏకంగా ఓ కాంట్రాక్టు పారిశుధ్యకార్మికుడు ఏకంగా 40 గ్రాముల గంజాయిని తీసుకుని వైకుంఠమ్ 2క్యూకాంప్లెక్స్‌లోనికి జొంబడ్డాడు. తరచూ తిరుమలకొండపై మద్యం,మాంసం,గంజాయి పట్టుబడుతు న్నాయి. ఈ నేపథ్యంలో విమానాలు ఆలయంమీదుగా చక్కర్లు కొట్టడం కూడా కలవరపరిచే అంశంగా మారింది. దీనిపై పలు దఫాలుగా టిటిడి ఉన్నతాధికారులు తీవ్రంగా స్పందించి కేంద్రంలోని విమానయానశాఖ,హోంశాఖలను సంప్రదించి ఇలాంటివి పునరావృతం కాకుండా చూడాల్సిన అవసరం ఉన్నా తమ పబ్బం గడుపుకునేందుకు సమయం సరిపెట్టేస్తున్నారనే విమర్శలు టిటిడి ఉద్యోగవర్గాల్లో,భక్తుల్లో బహిరంగంగా వ్యక్తమవుతున్నాయి. గతంలోనూ ఒకసారి మూడు హెలికాప్టర్లు ఆలయం గగనతలంపై చక్కర్లు కొట్టాయి. తరచూ విమానాలు దిశ మార్చుకుని ఆలయంమీదుగా వెళుతున్నాయి. ఇవన్నీ ఆందోళన కలిగించే విషయాలు. హిందూ ఆలయం తిరుమల వేంకటేశ్వర స్వామి వారి పవిత్రతను, ఖ్యాతిని పరిరక్షిస్తామని ప్రకటనలు చేస్తున్న అధికారులు మాత్రం అందుకు భిన్నంగా పనితీరుసాగిస్తున్నారనేది స్పష్టమవుతోంది. ఇప్పటికైనా టిటిడి ఉన్నతాధికారులు, ధర్మకర్తలమండలి తిరుమలపై నోఫ్లయింగ్ జోన్ చట్టం తీసుకు వచ్చేదిశగా కృషి చేస్తారేమో వేచిచూడాల్సిందేనని వెంకన్న భక్తులు అభిప్రాయ పడుతున్నారు.

## ధర్మకర్తల మండలి సమావేశం అంటే ఆలయ సిబ్బందికి ఇంత నిర్లక్ష్యమా?

### ఇఒకు అస్వస్థత? ఎంఎల్ఏ అందుబాటులో లేకనా?

**శ్రీకాళహస్తి,జూన్ 9 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి సమావేశం వాయిదా పడింది.కారణం చెప్పే దిక్కులేదు. శుక్రవారం మూడు నెలల తరువాత ఏర్పాటు చేసిన సమావేశం కూడా జరగలేదు. 40 అంశాలతో భారీగా ఆజెండాను తయారు చేసారు. ఏప్రిల్ 15న ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు రాతపూర్వకంగా ఇఒను కోరారు.అయితే సుహాస్యాక్క కుదరదన్నట్లు పట్టించుకోలేదు. విమర్శలు రావటంతో ఎట్టకేలకు శుక్రవారం సమావేశం ఏర్పాటు చేసారు. ఇందుకు ధర్మకర్తల మండలి సభ్యులు సమాయత్తమయ్యారు.



కానీ శుక్రవారం ఉదయమే సమావేశం కోసం కార్యాలయానికి ఇఒ వచ్చినట్లు సమాచారం. అయితే ఆయనకు హఠాత్తుగా విరోచనాలు ప్రారంభమైనట్లు స్థానికంగా పాత నెల్లూరుబస్టాండు వద్ద ఉన్న ఓ డాక్టర్ వద్దకు వెళ్ళగా ఆయన తన వల్ల కాదని తిరుపతికి వెళ్ళాలని సూచించినట్లు ఇఒ చైర్మెన్‌కు సమాచారం ఇచ్చినట్లు చర్చించుకుంటున్నారు.

**బోర్డు సభ్యుల్లో తీవ్ర అసంతృప్తి:** శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి సమావేశం వాయిదా పడటంపై పలు విమర్శలు చోటు చేసుకున్నాయి.సరైన కారణాల్లేకుండానే సమావేశం వాయిదా పడటం బోర్డు సభ్యుల్లో తీవ్ర అసంతృప్తిచోటు చేసుకుంది.కనీసం సమావేశం ఎందుకు వాయిదాపడిందో కూడా ఎవరికి తెలియదు. కానీ మధ్యాహ్నం 12 గంటల నుంచి 3గంటల వరకు సభ్యులున్నారు. ఎంచక్కా చైర్మెన్‌లో కలసి భోజనం చేసి ఎవరికి వారు వెళ్ళారు. అధికారుల తీరుపై సభ్యులు చైర్మెన్ వద్ద అసహనం వ్యక్తం చేసినట్లు సమాచారం.తాము పేరుకుమాత్రమే సభ్యులమనే అసంతృప్తిని చైర్మెన్ వద్ద వ్యక్తం చేసారు.ధర్మకర్తల మండలి ఏర్పడిన తరువాత 15 నెలల్లో కేవలం అధికారికంగా మూడే మూడు సమావేశాలు మాత్రమే అధికారులు జరిపారు. శుక్రవారం సమావేశంలో తాము ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై అధికారులను నిలదీయటానికి సిద్ధమయ్యారు. ప్రధానంగా ఓ ఔట్ సోర్సింగ్ ఉద్యోగి పెత్తనంపై గుర్రుమన్నారు.

**అసలు కారణమేమిటి?:** శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి సమావేశం వాయిదా పడటానికి అసలు కారణాలేమిటి? అని చర్చించుకుంటున్నారు.ఇఒకు అస్వస్థత అనే కుంటి సాకులతో సమావేశం వాయిదా వేయటంలో అసలు రహస్యమేమిటనే చర్చ చోటు చేసుకుంది. ఇఒకు అస్వస్థతా? లేక శాసనసభ్యుడు అందుబాటులో లేకపోవటమా? అనేది చర్చనీయాంశంగా మారింది.సమావేశంను నాయకుల అనుమతితోనే ఏర్పాటు చేస్తారనేది జగమెరిగిన సత్యమే. నెలల తరబడి నిరీక్షించి ఏర్పాటు చేసిన సమావేశం వాయిదా పడినట్లు కూడా అధికారులేవరో ఒకరు లేదా చైర్మెన్ ప్రకటించాల్సి ఉంది. కానీ ఎందుకో ఆ దిశగా జర గలేదు. సమావేశానికి కనీసం అధికారి కాదు కదా అటెండర్‌కూడా హాజరు కాలేదంటే అధికారుల జవాబుదారి తనం ఏమిటో? అర్ధమౌతుంది.

## టిడిపి హయాంలోనే సీమ ప్రాంతానికి అన్యాయం

### ఈవెంట్ మేనేజ్‌మెంట్‌లా లోకేష్ పాదయాత్ర: ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

**కడప కార్పొరేషన్, జూన్ 9, ప్రభాతవార్త:** రాయలసీమ ప్రాంతం పూర్తిగా నిర్లక్ష్యానికి గురైంది తెదేపా పాలనలోనే అని రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి విమర్శించారు. బాబు పాలనలో ఎటువంటి అభివృద్ధి రాయలసీమలో చేయలేదని మండిపడ్డారు. ఇప్పుడు యువగళం పాదయాత్ర పేరుతో తెదేపా యువనేత నారా లోకేష్ రాయలసీమ డిక్లరేషన్ గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. శుక్రవారం కడప వైకాపా కార్యాలయంలో పాత్రికేయులతో ఎమ్మెల్యే మాట్లాడుతూ 14 సంవత్సరాలు సీఎంగా పని చేసిన చంద్రబాబునాయుడు రాయలసీమలో ఎటువంటి అభివృద్ధి చేయలేదని ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. రాయలసీమ వాసులను ఫ్యాక్షనిస్టులుగా, రౌడీలుగా, గూండాలుగా చిత్రీకరించారని తెదేపా నేతలపై మండి పడ్డారు. కర్మాగారాలు నెలకొల్పలేదని, తాగునీటి ప్రాజెక్టుల ఊసే లేదన్నారు. కేవలం శంకుస్థాపనలకే జలాశయాలు పరిమితం చేశారని విమర్శించారు. వైఎస్.రాజశేఖర్‌రెడ్డి సీఎం అయ్యాక సాగునీటి ప్రాజెక్టులను 85% పూర్తి చేశారని గుర్తు చేశారు. ఎన్టీఆర్ ప్రారంభించిన తెలుగు గంగ ప్రాజెక్టును వైఎస్ఆర్ పూర్తి చేయడం జరిగిందన్నారు. గాలేరు-నగర సుజల స్రవంతి ప్రాజెక్టును పూర్తి చేశారన్నారు. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ సామర్థ్యాన్ని పెంచిన ఘనత వైఎస్ఆర్‌కే దక్కిందన్నారు. రాష్ట్రంలో వైకాపా అధికారంలోకి వచ్చాక పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేశామన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రాన్ని అన్ని విదాలుగా అభివృద్ధి చేస్తున్నారని కీర్తించారు. తెదేపా యువనేత నారా లోకేష్ ప్రభుత్వంపై బురద జల్లుతున్నారని విమర్శించారు. ఈవెంట్ మేనేజ్‌మెంట్ మాదిరిగా పాదయాత్ర కొనసాగుతోందని కేవలం సాయంత్రం పూట మాత్రమే పాదయాత్ర చేస్తున్నారని ఎద్దేవాచేశారు. ఆయన పాదయాత్ర సెల్ఫీలకే పరిమితమైందన్నారు.సంఘాల వారీగా మాట్లాడి కులసంఘాల మధ్య చిచ్చు పెట్టడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో సోషల్ వెల్ఫేర్ కార్పొరేషన్ ఛైర్మన్ పులి సునీల్‌కుమార్,వైకాపా నాయకులు కోలా కొండయ్య తదితరులు పాల్గొన్నారు.



శుక్రవారం కడప కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి

## తొమ్మిదేళ్లలో సాధించిన ప్రగతిని చెప్పేందుకే బహిరంగ సభలు

### తిరుపతిజిల్లాలోని శ్రీకాళహస్తిలో నేడు బహిరంగ సభ

### ఏర్పాట్లను పరిశీలించిన సోమువీర్రాజు

**శ్రీకాళహస్తి,జూన్ 9 ప్రభాతవార్త:** భారత దేశ చరిత్రలో గతంలో ఏ ప్రధాని హయాంలోనూ సాగని అభివృద్ధి సంక్షేమ పథకాలకు సంబంధించి ప్రజలకు వివరించటానికి దేశ వ్యాప్తంగా బహిరంగ సభలను నిర్వహి స్తున్నట్లు రాష్ట్ర అధ్యక్షుడు సోమూ వీర్రాజు తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ శ్రీకాళహస్తిలో శనివారం పార్టీ అధ్యక్షుడు జెపి నడ్డా హాజరౌతారని వివరించారు.ఈ మేరకు శ్రీకాళహస్తిలోని బేరివారి మండపం వద్ద ఏర్పాటు చేసిన బహిరంగ సభా స్థలిని, అలాగే వేదికను పరిశీలించారు.ఆయన ఇక్కడే రెండు రోజులుగా బస చేసి ఏర్పాట్లును పర్యవేక్షిస్తున్నారు. అలాగే పట్టణంలో బహిరంగసభకు సంబంధించిన ప్రచారాన్ని స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. బహి రంగసభను విజయవంతం చేయటానికి రాష్ట్ర మీడియా ప్రతినిధి, శ్రీకాళహస్తి ఇన్‌చార్జి కోలా ఆనంద్‌కుమార్‌కు బాధ్యతలు అప్పగించారు. ఆయన తనదైన శైలిలో ఏర్పాట్లు, ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. ఇప్పటికే పట్టణంలో బిజెపి జెం డాలు,బ్యానర్లు, ఇంటింటికి బిజెపి అందిస్తున్న పథకాలకు సంబందించిన కరపత్రాలను చేర్చారు.



శుక్రవారం మీడియా సమావేశంలో మాట్లాడుతున్న సోము వీర్రాజు

**9ఏళ్ళలో ప్రపంచ దేశాల్లో భారత దేశానికి గుర్తింపు:** 9 సంవత్సరాల నరేంద్రమోదీ ప్రధానిగా భారత దేశ ఔన్నత్యాన్ని ప్రపంచ దేశాల అగ్రభాగాన చేర్చారని సోమూ వీర్రాజు వివరించారు. దేశంలో సాధించిన ప్రగతిని ప్రతి ఇంటికి తెలియజేయటానికి భారత దేశంలోని అన్ని పార్లమెంటు నియోజకవర్గాల్లో బహిరంగసభలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. దేశ వ్యాప్తంగా సాధించిన ప్రగతి, సంక్షేమ కార్యక్రమాలను బహిరంగసభల్లో వివరిస్తున్నట్లు తెలిపారు. భారత దేశాన్ని ఆర్థికంగా నిలదొక్కుకోవటానికి చేపట్టిన పథకాలు,కృషిని వివరించారు.భారత దేశంలోని సామాన్యులకు అందిస్తున్న విద్యా, వైద్య,సామాజిక రంగాల్లో సాధించిన ప్రగతిని ఆంధ్ర రాష్ట్రంలోని 26జిల్లాలో బహిరంగ సభల ద్వారా తెలియజేయటానికి ప్రయత్నిస్తున్నామని తెలిపారు. కేంద్రమంత్రి భారతీ పవార్ గుంటూరు, కృష్ణాజిల్లాలో సభలను నిర్వహించామన్నారు. పుణ్యక్షేత్రాలకు నిలయమైన తిరుపతి జిల్లాలో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన శ్రీకాళహస్తిలో పార్టీ జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా పాల్గొననున్నట్లు వివరించారు.

**దేశవ్యాప్తంగా బహిరంగ సభలు:** 9 సంవత్సరాల్లో భారత ప్రధాని సాధించిన ప్రగతి,సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించటానికి బహిరంగ సభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.తిరుపతి జిల్లాలో జెపి నడ్డా, ఈ నెల 11న విశాఖపట్టణంలో అమిత్‌షా, అలాగే మురళీధరన్ మూడు జిల్లాల్లో బాధ్యత వహిస్తున్నట్లు సోమూ వీర్రాజు వివరించారు.ఈ నెల 20నుంచి 30 వరకు ప్రతి ఇంటికి మోదీ సంక్షేమ పథకాల వివరాలను తెలుపుటకు కరపత్రాలను సిద్ధం చేసామన్నారు. పరిపాలనపై అభిప్రాయం తెలుసుకోవటానికో మిస్ కాల్ వస్తుందని వివరించారు. 26జిల్లాలో 50లక్షల మందికి సమాచారం ఇవ్వటానికి ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నట్లు వివరించారు. ప్రతి అసెంబ్లీ పరిధిలో 500 మందితో బహిరంగ సభలు నిర్వహణకు మరో ప్రక్రియ సాగుతుందన్నారు. అలాగే పార్లమెంటు నియోజకవర్గ స్థాయిలో వేయ్యి మంది కార్యకర్తలను ఎంపిక చేసి పార్టీ ప్రముఖులు వచ్చినపుడు వారితో మేమేకం కావటానికి రూపకల్పన చేసామన్నారు.శనివారం శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో జెపి నడ్డా బహిరంగ సభ సాయంత్రం 5గంటలకు ఏర్పాటు చేసామన్నారు.ఈ బహిరంగ సభకు రాష్ట్ర ప్రతినిధులు హాజరౌతారని తెలిపారు.

## తిరుమల రెండోఘాట్‌లో ప్రమాదం

**తిరుమల,జూన్ 9ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతి నుంచి తిరుమలకు వస్తున్న వ్యాన్ అదుపుతప్పి కొండగోడను ఢీకొంది. ఈ ప్రమాదం జరిగినపుడు వ్యాన్‌లో భక్తులు ఎవరూ లేకపోవడం విశేషం. శుక్రవారం ఉదయం తిరుపతి అలిపిరి తనిఖీ కేంద్రం నుంచి ఓ వ్యాన్ తిరుమలకు వస్తుండగా రెండోఘాట్‌లో అదుపుతప్పి గోడను ఢీకొంది. దీంతో వాహనం పక్కనే ఉన్న కాల్వలోకి ఒరిగిపోయింది. దీంతో ఘాట్‌లో తిరుమలకు వచ్చే వాహనాలు ఆగిపోయాయి. సమాచారం అందుకున్న విజిలెన్స్ సిబ్బంది చేరుకుని వాహనాన్ని తొలగించడంతో ట్రాఫిక్ క్లియర్ అయ్యింది.

## అంచనాలకు మించి భక్తులు: బస సదుపాయాల్లేక తిప్పలు

### సమాచారం ఇవ్వటంలో దేవస్థానం విఫలం



పట్టణ నడిబొడ్డులోని కృష్ణారెడ్డి మండపం

**శ్రీకాళహస్తి,జూన్ 9 ప్రభాతవార్త:** తిరుపతిజిల్లా శ్రీకాళహస్తీశ్వరాలయానికి వారాంతంలో అంచనాలకు మించి భక్తులకు వస్తున్నారు.శుక్రవారం భక్తులు ఓ మోస్తరుగా వచ్చారు. భక్తుల సమస్యలపై చర్చించుటకు ఏర్పాటు చేసిన ధర్మకర్తల మండలి సమావేశం ఆలయ కార్యనిర్వహణాధికారికి అస్వస్థతతో వాయిదా పడింది. అయితే ధర్మకర్తల మండలి సమావేశం కు కనీసం ఏ ఒక్క సిబ్బంది రాకపోవటం చర్చనీయాంశంగామారింది. సాధారణంగా శాసనసభ్యుడు ముఖ్య అతిధిగా జరిగే సమావేశంలో శుక్రవారం ఎంఎల్ఏ అందుబాటులో లేకపోవటంతోనే సమావేశం వాయిదా పడిందనే విమర్శలు చోటు చేసుకున్నాయి.

**అధికార యంత్రాంగం విఫలం:** వారికి బస సదుపాయం కల్పించటంలో అధికార యంత్రాంగం విఫలమౌతుంది. అయితే దేవస్థానం కు సంబంధించిన బస సదుపాయాల కల్పనలోనూ, సమాచారం ఇవ్వటంలో విఫలమౌతున్నారు.దాంతో వచ్చిన భక్తులు తిప్పలు పడుతున్నారు.ముఖ్యంగా చెన్నై నుంచి శనివారం తమ కార్యాలయాల పనులు ముగించుకొని భక్తులు ఆదివారం స్వామిఅమ్మవార్లసేవల్లో పాల్గొనటానికి పరుగులు తీస్తు న్నారు.ఈ మేరకు తమిళనాడు ఆర్‌టిసి శుక్రవారం రాత్రి నుంచి కంటిన్యూగాబస్సులు నడుపుతుంది. అయితే వచ్చిన వారికి సమాచారంఅందించటంలోదేవస్థానంవిఫలమౌతుంది.

**కృష్ణారెడ్డి మండపంలో సెంట్రల్ రిసెప్షన్‌కు అభ్యంతరాలేమిటి?:** శ్రీకాళహస్తి పట్టణ నడిబొడ్డులో ఇటు తిరుపతి, అటు నెల్లూరు, ఇంకోక వైపు చెన్నై మరోవైపు కర్నాటక నుంచి వచ్చే బస్సులు వెళ్లె బస్సులకు కృష్ణారెడ్డి మండపం కేంద్రం.సువిశాలమైన మండపం ఉంది. గతంలో ఇక్కడ దేవస్థానం సమాచార కేంద్రంతో పాటు భద్రతా వలయంను ఏర్పాటు చేసారు.మరమ్మత్తుల పేరుతో అన్ని ఖాళీ చేయిం చారు. తరువాత తాళాలు తగిలించి పెట్టారు. ఇక్కడ దేవస్థానం సెంట్రల్ రిసెప్షన్ ఏర్పాటు చేస్తే భక్తులకు ఎంతో సదుపాయంగా ఉంటుంది. కానీ ఎందుకో దేవస్థానం అధికా రులు,పాలకులు ఆ దిశగా స్పందించటం లేదు. ఇందులో ఆంతర్యమేమిటన్నది చర్చనీయాంశంగా మారింది. ఇక్కడ సెంట్రల్ రిసెప్షన్‌ను ఏర్పాటు చేస్తే దేవస్థానంకు సంబంధించి నలుమూలల ఉన్న బస సదుపాయాలకు సంబంధించి ఇక్కడే బుక్ చేయవచ్చు. దేవస్థానంకు సుమారు 300 గదులు సత్రాల్లో ఉన్నాయి. కానీ అవి ఎక్కడ ఉన్నాయి? అనేది వినియోగదారులకు తెలియదు.దాంతో నాలుగుమాడా వీధుల్లోని ప్రైవేటు లాడ్జిల్లో దిగుతున్నారు. వారంతంలో ఇక్కడ లాడ్జిల రేట్లు సామాన్యులకు అందుబాటులో ఉండటం లేదు.దేవస్థానం పట్టించుకోదు. పాలకులు స్పందించరు. భక్తుల పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది. ఇక్కకు వచ్చే భక్తులకు ఓ వైపు బస సదుపాయం మరో వైపు ఆలయంలో దర్శనాలకు దళారుల ఇష్టారాజ్యంగా మారింది. మరో వైపు పూజలకు అవసరం లేని సామగ్రిని


**FORM NO.14**
**{See Regulation 33(2)}**

**IN THE DEBTS RECOVERY TRIBUNAL AT VISAKHAPATNAM**
Ground & 1st Floor, 31-31-21, Sri Narayana Bhawan, Sai Baba Street, Dabagardens, Visakhapatnam-530020.

**R.P. No.446 of 2018 in OA No. 353 of 2017**

**Between:**
**Canara Bank, Chettivanipalem Branch, Gajuwaka, Visakhapatnam.** ...Certificate Holder
**Versus**
**Smt. Nannayabhattu Aparna and another** ..Certificate Debtors

**DEMAND NOTICE**

**To**
1) **Smt. Nannayabhattu Aparna, W/o N. Balaji Raju,** D.No.31-50-10/84, Laxminarasimha Gardens, STBL, Kapujaggarajupeta, Visakhapatnam-46. ...**CDR-1**
2) **Mr. Nannayabahattu Balaji Raju, S/o N. Venkayya Raju,** D.No.31-50-10/84, Laxminarasimha Gardens, STBL, Kapujaggarajupeta, Visakhapatnam-46 ...**CDR-2**

In view of the Recovery Certificate dt. 01-08-2018 issued in O.A. No.353 of 2017 passed by the Presiding Officer, DRT, Visakhapatnam an amount Rs. **21,14,772.38 ps/- (Rupees Twenty One Lakhs Fourteen Thousand Seven Hundred Seventy Two and Thirty Eight Paisa Only)** is due against you together along with future interest @9.50 % per annum with monthly rests on the above said amount from 01-05-2017 till the date of payment / realization and also costs of the Original Application.
You are hereby called upon to deposit the above sum within 15 days of the receipt of the notice, failing which the recovery shall be made as per rules.
In additions to the sum aforesaid you will be liable to pay:
(a) Such interest as is payable for the period commencing immediately after this notice of the execution proceedings.
(b) All costs, charges and expenses incurred in respect of the service of this notice and other process that may be taken for recovering the amount due.

**(GIVEN UNDER MY HAND AND THE SEAL OF THIS TRIBUNAL AT VISAKHAPATNAM ON THIS DAY 15th Dec, 2020).**
**(B.N.S.V.S.K. Bangarraju) Recovery Officer**
**Debts Recovery Tribunal, Visakhapatnam**



**BEFORE THE DEBTS RECOVERY TRIBUNAL AT VISAKHAPATNAM**
# 31-31-21, Ground & 1st Floor, Sri Narayana Bhavanam, Sai Baba Street, Dabagardens, Visakhapatnam-530020, Andhra Pradesh.

**O.A. 698/2023**

**Between:**
**Union Bank of India erstwhile Corporation Bank,** Rep. by its Authorized Officer and Senior Manager, D.no.29-2-35, G.Floor, Amaravathi Complex, Opp. Dist Court, Jagadamba Circle, Visakhapatnam-530020 ... **APPLICANT BANK**
**And:**
1. **M/s. Raghava Automobiles, Proprietor G. Srinivasa Rao,** Dr. No.233-3, Kakarpally, SBTL Visakhapatnam, Visakhapatnam-531055, A.P.
2. **G.Srinivasa Rao, S/o Gorrpati Samba Sivarao,** Plot No. 94/A, IDA, E-Block, Auto Nagar, Visakhapatnam-530012. ...**DEFENDANTS**

**SUBSTITUTE SERVICE OF SUMMONS FOR PAPER PUBLICATION TO D1**
WHEREAS OA/698/2023 was listed before Hon'ble Presiding Officer/ Registrar on 30-6-2023.
WHEREAS this Hon'ble Tribunal is pleased to issue summons/ notice on the said application under section 19(4) of the Act, (OA) filed against you for recovery of debts of **Rs. 1,13,02,904** (Rupees one crore thirteen lacks two thousand nine hundred four only) (application along with copies of documents etc., annexed).
In accordance with sub-section (4) of Section 19 of the Act, you, the defendants are directed as under:-
(i) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
(ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application;
(iii) You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties:
(iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest is created and/ or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
(v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.
(vi) You are also directed to file the written statement with a copy thereof furnished to the applicant and to appear before Presiding Officer / Registrar on **30-06-2023** at 10:30 A.M. failing the application shall be heard and decided in your absence.
**Given under my hand and the seal of this tribunal on this date: 08/06/2023.**
**Signature of Officer Authorized to issue Summons**
**Debts Recovery Tribunal, Visakhapatnam**

10-6Pg4 :Layout 1 6/10/23 12:14 AM Page 1



వార్త


కన్పించే శత్రువు శాపంలా అన్పించవచ్చు కాని, నటించే మిత్రుడు శత్రువుకన్నా ప్రమాదకరం.

-జాన్‌గే

# మాటలతో ధరలు తగ్గవు!

'పదాల కన్నా గొప్పది వాక్‌శక్తి, వాక్‌శక్తి కన్నా గొప్పది మనసు, మనసు కన్నా గొప్పది సంకల్పం, మన పాలకుల్లో ఆ సంకల్ప లోపం కారణంగానే ప్రజలకు ఇక్కట్ల మీద ఇక్కట్లు వచ్చిపడుతున్నాయేమోననిపిస్తున్నది. ఇతర సమస్యల మాట ఎలావున్నా రోజురోజుకు పెరిగిపోతూ ప్రజా జీవితాలను నరకప్రాయంగా మారుస్తున్న నిత్యావసర వస్తువుల ధరలను అదుపులోనికి తెచ్చే ఆలోచన కానీ, ప్రయత్నం కానీ త్రికరణశుద్ధిగా జరగడంలేదేమోననిపిస్తున్నది. ధరల నియంత్రణకు సమీక్షలు, సమావేశాలకు కొరతలేదు. కమిటీల మీద కమిటీలు ఏర్పాటు చేస్తున్నారు. పెరుగుతున్న ధరలపై ఉక్కుపాదం మోపుతాం, అక్రమంగా నిల్వ చేసే దళారులపై చర్యలు తీసుకుంటాం, అవసరమైతే ఎస్మాచట్టాన్ని ప్రయోగిస్తామంటూ హెచ్చరికల మీద హెచ్చరికలు జారీ చేస్తున్నారు. ఈ విషయంలో గతంలో ఎప్పుడూ చర్యలు తీసుకోలేదని చెప్పడం లేదు. రకరకాల చట్టాలుతెచ్చారు. బ్లాక్ మార్కెటర్లను జైళ్లకు పంపించారు. ప్రభుత్వమన్నా, అందులో పనిచేసే అధికారులన్నా గడగడలాడిన సందర్భాలు లేకపోలేదు. అవి రానురాను తగ్గిపోతున్నాయి. అధికారులను, వారి వారి విధులను స్వేచ్ఛగా చేయనివ్వడం లేదేమోననిపిస్తున్నది. అన్నింటిలోనూ మితిమీరిన రాజకీయజోక్యం, తమ సిఫార్సులకు రాజకీయ ఒత్తిడిలకు లొంగని సమర్థవంతమైన అధికారులను బదిలీవేటుతో శంకరగిరి మాన్యాలు పట్టించడం ఏనాటి నుంచో ఆరంభమైంది. అందుకే అప్పటి భయభక్తులు ఇప్పుడు లేవు. అధికారుల్లో కూడా అంకితభావం తగ్గిందనే చెప్పొచ్చు. బిల్లు,బెల్లు అనే తీరులోనే వ్యవహరించేవారే ఎక్కువైపోయారు. దీనికితోడు రాజకీయాల్లో కీలకపాత్ర వహిస్తున్న కొందరు పెద్దలు మరికొందరు అక్రమ వ్యాపారస్తులతో మమేకమవుతున్నారన్న ఆరోపణలు కూడా ఉన్నాయి. ఇదేమీ కొత్త విషయం కాదు. ఇప్పటికిప్పుడు ప్రారంభమైంది కాదు. రాజకీయమే ఒకవ్యాపకంగా జీవించేవారి సంఖ్య క్రమేపీ తగ్గిపోతున్నది. డబ్బుసంపాదనే ధ్యేయంగా మారుతున్నది. ఎన్నికలు కూడా అలా రూపాంతరం చెందుతున్నాయి. ఇందులో ప్రజల బాధ్యత కూడా కొంతవరకు ఉందని చెప్పకతప్పదు. కొందరు బడా వ్యాపారులతో మరికొందరు రాజకీయ నాయకులు అవినాభావ సంబంధాలు ఏర్పర్చుకుంటున్నారు. చివరకు ఈ భారమంతా ప్రజలు భరించకతప్పడం లేదు.దీంతో ఎన్ని కేకలు పెట్టినా, మరెన్ని హెచ్చరికలు చేసినా తమను ఏమీ చేయలేవనే ధీమా అక్రమవ్యాపారుల్లో అంతకంతకు పెరిగిపోతున్నది. ధరలు పెరగడానికి ముఖ్యకారణాల్లో ఇదొకటి. ద్రవ్యోల్బణంతోపాటు మార్కెట్ మాయాజాలం కూడా ఉందనేది నిర్వివాదం. పప్పుదినుసులే కాదు పేదలు నిత్యంవాడే కారం, ఉప్పు,నూనెలు వంటి ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. పప్పుదినుసుల సాగు వివిధ కారణాలతో తగ్గిపోతున్నమాట వాస్తవమే. చీడపీడలుపెద్ద ఎత్తున నష్టంచేసి ఉత్పత్తులను గణనీయంగా తగ్గిస్తున్నాయి.ఇలాంటి పరిస్థితుల్లో దిగుబడులు తగ్గుతాయని ముందుగానే ఊహించిన కొందరు దళారులు పావులు కదిపి సరుకులను అక్రమంగా నిల్వ చేసుకుంటున్నారు. కానీ ఈ విషయంలో పాలకులకు ముందుచూపులేకపోవడం దురదృష్టకరం. దీంతో దళారులు కృత్రిమ కొరత సృష్టించి ధరలను పెంచుకుంటున్నారు. ఇలాంటి పరిస్థితులు ఎదురైనప్పుడు పటిష్టమైన ఒక వ్యవస్థను ఎంతో ముందుచూపుతో మన పెద్దలు ఏర్పాటు చేశారు. కానీ ఆ వ్యవస్థ కూడా రానురాను నిర్వీర్యమైపోతున్నది. ప్రజలకు నిత్యం అవసరమయ్యే సరుకుల కొరత ఏర్పడినప్పుడు సామాన్యులకు అందుబాటులో లేకుండా ధరలు పెరుగుతున్నప్పుడు ఒక పద్ధతి ప్రకారం ప్రజలకు కొంతలో కొంతమేరకైనా సరుకులు అందించేందుకు ఒక వ్యవస్థను ఏర్పాటుచేశారు. కాలక్రమేణ అదే ప్రజాపంపిణీ వ్యవస్థగా రూపాంతరం చెందింది. అటు రైతులకు నష్టం లేకుండా, ఇటు వినియోగదారులకు భారంలేకుండా సమన్వయ పరుస్తూ ఈ వ్యవస్థ కొంతకాలం ఎంతో సమర్థవంతంగా పనిచేసింది. కానీ ఇప్పుడు పరిస్థితులు మారిపోయాయి. అటు రైతుకు గిట్టుబాటుకాక అల్లాడుతుంటే ఇటు మార్కె ట్లో చూస్తే వినియోగదారులు కొనలేక నానాయాతలు పడుతున్నారు. ఆ ఉత్పత్తులన్నీ ఏమవుతున్నాయి? ఎక్కడె క్కడ గోదాముల్లో ఉంటున్నాయి?అవి ఎవరివి? నిబంధన లను అతిక్రమించి దాచిన అక్రమ నిల్వలు ఎన్ని? తదితర వివరాలు అధికారులకు తెలియకుండా పోయే అవకాశం ఏమాత్రం లేదు.వాటిని బయట పెట్టి వినియోగదారులకు అందుబాటులోకి తీసుకురాగలిగితే కొంతమేరకైనా ధరలు తగ్గే అవకాశాలు ఉంటాయి. అంతేకాదు కొన్ని రాష్ట్రాల్లో రైతుల కోసం కట్టిన గోదాములు కొందరు దళారులకు కల్పతరువుగా మారిపోయాయి. రైతుల పేరుమీదనే ఆ గోదాములలో రైతుల సరుకులు నింపి బ్యాంకుల నుండి రుణాలు తీసుకొని రేట్లు బాగా పెంచుకొని అమ్ముకుంటు న్న సంఘటనలు కోకొల్లలు. ఉన్న డబ్బును ఎలా ఖర్చుపెట్టాలో తోచని వారికి, నల్లధనస్వాములకు ఏ వస్తువు ధర ఎంత పెరిగినా చీకూచింత ఉండకపోవచ్చు కానీ కూలీనాలి చేసుకునేవారు రెక్కాడితేకానీ డొక్కాడని వారు, నెలజీతం మీదనే ఆధారపడి జీవనం సాగించే మధ్యతరగతి వారు, పరిమితివర్గాలదే సమస్య అంతా. ఇప్పటికైనా కేంద్ర,రాష్ట్రాల పాలకులు అదుపులేకుండా పెరిగిపోతున్న ధరల విషయంలో మాటలు, హెచ్చరికలతో కాకుండా నిర్దిష్టమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

శాస్త్ర పండితుడైనప్పటికి, లోకజ్ఞానం లేకుంటే మూర్ఖునితో సమానమే.



చాణక్యుడు

ఎవరినీ నొప్పించకుండా మంచిని సాధించగలిగిందే ఉత్తమ విధానం.



ఫుల్లర్

# ప్రజారోగ్యానికి పొంచివున్న ప్రమాదం

**ఇరవైశాతానికిపైగా డాక్టర్లు, స్పెషలిస్టులు విదేశాలకు వెళ్లిపోతున్నారు. అక్కడ తమ నైపుణ్యాన్ని మరింత పెంచుకొని అక్కడే స్థిరపడేందుకు ప్రయత్నాలు చేసుకుంటున్నారు. ఇక్కడి ప్రజల డబ్బుతో చదివి స్వదేశాన్ని, బంధుమిత్రులను వదిలి వేలాది కిలోమీటర్ల దూరంలో ఉన్న విదేశాలకు చేరుకొని అక్కడి ప్రజలకు సేవచేయాలని ఎందుకు ఆరాటపడుతున్నారో పాలకులు మనస్సు పెట్టి ఆలోచించాలి. వారికి అక్కడ లభిస్తున్న సదుపాయాలు, జీతభత్యాలు ఇక్కడ మన పాలకులు ఇవ్వలేకపోవడం వల్లనే అక్కడికి పోతున్నారనేది అందరికి తెలిసిందే. ఇన్ని లోపాలతో వైద్యఆరోగ్య వ్యవస్థ కొట్టుమిట్టాడుతున్న తరుణంలో కొవిడ్ లాంటి మరో ఉపద్రవం ఏది వచ్చినా తట్టుకునే పరిస్థితుల్లో భారత్ లేదు.**

దామెర్ల సాయిబాబ

'అప్పిచ్చువాడు వైద్యుడు... ఎప్పుడూ ఎడతెగక పారు ఏరు...'లాంటి వసతులు ఉన్న చోటునే నివాసానికి ఎంపిక చేసుకోవాలని సుమతీశతకకారుడు ఏనాడో చెప్పారు. వైద్యానికి ఎంత ప్రాముఖ్యత ఉందో ఇంతకుమించిన ఉదాహరణ చెప్పక్కర్లేదు. ఆరోగ్యమే మహాభాగ్యమంటూ ప్రజారోగ్యమే తమ ధ్యేయమని పాలకులు ఎంతగా చెపుతున్నా, స్వాతంత్య్రం వచ్చిన తరువాత కూడా వైద్యరంగానికి అంతగా ప్రాముఖ్యత ఇవ్వలేదనే చెప్పొచ్చు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా వైద్య సదుపాయాలు అందించే దిశలో పాలకులు అడుగులు వేయలేదనే విషయం అటు కేంద్ర పాలకులు కానీ, ఇటు రాష్ట్రాల అధినేతలు కానీ వైద్యరంగానికి కేటాయించిన నిధులే వెల్లడిస్తున్నాయి. 140 కోట్లకుపైగా జనాభా కలిగిన భారత్ తన జిడిపిలో కేవలం ఒకటి న్నరశాతం ఆరోగ్యసేవలకు వ్యయం చేస్తున్నదంటే అర్థం చేసుకోవచ్చు. కొన్ని రాష్ట్రాలు కేవలం తమ డిఎస్‌డిపిలో ఒక్కశాతం కూడా నిధులు జనారోగ్యానికి కేటాయించలేకపోతున్నారంటే ఏ మాత్రం ప్రాధాన్యత ఇస్తున్నారో బోధపడుతున్నది. అలాని ఏమీ చేయలేదని చెప్పడం లేదు. ప్రజారోగ్యం కోసం దేశవ్యాప్తంగా కోట్లాది రూపాయలు ఖర్చుపెట్టారు, పెడుతున్నారు. డాక్టర్లు, సిబ్బంది ప్రజారోగ్యాన్ని కాపాడేందుకు కృషి చేస్తున్న మాట కూడా కాదనలేం. కానీ పెరుగుతున్న రోగాలు, జనాభాకు అనుగుణంగా అది సరిపోవడంలేదనే విషయం కూడా పాలకులకు తెలియందికాదు. సమస్యలు వచ్చినప్పుడు సమర్థత బయటపడుతుందంటారు. మొన్న కరోనా మహమ్మారి ప్రపంచవ్యాప్తంగా విస్తరిస్తున్నదనే విషయం ఎంతో ముందుగానే సమాచారం ఉంది. చైనాలో ఆ రక్కసి ఆవిర్భావం తరువాత భారత్‌లోకి ఆ రాక్షసి ప్రవేశించడానికి కొంతసమయం ఉన్నా ముందుజాగ్రత్తలు తీసుకోవడంలో విఫలమయ్యారు. ఒక దశలో దాన్ని నియంత్రించేందుకు ప్రయత్నాలు చేసినా, అందుకు తగిన అవసరమైన వనరులు లేక చతికిలపడాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. కరోనా వైరస్‌ను నియంత్రించడంలో కానీ, చివరకు కరోనా సోకిన వారికి కనీస వైద్యం అందించి ఆదుకోవడంలో డొల్లతనం బయటపడింది. అవసరం మేరకు పడకలు లేవు. సిబ్బందిలేరు. మందులు లేవు, చివరకు రోగనిర్ధారణ పరీక్షలను కూడా సమయానికి చేయలేని నిస్సహాయస్థితి. మెడికల్ హబ్‌గా దేశంలోనే గుర్తింపు తెచ్చుకున్న హైదరాబాద్‌లోనే ఈ పరిస్థితి నెలకొన్నదంటే దేశంలో మారుమూలఉన్న గ్రామాల్లో పరిస్థితి ఎలా ఉన్నదో అర్థం చేసుకోవచ్చు. వ్యాధిబారిన పడినవారి చికిత్ససంగతి దేవుడెరుగు. రోగనిర్ధారణకు అవసరమైన పరీక్షలు చేయించుకోవడం కూడా గగనమైపోయింది. పడకలు కావాలన్నా, పరీక్షలు చేయించుకోవాలన్నా ముందుగా రిజర్వు చేసుకోవాలని కొన్ని ప్రైవేట్ ఆస్పత్రులు సూచించాయి. కరోనాపై చేస్తున్న యుద్ధంలో ముందువరసలో ఉన్న డాక్టర్లు ఇతర సిబ్బందిని ఆవైరస్ రక్కసి వదిలిపెట్టలేదు. దేశవ్యాప్తంగా ఎందరో డాక్టర్లు ఆ రక్కసికి బలైపోయారు. చికిత్సఅందక ప్రాణాలు కోల్పోతున్న రోగుల వేదన అరణ్యరోదనగా మిగిలిపోయింది. చెస్ట్ ఆస్పత్రిలో శ్వాస ఆడడం లేదని, ఆక్సిజన్ పెట్టడం లేదని, ఒక యువకుడు వాట్సాప్ వీడియో ద్వారా తన తండ్రికి తెలియచేసిన మరో గంటలోనే ప్రాణంవదిలాడు. మరొక ఇంజినీర్ శ్వాసకోశ సమస్యతో ఏ ఆస్పత్రికి వెళ్లినా చేర్చుకునేందుకు నిరాకరించారు. ఆ తర్వాత కార్పొరేట్ ఆస్పత్రుల చుట్టూ తిరిగాడు. ఒకటికాదు, రెండుకాదు అరడజన్ ఆస్పత్రుల మెట్లెక్కి ప్రాణాలు కాపాడాలంటూ ప్రాధేయపడ్డాడు.చివరకు తిరిగి తిరిగి ఉస్మానియా జనరల్ ఆస్పత్రికి చేరుకోవడంతో అక్కడ చికిత్స అందిస్తుండగా ప్రాణాలు వదిలాడు. గుండెను పిండిచేసే హృదయవిదారకమైన ఇలాంటి సంఘటనలు దేశంలో కోకొల్లలుగా జరిగాయి.ఇక మరొక పక్క కొవిడ్ బాధితులకు చికిత్స పేరుతో లక్షలాది రూపాయలు వసూలు చేసిన కొన్ని కార్పొరేట్ ఆస్పత్రుల యాజమాన్యాల తీరుపై నేటికీ కథలుకథలుగా చెప్పుకుంటున్నారు. కొన్ని కార్పొరేట్ ఆస్పత్రులు ప్యాకేజీలు ప్రకటించారు. బీదాబిక్కేకాదు మధ్యతరగతి ప్రజలు కూడా అటువైపు కన్నెత్తి చూడలేని పరిస్థితులు ఆనాడు దాపురించాయి. దేశంలో నేటికీ అనేక ప్రాంతాల్లో అదే

## ఒక్క మాట

పరిస్థితి కొనసాగుతున్నది.డాక్టర్లు అందుబాటులో ఉండడం లేదు. అవసరం మేరకు సిబ్బంది లేరు.ఒకవేళ వారంతా ఉన్నా మందులు ఉండవు. ప్రాణాపాయం నుండి కాపాడే అత్యవసర మందులు సరేసరి. కనీసం మామూలు మందులు కూడా కొన్ని ఆస్పత్రుల్లో అందుబాటులో ఉండడం లేదు. బయటకువెళ్లి కొనితెచ్చుకోమని చీటీలు రాసి ఇవ్వడం పరిపాటిగా మారిపోయింది. దీనికితోడు ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఇచ్చేమందులు వాడితే పనిచేయవని,రోగాలు తగ్గవనే అనుమానాలు పెరిగిపోతున్నాయి. ఇంకొక పక్క నకిలీ, నాసిరకం మందులు విజృంభించి పోతున్నాయి. వీటిని నియంత్రించడంలో పాలకులు విఫలమవుతున్నారనే చెప్పొచ్చు. దారిద్య్ర రేఖకు దిగువన ఉన్న కోట్లాది కుటుంబాలకు వైద్యం అందుబాటులో లేదు.భారత్ జనాభాలో 30 శాతానికి ఆరోగ్యబీమా సౌకర్యం లేదని నీతిఆయోగ్ ఏనాడో వెల్లడించింది. సర్వజన ఆరోగ్య రక్షణ కోసం 2018 సెప్టెంబరులో ఆయుష్మాన్ భారత్, ప్రధానమంత్రి జనారోగ్య పథకాన్ని ప్రారంభించారు. ప్రపంచంలోనే ప్రభుత్వ రాయితీ మీద నడిచే అతిపెద్ద పథకం ఇది.అయినా నేటికీ ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల్లో కనీస వైద్యానికి నోచుకొని కోట్లాది మంది నిరుపేదలున్నారు. గ్రామాల్లో వచ్చీరాని వైద్యంతో డాక్టర్లుగా చెలామణి అవుతూ సమస్యను కొందరు మరింతగా పెంచుతున్నారు. ఆస్పత్రుల్లో అటెండర్లుగా, వార్డుబాయ్‌లుగా పనిచేస్తున్న వారు గ్రామాల్లో డాక్టర్లుగా బాహాటంగా బోర్డుపెట్టుకొని వైద్యులుగా చెలామణి అవుతున్నారు. కనీసం మందుల పేర్లు కూడా స్పష్టంగా రాయలేనివారు ఈ డాక్టర్ల జాబితాలో చేరిపోతున్నారు. చిన్న చిన్న ఆపరేషన్లు చేయడానికి కూడా వెనుకాడడం లేదు; ఇలాంటి వారు కొన్ని కార్పొరేట్ ఆస్పత్రులకు రోగులకు మధ్య దళారులుగా వ్యవహరిస్తున్నారు. ఎలాంటి అర్హతలు లేని ఇలాంటి వైద్యులు చేసే చికిత్సతో కొన్ని సందర్భాల్లో రోగుల ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి.ఈ పరిస్థితి దేశవ్యాప్తంగా అంతకంతకు పెరుగుతుండడం ఆందోళన కలిగించేఅంశం. నేటికీ భారత్ ప్రజారోగ్యవ్యవస్థ కొవిడ్ వంటి ఉపద్రవాలను సమర్థవంతంగా ఎదుర్కొని ప్రజారోగ్యాన్ని కాపాడే పరిస్థితుల్లో లేదని చెప్పొచ్చు. నగరాల్లో జనాభా పెరగడానికి అనారోగ్య సమస్యలు కూడా కారణాలవుతున్నాయి. గ్రామాల్లో వైద్యం అందుబాటులో లేకపోవడంతో నగరాలకు వలసబాట పట్టి అక్కడే ఏదో జీవనోపాధి చూసుకొని కాలం గడుపుతున్న నిరుపేదలు పెద్దసంఖ్యలోనే ఉన్నారు. రాను రాను నగరాలకువలసలు పెరిగిపోతున్నాయి.డాక్టర్ల కొరతతీవ్రంగా ఉంది. అల్లోపతితోపాటు హోమియోపతి,ఆయుర్వేదం, యునాని, సిద్ధ, యోగ తదితర అన్నివిభాగాల్లో కలిపి భారతదేశంలో లక్ష మంది జనాభాకు ఎనభైమంది మాత్రమే ఉన్నారు. వారిలో సంబంధిత పట్టాకలిగిన అర్హులు లక్షకు ముప్పైఆరుమంది మాత్రమే. ప్రమాణాల ప్రకారం రోగుల నిష్పత్తి ప్రతి వెయ్యి మందికి ఒక డాక్టర్ ఉండాలి. కానీ భారత్‌లో లక్షాపదహారువేల మందికి ఒక డాక్టర్ ఉన్నాడు. ప్రతియేటా దేశవ్యాప్తంగా దాదాపు అరవైవేల మందికిపైగా ఎంబిబిఎస్ పట్టాతో డాక్టర్లుగా బయటకు వస్తున్నారు. ఇందులో అధికశాతం మంది ప్రైవేట్ విద్యాకళాశాలలో చదివినవారే. భారీగా రుసుము చెల్లించి, ఇతర ఖర్చులు పెట్టి డిగ్రీలు పొందినవారే. ప్రభుత్వరంగంలో కానీ, గ్రామీణ ప్రాంతాల్లో కానీ పనిచేయడానికి అంతగా ఇష్టపడడం లేదు. ఇరవైశాతానికిపైగా డాక్టర్లు, స్పెషలిస్టులు విదేశాలకు వెళ్లిపోతున్నారు. అక్కడ తమ నైపుణ్యాన్ని మరింత పెంచుకొని అక్కడే స్థిరపడేందుకు ప్రయత్నాలు చేసుకుంటున్నారు. ఇక్కడి ప్రజల డబ్బుతో చదివి స్వదేశాన్ని, బంధుమిత్రులను వదిలి వేలాది కిలోమీటర్ల దూరంలో ఉన్న విదేశాలకు చేరుకొని అక్కడి ప్రజలకు సేవచేయాలని ఎందుకు ఆరాటపడుతున్నారో పాలకులు మనస్సు పెట్టి ఆలోచించాలి. వారికి అక్కడ లభిస్తున్న సదుపాయాలు, జీతభత్యాలు ఇక్కడ మన పాలకులు ఇవ్వలేకపోవడం వల్లనే అక్కడికి పోతున్నారనేది అందరికి తెలిసిందే. ఇన్ని లోపాలతో వైద్యఆరోగ్య వ్యవస్థ కొట్టుమిట్టాడుతున్న తరుణంలో కొవిడ్ లాంటి మరో ఉపద్రవం ఏది వచ్చినా తట్టుకునే పరిస్థితుల్లో భారత్ లేదు. క్షేత్రస్థాయిలో వాస్తవికతను దృష్టిలోఉంచుకొని వైద్య,విద్యరంగాలకు అవసరమైన ప్రాధాన్యత ఇవ్వాలి. అంతేకానీ దాహమైనప్పుడు బావి తవ్వుకున్నట్లుగా ఇలాంటి ఉపద్రవాలు వచ్చినప్పుడు ఏదో హడావుడి చేస్తే ప్రయోజనం ఉండదనే విషయాన్ని పాలకులు గుర్తించాలి. ●

# ఎన్ని చట్టాలు తెచ్చినా ఆగని అఘాయిత్యాలు!

బి. మధుసూదన్‌రెడ్డి

ఈ మధ్యకాలంలో బాలికలపై జరుగుతున్న పైశాచిక హత్యాచారాలు అత్యంత హృదయవిదారకం. ప్రతి ఒక్కరి మనస్సుల్ని తీవ్రంగా గాయపరిచేవే! ఈ మధ్యకాలంలో అన్నెంపున్నెం ఎరుగని బాలికపై జరుగుతున్న అఘాయిత్యాలు, హత్యాచారాలు, సభ్యసమాజం తలదించుకునేలా ఉన్నాయి. అయితే ఈ ఘోర, కిరాతక, దుర్మార్గపు చర్యలకు పాల్పడింది ఎక్కువ శాతం టీనేజ్ కుర్రాళ్లు కావడం, అందులో పెద్ద పెద్ద హోదాలలో ఉన్న వారి పిల్లలు సైతం ఉండడం ఏమాత్రం జీర్ణించుకోలేని విషయం. దీన్నిబట్టి ఈ సమాజంలో డబ్బు, గొప్ప పేరు ప్రతిష్టలు ఉన్న కొంతమంది తల్లిదండ్రులు విపరీత, విచ్చలవిడి స్వేచ్ఛను తమ పిల్లలకు ఇవ్వడం కూడా చేజేతులారా తమ పిల్లలను పెడద్రోవలో పయనించేందుకు అవకాశం కల్పిస్తున్నట్లయింది. ఒక విధంగా చెప్పాలంటే దిశ వంటి కఠిన చట్టాలను ఎన్ని తీసుకువచ్చినా ఆడపిల్లల భద్రత రోజురోజుకు తీవ్ర ప్రశ్నార్థకంగా మారుతుండటం అత్యంత ఆందోళన కలిగించే విషయం. దీనికంతటికి ప్రధానకారణాలు ఒక్కసారి పరిశీలిస్తే తల్లిదండ్రులు తమతమ పనుల్లో తీరిక లేకుండా ఉంటూ తమ పిల్లల పర్యవేక్షణ విషయాన్ని గాలికి వదిలేయడం, కొంత మంది తల్లిదండ్రులు పట్టించుకున్నా పిల్లలు వినకపోవడం, ఏదోలా వేలాది రూపాయల ఫీజులు కట్టి కాలేజీలకు పంపిస్తే తమ బాధ్యత తీరిపోయిందని భావించి, తమ పిల్లల వ్యవహారశైలి, చెడు నడవడిక పట్ల అత్యంత అశ్రద్ధగా వ్యవ హరించడంతో టీనేజ్ కుర్రాళ్లు అదుపుతప్పి చెడు స్నేహాల బారినపడి, మత్తుపదార్థాలకు వివిధ రకాల వ్యసనాలకు అల వాటుపడి ఇలాంటి పైశాచిక హత్యాచారాలకు తెగబడుతున్నారు అనేది ఎవరు కాదనలేని వాస్తవం. అదే విధంగా యూట్యూబ్ వంటి ఛానెళ్లు, సినిమాలు, సీరియల్స్‌లో చూపించే అత్యంత అసభ్యకరమైన జుగుప్సాకరమైన సన్నివేశాలు, అగ్రవేశాలు, ఉద్రేకం, హింసాకాండతో కూడిన ఎపిసోడ్లు కూడా టీనేజ్ కుర్రాళ్లపై విపరీత ప్రభావం చూపి వారు తమ విలువైన జీవితాలను ఇలా సర్వనాశనం చేసుకోవడానికి కేంద్ర బిందువుగా నిలుస్తున్నాయి అనేది అక్షర సత్యం. ఏదిఏమైనా ప్రస్తుత సమాజంలో ప్రతిరోజూ ఏదో ఒక నిర్మానుషమైన ప్రదేశంలో ఆడపిల్లలపై అఘాయిత్యాలు పేట్రేగిపోతూ, నిరాటంకంగా యథేచ్ఛగా కొనసాగుతూ ఆడప్లిలలు గల తల్లిదండ్రులకు ఎనలేని తీవ్ర గర్భశోకాన్ని తీరని ఆవేదనను మిగుల్చుతున్నాయనే చేదువాస్తవం మానవత్వం ఉన్న ప్రతి ఒక్కరి హృదయాలను తీవ్రంగా గాయపరిచేదే. ఏమైనా అత్యంత రక్షణాత్మక బ్రహ్మాస్త్రం వంటి శక్తివంతమైన దిశ యాప్‌ను ప్రతి ఇంటిలోని ఆడపిల్లలు డౌన్‌లోడ్ చేసుకునే విధంగా మరింతగా చైతన్యం, అవగాహన తీసుకురావాల్సిన గురుతర బాధ్యత పోలీసు డిపార్టుమెంట్ వారిపై ఎంతైనా ఉంది. అదే విధంగా చెడు దోవలో, వక్రమార్గాన పయనిస్తూ, ఆడపిల్లల పట్ల అసభ్యంగా, నీచంగా ప్రవర్తించే టీనేజ్ కుర్రాళ్లపై పోలీసు డిపార్ట్‌మెంట్ వారు అత్యంత కఠినంగా వ్యవహరిస్తూ, వారిపై కొరడా ఝుళిపించాల్సిన అవశ్యకతతోపాటు చట్టం అంటే తమ చుట్టం కాదని, అది ఒక చెలగాటం అని, దానితో పెట్టుకుంటే తమ జీవితాలకు నామరూపాలు ఉండవని, తమ బతుకులు అధోగతి పాలు అవ్వడం, జైలు ఊచలు లెక్కబెట్టడం తథ్యం అనే భయాన్ని మన పోలీసు డిపార్టుమెంట్, న్యాయవ్యవస్థ ఈ టీనేజ్ కుర్రాళ్లకు కలిగించేలా చేయడం తక్షణ కర్తవ్యం, బాధ్యత వారిపై ఎంతైనా ఉంది. ఈ సందర్భంగా ఆడపిల్లలపై జరిగే అఘా యిత్యాలకు పూర్తిస్థాయిలో సంపూర్ణంగా ఫుల్‌స్టాప్ పడాలి. వారి రక్షణ ప్రశ్నార్థకం కాకుండా వారికి అన్ని విధాలా స్వేచ్ఛగా జీవించే పరిస్థితులు కల్పించేలా ప్రతి ఒక్క ప్రజానీకం యుద్ధ ప్రాతిపదికన అవిరళ కృషి సల్పాలి. ●

# మావోయిస్టుల మనసు మారదా?



వుప్పల నరసింహం
సీనియర్ జర్నలిస్టు

మావోయిస్టు అగ్రనాయకుడు కటకం సుదర్శన్ అలియాస్ ఆనంద్ అనారోగ్యంతో ఇటీవల కన్నుమూశారు. ఈ మేరకు ఆ పార్టీ మీడియా ప్రతినిధి అభయ్ ఒక ప్రకటనలో తెలిపారు. కోటి రూపాయల రివార్డుగల కామ్రేడ్‌ను కోల్పోయిన ఆ పార్టీకిది తీరని నష్టం. కేంద్ర కమిటీ, పొలిట్‌బ్యూరో సభ్యుడిని పోగొట్టుకోవడమంటే వారి ఉద్యమానికిది పెద్ద దెబ్బ. దండకారణ్యంలో సెంట్రల్ రీజినల్ బ్యూరో కార్యదర్శిగా ఎన్నో దాడులకు వ్యూహరచన చేసి అనేక మంది పోలీసులు,రాజకీయ నాయకుల హత్యల వెనుక ఆయన హస్తముందని బలంగా విశ్వసిస్తున్నారు. ఆ రకంగా పార్టీలో ఆయనకు గుర్తింపు లభించింది. ఏకంగా అలా పొలిట్‌బ్యూరోలో స్థానం సంపాదించారు. గత సంవత్సరం తెలంగాణ మావోయిస్టుపార్టీ కార్యదర్శి, కేంద్ర కమిటీ సభ్యుడు నారాయణ అలియాస్ హరిభూషణ్, మరో ప్రముఖ నాయకురాలు భారతక్క కొవిడ్ మహమ్మారి బారినపడి అనారోగ్యంతో కన్నుమూసిన సంగతి తెలిసిందే. వాస్తవానికి కొవిడ్‌కు గురై అసువులు బాసిన మావోయిస్టులు చాలా మందే ఉన్నారు. బయట ప్రపంచానికి తెలియని ఇంకా ఎందరో అనారోగ్యాంతో దండకారణ్యంలో కాలం చేశారు. తాజాగా కటకం సుదర్శన్ దండకారణ్యంలో గుండెపోటుకు గురై మరణించాడు. మూడేళ్ల క్రితం రామన్న అనే మరో మావోయిస్టు నాయకుడు సైతం గుండెపోటుతో మరణించాడు. అంతకుముందు సంవత్సరం మరో మావోయిస్టు అగ్రనేత అక్కిరాజు హరగోపాల్ అలియాస్ ఆర్కే దండకారణ్యంలోనే అనారోగ్యంతో కన్నుమూసిన విషయం విదితమే. అంతకు పూర్వం మలేరియా కారణంగా మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యులతోపాటు మరికొందరు ముఖ్యులు మరణించారన్న సంగతి మరవరాదు.ఇలా అన్నీ దుర్వార్తలే తప్ప ప్రజలు గొప్పముందడుగు వేశారని గాని, వారి జ్ఞానస్థాయి పెరిగి ఆర్థికంగా ఎదిగారని గాని మంచి వార్తలేవీ లేవు. దశాబ్దాల తరబడి ఇలా అడవుల్లో అరణ్యాలలో మావోలు కన్నుమూస్తే ఏమిటి ప్రయోజనం? ఏ ప్రజలకు ఉపయోగం?అన్న ప్రశ్న సహజంగానే ఉత్పన్నమవుతుంది. కాని సమాధానం కనిపించదు. 2021 సంవత్సరంలోనే తెలంగాణ రాష్ట్ర సరిహద్దుల్లో గడ్చిరోలి జిల్లా అడవుల్లో జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లో మహారాష్ట్రకు చెందిన కేంద్ర కమిటీ ముఖ్యనాయకుడు మిలింద్ తేల్‌తుమ్డే మరణించాడు. అతనితోపాటు మరో 15 మంది ముఖ్య మావోయిస్టులు మృతి చెందారు. అనేక అత్యాధునిక ఆయుధాలను కోల్పోయారు. కోలుకోలేని భారీ నష్టం చవిచూశారు. ఇదంతా దేనికి సంకేతం? మావోలు యుద్ధం చేస్తున్నారనడానికి ఇంతకన్నా బలమైన ఉదా



హరణ ఇంకేముంటుంది? దశాబ్దం క్రితం ఉత్తర తెలంగాణ నుంచి మావోయిస్టుపార్టీలో ఉన్నతస్థాయికి ఎదిగిన కీలక నాయకుడు మల్లో జులకోటేశ్వరరావు అలియాస్ కిషన్ దశాబ్దం కిందట పశ్చిమబెంగాల్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో కన్నుమూశాడు.మరో కీలక నాయకుడు రాజ్‌కుమార్ అలియాస్ ఆజాద్ సైతం ఆదిలాబాద్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మరణించాడు. ఇలా చెప్పుకుంటూపోతే అన్నీ నిరాశజనకమైన సంగతులే. ఇలా ఒక్కొక్కరు అసువులు బాస్తే, కొత్త తరం నాయకత్వం మృగ్యమవుతూ ఉంటే ఎక్కడికీ ప్రస్థానం? అన్న ప్రశ్న తప్పని సరిగా ప్రతి చైతన్యవంతమైన పౌరుడు వేసుకోవలసిన సమయమిది. విచిత్రమేమిటంటే ఛత్తీస్‌గఢ్‌లో పార్టీలో ఆధిపత్యం కోసం, విరోధంతో మావోయిస్టు నాయకులనే కిందిస్థాయి వారు కాల్చిచంపిన సంఘటనలు కోకొల్లలు చోటుచేసుకున్నాయి. ఎన్‌కౌంటర్లలో మావోయిస్టులు మరణించిన ప్రతిసారి ఇది ఇన్‌ఫార్మర్ల పనే అంటూ అమాయక ఆదివాసీ యువకులను మావోయిస్టులు హతమార్చారు. ఒకేసారి పదుల సంఖ్యలో ఆదివాసీలను ఛత్తీస్‌గఢ్‌లోనే చంపి మరణ మృదంగం మోగించారు. విప్లవమంటే ఇలా ఉంటుందా? ప్రజల సమాధులు పెంచడమే విప్లవమా? అన్న అనుమానం కలిగేలా మావోయిస్టుల కార్యక్రమాలుంటే ఇదంతా దేనికి సంకేతం? అద్భుతశక్తిసామర్థ్యాలు,ఆలోచనల బలిమి గలవారు ఇలా నిరర్థక, నిష్ఫల మార్గంలో ప్రయాణిస్తూ అభివృద్ధిని ఆటంకపరచడం, జరిగిన కొద్దిపాటి అభివృద్ధిని ధ్వంసం చేయడం వల్ల ఒరిగిందేమిటి? ఒరగబోయేదేమిటి అన్న ప్రశ్న మావోయిస్టు సైతం ఆత్మ విమర్శ చేసుకోవలసిన సందర్భమిది. ప్రజాస్వామ్యయుగంలో తుపాకి ద్వారా రాజ్యాధికారం కల్ల అని గమనించాలి. ఓవైపు భారతదేశం గొప్ప ఆర్థికశక్తిగా సాంకేతికరంగంలో అగ్రగామిగా నిలుస్తూ ప్రపంచాన్నే ఆశ్చర్యపరుస్తున్న సందర్భంలో వృద్ధిరేటు ఎవరూ ఊహించని రీతిలో దూసుకుపోవడాన్ని అంతర్జాతీయ ఆర్థిక సంస్థలు, నిపుణులు అభినందిస్తుంటే, చైనాను కాదని అనేక ఆధునిక పరిశ్రమలు, సంస్థలు భారతదేశంలో భారీగా పెట్టుబడులు ఉపాధిని పెంచగా మొత్తం సమాజం ఉన్నతీకరణ దిశగా బలంగా అడుగులు వేస్తున్న దృశ్యం స్పష్టంగా కనిపిస్తున్నది. మావోయిస్టులు సాయుధ పోరాటమంటూ, తుపాకి గొట్టం ద్వారా రాజ్యాధికారమంటూ నినాదాలు చేస్తూ జనారణ్యానికి దూరంగా, ఉత్పత్తి శక్తులకు బహుదూరంగా దండకారణ్యంలో మకాం వేస్తే ఒరిగేది ఏమిటి? ఇంత అహేతుక పద్ధతిని అనుసరిస్తే ఎలా? అమెరికా, ఆస్ట్రేలియా జర్మనీ, జపాన్ దేశాధినేతలే భారత పలుకుబడికి, వృద్ధి తీరుకు ఫిదా అవుతుంటే మావోల మాటలకు మాన్యత లభిస్తుందా? 19-20వ శతాబ్దపు సిద్ధాంతాలు, ప్రాపంచిక దృక్పథం 21వ శతాబ్దపు కృత్రిమ మేధ ఆధారంగా సమాజం పురోగమిస్తున్న తరుణంలో అన్వయమవుతుందని విశ్వసించడం అందుకుగాను రక్తపుటేరులు పారించడం దారుణం, దుర్మార్గం. ప్రజల సాధికారత పెంచే వ్యక్తులు,శక్తులు, పార్టీలకే చరిత్రలో స్థానంలో ఉంటుంది తప్ప విప్లవం పేర విధ్వంసాలను, నరమేధాలకు పాల్పడే వారికి కాదు. మావోయిస్టులు వర్తమానాన్ని సంపూర్ణంగా అవగాహన చేసుకుని జీర్ణించుకుని కొత్త కార్యాచరణతో ముందుకొస్తారని ఆశిద్దాం. ●

## ప్రజావాక్కు



### నామమాత్రపు క్రీడా ప్రాంగణాలు ఎందుకు?

ఈ మధ్యకాలంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతి గ్రామానికి ఒక క్రీడా ప్రాంగణాన్ని ఏర్పాటు చేసింది. కానీ అది పూర్తిస్థాయిలో దాని లక్ష్యాన్ని చేరేందుకు చాలా దూరంలో ఉంది. క్రీడా ప్రాంగణం అనేబోర్డు ఉన్నకమాన్లు మాత్రమేమనకు ప్రతి గ్రామంలో కనిపిస్తాయి. కానీ ఆ బోర్డు వెనుక గుట్టలు బండలు చెట్లు ఇటువంటి వాటి ముందు క్రీడా ప్రాంగణం అనే బోర్డు పెట్టి చేతులు దులుపుకుంటున్నారు. దీనివల్ల ఎలాంటి ప్రయోజనం ఉండదు.ఇలాంటిప్రాంగణాలు గ్రామానికి ఒకటిఅవసరం లేదు. మండల స్థాయిలో అన్ని సదుపాయాలతో అన్ని ఆటలకు అవసరమైన వస్తువులను ఇచ్చి అన్ని సౌకర్యాలను కల్పించి గ్రామగ్రామాల నుంచి ఆసక్తిగల యువకులకు వివిధ స్థాయిల్లో పోటీలు నిర్వహించి వారిలోని నైపుణ్యాన్ని వెలికి తీసి అలా జిల్లా స్థాయినుంచి జాతీయస్థాయివరకు క్రీడాకారులను ప్రోత్సహించే విధంగా ఉన్నప్పుడే వాటికి సరైన అర్థం ఉంటుంది.

-ముక్కపల్లి సాగర్, సిద్ధిపేటజిల్లా

### కేంద్రం నిర్ణయాలు భేష్!

ప్రధాని మోడీ నేతృత్వంలో బుధవారం జరిగిన ఆర్థిక కేబినెట్ సమావేశం ఈ ఖరీఫ్‌లో 14 పంటలకు సంబంధించిన కనీస మద్దతు ధరలు 5.3 శాతం నుండి 10.35 శాతం వరకు పెంచింది. దీనివలన రైతులకు లాభం చేకూరనుంది. అలాగే ఈ సమావేశంలో ప్రభుత్వరంగ టెలికాం సంస్థ బి.ఎస్.ఎన్.ఎల్‌కు ఇప్పటివరకు 3,22,000 కోట్ల మొత్తాన్ని పునరుద్ధరణ ప్రణాళికగా ప్రకటించడం, అధీకృత మూలధనం పెంపు 4జి, 5జి స్పెక్ట్రమ్ కేటాయింపు వంటి నిర్ణయాలు తీసుకోవడం వలన దేశవ్యాప్తంగా మారుమూల ప్రాంతాలకు మరిన్ని మెరుగైన సేవలు అందుతాయి. ఈ రెండూ హర్షణీయాలే.

-డి.జె. మోహనరావు, శ్రీకాకుళంజిలా

### మనసులో మాట

గడప, గడపకు కార్యక్రమంలో గుంటూరు తూర్పు శాసన సభ్యులు మహిళలు సర్వనాశనం అవ్వాలని శాపనార్థాలు పెట్టారు. నిజానికి నాలుగు సంవత్సరాలుగా అదే కార్యక్రమం అమరావతితో మొదలై రాష్ట్రమంతా నిర్విఘ్నంగా కొనసాగుతున్నది.గౌరవ శాసనసభ్యులుమనసులోని మాట నర్మగర్భంగా చెప్పారు.ఒక్క ఛాన్స్ ఇచ్చి ఇప్పటికే సర్వనాశనం అయ్యారు. ఇంకా కసి తీరక శాపనార్థాలు పెట్టడం భావ్యంకాదు. పై నుంచి కింది వరకు ఒకే భావజాలంతో క్రమశిక్షణతో అమలు జరుగుతున్న ఈకార్యక్రమానికి పై వాళ్ల సహకారం కూడా తోడవడం కొసమెరుపు.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### జెవికె కిట్లు స్కూల్ పాయింట్‌కే చేర్చాలి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని ప్రభుత్వస్కూళ్లలో చదివేవిద్యార్థులకు జగనన్న విద్యాకానుకద్వారా షూస్, యూనిఫామ్,సాక్స్,బెల్ట్, టెక్ట్స్‌బుక్స్, వర్క్‌బుక్స్, నోట్‌బుక్స్ ఉచితంగా పంపిణీ చేయడం హర్షణీయం. ఈ విధంగా విద్యాసామాగ్రి పేద పిల్లలకు ఇవ్వడంద్వారా వారికి నాణ్యమైన విద్యను అందచేయడానికి తోడ్పడుతుంది. జెవికె కిట్లను ప్రభుత్వం స్కూళ్లు తెరిచే రోజు నాటికే స్కూల్‌పాయింట్ వద్దకు చేరుస్తామని చెబుతోంది. కానీ కాంప్లెక్స్ స్కూళ్ల వద్దకు మాత్రమే చేరుస్తున్నారు. అక్కడి నుండి ఉపాధ్యాయులు తమతమ స్కూళ్లకు తీసుకొని పోవాల్సి వస్తుంది. గత రెండు ఏళ్లలో ఉపాధ్యాయులు స్కూళ్లకు తీసుకొనిపోవడంలో ఇబ్బందులు పడ్డారు. ముఖ్యంగా మహిళా ఉపాధ్యాయులకు ఇబ్బంది అవుతుంది. గతంలో ఉపాధ్యాయులు వీటిని తమ సొంతబైకుల మీద తీసుకొని వెళ్తూ ప్రమాదాలకు గురయ్యారు. కనుక జెవికె కిట్లలోని అన్ని ఐటమ్స్ ఒకేసారి స్కూల్ పాయింట్ వద్దకు చేర్చాలి.

-వాసిలి సురేష్, నెల్లూరుజిల్లా

### అన్ని పాఠశాలలను అభివృద్ధి చేయాలి

మన ఊరు మనబడి కార్యక్రమం ద్వారా తెలంగాణలో మూడో వంతు ప్రభుత్వ పాఠశాలలు మాత్రమే అభివృద్ధి చేస్తున్నారు. మొత్తం పాఠశాలలను అభివృద్ధి చేయాలి. ప్రభుత్వరంగంలో మరిన్ని ఐఐటి, ఇతర పరిశోధనసంస్థలు, ఉన్నత విద్యాసంస్థల ఏర్పాటుకు రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలు చొరవచూపాలి. విద్యారంగంలోని ఖాళీలన్నిటినీ భర్తీ చేసి తగిన మౌలిక సదుపాయాలు కల్పించాలి. విద్యారంగ అభివృద్ధికి నిధులు కేటాయించాలి. విద్యారంగానికి ప్రత్యేక బడ్జెట్ కేటాయింపులు జరపాలి. నూతనంగా ఏర్పాటుచేసిన జిల్లాల్లో ప్రభుత్వరంగంలో డైట్, బిఈడి, ఇంజినీరింగ్, పాలిటెక్నిక్, ఫార్మసీ, వ్యవసాయ కళాశాలలు, నవోదయ పాఠశాలలు ఏర్పాటు చేయాలి.

-పిన్నింటి బాలాజీరావు, హనుమకొండ

### బోగీల సంఖ్య పెంచాలి

రైళ్లు భారత ప్రజల జీవనాడులుగా పేరు గావించినవి. మొన్నటి కరోనా లాక్‌డౌన్ ఎత్తివేసిన తరువాత క్రమక్రమంగా అన్ని రైళ్లను పునరుద్ధరించారు. కానీ ఉన్నత తరగతి ప్రజలు ప్రయాణించే ప్రీమియం రైళ్లుఎక్కువగా అన్ని మార్గాల్లో ప్రవేశపెడుతున్నారు.సాధారణ మెయిల్, ఎక్స్‌ప్రెస్, ప్యాసింజర్ రైళ్లను పూర్తిస్థాయిలో నడుపుటలేదు. ప్యాసింజర్ రైళ్లను రద్దు చేసి అవే రైళ్లను ఎక్స్‌ప్రెస్ రైళ్లుగా మార్చి సాధారణ బోగీలను తగ్గించడంతో పేద ప్రజలు రైళ్లలో ప్రయాణించడం కష్టదాయకంగా ఉంది.

-ఆళవందార్ వేణుమాధవ్, హైదరాబాద్

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com



### ఎస్సీలపై రాష్ట్ర ప్రభుత్వం

# ప్రత్యేక దృష్టికి నిదర్శనం

జగదాంబ, జూన్ 9, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీల సంక్షేమం కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపట్టింది. ఎస్సీలకు అందాల్సిన రాయితీలు, పథకాలపై ప్రత్యేక దృష్టిని సారించింది. దీని వలన ఎస్సీలకు మేలు చేయాలన్న సిఎం జగన్మోహనరెడ్డి ఉద్దేశ్యంతో ఎస్సీలకు మేలు జరుగుతుంది. ఇప్పటికే ఎస్సీలకు అందాల్సిన పథకాలను వారికి అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీచేసింది. సామాజిక వర్గాల్లో ఎస్సీల సంఖ్య అధికంగా ఉండడంతో వారిపట్ల సానుభూతితో వ్యవహరించాలని, అన్ని పథకాలు అందేలా చర్యలు చేపట్టాలని అధికారులను కోరింది. ఎస్సీలపైజరుగుతున్న దాడులపై ప్రభుత్వం ప్రత్యేక కమిటీలు వేయాలని దర్యాప్తు చేయాలని సంబంధిత అధికారులను మిగతా 7లో

## 11న కేంద్ర హోంమంత్రి అమిత్‌షా పర్యటన

### భద్రతా ఏర్పాట్లు పరిశీలించిన పోలీస్ కమిషనర్ త్రివిక్రమ వర్మ


7లో

# పదవుల్లో బీసీలకు అగ్ర ప్రాధాన్యత ఇస్తున్నారు...

### బీసీ కుల గణనకు కట్టుబడి ఉన్నాం : బీసీ విభాగ సమావేశంలో విజయసాయిరెడ్డి

విశాఖపట్నం, జూన్ 9, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అన్ని పదవుల్లో బీసీలకు అగ్ర ప్రాధాన్యత ఇస్తున్నారని రాష్ట్ర వైఎస్సార్సీపీ కో-ఆర్డినేటర్, పార్టీ అనుబంధ విభాగాల ఇన్‌చార్జి వి.విజయసాయిరెడ్డి అన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం బీసీ, వాణిజ్య విభాగాల అధ్యక్షులు, జోనల్ ఇన్‌చార్జిలు, జిల్లా అధ్యక్షులతో విడివిడిగా విజయసాయిరెడ్డి సమావేశాలు నిర్వహించారు. పార్టీ ఈసీ విభాగ అధ్యక్షులు, ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి నేతృత్వంలో బీసీ విభాగ సమావేశం జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి విజయసాయిరెడ్డి మాట్లాడుతూ విజయవాడలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి బీసీ మహాసభను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. బీసీ విభాగ అనుబంధ కమిటీలు ఏర్పాటు మిగతా 7లో




# మిద్దెపై సేంద్రీయ వ్యవసాయం శుభపరిణామం

### ప్రతి ఒక్కరూ మొక్కలను పెంచి కాలుష్యాన్ని నివారించండి -జానుస్ నేచర్ మిద్దె తోటను సందర్శించిన నగర మేయర్ గొలగాని

విశాఖపట్నం, జూన్ 9, ప్రభాతవార్త

ప్రతీ ఇండిని వ్యవసాయ క్షేత్రంగా మార్చుకోవడం ద్వారా రాబోయే తరాలకు ఆరోగ్యాన్ని అందించే వాళ్ళు అవుతారని విశాఖ నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి అన్నారు. శుక్రవారం జోన్-2 పరిధిలో 7వ వార్డు లో ఐ టైలర్స్ కోలనీలో గల జానుస్ నేచర్ మిద్దె తోటను ఆమె సందర్శించారు. 60గజాల మిద్దె మీద అనేక రకాల పండ్లు కూరగాయలు ఆకుకూరలు, ఔషధ మొక్కలను పెంచుతున్న ఝాన్సీని మేయర్ అభినందించారు. ప్రతీ ఒక్కరూ ఇళ్లపైన కాంపౌండ్ పరిసరాల్లో మొక్కలను పెంచుడం ద్వారా కాలుష్యాన్ని నియంత్రించవచ్చని భావితాలకు మంచి పర్యావరణాన్ని అందించగలమని నగర ప్రజలకు పిలుపునిచ్చారు. అనంతరం జోన్‌లో కమిషనర్ కనకమహాలక్ష్మి మాట్లాడుతూ తక్కువ స్థలంలో ఎక్కువ మొక్కలను పెంచుతూ వాటి ద్వారా పండ్లు మిగతా 7లో



# ఎన్ఫోర్స్‌మెంట్ బృందాలతో దాడులు



విశాఖపట్నం, జూన్ 9, ప్రభాతవార్త

విశాఖపట్నం నగర పాలక సంస్థ కమిషనర్ సి ఎం సాయికాంత్ వర్మ అదేశాల మేరకు అదనపు కమిషనర్ డాక్టర్ వి సన్యాసిరావు ఆధ్వర్యంలో నిషేధిత ప్లాస్టిక్ కలిగి ఉన్న దుకాణాలపై ఎన్ఫోరె స్మెంట్ బృందాలు తనిఖీ చేసి అపరాధ రుసుం వసూలు చేశారు. నగర పరిధిలో మిగతా 7లో

### అధిక ఉష్ణోగ్రతలతో నగరాన్ని

# రారెత్తిస్తున్న ఎండలు

### అధిక వేడిమితో అల్లాడుతున్న జనాలు

విశాఖపట్నం, జూన్ 9, ప్రభాతవార్త

మృగశిర కార్తె వచ్చేసినా ఎండల తీవ్రత మాత్రం తగ్గడం లేదు. రోజురోజుకు పెరుగుతున్న ఉష్ణాగ్రతలతో పట్టణ ప్రజలు అల్లాడిపోతున్నారు. వడగాల్పులు ఎండల తీవ్రతతో పాటు మరోవైపు ఉక్కపోత ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తుంది. గడిచిన వారంరోజులుగా ఎండల తీవ్రత పెరిగి పగటిపూట ఉష్ణోగ్రతలు కనిష్టంగా 39డిగ్రీల సెంటీగ్రేడ్ నమోదౌతు మిగతా 7లో




7లో

# వాన రాకపై సమగ్ర పరిశోధనలు అవసరం

### వాతావరణానికి ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఆవశ్యం... ప్రకృతి సహజ సిద్ధంగా ఉచితంగా లభించే గాలి, నీరు. సూర్యరశ్మి సద్వినియోగం ఏది?



# అడ్డాకులు కొనుగోలు చేయని జిసిసి

### గత ఏడాదికన్నా తగ్గిన గిట్టుబాటు ధర -సిండికేట్ అయిన ప్రైవేట్ వ్యాపారులు -నష్టపోతున్న గిరిజనులు

హుకుంపేట, జూన్ 9, ప్రభాతవార్త

గిరిజనులు సేకరించిన అడ్డాకులను జిసిసి కొనుగోలు చేయక గిరిజనులు తీవ్రంగా నష్టపోతున్నారు. మైదాన ప్రాంత వ్యాపారస్తులు ఏజెన్సీ ప్రాంతంలోని వారపు సంతల్లోకి వచ్చి తక్కువ ధరకు కొనుగోలు చేసి వాటిని మైదాన ప్రాంతలకు తరలిస్తున్నారు. అక్కడ అధిక లాభాలకు అమ్ముకుంటున్నారు. గతంలో గిరిజనులు సేకరించిన అటవీ ఉత్పత్తుల్లో అడ్డాకులను కూడా జిసిసి కొనుగోలు చేసేది, గిరిజనులకు గిట్టు బాటు ధర కల్పించి కొనుగోలు చేసేవారు. సుమారు గత ఐదుఏళ్ళు నుంచి జిసిసి ఒనుగోలు చేయక పోవగంతో మైదాన ప్రాంత వ్యాపారస్తులు కొనుగోలు చేస్తునానరు. వారంతా సింఇకేట్ అయ్యి కొనుగోలు చేస్తుండటంతో అడ్డాకులు సేకరించిన గిరిజనులు ఆర్థికంగా నష్టపోతున్నారు. వారం రోజులు కష్టించినా కుటుంబ సమేతంగా నలుగురు, ఐదుగురు మిగతా 7లో



# ప్రతి ఫిర్యాదును పరిష్కరించాల్సిందే : జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్




పాడేరు, జూన్ 9, ప్రభాతవార్త

స్పందనలో అందిన ప్రతి ఫర్యాదును పరిష్కరించాల్సిందేనని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ స్పష్టం చేసారు. శుక్రవారం ఐటిడిఎ సమావేశ మందిరంలో జరిగిన స్పందన కార్యక్రమంలో కలక్టర్ మాట్లాడుతూ, అందిన ప్రతి ఫిర్యాదుకు సంబంధించి విచారణాధికారిని నియమించాలని విచారణ అనంతరం చేపట్టిన పరిషకార వివరాలను ఫర్యాదుదారుకు తెలియ చేయాలని సూచించారు. ఒక వేళ ఫిర్యాదు పరిష్కారం కాకపోతే అందుకు గల కారణాలను కూడా ఫిర్యాదుదారుకు తెలియజెయ్యాలని ఆదేశించారు. ప్రతి అధికారి, సిబ్బంది తప్పనిసరిగా ఫేషియల్ రెకగ్నిషన్ యాఫ్ ద్వారా హాజరు నమోదు చేయాల్సిందేనని, ఫేషియల్ రెకగ్నిషన్ హాజరు ఆధారంగా మాత్రమె జీతభత్యాలు డ్రా చేయాలని అందుకు విరుద్ధంగా డ్రా చేస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. శుక్రవారం స్పందనకు 139 ఫిర్యాదులు అందాయి.

### వాటిలో కొన్ని ఫిర్యాదులు

అరకవేలి మండలం, కొత్తభల్లుగుడ పంచాయితి, గర్వగూడ గ్రామం నుండి దురియా రామచందర్ అనే అర్జీదారుడు జాతీయ రహదారి నిర్మాణం సందర్భంగా సర్వే నెం. 47-2బి, భూమికి సంబంధించి నష్ట పరిహారం ఇప్పించమని కోరియున్నారు. కొయ్యూరు మండలం, కొండగోకరి పంచాయితీ రత్నం పేట గ్రామం సిఆర్టిగా పనిచేస్తూ చనిపోయిన రాజబాబు స్థానంలో ఏదైనా స్కూలులో ఉపాధి కల్పించవలసినడి గా వారి భార్య ఎర్రమ్మ దరఖాస్తు సమర్పించారు. పాడేరు మండలం, పాడేరు గ్రామం కె.మధు అనే అర్జీదారుడు త్రాగునీరు సమస్య ఎక్కువగా ఉన్నందున పరిష్కరించమని కోరారు. హుకుంపేట మిగతా 7లో

# ప్రమాదమంచున ప్రయాణాలు


7లో

## దోమకాటు వల్ల వచ్చే వ్యాధులపై అవగాహన



పాయకరావుపేట, జూన్ 9 ప్రభాతవార్త

పాయకరావుపేటపట్టణ సచివాలయం-5 పరిధిలోగల అంభేద్కర్‌కోలనీవద్ద శుక్రవారం మలేరియామాసోత్సవాలు అలాగే ఇంటింటా ఫ్రైడే,,డ్రైడే కార్యక్రమాలను నిర్వహించారు. దోమకాటువల్ల వచ్చే వ్యాదులపట్ల ఏర్పాటుచేసిన ఎగ్జిబిషన్‌ను మలేరియా అధికారి వలహాలదొర పర్యవేక్షించారు. ఇంచార్జి ఏఎంఓ పిజెఎంఆర్‌నాయుడు, వైద్యాధికారిణి పద్మప్రియ, ఎంపిహెచ్ఇఓ వెంకటరమణ, జెవిగణేశ్వరరావు, హెల్తుసూఫర్‌వైజర్ ఎంనాగేశ్వరరావు, వైఆశోక్‌కుమార్, ఏఎన్ఎం వినాగమణి, హెల్తుఅసిస్టెంటు నెహ్రూ, వైసురేష్‌కుమార్, ఆశాకార్యకర్తల ఈకార్యక్రమంలో పాల్గొన్నారు.

## రొయ్యల చెరువుల ఆగడాలకు బ్రేక్

**వెంకటనగరం-రాజానగరం గ్రామప్రజలకు మోక్షం - రాజానగరంలో రొయ్యల చెరువుల విద్యుత్ కనెక్షన్ తొలగింపు**

**-ప్రభాతవార్త వరుసకథనాలతో స్పందించిన అధికారులు -అధికారుల స్పందనపై గ్రామస్తుల్లో ఆనందం**

పాయకరావుపేట, జూన్ 9 ప్రభాతవార్త

**వార్త ప్రభావం**



రొయ్యలచెరువులపై రాజానగరం- వెంకటనగరం గ్రామస్థులు సర్పంచ్ వంకావెంకటరమణ ఆధ్వర్యంలో చేసిన పోరాటం ఎట్టకేలకు ఫలించింది. ఈరెండుగ్రామాల రెవెన్యూపరిధిలో ఉన్న సుమారు 16ఎకరాల రొయ్యలచెరువువల్ల రెండుగ్రామాలు ఉప్పునీటిమయమై గ్రామస్థులు అనేక ఆరోగ్యమంచినీటి సమస్యలను ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. నిభందనలకు విరుద్ధంగా సాగుచేస్తున్న చెరువులు తొలగించాలని చెరువుల యజమాని ఎరకరాజు సత్యనారాయణపై చర్యలు తీసుకోవాలని సర్పంచ్ వంకా



వెంకటరమణ ఆధ్వర్యంలో రాజానగరం-వెంకటనగరం గ్రామస్థులు గతకొన్నేళ్ళుగా పోరాటం చేస్తున్న విషయం తెలిసిందే. పైస్థాయిలో అధికారులను రాజకీయనాయకులను మేనేజ్‌చేస్తూ సత్యనారాయణ గ్రామస్థులకు వ్యతిరేకంగా రొయ్యలచెరువులు సాగుచేస్తుండటంతో ఇటీవల ఈచెరువుయజమాని చేసిన నిర్వాహకం వల్ల వెంకటనగరం- రాజా నగరం గ్రామస్థుల మంచినీటి పైప్‌లైన్ ధ్వంసమై మూడురోజులపాటు మంచినీటికష్టాలు ఎదుర్కొన్న విషయం విదితమే. దీంతో గ్రామస్థుల్లో తీవ్ర ఆగ్రహజ్వాలలు వ్యక్తం అయ్యాయి. నిభందనలకు విరుద్ధంగా జరుగుతున్న రొయ్యలచెరువుల సాగుపై అలుపెరగని పోరాటం చేయడం మొదలుపెట్టారు. వీరిపోరాటానికి ప్రభాతవార్త మద్దత్తుగా నిలిచింది. ఎట్టకేలకు స్పందించిన తహసిల్ధార్ జయప్రకాష్ మత్స్య శాఖ ఏడిప్రసాద్ రొయ్యలచెరువులను పరిశీలించి ఎలాంటి పర్మిషన్ లేకుండా రొయ్యల చెరువులసాగు అవుతున్న విషయాన్ని గుర్తించారు. తక్షణమే రొయ్యలసాగు నిలిపివేయాలని రొయ్యల యజమానికి తహసిల్ధార్ జయప్రకాష్, అలాగే మత్స్య శాఖ ఏడి ప్రసాద్ నోటీసులు జారీచేసినప్పటికీ రొయ్యలచెరువు యజమాని తహసిల్ధార్, మత్స శాఖ అధికారుల మాటలు లెక్కచేయకుండా సాగుచేసేం దుకు సిద్దపడుతున్న సమయంలో తహసిల్ధార్, మత్స్య శాఖ ఏడి గట్టిగా వార్నింగ్ ఇచ్చారు. సాగు నిలుపుదల చేయకపోతే చెరువుల యజమాని సత్యనారాయణపై సివిల్, క్రిమినల్ చర్యలు తీసుకుం టామని హెచ్చరించారు. అంతేకాక విద్యుత్‌శాఖ విద్యుత్ కనెక్షన్ తొలగించాలని ఆదేశించారు. ఈ నేఫద్యంలో విద్యుత్‌శాఖ ఏఈ శుకృవారం చెరువులు పరిశీలించి మూడువిద్యుత్ కనెక్షన్‌లు తొలగిం చారు. దీంతో రాజానగరం గ్రామంలో రొయ్యలచెరువుల సాగుకు బ్రేక్‌పడింది. దీంతో గ్రామస్థులు అధికారులు స్పందించిన తీరుపై హర్షం వ్యక్తంచేస్తూ అభినందనలు తెలిపారు. రొయ్యలచెరువుల సాగు నిలుపుదల చేయడంపై సర్పంచ్ వంకావెంకటరమణ చేసిన పోరాటం హర్షనీయం. పార్టీలకు అతీతంగా రెండుగ్రామాలు ఒక్కటై పోరాటం చేసారు. కాగా ఈరొయ్యలచెరువువల్ల ఉప్పునీరు చేరి వెంకటనగరం- రాజానగరంనకు చెందిన శ్మశానవాటిక కూడా ఉప్పునీటితో కూరుకుపోయింది. ఆసమయంలో శ్మశానవాటికకు వెళ్ళేవారు నానాఅవస్థలు పడేవారు. ఢెక్కన్‌ఫైన్‌కెమికల్సు సహకారంతో ఉప్పునీటిమీద మట్టితో ప్రహారీగోడ నిర్మించారు. దీంతో సమస్య పరిష్కారమైంది. పంచాయితీ నిదులతో శ్మశానవాటికకు రోడ్డుమార్గం కూడా వేశారు. వెంకటనగరం-రాజానగరం గ్రామాలకు ప్రధానసమస్యగా ఉన్న రొయ్యలచెరువుల సాగునిలిపివేయడంతో గ్రామస్థుల ఆనందానికి అవదులు లేవు. మళ్ళీ భవిష్యత్‌లో ఈరొయ్యలచెరువుకు మత్స్య శాఖ అధికారులు అనుమతులు ఇవ్వరాదని అలా ఇచ్చిన పక్షంలో గ్రామస్థులంతా ఏకమై పెద్దఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించారు.

## భూసార పరీక్షలు అనుసరించి ఎరువుల యాజమాన్యం పాటించాలి

**వ్యవసాయశాఖ అధికారి ఉమా ప్రసాద్**

నక్కపల్లి, జూన్ 9 ప్రభాతవార్త

భూసారపరీక్షలద్వారా భూసారాన్ని నిర్ధారించి వేయవలసిన పంటలు వేయవలసిన ఎరువులు మోతాదు నిర్ణయించడం సూక్ష్మపోషకాలు విశ్లేషించి వాటిని వాడటం సమస్యాత్మక భూములు ముఖ్యంగా చౌడునేలలను గుర్తించి బాగుచేసేవిధానాలను చేపట్టడం కోసం భూసారపరీక్షల వలన ఉపయోగం ఉంటాయని వ్యవసాయశాఖఅధికారి ఉమాప్రసాద్ తెలియచేసారు. నక్కపల్లి మండలంనకు 200మట్టినమూనాలను లక్ష్యంగా ఇవ్వడం జరిగిందన్నారు. ఆసక్తిఉన్న రైతులు రైతుభరోసా కేంద్రం వద్ద రైతులు రిజిస్ట్రేషన్ చేయించుకుని మట్టి విశ్లేషణ చేయించుకోవాలన్నారు. విశ్లేషణ ఫలితాలు ద్వారా తక్కువ పెట్టుబడితో ఎరువుల యాజమాన్యం పాటించి అధికదిగుబడులు సాధించాలని తెలిపారు.

## విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు సిద్ధం : యంఇఓ కె.తాతబ్బాయిదొర



రాజవొమ్మంగి, జూన్ 9, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజుజిల్లా రాజవొమ్మంగి మండలంలో గల 101 అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో 2023..24సం.లో ఒకటో తరగతి నుండి పదోతరగతి వరకూ విద్యాభ్యాసం చేయనున్న సుమారు 5,500 మంది విద్యార్థినీ, విద్యార్థులకు సరిపడా పాఠ్యపుస్తకాలు మండల కేంద్రానికి వచ్చాయని రెండు దపాలుగా యంఇఓ కె.తాతబ్బాయిదొర శుక్రవారం తెలిపారు. ఎప్పటి పాఠ్య పుస్తకాలను అప్పుడే సంబందిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు సిఆర్పీలు ద్వారా అందిస్తున్నామని అన్నారు. ఇప్పటివరకూ రెండు దపాలుగా వచ్చిన 54 వేల పాఠ్యపుస్తకాలు వచ్చాయన్నారు. జగన్నన విద్యాదీవెన కిట్లులో భాగంగా 3,944 బెల్టులు, 483 డిక్షనరీలు, 29,336 నోట్ పుస్తకాలు వచ్చాయన్నారు. బ్యాగులు, బూట్లు ఇంకా రావాల్సి ఉందని తెలిపారు. అవి కూడా వచ్చిన తరువాత జె.వి.కె. కిట్లను అందిస్తామన్నారు. ఈకార్యక్రమంలో యంఇఓ కె.తాతబ్బాయిదొర, సిఆర్పీలు ఎస్.విష్ణు, డి.శ్రీనివాస్, సతీష్, మంగరాజు, ఆదినారాయణరెడ్డి, సిబ్బంది సుజాత, ఉష, అటెండర్ ఏసుబాబు పాల్గొన్నారు.

## గిరిజన సంఘ రాష్ట్ర అధ్యక్షులుగా రామారావు రెండోసారి ఎన్నిక



రాజవొమ్మంగి, జూన్ 9, ప్రభాతవార్త

గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా రెండోసారి అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం లోదొడ్డి పంచాయతీ సర్పంచ్ లోతా రామారావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈనెల 8,9 తేదీల్లో అరకులో జరిగిన గిరిజన సంఘ రాష్ట్ర మహాసభల్లో రామారావు ఎంపిక కావడం జరిగింది. గిరిజన సమస్యలపై అలుపెరగని పోరాటం చేసిన ఆదివాసీనేతగా రామారావు గుర్తింపు పొందారు. రామారావు ఎంపికపై ఆదివాసీనేతలు, వివిధసంఘాల నేతలు హర్షం వ్యక్తం చేసారు. రామారావుకు అభినందనలను తెలిపారు.

## కేంద్ర పథకాలపై ప్రజలకు అవగాహన



చోడవరం, జూన్ 9, ప్రభాతవార్త

బీజేపీ తొమ్మిదేళ్ల పాలనలో ఆ పార్టీ కేంద్రంలో అధికారంలో వుండి ప్రవేశపెట్టిన సంతక్షేమ పథకాలపై ఆ పార్టీ నాయకులు ప్రచార కార్యక్రమాన్ని చేపట్టారు. ఇందులో భాగంగా చోడవరం మండలం గౌరీపట్నం గ్రామంలో పనిచేస్తున్న ఉపాది కూలీల వద్దకు స్థానిక నాయకులు వెళ్లి కేంద్రం లో వున్న బీజేపీ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలపై కూలీలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో చోడవరం బీజేపీ అసెంబ్లీ ఇంచార్జి కందర్ప రమణమూర్తి, మరియు మండల పార్టీ అధ్యక్షులు బుద్ద అమర్నాద్ తదితరులు పాల్గొన్నారు.

## కోరమండల్ మృతుల ఆత్మశాంతికోసం శాంతియాత్ర



**భారత్ సమాజ్ డెవలప్ పార్టీ అధ్యక్షుడు సూర్యం**

జగదాంబ, జూన్ 9, ప్రభాతవార్త

ఇటీవల ఒడిస్సాలో జరిగన కోరమండల్ ఎక్స్‌ప్రెస్ ప్రమాదంలో మృతిచెందినవారి ఆత్మలకు, వారి కుటుంబసభ్యులకు ఆత్మశాంతిని దేవుడు ప్రసాదించాలని కోరుతు భారత్ సమాజ్‌డెవలప్ పార్టీఆధ్వర్యంలో మల్కాపురం ప్రాంతంలో శాంతిర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగాబారత్ సమాజ్ డెవలప్‌పార్టీ అధ్యక్షుడు చింతాడ సూర్యం పాల్గొన్నారు. ఈకార్యక్రమానికి అనేకమంది కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కోరమండల్ ఎక్స్‌ప్రెస్ ప్రమాదంలో చనిపోయిన మూడు వందలమంది మరణించారన్నారు. మృతిచెందిన వారి కుటుంబాలకు 50 లక్షల రూపాయలు, ఒక సెంట్రల్‌గవర్నమెంట్ ఉద్యోగంను ఇవ్వాలని స్నమెంట్ ప్రభుత్వం నరేంద్రమోడీకి విజ్ఞప్తిచేసారు. ప్రమాదంలో క్షతగాత్రులకు ప్రతి ఒక్కరికి 25 లక్షల వరకు ఇవ్వాల్సిందిగా డిమాండ్‌చేస్తుంది. ఈ కార్యక్రమంలో స్టీరింగ్ కమిటి చైర్మన్ పొట్నూరు రాజు చింతాడ ప్రదీప్ జోసఫ్‌రాజుప్రకాష్, అబ్రహం పాపారావు, కనకారావు గండి రాజేశ్వరి కమలమ్మ నరేంద్రఅరుణ్ మొదలగువారు పాల్గొన్నారు.

## గ్రంథాలయంలో వేసవి శిక్షణ శిబిరం



చోడవరం, జూన్ 9, ప్రభాతవార్త

చోడవరం శాఖా గ్రంథాలయంలో వేసవి శిక్షణ శిబిరంలో విద్యార్థిని, విద్యార్థులకు ఎవరు కథలు బాగా చెబుతారని కదల పోటీలు మరియు కరీ చ్ఫ్ ఆట ఆడించారు. ఈ పోటీలలో గెలిచిన వారికి ఆదివారం సర్టిఫికెట్ బహుమతులు ఇవ్వడం జరుగుతుందని గ్రంథాలయ అధికారి తిరుమల కుమారి తెలిపారు. ఆదివారం ముగింపు కార్యక్రమంలో అందరూ పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో గ్రంథాలయాధికారిణి జి.తిరుమల కుమారి, మాసీ వెల్ఫేర్ బాలుర హాస్టల్ వార్డెన్ భార్గవ్, మణికంఠ పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగులకు విద్యుత్ ఊరకనే రాదు

**విద్యుత్ బిల్లులు చెల్లించడంలో జాప్యమైతే విద్యుత్ నిలుపుదల -సిఎండి, ఎఎస్ఆర్ జిల్లా కలెక్టర్ -చొరవతో 205 అవాసాలకు -విద్యుత్ సదుపాయంకు ప్రణాళికలు సిద్ధం - ఎపిఈపిడిసిఎల్ విశాఖపట్నం -పర్యవేక్షక ఇంజనీర్ ఎల్.మహేంధ్రనాథ్**

పాడేరు, జూన్ 9, ప్రభాతవార్త



అల్లూరిసీతారామరాజు జిల్లా ఐటిడిఏ పరిధిలో నివసిస్తున్న విద్యుత్ వినియోగదానులు ఎస్టీ మరియు ఎస్సీలు అయి ఉండి వారు నెలకు 200 యూనిట్లు కంటే తక్కువ గృహ విద్యుత్ వినియోగించే వారికి రాష్ట్ర ప్రభుత్వం ఉచిత విద్యుత్ అందిస్తుందని ఎపిఈపిడిసిఎల్ విశాఖపట్నం పర్యవేక్షక ఇంజనీర్ ఎల్.మహేంధ్రనాధ్ పేర్కొన్నారు. శుక్రవారం పాడేరు డివిజన్ విద్యుత్ అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పర్యవేక్షక ఇంజనీర్ ఎల్. మహేంధ్రనాధ్ మాట్లాడుతూ ఉచిత విద్యుత్ పొందగోరు లబ్దిదారులు జచివాలయంలో జరుగు ఆరు అంచెల వేలిడియేషన్ కనసకృయలో అర్హులుగా దృవీకరించబడాలన్నారు. ఈ రాయితీ పొందగోరే వారు విధిగా 200 యూనిట్లు కంటే తక్కువ గృహ విద్యుత్ వినియోగం చేయాలని, ఫోర్ వీలర్ సొంత వాహనం లేని వారు అయి ఉండాలని, సొంత పల్లపు భూమి 2.5 ఎకరాలు లేదా 5 ఎకరాలు మెట్ట భూమి కంటే తక్కువ ఉండవలసిన అవసరం ఉందన్నారు. తెల్ల రేషన్ కార్డు పొందిఉండాలన్నారు. విద్యుత్ వినియోగదారులు ఎస్సీ, ఎస్టీ అయి ఉండి ప్రభుత్వ ఉద్యోగులు అయినచో ఈ పథకం వర్తించదన్నారు. ఇన్‌కామ్ టాక్స్ కట్టే వారికి కూడా వర్తించదన్నారు. చాలా మంది ప్రభుత్వ ఉద్యోగులు విద్యుత్ బిల్లులు చెల్లించకుండా ప్రభుత్వ ఉచిత విద్యుత్ ను సొందుతున్నారని అటువంటి ఉద్యోగుల విద్యుత్ కనెన్షన్ ను తోణమే తొలగించబడుతుందన్నారు. విద్యుత్ సిబ్బంది ని కరెంట్ కనెన్షన్ తొలగించడంతో ఎటువంటి ఆటంకాలు కల్పించినా వార ఇమీద చట్ట రిత్యా తగు చర్యలు తీసుకుంటామని అంతే కాకుండా వారిపై ఫిర్యాదు చేస్తామని పర్యవేక్షకులు మహేంధ్రనాధ్ స్పష్టం చేసారు. సుమారు 12వేల మంది విద్యుత్ వినియోగదారులు గ్రామ సచివాలయాల్లో సమగ్ర సర్వేలో సబ్సీడీకి అనర్హులుగా గుర్తించబడ్డారన్నారు. అనర్హులపై రూ/-4.2 కోట్లు విద్యుత్ బకాయిలు నిర్ధారించబడిందన్నారు. సబ్సీడీకి అర్హులైన వారు సమీప గ్రామసచివాల యంలో వారి ఆధార్‌కార్డు వేలిడేషన్ చేయించుకోవలసి ఉందన్నారు. సబ్సీడీకి అనర్హులైన వినియోగదారులు బకాయి చెల్లించకపోతే విద్యుత్ కనెక్షన్‌ను వెంటనే తొలగించనున్నామన్నారు. ప్రభుత్వ విద్యుత్ వినియోగదారులు విద్యుత్ కనెక్షన్ తమపేరుపై లేకపోతే తమ పేరు మీదకు బదిలీ చేయించుకోవాలన్నారు. సమీప విద్యుత్ కార్యాలయంలో సంప్రదించి సబ్సీడీ విద్యుత్ పొందుటకు తమ యొక్క పైన పేర్కొన్న అర్హత పత్రాలను విద్యుత్ కార్యాలయాల్లో అందించాలని పర్యవేక్షక ఇంజనీర్ మహేంధ్రనాధ్ తెలిపారు. ఎపిఈపిడిసిఎల్ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ పృధ్వీతేజ్ ,ఎఎస్ఆర్ జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ చొరవతో పాడేరు డివిజన్ పరిధిలో 205 అవాసాలకు ఆర్డీఎస్ఎస్ పథకం ద్వారా విద్యుత్ సదుపాయం కల్పించడానికి సన్నాహాలు జరుగుతున్నాయని పర్యవేక్షక ఇంజనీర్ మహేంధ్రనాధ్ వెల్లడించారు. ఈ సమావేశంలో డివిజన్ ఇంజనీర్, ఎడి, ఎఈలు ఉద్యోగులు పాల్గొన్నారు.

## సిఆర్‌టిలకు 11 నెలలు రెన్యూవల్ చేస్తూ..

**ఉత్తర్వులు విడుదలపై సిఆర్‌టిలు హర్షం**

పాడేరు, జూన్ 9, ప్రభాతవార్త



గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల కాంట్రాక్టు రెసిడెన్సీయల్ టీచర్స్ (సిఆర్‌టి) 2023-24 విద్యాసంవత్సరంలో 11 నెలల రెన్యూవల్ ఉత్తర్వులు విడుదలపై హర్షం వ్యక్తం చేస్తూ డిప్యూటీ సిఎం, గిరిజన సంక్షేమ శాఖ మంత్రికి అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ చొరవతో రెన్యూవల్ ఉత్తర్వులు వేగంగా విడుదల అయినందుకు సిఆర్‌టిల సంఘం రాష్ట్ర, జిల్లా శాఖ ప్రతినిధులు కె,వెంగలబాబు, కె.భానుమూర్తి, డి.కోటేశ్వరరావు, ఎస్.మహేష్, జి.గణేష్, బి.లక్ష్మణ్, పి.అశోక్ శక్రవారం విడుదల ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అలాగే 2.6.2014 నాటికి ఐదు సంవత్సరాలు పూర్తి కాబడిన కాంట్రాక్టు ఉద్యోగులకు క్రమబద్ధీకరణ చేస్తున్నట్టు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహాన్‌రెడ్డి ఎపి కేబినెట్‌లో ఆమోదించినందుకు సిఎంకు ప్రభుత్వానికి సిఆర్‌టిల సంఘం హర్షం వ్యక్తం చేస్తూ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు.

**తహసీల్దార్ వారి కార్యాలయం,**
**గాజువాక**

**2018/యుఎల్‌సి ఎన్‌ఓసి - 19007**

**పత్రికా ప్రకటన**

గాజువాక మండలం, తుంగ్లాం గ్రామ కాపురస్తులు శ్రీ పున్నంరాజు లొవ హనుమంతరావు, తండ్రి: రాజారావు (లేటు) గారు క్రింద పట్టికలో తెలిపిన భూమికి (NOC) నిరభ్యంతర ధృవీకరణ పత్రము మంజూరు చేయవలసినదిగా కోరియున్నారు.

| గ్రామము పేరు | ప్లాట్ నెం. | సర్వే నెం. | విస్తీర్ణం |
|---|---|---|---|
| తుంగ్లాం | 109 | 71/2డి2బి | 485 చదరపు గజములు |

పైన తెలిపిన భూమికి 'నిరభ్యంతర ధృవీకరణ పత్రము' మంజూరు చేయుటకు ఎవరికైన ఎటువంటి అభ్యంతరములు ఉన్నచో ఈ ప్రకటన అందిన 15 దినములలోగా శ్రీ తహసీల్దార్, గాజువాక వారికి లిఖితపూర్వకముగా తెలియజేయవలసినదిగా కోరడమైనది.

**తహసీల్దార్,** గాజువాక

**తహసీల్దార్ వారి కార్యాలయం,**
**గాజువాక**

**2018/యుఎల్‌సి ఎన్‌ఓసి - 19002**

**పత్రికా ప్రకటన**

గాజువాక మండలం, తుంగ్లాం గ్రామ కాపురస్తులు శ్రీమతి సిహెచ్. అరుణ, భర్త : వెంకటరమణ రెడ్డి, గారు క్రింద పట్టికలో తెలిపిన అపార్‌మెంట్ లోని ఫ్లాట్స్‌కు (NOC) నిరభ్యంతర ధృవీకరణ పత్రము మంజూరు చేయవలసినదిగా కోరియున్నారు.

| గ్రామము పేరు | ఫ్లాట్ నెం.లు | సర్వే నెం. | విస్తీర్ణం |
|---|---|---|---|
| తుంగ్లాం | గోపాల్ రెసిడెన్సీ, ఎఫ్-3, టి-1, ఎఫ్.ఎఫ్-2 | 71/2డి2బి | 267 చదరపు గజములు |

పైన తెలిపిన ఫ్లాట్స్‌కు 'నిరభ్యంతర ధృవీకరణ పత్రము' మంజూరు చేయుటకు ఎవరికైన ఎటువంటి అభ్యంతరములు ఉన్నచో ఈ ప్రకటన అందిన 15 దినములలోగా శ్రీ తహసీల్దార్, గాజువాక వారికి లిఖితపూర్వకముగా తెలియజేయవలసినదిగా కోరడమైనది.

**తహసీల్దార్,** గాజువాక

## అలరించిన సత్యసుమధుర స్వరాలు



జగదాంబ, జూన్ 9, ప్రభాతవార్త

సత్యసుమధుర స్వరాలుసంగీత సంస్థ ఆధ్వర్యంలో తెలుగుహిందీ సినీ సంగీత విభావరి శుక్రవారం సాయంత్రం ద్వారకానగర్ పౌరగ్రంధాలయం కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించారు. ప్రముఖ గాయకులు పిబి ఖాన్ నిర్వహణలో హుషారైన గీతాలు ఆలపించారు. కార్యక్రమాన్ని నగరానికి చెందిన షోషల్‌మీడియా రాష్ట్ర అధ్యక్షుడు సన్‌మూర్తి మహమ్మద్‌ఖాన్, చెక్క రమాదేవి, రాజేంద్రప్రసాద్, తదితరులు జ్యోతి ప్రజ్వలనచేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గాయకులు నరసింహమూర్తిపెమ్మరాజు, ఆర్వి ఆంజనేయులు, సాంబశివరావు, మెలోడిసత్యనారాయణ, పిబిఖాన్, మహమ్మద్‌కాన్ నగరానికి చెందిన పలువురుగాయనీమణులు పాల్గొని పాత, కొత్త తరాలకు చెందిన తెలుగు, హిందీ చిత్రాల్లోని పలు పాటలను మధురంగా ఆలపించారు.

## ఆంగ్ల పరిభాష అవసరం ఎంతో ఉంది

**మాతృభాషతో పాటు ఆంగ్ల పరిభాష పట్టు అవసరం**



జగదాంబ, జూన్ 9, ప్రభాతవార్త

ఆంగ్ల పరిభాష అవసరం ఎంతో ఉందని లెగ్జిగ్రాఫర్-విఎస్టీ తెలుగు ఇంగ్లీష్ డిక్షనరీ రచయిత సనపల జీవన్‌కుమార్ పేర్కొన్నారు. గత 36 ఏళ్ళుగా నడుస్తున్న సాంస్కృతిక సంస్థ తన్మయి క్రియేటివ్స్ వ్యవస్థాపకుడు బి.చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ద్వారకానగర్ పౌరగ్రంధాలయంలో రెండురోజుల అమెరికన్ ఇంగ్లీష్ శైలిలో ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని చేపట్టింది. ఈ సందర్భంగా జీవన్‌కుమార్ మాట్లాడతూ భవిష్యత్ దోహదకారి అమెరికన్ ఇంగ్లీష్ అనిచెప్పారు. మాతృభాషతోపాటు ఆంగ్లంలో పట్టు అవసరం ఎంతో ఉందన్నారు. ఈ సందర్భంగా అమెరికన్ ఇంగ్లీష్ శైలి, గురి, వినియోగం, ఆంగ్లంకు అమెరికన్ ఇంగ్లీష్‌కు సంబంధించిన కొన్ని పదాలుపలికి సంభ్రాషించడం, వాఖ్య నిర్మాలు సోదాహరణంగా వివరించారు. సనాదన ధర్మ, మొండిఘటం, పెల్లిచూపులు, కిఒబ్బరిబొండం వంటిరోజువారి వినియోగపదాలు, వాటికి అనుబంధ పదాలను ఆంగ్లవుష్రన్, కోమాలిమ్ వంటి ఆంగ్లపదాల రీతులు ప్రస్తావించి విశదీకరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్‌క్రీడా జర్నలిస్టు పర్వతారోహకులునాగనబోయిన నాగేశ్వరరావు, తన్మయిక్రియేటవివ్‌స కార్యదర్శి సిహెచ్‌వి సత్యనారాయణ, కొణతాలరాజులు మాట్లాడారు. బాదంగీర్‌సాయి సమన్వయకర్తగా వ్యవహరిస్తుసీనియర్ జర్నలిస్టు, లెగ్జిగ్రాఫర్ జీవన్‌కుమార్ ప్రసంగడం అత్యంత ఉపయుక్తం కాగలదన్నారు.

## ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి : జిల్లా కలెక్టర్‌కు ఫ్యాప్టో వినతి

పాడేరు, జూన్ 9, ప్రభాతవార్త

ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అల్లూరి సీతారామరాజు జిల్లా ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయుల సంఘాల సమాఖ్య (ఫ్యాప్టో) స్పందన లో అల్లూరి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్‌కు వినతి పత్రంఅందజేసినట్టు ఫ్యాప్టో చైర్‌పర్సన్ రావుల జగన్మోహాన్‌రావు, ప్రధాన కార్యదర్శి ఎం.రామకృష్ణ, ఎస్.శేషగిరావు పేర్కొన్నారు. ఉపాధ్యాయుల పట్ల పాఠశాల విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ అనుసరిస్తున్న వైఖరి నిరోధించాలని, పాఠశాల విద్యావ్యవస్థను చిన్నాభిన్నం చేస్తున్న జిఒ 117ను రద్దు చేయాలని, బోధనేతర పనులు నుండి ఉపాధ్యాయులను మినహాయించాలని, పదోన్నతుల రెగ్యూలర్ ప్రాతిపధికన ఇవ్వాలని, సిపిఎస్‌ను రద్దు చేయాలని, పిఆర్‌సి ఇతర బకాయిలను వెంటనే విడుదల చేయాలని, చట్టబద్దమూన 12వ పిఆర్‌సిని వెంటనే నియమించాలని, కాం ట్రాక్టు ఉద్యో గులను వెంటనే రెగ్యూలర్ చేయాలని, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల వేతనాలు 11వ పిఆర్‌సికి అనుగుణంగా పెం చాలని కలెక్టర్‌కు వినతి పత్రం అంద జేసామని సమస్యలు పరి ష్కారం కాని యెడల ఉద్యమ కార్యచరణ తీసుకుం టామని చైర్‌పర్సన్ రావుల జగన్‌మోహాన రావు, రామ కృష్ణ, శేష గిరి రావు హెచ్చరించారు.

మహారాజశ్రీ మోటార్ వెహికిల్ యాక్సిడెంట్స్ క్లయిమ్స్ ట్రిబ్యునల్ (1వ అదనపు జిల్లా జడ్జి) వారి కోర్టు నందు ఖమ్మం.
యంఎటిఒపి నెం.559/2021

బిట్వీన్ :
మేదరమెట్ల సువర్ణ కుమారి మరియు ఇతరులు ....క్లయిమ్ పిటీషనర్స్
మరియు
ఆర్.నారాయణ రాజు మరియు ఇతరులు ....రెస్పాండెంట్స్

ఆర్2) వువ్వాడ మోహాన్‌రావు తండ్రి : నరసింహారావు, వయస్సు : మేజర్, వృత్తి : ఓనర్ ఆఫ్ లారీ బేరింగ్ నెం. ఏపి - 10- యు-8559, నివాసం : ఫ్లాట్ నెం.301, జాస్మిన్ విల్లా, అపార్ట్‌మెంట్స్, సీతమ్మధార, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్
పైన తెలిపిన క్లయిమ్ పిటీషనర్స్, రెస్పాండెంట్ నెం.2, మరియు ఇతరులపైన మోటార్ వెహికల్ యాక్సిడెంట్ క్లయిమ్ రాబట్టుకొనుటకు పైన తెలిపిన న్యాయస్థానం నందు దావా వేసినారు. ఇట్టి దావా వాయిదా ది. 27-06-2023న ఉన్నది. మీరు స్వయంగా గాని, న్యాయవాది ద్వారా గాని పైన తెలిపిన కోర్టు వారి యెదుట ది. 27-06-2023 ఉ॥ 10-30 ని॥లకు హాజరు కాగలరు. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్పు వెలువరించెదరని తెలియజేయడమైనది.
//కోర్టు వారి అనుమతితో//
09-06-2023 ఖమ్మం
రామిశెట్టి హరిప్రసాద్ న్యాయవాది ఖమ్మం. సెల్ : 9985538388

**తహసీల్దార్ వారి కార్యాలయం,**
**గాజువాక**

**2018/యుఎల్‌సి ఎన్‌ఓసి - 19012**

**పత్రికా ప్రకటన**

గాజువాక మండలం, తుంగ్లాం గ్రామ కాపురస్తులు శ్రీ కసిరెడ్డి మధు, తండ్రి : కె.బి.రామిరెడ్డి (లేటు), గారు క్రింద పట్టికలో తెలిపిన భూమికి (NOC) నిరభ్యంతర ధృవీకరణ పత్రము మంజూరు చేయవలసినదిగా కోరియున్నారు.

| గ్రామము పేరు | ప్లాట్ నెం. | సర్వే నెం. | విస్తీర్ణం |
|---|---|---|---|
| తుంగ్లాం | 134,135, 144,145 | 71/2డి2బి | 1068 చదరపు గజములు |

పైన తెలిపిన భూమికి 'నిరభ్యంతర ధృవీకరణ పత్రము' మంజూరు చేయుటకు ఎవరికైన ఎటువంటి అభ్యంతరములు ఉన్నచో ఈ ప్రకటన అందిన 15 దినములలోగా శ్రీ తహసీల్దార్, గాజువాక వారికి లిఖితపూర్వకముగా తెలియజేయవలసినదిగా కోరడమైనది.

**తహసీల్దార్,** గాజువాక

**తహసీల్దార్ వారి కార్యాలయం,**
**గాజువాక**

**2018/యుఎల్‌సి ఎన్‌ఓసి - 19008**

**పత్రికా ప్రకటన**

గాజువాక మండలం, తుంగ్లాం గ్రామ కాపురస్తులు శ్రీ పున్నంరాజు లొవ హనుమంతరావు, తండ్రి: రాజారావు (లేటు) గారు క్రింద పట్టికలో తెలిపిన భూమికి (NOC) నిరభ్యంతర ధృవీకరణ పత్రము మంజూరు చేయవలసినదిగా కోరియున్నారు.

| గ్రామము పేరు | ప్లాట్ నెం. | సర్వే నెం. | విస్తీర్ణం |
|---|---|---|---|
| తుంగ్లాం | 110 | 71/2డి2బి | 484 చదరపు గజములు |

పైన తెలిపిన భూమికి 'నిరభ్యంతర ధృవీకరణ పత్రము' మంజూరు చేయుటకు ఎవరికైన ఎటువంటి అభ్యంతరములు ఉన్నచో ఈ ప్రకటన అందిన 15 దినములలోగా శ్రీ తహసీల్దార్, గాజువాక వారికి లిఖితపూర్వకముగా తెలియజేయవలసినదిగా కోరడమైనది.

**తహసీల్దార్,** గాజువాక

**CLASSIFIEDS**

**CHANGE OF NAME**

★ I, AFTABUNNISSA BEGUM D/O Ismail Baig born on 08/07/1950 residing at 12-41-2, Abdul Kalam Street, Bala Cheruvu Road, Gajuwaka, Visakhapatnam-530026, have changed my name to AFTAB BEGUM vide affidavit dated 27/05/2023 at Visakhapatnam.

(Ro.No. 10873)

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

## గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం



చోడవరం, జూన్ 9, ప్రభాతవార్త

ప్రభుత్వం నిర్వహిస్తున్న గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ శుక్రవారం ఉదయం చోడవరం నియోజకవర్గం జానకిరాంపురం అగ్రహారంలో జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. తెల్లవారుతుండగానే గ్రామంలోకి వచ్చిన ఎమ్మెల్యేకు గ్రామస్తులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన గ్రామంలో గడపగడపకు తిరిగి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అలాగే ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను కూడా ప్రజలకు వివరిస్తూ భవిష్యత్తులో మరల వాటిని పొందాలన్నా మరిన్ని సంక్షేమాలు అందుకోవాలని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి అండగా నిలవాలని కోరారు. ఇంకా అర్హులైన వారు ఎవరైనా ఉంటే వారికి కూడా సంక్షేమ ఫలాలు అందిస్తామని చెప్పారు. ప్రజలకు ప్రభుత్వానికి వారధులుగా ఉంటూ ప్రజల చెంతకు సంక్షేమ ఫలాలు తీసుకెళ్తున్న వాలంటీర్లను ఆయన అభినందించారు. అలాగే గ్రామానికి అవసరమైన మౌళిక సదుపాయాలు కల్పనకు తగిన నిధులు మంజూరు చేస్తున్నట్టు ఎమ్మెల్యే చెప్పారు. ఈ సందర్భంగా పలు సమస్యలను గ్రామస్తులు ఎమ్మెల్యే దృష్టి తీసుకెళ్లారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు, పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ హాస్పటల్లో ప్రసవం చేసుకుంటే రూ.5వేలు సహాయం



భీమునిపట్నం, జూన్ 9, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవం చేసుకునే మహిళలకు పుష్టకరమైన ఆహారం కొరకు రూ.5వేలు సహాయం అందిస్తున్నారని పేదల పెన్నిధిగా సి.ఎం. నిలిచారని భీమిలి ఎమ్మెల్యే అవంతి శ్రీనివాసరావు చెప్పారు. శుక్రవారం భీమిలి ప్రభుత్వ ఆసుపత్రిలో అభివృద్ధి కమిటీ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.ఫణి కుమార్ అధ్యక్షుడు జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసనం చేసుకుంటే రూ.5వేలు సహాయం విషయం డ్వాక్రా సంఘాలకు, మహిళా సంఘాలకు చెప్పాలన్నారు. రైతులు సేవా దృక్పథంతో వ్యవహరించి పేదలకుమంచి వైద్యం అందించాలన్నారు. ఆస్పత్రికి కావలసిన సదుపాయాలు సమకూర్చుతాని చెప్పారు. ఆస్పత్రి అభివృద్ధి కమిటీ రోగులకు సేవలు అందించడంలో పనిచేయాలన్నారు. జిల్లా డి.ఎం.హెచ్.ఓ. రమేష్ కిషోర్ మాట్లాడుతూ ఆసుపత్రిలో డిజిటల్ ఎక్సరే, ఎమర్జెన్సీ ఫండ్ రోడ్డు సౌకర్యం కల్పించాలన్నారు. టాయిలెట్స్ బయట కావాలని నీటి వసతి కల్పించాలన్నారు. ఆస్పత్రి కమిటీ సభ్యులు మైలపల్లి లక్ష్మణ రావు, అల్లిపల్లి నర్సింగరావు ఆస్పత్రిలో కావలసిన సౌకర్యాలు కల్పించాలన్నారు. ఎ.ఎం.సి. చైర్మన్ ఎల్లమంచిలి సూర్యనారాయణ సదుపాయ లేని రోజుల్లో ఏంది ఆసుపత్రి వైద్యులు అద్భుతమైన సేవలు అందించారని చెప్పారు. జడ్పీటీసీ సభ్యుడు గాడు వెంకటప్పడు, సర్పంచ్ గాడు వెంకట నారాయణ, పొట్టి రమణ, కదిరి ఎల్లాజీ, ఆస్పత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ అచ్చిబాబు, సీనియర్ వైద్యుల సిద్ధార్థ, గుండాస్ మధు నాయుడు, అక్రమాని రామునాయుడు, జోనల్ కమీషనర్ బి.రాము పాల్గొన్నారు.

## బాలాసూర్ ట్రైన్ దుర్గటన స్థలానికి ఉత్తరాంధ్ర వీర సైనికులు చేరి చేపట్టిన సహాయ చర్యలు



భీమునిపట్నం, జూన్ 9, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ అఖిలపక్ష సైనిక ప్రతినిధులు అందరి తరుపున, ఉత్తరాంధ్ర సైనిక ప్రతినిధుల విరాళాలు స్వచ్ఛం దంగా ప్రకటిస్తూ ఉన్న వారి వలన బాలాసూర్ ట్రైన్ దుర్ఘటన స్థలంనకు ఉత్తరాంధ్ర నుండి చేరుకొని అచ్చట పరిస్థితులను పర్యవేక్షిస్తూ సహాయ చర్యలు చేపట్టడం జరిగింది. అప్పటికే అచ్చట సహాయ చర్యలు చేస్తున్న వారు, పోలీసు శాఖవారు ఆంధ్రప్రదేశ్ వీర సైనికులను కొనియా డారు. ఇక గాయాల పాలు అయినవారికి డిస్ట్రిక్ట్ ఆసుపత్రి సిబ్బంది అనుమతితో కొందరికి ఆర్థిక సాయం అందిం చామనీ, త్వరలో ఆంధ్రప్రదేశ్ వీర సైనికులు తరుపున ట్రైన్ యాక్సిడెంట్ రిలీఫ్ ఫండ్ కూడా కలెక్టర్ ద్వారాగా పంపించుటకు సన్నాహాలు చేస్తామని చెప్పినట్లును. ఈ కార్య నిర్వహణలో ఉత్తరాంధ్ర సైనిక ప్రతినిధులు ఎక్స్ సుబేదార్ షాహుకారు శ్యామ సుందర్రావు, బొద్దాం పంచాయతీ (నరసన్నపేట) సర్పంచ్ ఎక్స్ హవాల్దార్ బెండు శ్రీనివాస రావు, సెర్విస్ నాయక్ గుడ్ల వెంకట కనకరాజు తదితరులు పాల్గొన్నారనీ, జూన్ 22 ఉదయం 10గం.కు మాజీ వీర సైనికులు ఉద్యోగ కొఅత తదితర సమస్యలు విన్నవించుటకూ రాష్ట్ర నాయకులుగా ఉన్నటువంటి సైనిక ప్రతినిధులు విజయవాడ చేరుకోవాలని ఆంధ్రప్రదేశ్ అఖిలపక్ష మాజీ వీర సైనికులు ఆర్గనైజర్ సెక్రటరీ చిల్ల వెంకటరెడ్డి తెలిపారు.

## పద్మనాభం మండలం వ్యవసాయ కార్యాలయంలో వ్యవసాయ మండలి సమావేశం



పద్మనాభం, జూన్ 9, ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలంలో ఉన్న వ్యవసాయ కార్యాలయంలో పద్మనాభం మండలం వ్యవసాయ సలహా మండలి అధ్యక్షులు తాలాడ సూరినాయుడు ఆధ్వర్యంలో వ్యవసాయ మండల సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సమావేశంకు ముఖ్యఅతిథిగా పద్మనాభ మండల తహశీల్దార్ తోట శ్రీవల్లి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి ఎంవి ఎస్.చలం మాట్లాడుతూ పచ్చిరొట్ట ఎరువులు సరఫరా వాటి వినియోగం, వరి విత్తనాల సరఫరా గురించి వివరించారు. పశు పశుసంవర్ధక శాఖ డాక్టర్ కె మహేష్ కుమార్ పశుసంవర్ధక శాఖ పథకాలను గురించి వివరించారు. విద్యుత్ శాఖ జేఈ రమేష్ వారి పథకాలను గురించి వివరించారు. ఉద్యాన వనశాఖ అధికారులు స్ప్రింక్లర్ డ్రిప్ ఇరిగేషన్ గురించి గోడౌన్సు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల రైతులు హెచ్. శిరీష వ్యవసాయ మండల సభ్యులు నారాయణరావు భోని అప్పలనాయుడు పైడన్న తాలాడ రాంబాబు పాల్గొన్నారు.

## పద్మనాభం పోలీస్ స్టేషన్లో బదిలీ కానిస్టేబుల్‌కు ఘనంగా వీడ్కోలు



పద్మనాభం, జూన్ 9, ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలం పోలీస్ స్టేషన్ పరిధిలో సుమారు 13 మంది పోలీస్ కౌన్సిలింగ్ విధానం ద్వారా బదిలీలపై ఇతర ప్రాంతాలకు వెళుతున్నట్లు సిఐ సన్యాసినాయుడు తెలియజేశారు. ఇంత మంది ఒకేసారి స్టేషన్ పరిధి నుండి బదిలీ అవుతుండడంతో సిబ్బందికి ఘనంగా వీడ్కోలు తెలియజేశారు. ఎక్కడ పని చేసిన ప్రతి చోట ఉత్తమ సేవలు అందించి మంచి పేరు తెచ్చుకోవాలని ఉన్నతి స్థాయికి ఎదగాలని ఆయన కోరారు. కౌన్సిలింగ్ విధానం ద్వారా మీరు కోరుకునే చోటకే మీరు బదిలీ అవడం రాష్ట్ర చరిత్రలో ఇదే ప్రథమం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్, క్రైమ్ బ్రాంచ్‌కు చెందిన ఆయా హోదాలో ఉన్న పోలీసులు పద్మనాభం ఎస్సై రాము ఏఎస్ఐ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## గ్రంథాలయంలో ఐక్యమత్యమే మహాబలం అనే అంశంపై అవగాహన



నర్సీపట్నం, జూన్9, ప్రభాతవార్త

నర్సీపట్నం శాఖా గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా శుక్రవారం రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పి.ప్రభాకరరావు ఐక్యమత్యమే మహాబలం అన్న అంశంపైకథ రూపంలో వివరించారు. ఐక్యమత్యంతో కలసి ఆడవలసిన ఆటల గురించి తెలిపారు. అనంతరం పిల్లలచేత కూడా ఆటలు ఆడించారు. సిహెచ్.భవాని (డబ్ల్యూడబ్ల్యూపీఎస్) స్పోకెన్ ఇంగ్లీష్ అవగాహన కల్పించారు. గ్రంథాలయాధికారిణి పి.దమయంతి సమ్మర్ క్యాంపు సందర్భంగా డిపాజిట్ దారులుగా 80 మందిని చేర్పించారు. దీనిలో పిల్లలు 53 మంది, మహిళలు 9, పురుషులు 18 మంది చేర్చడం జరిగిందన్నారు. ప్రతి ఆదివారం జరిగే చిల్డ్రన్ క్లబ్లో పాల్గొనాలని కోరారు. పిల్లలందరికి ఓఆర్ఎస్ ద్రావణాన్ని, బిస్కెట్లను అందించారు. ఈ కార్యక్రమంలో 32 మంది బాలబాలికలు పాల్గొన్నారు.

## బిసి గురుకులాల్లో ఖాళీ సీట్ల భర్తీకి ఆహ్వానం

నర్సీపట్నం, జూన్ 9, ప్రభాతవార్త

మహాత్మజ్యోతిరావుపూలే వెనుకబడిన సంక్షేమ తరగతుల గురుకుల విద్యాలయాల్లో 6 నుంచి 9వ తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు గురుకులాల జిల్లా కన్వీనర్, ప్రిన్సిపాల్ ఎన్.వెంకటరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. అనకాపల్లి, నర్సీపట్నం, తానాం చోడవరం, పాయకరావుపేట గురుకుల పాఠశాలలో ఖాళీ సీట్ల భర్తీకి అర్హులైన విద్యార్థులు ఈ నెల 12 లోపు సమీపంలో ఉన్న పాఠశాలల్లో దరఖాస్తులు చేసుకోవాలన్నారు. వచ్చిన దరఖాస్తుల ఆధారంగా ఈ నెల 17న ప్రవేశ పరీక్ష నిర్వహించి విద్యార్థులను ఎంపిక చేయనున్నట్లు పేర్కొన్నారు.

## అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

యలమంచిలి, జూన్ 9, ప్రభాతవార్త

యలమంచిలి మున్సిపాలిటీ పరిధిలో కొత్త ఎర్రవరం చెందిన సేనాపతి కామరాజు(30) అనుమానాస్పద స్థితిలో మృతి చెందడంతో అతని భార్య సేనాపతి రోజా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు టౌన్ ఎస్ఐ సావినాయుడు తెలియజేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు టౌన్ ఎస్ఐ తెలిపారు.

## మీకు తోడుగా ఉంటా సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తా

### మత్స్యకారులతో ఎమ్మెల్యే గొల్ల బాబురావు మాటామంతి చిన్నతీనార్ల గడప గడప కార్యక్రమానికి స్పందన





నక్కపల్లి, జూన్ 9, ప్రభాతవార్త

మీకు మీ శాసనసభ్యుడుగా ఎప్పుడూ అండగా ఉంటానని పాయకరావుపేట నియోజవర్గంలో మత్స్యకారులు చూపించిన ఆదరభిమానాలను మరిచిపోలేనని ఏ సమస్య వచ్చినా ఆ సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని పాయకరావుపేట శాసనసభ్యులు, ఎస్సీ ఎస్టీ అసెంబ్లీ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ గొల్ల బాబురావు పిలుపునిచ్చారు. గడపగడప కార్యక్రమంలో భాగంగా మండలంలోని చిన్నతీనార్ల గ్రామంలో రెండో రోజైన శుక్రవారం ఎమ్మెల్యే గొల్ల బాబురావు పర్యటించారు. ముందుగా గ్రామంలో ఉన్న సమస్యలను సర్పంచ్ ఎరుపల్లి ముసలయ్య, మాజీ సర్పంచ్ ఎరుపల్లి శ్రీనివాసరావులో వివరించారు స్పందించిన ఎమ్మెల్యే మత్స్యకారులతో కొంతసేపు రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించి, వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఇండ్ల స్థలాలు లేవని విద్యుత్ సమస్య అధికంగా ఉందని, రహదారులు నిర్మించాలని, అర్హత కలిగిన వారికి మత్స్యకార భరోసా పింఛన్లు మంజూరు చేయాలని కోరారు. ఎండిఓ దెందుకూరు సీతారామరాజు, హౌసింగ్ ఏఈ రాజు, తహశీల్దార్ అంబేద్కర్, విద్యుత్ శాఖ ఏఈ కృష్ణలతో ఎమ్మెల్యే ఈ సమస్యలపై చర్చించారు. జగనన్న కాలనీలో ఇండ్ల స్థలాలు తీసుకున్నవారు, ఎవరైనా ఇల్లు కట్టుకోకపోతే ప్రభుత్వ నిబంధనల ప్రకారం వారిని తొలగించి, కట్టుకునే వారికి అవకాశం కల్పించినట్లు ప్రయత్నించమని సూచించారు. 15 రోజుల్లోగా గ్రామంలో గడప గడప ద్వారా వచ్చిన సమస్యలను అధికారులు పరిష్కరించే విధంగా కృషి చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు కరపత్రాలు రూపంలో ఎమ్మెల్యే బాబురావు, ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, జడ్పిటిసి గోసలకాసులమ్మ, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, అదనపు ఉపాధ్యక్షులు వెలగా ఈశ్వరరావు, పిఎసిఎస్ అధ్యక్షులు యలమంచిలి తాతబాబు, సురకాసులు గోవిందులతోపాటు పలువురు పార్టీ నాయకులు వివరించారు. రెండు రోజులపాటు జరిగిన గడపగడప కార్యక్రమం విజయవంతంగా జరగడం పట్ల ఎమ్మెల్యే గొల్ల బాబురావు సర్పంచ్ ఎరుపల్లి ముసలయ్య, మాజీ సర్పంచ్ ఎరుపల్లి శ్రీనివాసరావు, వైకాపా నాయకులను అభినందించారు. వైకాపా నాయకులు సీరం నరసింహమూర్తి, ఎరుపల్లి నగేష్, మెరుగు కొర్లయ్య, మామిడి సత్తిబాబులతోపాటు మండల స్థాయి అధికారులు వెంకటనారాయణ, నాగభూషణం, ఈశ్వరరావు, రాజు, ఉమా ప్రసాద్‌లు ఉన్నారు.

## వానరాకపై సమగ్ర పరిశోధనలు అవసరం

విశాఖపట్నం, జూన్ 9, ప్రభాతవార్త

ప్రపంచంలో ఈ దేశానికి లేని విధంగా భారతదేశానికి ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాలకు ప్రకృతి ప్రసాదించిన పెద్దవరం వాన. కానీ అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని అన్న చందంగా శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం ఎంత పెరిగినా వర్షాలకు సంబంధించి స్పేస్ స్కేల్ ఎక్కడ, ఎంతసేపు, ఎంత వర్షం పడుతుందని అంచనాలు వేయడంలో పూర్తి స్థాయి ఫలితాలు సాధించలేక పోతున్నాం. భారత వాతావరణ శాఖ (ఇండియన్ మెట్టరాలజీ డిపార్ట్‌మెంట్) పరిశోధనల వలన గడచిన దశాబ్ద కాలంగా కొంత ప్రగతిని సాధించినప్పటికీ మన క్షేత్రస్థాయి అవసరాలకు, అవకాశాలకు తగినంత ఊతమిచ్చే విధంగా లేవని చెప్పక తప్పదు. భారతదేశంలో ప్రత్యేకంగా దశాబ్ద కాలక్రితం ఏర్పాటైన ప్రత్యేక మాన్సూన్ మిషన్ శోధనలు మరింత వేగంగా విస్తృతం కావడానికి అవసరమైన నిధులు, విధులతో కూడిన కార్యాచరణ అవసరం ఉంది. ప్రపంచంలో ఇతర దేశాలకు గగనమైన రుతుపవనాలు భారతదేశంలో చక్కగా పలకరిస్తాయి. ఈశాన్య రుతుపవనాలు, నైరుతి రుతుపవనాలు పేరుతో పైసా ఖర్చు లేకుండా ప్రకృతి సహజసిద్ధంగా వర్షాలు కురవడం ఓ వరం. ముఖ్యంగా ఈశాన్య రుతుపవనాలు దేశవ్యాప్తంగా ఉన్నప్పటికీ అగ్రభాగాన లబ్ధి పొందేది దక్షిణాన రాష్ట్రాల్లో ముఖ్యంగా తమిళనాడు, దక్షిణ రాయలసీమ, నెల్లూరు, ఒంగోలు జిల్లా ప్రాంతాలే. ప్రపంచంలో అన్ని దేశాల తరహాలో భారతదేశం వాతావరణానికి ప్రత్యేకంగా ఇన్ శాట్ 3-డి ఉపగ్రహాన్ని కలిగి ఉంది. ఉపగ్రహం అందించే సమాచారాన్ని విశ్లేషణాత్మకంగా, క్షేత్రస్థాయి వాతావరణంపై సమగ్రంగా, శరవేగంగా అందించే పరిజ్ఞానంలో సమన్వయం కొరవడటం వలన పూర్తిస్థాయిలో కచ్చిత మైన ఫలితాలు రావడం లేదని నిపుణులు సైతం అభిప్రాయపడుతున్నారు. అనేక దేశాలలో వాతావరణంపై ప్రత్యేక మంత్రిత్వ శాఖలు ఉన్నాయి. భారతదేశంలో సైన్స్ మంత్రిత్వ శాఖ పరిధిలో వాతావరణ శాఖ కూడా ఒక భాగమై ఉంది. ఈ ఏడాది వాతావరణంలో మార్పులు ఊహించని స్థాయిలో ఉండడంతో ప్రజలు ఉక్కిరిబిక్కిరికి గురవుతున్నారు. అనేక నగరాలు 42 సెంటీగ్రేడ్ల పగటి ఉష్ణోగ్రతలు దాటి నిప్పుల కుంపటిలా మారిపోతున్నాయి. పిల్లలు, వృద్ధులు చికిత్స పొందుతున్న అనారోగ్య వ్యాధిగ్రస్తుల బాధలు వర్ణాతీతం. పగటిపూట నగరాల్లో ప్రధాన రహదారులు కర్ఫ్యూను తలపిస్తున్నాయి. నాట్లను సిద్ధం చేసుకున్న రైతన్నలు తొలకరి వర్షం కోసం వేయి కళ్ళతో ఎదురుచూస్తున్నారు. తొలకరి ఆలస్యంతో రైతు దిగుబడిలో ఆశించిన ఫలితాలపై ప్రతికూల ప్రభావం కనిపించే అవకాశం ఉంది. భారతదేశ రైతాంగానికి సకాలంలో వర్షాలు కురవడం ఎంతో అవసరం. ఈ నేపథ్యంలో సరైన అంచనాలు సూచించకపోతే ఆహార కొరత ఏర్పడి సామాన్య ప్రజలకు తిండి గింజలు కరువైపోతాయి. వాతావరణ శాఖ వర్షాలకు సంబంధించి టైం స్కేల్ లో ప్రగతి సాధించినప్పటికీ స్పేస్ స్కేల్లో ప్రగతి సాధించవలసిన అవసరం ఉంది. ప్రకృతి సహజసిద్ధంగా ఉచితంగా లభించే వాన, ఎండ, గాలి లాంటి వనరులను వినియోగించుకోవడంలో పాలకులకు శ్రద్ధ ఎంతైనా అవసరము. ఈ ఏడాది నైరుతి రుతుపవనాలు ఆలస్యంగా భారతదేశంలో ప్రవేశించిన ప్పటికీ నత్తనడకతో కొనసాగుతోంది. ఇటీవల తుఫాను కారణంగా వాతవరణంలో ఉన్నటువంటి తేమశాతం లేకపోవడంతో రుతుపవనాలు దేశంలో విస్తరించడంలో ఆలస్యమవుతుంది. ఉక్క పోత ఎక్కువగా ఉండే అవకాశాలు ఉన్నాయి. గత మూడు సంవత్సరాల్లో సకాలంలో నైరుతి రుతుపవనాలు దేశంలో ప్రవేశించడం, తగిన వర్షాలు కురవడం జరిగింది. ఈ ఏడాది ఋతుపవనాలు విస్తరించినా, వర్షాలు కురిసినా ఐదు నుంచి పది శాతం వర్షం లోటు నమోదు అయ్యే అవకాశాలు ఉన్నాయి అని వాతావరణ శాస్త్రవేత్తలు అంటున్నారు. ఈ పరిస్థితిలో వర్షాలు ఏ మేరకు కురుస్తాయి. ఎంత వర్షపాతం నమోదు కావొచ్చు అన్నదానిపై సాధ్యమైనంత వరకు స్పష్టమైన సమాచారం ఇవ్వడం ద్వారా రైతులు పంట మార్పులు, లాభసాటి మార్గాలు ఆలోచించడానికి వీలుంటుంది. 365 రోజులు వాతావరణాన్ని దేశ ఆర్థిక పురోగతికి ఉపయోగపడేలా సద్వినియోగం చేసుకునే అవకాశాల పట్ల ప్రత్యేక మంత్రిత్వ శాఖ ద్వారా ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం నేటి పాలకవర్గాలపైన ఉంది.

## ప్రమాదమంచున ప్రయాణాలు

హుకుంపేట, జూన్ 9, ప్రభాతవార్త

ఎన్నో ప్రాణాలు బలిగొంటున్న అధికలోడుతో ప్రయాణాలు చేయడం మంచిది కాదని మొండి పట్టుతో ప్రయాణాలు చేసి ప్రాణాలు మీదకు తెచ్చుకుంటున్న సంఘటనలు ఎన్నో చూస్తున్నాము. గతంలో కంటే ఇప్పుడు ఏ మారుమూల ప్రాంతం చూసిన ప్రయాణం చేయడానికి ఆటో రిక్షాల సైతం నడుస్తున్నాయి. అయితే మారుమూల ప్రాంతాలైన సరసపాడు బాకురు జి.బొడ్డపుట్టు ప్రాంతాల నుండి ప్రైవేట్ జీపులలో అధికలోడుతో ప్రయాణికులను ఎక్కించే ప్రయత్నమే కాక జీపు పైభాగాన్న ఉన్న టాప్ పై ఆకులు కట్టలు అల్లం బస్తాలే కాక సుమారు 20 మంది వరకు ప్రయాణికులను ఎక్కిస్తూన్నారు. జీపులు ప్రయాణించడం వలన ప్రమాదాలు జరిగి అమాయకుల ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి. ప్రైవేట్ వాహనాలు విచ్చలవిడిగా అధికలోడుతో వాహనాలు నడుపుత్ను అధికారులు మాత్రం చర్యలు తీసుకోవడంలో విఫలమయ్యారని చెప్పవచ్చు. గతంలో ఆర్టీవో అధికారులు అనకాపల్లి నుండి వచ్చి వాహనాదారుల దర్జాగా అధికలోడుతో జీపులు తిప్పుతూ అమాయక గారిజనుల ప్రాణాలతో చటగాటమాడుతున్నారు. ఆటో రిక్షాల్లో నేటి ప్రయాణించాలన్న ప్రయాణికులు భయాందోళనతో బిక్కుబిక్కుమంటూ ప్రయాణం సాగిస్తున్నారు. ఆర్టీవో అధికారులు కాక స్థానిక పోలీసులు సైతం వాహనాలపై ఎటువంటి చెకింగ్‌లు చేయకపోవడంతో వాహన డ్రైవర్లు మద్యం చేవించి వాహనాల నడుపుతున్నారు. తరచుగా వాహనాలు ప్రమాదాలు జరిగినా సంఘటనాల్లో మద్యం సేవించి ప్రమాదాల కారణమైనవే ఎక్కువగా ఉందని తెలుస్తుంది. ప్రతి వారం మండల కేంద్రంలో శనివారం జరుగు వారం సంతలో వాహనాలపై అధిక ఆకులు లోడుతోన, ప్రయాణికులను ఎక్కిస్తూ ప్రయాణాలు చేస్తున్న అధికారులు మాత్రం అంటి అంటనట్టు వ్యవహరిసు్తన్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు కళ్ళు తెరిచి అధికలోడు వాహనాలపై దాడులు నిర్వహించి చర్యలు చేపట్టకపోతే ప్రమాదాలు సంభవించి ప్రాణాలు ఎక్కువ పోయే ప్రమాదం ఉందని భయాందోళనలు వ్యక్తం అవుతున్నాయి.

## కొత్తజట్టు సమస్యలకు సహజమైన పరిష్కారాలు ఇప్పుడు కేవలం రూ 2కే,

### -కొత్త హిమాలయా షాంపూ సాచెట్స్

విశాఖపట్నం, జూన్ 9, ప్రభాతవార్త

హిమాలయ వెల్‌నెస్ కంపెనీ రూ.2 సాచెట్ రూపంలో రెండు కొత్త షాంపూలను ప్రవేశపెట్టింది. చుండ్రు నియంత్రణకు, కలబంద సాంపూ, జట్టు రాలడాన్ని నియంత్రిండానికి భృంగరాజ షాంపూ ఈ కొత్త లాంచ్ ఎక్కువ మంది ప్రజలకి అందుబాటులో ఉండడానికి మార్కెట్లో దాని వ్యాప్తిని పెంచడానికి బ్రాండ్ కంపెనీ పర్సనల్ కేర్ జిఎం సుశీల్‌గోస్వామి మాట్లాడుతూ మా వినియోగదారులకు సరసమైన వెల్‌నెస్ పరిష్కారాలకు అందించడమే మా లక్ష్యం చాలా మంది ఈ ఆకృతిని దాని చౌక సౌలభ్యం కోసం ఇష్టపడుతారని మేము అర్థం చేసుకున్నాము. మూలిక భృంగరాజు మరోవైపు పలాశ, జట్టు వెంట్రుకలను బలోపేతం చేస్తుంది వత్తైన జట్టును అందిస్తుంది. చుండ్రు నియంత్రణకి కలబంద షాంపూ చుండ్రుతో పోరాడటానికి జట్టుకు పోషణ ఇవ్వడానికి కలబంద, హిమాలయా డాండ్రఫ్ కంట్రోల్ ఆలోవెరా షాంపూ హెయిర్ ఫాలో కంట్రోల్ భృంగరాజా షాంపూ కూడా అన్ని సాధారణ ట్రేడ్ స్టోర్లలో లభిస్తాయి.

## గ్లోబల్ బ్యూటీ స్టోర్‌ను ప్రారంభించిన అమేజాన్ బ్యూటీ

విశాఖపట్నం, జూన్ 9, ప్రభాతవార్త

మీ ఇంటివద్దకు అంతర్జాతీయ బ్రాండ్స్ తెస్తోంది ఆమోజాన్ పై ఈ ప్రత్యేకమైన స్టోర్ ఫ్రంట్ వాస్తవమైన అంతర్జాతీయ సౌందర్య బ్రాండ్స్ తో బ్యూటీ షాపింగ్ అనుభవాన్ని విప్లవీకరించడానికి రూపొందించబడింది. ఈ స్టోర్ లో ఫ్రంట్ ప్రపంచంలో వివిధ ప్రాంతాలు నుంచి ఉత్తమమైన ఉత్పత్తులను తీసుకురావడానికి జాగ్రత్తగా రూపొందించిన స్టోర్‌లో అంతర్జాతీయ సౌందర్య బ్రాండ్స్ విస్తతమైన కలక్షన్ గలదు ప్రసిద్ధి చెందిన ఫ్రెంచ్ స్కిన్ కేర్ బ్రాండ్స్ నుంచి అభివృద్ధి చెందుతున్న అంతర్జాతీయ కాస్మెటిక్స్ బ్రాండ్ మైన పౌలాస్ ఛాయిస్ ఫార్మసీ అనోమలి కౌడలి, లోసిట్టనే, కాస్ ఆర్ఎక్స్ లానీజి, ప్రతి ఒక్కరి అవసరాలను తీర్చడానికి స్టోర్ కి వివిధ ఆప్షన్స్ ఉన్నాయి. గ్లోబల్ బ్యూటీ స్టోర్ లో ప్రతి ఉత్పత్తి పేజీలో ఉత్పత్తి గురించి వివరణాత్మకమైన వర్ణనలు, పదార్థాల జాబితా వాడకపు సూచనలు కస్టమర్ సమీక్షలు ఉన్నాయి. స్టోర్ యొక్క నాజూకైన యూజర్ హితమైన ముఖాముఖీ షాపింగ్ అనుభవానిన శ్రమ లేకుండా ఆనందకరంగా చేస్తుంది. అంతర్జాతీయ సౌందర్య బ్రాండస్ కనుగొనడానికి ఇది వేదిక విలాసవంతమైన స్కీన్ కేర్ లో నిమగ్నమవ్వండి ఆకర్షణీయమైన కాస్మెటిక్స్ అన్వేషించండి ఈ ప్రారంభోత్సవం సౌందర్య ఔత్సాహికులు పెరుగుతున్న డిమాండ్స్ ను తీర్చడానికి అమేజాన్ వారి అంకిత భావాన్ని మరింత శక్తివంతం చేస్తుంది.

## ఎస్సీలపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టికి నిదర్శనం

5వ పేజీ తరువాయి..

ఆదేశించింది. ఎస్సీ సెల్, పలు విభాగాల ఎస్సీ నాయకులతో విజయసాయిరెడ్డి సహపంక్తి భోజనం చేసారు. దీని ద్వారా ప్రభుత్వం ఎస్సీల సమస్యలు, వారు ఎదుర్కొంటున్న దాడులపై చర్యలు తీసుకుంటుందని ఎస్సీలకు నమ్మకం కల్గించేందుకు రాజ్యసభసభ్యుడు విజయసాయిరెడ్డి ఎస్సీ సెల్, పలు విభాగాల ఎస్సీ నాయకులతో చేసిన సహపంక్తి భోజనమే నిదర్శనంగా నిలుస్తుంది.

## 11న కేంద్ర హోంమంత్రి అమిత్‌షా పర్యటన

(విశాఖక్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖలో ఈనెల 11న కేంద్ర హోం మంత్రి అమిత్ షా పర్యటన బహిరంగ సభ సందర్భంగా నగర పోలీసు కమిషనర్ డా.సి.యం.త్రివిక్రమ వర్మ భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా పర్యటించే ప్రాంతాలైన ఐ.ఎన్.ఎస్.డేగ, ఎయిర్పోర్ట్, వాల్తేరు రైల్వే గ్రౌండ్స్ బసచేయు పోర్టు గెస్ట్ హౌస్, వుడా చిల్డ్రన్ థియేటర్ తో పాటూ కేంద్ర హోం మంత్రి పర్యటించనున్న ఇతర ప్రాంతాలలో భద్రత ఏర్పాట్లను సీపీ త్రివిక్రమ వర్మ పరిశీలించి తగు అదేశాలను జారీ చేశారు. పలు ప్రాంతాల నుండి బహిరంగ సభకు వచ్చే ప్రజలకు ఎటువంటి సమస్యలు తలెత్తకుండా, కేంద్ర హోం మంత్రి నగర పర్యలన సజావుగా సాగేలా పటిష్ట బందోబస్తు చర్యలు చేపట్టారు. నగర పోలీసు ఉన్నతాధికారులు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పదవుల్లో బీసీలకు అగ్ర ప్రాధాన్యత ఇస్తున్నారు....

5వ పేజీ తరువాయి..

త్వరితగతిన పూర్తి చేయడం ద్వారా పార్టీ పటిష్టతకు దోహదం చేస్తాయని, అదే విధంగా తరితగతిన జిల్లా స్థాయి మండల స్థాయి కమిటీలను భర్తీ చేయాలని కోరారు. పార్టీ బీసీ విభాగానికి ఉపాధ్యక్షులు నియమించేందుకు పరిశీలిస్తున్నామని చెప్పారు. చిత్తశుద్ధితో పనిచేసి వచ్చే ఎన్నికల్లో గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. ఈ నాలుగేళ్ల కాలంలో బీసీలకు జరిగిన లబ్ధిని వారికి తెలియజేయాలని కోరారు. ముఖ్యమంత్రి జగన్ అడుగడుగునా సామాజిక న్యాయం అమలు చేస్తున్నారని, అన్ని పదవుల్లో బీసీలకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నారని ఈ సందర్భంగా చెప్పారు. రాజ్యసభ ఎంపీలుగా, ఎమ్మెల్సీలుగా, జెడ్పీ చైర్మన్లుగా మున్సిపల్ చైర్మన్లగా, కార్పొరేషన్ మేయర్లుగా, నామినేటెడ్ పదవుల్లో వైకాపా బీసీలకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని వారికి వివరించారు. అలాగే రాష్ట్రంలోని 139 వెనుకబడిన కులాలకు 56 సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్లను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని చెప్పారు. బీసీ సంఘాలు ఎప్పటినుంచో డిమాండ్ చేస్తున్న బీసీ కుల గణనకు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన చెప్పారు. రాష్ట్రంలో బీసీ కుల గణన చేపట్టాలని ఏపి ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. అందుకోసం ప్రభుత్వం కమిటీ ఏర్పాటు చేసిందని, బీసీ జనాభా లెక్కింపును ఈ కమిటీ అధ్యయనం చేయనుందని తెలిపారు. ఇప్పటికే దేశవ్యాప్తంగా జనాభా లెక్కల సేకరణకు బీసీకులం కాలమ్ చేర్చి కుల గణన చెప్పట్టాలంటూ కేంద్రాన్ని కోరుతూ ఏపీ ప్రభుత్వం అసెంబ్లీ తీర్మానం చేసిందని గుర్తు చేశారు. చివరిగా వాణిజ్య విభాగ అధ్యక్షులు కుప్పం ప్రసాద్, పల్లె పోతూ మురళీకృష్ణ నేతృత్వంలో వాణిజ్య విభాగ సమావేశం జరిగింది.

## మిద్దెపై సేంద్రీయ వ్యవసాయం శుభపరిణామం

5వ పేజీ తరువాయి..

కూరగాయలను పండించడం శుభపరిణామమని అన్నారు. ఈ సందర్భంగా ఝాన్సీ మాట్లాడుతూ కొందరైన మిద్దె తోటలను సేంద్రీయ విధానంలో పండిచుకొని ఆరోగ్యంగా జీవించాలని ఆశాభావంవ్యక్తం చేశారు అనంతరం మేయర్ దంపతులను దుష్సాలువాతో సత్కరించారు. వైసీపీ నాయకులు బంగారు ప్రకాష్, వట్టికుల నాగమ్మ, పసుపులేటి గోపి, నూకవరపు బాబ్జి, చెల్లాన పాపారావు, రాజు ఇజ్జాడ సత్యనారాయణ, దత్తి వాసు, ఆర్పీలు తెంటు మాధవి లావణ్య, రూప, 67వ సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఫోర్స్మెంట్ బృందాలతో దాడులు

5వ పేజీ తరువాయి..

ప్లాస్టిక్ అమ్మే దుకాణాలుపై వాడే వర్తకులపై ఎన్ఫోర్స్మెంట్ బృందాల 8జోన్లలో దాడులు నిర్వహించి నిషేధిత దుకాణ దారుల నుంచి ప్లాస్టిక్‌ను పట్టుకోవడంతోపాటు 58దుకాణాదారుల నుంచి శుక్రవారం తనిఖీ చేసి రూ.1.16,300లు అపరాధ రుసుం వసూలు చేసి 130.31కె.జిల ప్లాస్టిక్ పట్టుకోవడం జరిగిందని అదనపు కమిషనర్ తెలిపారు. విశాఖ నగరాన్ని ప్లాస్టిక్ రహిత నగరంగా తీర్చిదిద్దేందుకు జివిఎంసీ కమిషనర్ ఎంతో ప్రయత్నిస్తున్నారని అదనపు కమిషనర్ తెలిపారు. నగర పరిధిలో చిన్న పెద్ద దుకాణాదారులు నిషేధిత ప్లాస్టిక్ అమ్మడం వాడకం చేసినట్లయితే అపరాధ రుసుంతో పాటు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

## అధిక ఉష్ణోగ్రతలతో నగరాన్ని ...

5వ పేజీ తరువాయి..

వుండగా గత రెండు రోజుల నుంచి 42డిగ్రీల నుంచి 43డిగ్రీల వరకు ఉష్ణాగ్రతలో మార్పు వచ్చిందని అన్ని ప్రదేశాల్లో కూడా ఇదే ఉష్ణాగ్రతలు నమోదవుతున్నట్లు సమాచారం అని వాతావరణ శాఖ వారు తెలిపరిచారు. కేరళలలో ముందుగా ఋతుపవనాలు ప్రవేశించిన పది రోజులకు మన రాష్ట్రంలోకి ప్రవేశిస్తుందని అన్నారు. ఇటువంటి ఉక్కపోత, గుమాయింపు మరి కొన్ని రోజులు వరకు వుండవచ్చునని తెలిపారు. నెమ్మదిగా ఎండలు తగ్గు ముఖం పట్టే సూచనలు వున్నాయన్నారు. అందువల్ల మరి రెండు రోజులు పెద్దలు, వృద్ధులు, పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఎండలు పెరిగే నేపథ్యంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురౌతారని తెలిపారు. గత మూడు రోజులుగా పగలంతా ఎండలు అల్లాడిస్తున్నప్పటికి సాయంత్రానికి వాతావరణం చల్లబడి ఈదురుగాలు దెబ్బకు చెట్టుకొమ్మలు విద్యుత్ లైన్లపై విరిగిపడడంతో కరెంట్ సరఫరాకు అంతరాయం ఏర్పడడంతో మరింత గా వాతావరణం వేడెక్కింది.

## అడ్డాకులు కొనుగోలు చేయని జిసిసి

5వ పేజీ తరువాయి..

ఆదివాసులు వారం రోజుల పాటు గ్రామాలకు సమీపంలోని అడవి ప్రాంతానికెళ్ళినప్పుడు అడ్డాకులు సేకరిస్తున్న సమయంలో విషపూరిత సర్పలకాటులకు చాలామంది బలైన సందర్భాలు ఉన్నాయి. అలాంటి పరిస్థితుల్లో నైనా అడ్డాకులను సేకరిస్తారు. ఆతర్వాత చిన్న చిన్న కట్టలు కట్టి ప్రతిరోజు ఎండలో ఆరబెడతారు. ఆతర్వాత వారపు సంతలకు విక్రయించడానికి తీసుకెళ్లే ముందు రోజు అడ్డాకులను దిండ్లిలుగా పెద్ద కట్టలను కట్టి సంతలకు తరలిస్తారు. మారుమూల గ్రామాల నుంచి వారపు సంతలకు తరలించాలంటే సుమారుగా 20 నుంచి 33 కి.మి.దూరం ఉండటంతో 10 నుండి 15కి.మి కాబాలన నడిచి రోడ్డు మార్గంలో మండల కేంద్రం వారపు సంతకు ప్రైవేట్ వాహనాల్లో తరలిస్తున్నారు. ఒక్కో అడ్డాకుల కట్ట (దిండి) రూ.80 నుంచి రూ.100ల లగేజి చార్జీ వాహనదారులు తీసుకుంటున్నారు. సుమారు 30 కేజీల అడ్డాకుల కట్టకు రూ.800 ధర వస్తుంది. వారంరోజుల కష్టానికి రేటు గిట్టుబాటు కాకపోవడంతో గిరిజనులు తీవ్రఇబ్బందులు పడుతున్నారు.

### గిట్టుబాటు ధర ఏదీ..

గత ఏడాది 30 కేజీల అడ్డాకుల కట్టకు రూ.1200 ధరతో కొనుగోలు చేయగా, ఈ ఏడాది కేవలం రూ.800 లకు కొనుగోటు చేసున్నారు. దీంతో రూ.400 లు గిరి రైతులు నష్టపోతున్నాడు. హుకుంపేట మండల కేంద్రంలో శనివారం జరిగిన వారపు సంతలో 30 కేజీల అడ్డాకుల కట్టకు రూ.800ల చొప్పున వ్యాపారులు కొనుగోలు చేశారు. దీంతో రేటు గిట్టుబాటు కాలేదని విక్రయించిన అడ్డాకుల గిరిజరులు ఆవేదన వ్యక్తం చేశారు, అటవీ ఉత్నత్తులను కొనుగోలు చేయాల్సిన జిసిసి వీలిని కొనుగోలు చేయడం మానేయడంతో మైదాన ప్రాంతం నుంచి వస్తున్న వ్యాపారులు సిండికేట్ అయ్యి వారికి నచ్చిన ధరలో కొనుగోలు చేస్తూ మైదాన ప్రాంతానికి తరలిస్తున్నారు. దీంతో వారం రోజుల పాటు గిరిజనులు శ్రమిస్తున్నా గిట్టబాటు ధరలభించలేదు. ఈ విధంగా ఆదివాసుల కష్టాన్ని సొమ్ము చేసుకుంటున్నారు. ఇప్పటికైనా తక్షణమే ప్రభుత్వం స్పందించి అడ్డాకులను జిసిసి ద్వారా కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని గిరిజనులు, గిరిజన సంఘాల నాయకులు, పలువురు కోరుతున్నారు.

### గిరిజనుల అభిప్రాయం

కొండల్లో వెళ్లి కష్టపడి సేకరించిన అడ్డాకులను వారపు సంతకు ముందు రోజున తీసుకొస్తున్నాం. ఇక్కడ రాత్రంతా పడి కాపులు కాసిన గిట్టుబాటు ధర పలకటం లేదు పడిన కష్టానికి ఫలితం రాక నిరాశ చెందుతున్నారు. జగడే నూకన్నా గవ్వల మామిడి గ్రామం. గన్నేరుపుటు పంచాయి కుడేలి చిన్న లక్ష్మయ్య కాంగు పుట్టు కాలనీ రాపా పంచాయితీ,

## ప్రతి ఫిర్యాదును పరిష్కరించాల్సిందే : జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

5వ పేజీ తరువాయి..

మండలం, రంగషీల పంచాయితి ఒంటిపాక గ్రామం నుండి గంజాయి మల్లేశ్వర రావు ఎస్/o చిన్ని లక్ష్మీ మాయ అనే ఎస్టి వాల్మీకి వ్యక్తీ 10సం.లు నుండి ఇంటి కొరకు దరఖాస్తు పెడుతున్నా నేటి వరకు ఇల్లు మంజూరు కాలేదని, ఇల్లు మంజూరు చేయమని అర్జీ సమర్పించారు. హుకుంపేట మండలం, సోభాకోట పంచాయితీ, ఈదేలగొండ గ్రామస్తులు వాళ్ళ గ్రామం ఆర్లడ నుండి ఈదెలగొండి వరకు రోడ్డు సదుపాయం కల్పించమని, పాటశాల మంజూరు చేయమని, అంగన్వాడీ భవనం నిర్మించమని కోరారని పాడేరు మండలం, గబ్బంగి పంచాయితి, గబ్బంగి గ్రామా కాపురస్తులు తమర్భ భవాని, వైఫ్ ఆఫ్ వెంకటరమణ వాళ్ళు సాగుచేస్తున్న రెండు ఎకరాల పోడు భూమికి అటవీ హక్కు పత్రం మంజూరు చేయమని కోరారు. ఈ స్పందన కార్యక్రమములో జాయింట్ కలెక్టర్ జె.శివశ్రీనివాసు, ఐటిడిఎ ప్రాజెక్ట్ ఆఫీసర్ వి.అభిషేఖ్, అసిస్టెంట్ కలెక్టర్ ఆశుతోష్ శ్రీవాస్తవ, డిఆర్.ఓ.పి అంబేద్కర్, ప్రత్యేక ఉప కలెక్టర్ శర్మ, ఎపిఓ ప్రభాకర్, జిల్లా అధికారులు తడితరులు పాల్గొన్నారు.

## రైలు ప్రమాద బాధితులకు ఐసిఐసిఐ బ్యాంకు బాసట

అల్లిపురం, జూన్ 9, ప్రభాతవార్త

ఒడిశా రైలు ప్రమాదంలో బాధిత కుటుంబాలకు సంఘీభావం తెలుపుతూ ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్ తన క్లెయిమ్ సెటిలె మంట్ ప్రక్రియను సడలించింది. ఈపెను విషాదం వల్ల ప్రభావితమైన కుటుంబాలకు ఆర్థిక ఉపశమనం అందించడానికి కంపెనీ తమ క్లెయిమ్ పరిష్కారాన్ని సైతం వేగవంతం చేసిందనీ ఐసిఐసిఐ ప్రుడెన్సియల్ లైఫ్ ఇన్సూరెన్స్ కస్టమర్ సర్వీస్ ఆపరేషన్స్ సీనియర్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ అమిష బ్యాంకర్ వెల్లడించారు. ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన కింద కవర్ చేయబడిన వారితో సహా అందరికీ మరణం ఆరోగ్య క్లెయిమ్‌ల ప్రాసెసింగ్ కేవలం మూడు ప్రాథమిక పత్రాలు ఆధారంగా చేయబడుతుందన్నారు. ఆసుప త్రులు, ప్రభుత్వ ఆధికారులు లేదా పోలీసులు జారీ చేసిన మరణించిన ప్రయాణీకుల జాబితా నామినీ చెల్లుబాటు అయ్యే చిరునామా రుజువుకాపీ ఉండాలన్నారు క్లెయిమ్ సంబందిత విచారణలకు సమాయం చేయడానికి కంపెనీ ప్రత్యేక 24గంగలు అందుబాటులో ఉండే హెల్ప్‌లైన్ నంబర్ 18602667766 ఏర్పాటు చేసామని చెప్పారు.

## మీషో నూతన బ్రాండ్ ఆవిష్కరణ

ఆరిలోవ, జూన్ 9, ప్రభాతవార్త

వినియోగదారులకు అవసరమైన మీ షో నూతన బ్రాండ్ గుర్తింపు ఆవిష్కరణ జరిగిందని మీషో వ్యవస్థాపకులు సిఈఓ విదిత్ ఆత్రేయ ఒక ప్రకటనలో తెలిపారు. భారతదేశపు అసలైన ఇ కామర్స్ మార్కెట్ వేదికగా పేర్కొందని, మొదటి కొనుగోలు చేయటంలో పరిపూర్ణమైన ఆనందానుభూతిని పొందుటలో సహకరించడానికి మీషో ఒక నూతన బ్రాండ్‌ను ఆవిష్కరించ ఇ లక్షలాది భారతీయ దుకాణదారుల రోజువారీ అవసరాలను తీర్చుడానికి పటిష్టమైన వేదికను ఏర్పాటు చేయడం సంస్థ లక్ష్యంగా పేర్కొన్నారు.

10-06Pg6exHMNWJQE:Layout 1 6/10/23 12:20 AM Page 1



# మహిళల సంక్షేమానికి జగన్మోహనరెడ్డి పెద్దపీట

**జగ్గయ్యపేట, జూన్ 9, ప్రభాతవార్త :** రాష్ట్రంలో మహిళల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ప్రవేశపెట్టినన్ని సంక్షేమ పథకాలు దేశంలో ఏరాష్ట్రంలో ఏ



మెప్మా డ్వాక్రా గూపుల సమావేశంలో ప్రసంగిస్తున్న మున్సిపల్ కౌన్సిలర్ వట్టెం మనోహార్.

ముఖ్యమంత్రి అమలుచేయలేదని వైఎస్ఆర్ కాంగ్రెస్ నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్ వట్టెం మనోహార్ అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని 5వ వార్డులో మెప్మా ఆధ్వర్యంలో శు క్రవారం జరిగిన డ్వాక్రా పొదుపు సంఘాల సమావేశంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రసంగించారు. తన వార్డు పరిధిలోని రెండు డ్వాక్రా గ్రూపులకు ఆసరా పథకం కింద రూ.19 లక్షల 70 వేలు జమ అయ్యాయనానరు. జగనన్న విద్యాదీవెన, విద్యా వసతి వంటి పథకాలు అర్హులైన అందరికి అందిస్తున్నామన్నారు. సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే అవసరమైన దాన్ని బట్టి ప్రాధాన్యతా క్రమంలో ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్రలకు తెలియపర్చి వాటిని సాధ్యమైనంత త్వరగా పరిష్కరింపజేసేందుకు కృషిచేస్తానన్నారు. కార్యక్రమంలో సమైక్య సిఓ నిర్మల, ఆర్‌పిలు నాగమణి, శైలజా, డ్వాక్రా సంఘాల సభ్యులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

ఎంఎల్‌ఏ వెల్లంపల్లికి సన్మానం

ఎన్‌టిఆర్ జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ అధ్యక్షులు, విజయవాడ పశ్చిమ ఎంఎల్‌ఏ వెల్లంపల్లి శ్రీనివాసరావు శుక్రవారం జగ్గయ్యపేటకు విచ్చేసిన సందర్భంగా ఆర్యవైశ్య నాయకులు శ్రీనివాసరావుకు ఆత్మీయ సన్మానంచేశారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య నాయకులు చౌడవరపు జగదీష్, సాయి, వెన్నా ప్రశాంత్, నూకల రామలింగం తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి కాకాణికి డాక్టరేట్



మంత్రిని అభినందిస్తున్న కలెక్టర్

**వెంకటాచలం(నెల్లూరు) జూన్ 9 ప్రభాతవార్త** శాసన సభలో తమ వాగ్ధాటిని వినిపించడంలో ప్రజలకు అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేయడంలో ఎప్పుడు తనకు ఎవ్వరు సాటిరావు,అసెంబ్లీ ప్రివిలేజ్ కమిటి చెర్మన్‌గా మంత్రిగా,శాసన సభ్యుడుగా జిల్లా పరిషత్ చెర్మన్‌గా జిల్లా పార్టీ అధ్యక్షుడుగా పనిచేసి ప్రజలు మనస్సులో ప్రథమ స్దానంలో నిలిచారు. రాజకీయాలోనేగాక విద్యలో కూడ మంత్రి కాకాణి గోవర్దన్‌రెడ్డి మొదటి స్దానంలో నిలిచి డాక్టర్ కాకాణి అయ్యారు. మూడు సంవత్సరాలు క్రితం విక్రమ సింహపురి విశ్వవిద్యాలయంలోపిహెచ్,డికి దరఖాస్తు చేసుకున్నారు. కాకుటూరు వద్ద ఉన్న విక్రమ సింహపురి విశ్వవిద్యాలయంలో పిహెచ్,డి రిసెర్చ్‌లో భాగంగా పంచాయతీరాజ్ వ్యవస్దలో మార్పులు, చోటు చేసుకున్న పరిణామాలపై అధ్యయనం తుదిమెట్టుకు చేరింది. దీంతో శుక్రవారం విక్రమ సింహపురి విశ్వవిద్యాలయంలో పిహెచ్డీ నివేదిక (వైవా)ను యూనివర్శిటి అధ్యాపకులు కమిటి సభ్యులు సమక్షంలో మంత్రి కాకాణి గోవర్దన్‌రెడ్డి ప్రజేంటేషన్ ద్వారా సమర్పించారు.ఇప్పటికే రిటన్ టెస్ట్ థీసిస్ మూడు రాష్ట్రాల ప్రొఫెసర్లకు పంపగా ఎటువంటి అభ్యంతరాలు వ్యక్తం చేయలేదు. విజయవంతంగా పంచాయతీరాజ్ వ్యవస్దలో వచ్చిన మార్పులను చోటుచేసుకున్న పరిణామాలపై క్షుణ్ణంగా అద్యయనం చేసి నివేదికను విఎస్‌యూ అదికారులకు అందజయడంతో కమిటి సభ్యులు డాక్టరేట్‌కు సిపార్సు చేశారు. దీంతో యూనివర్శిటి ఉపకులపతి ఆచార్య సుందరవల్లి,వైవా కమిటి చెర్మన్ నాగేశ్వరరావు సమక్షంలో డాక్టరేట్‌ను మంత్రి కాకాణి గోవర్దన్‌రెడ్డికి అందజేశారు. పిహెచ్,డి కోర్సు పూర్తి చేసినందుకు తనుకు సహకరించి అందరికి యూనివర్శిటి అధ్యాపకులు శిబ్బందికి గైడ్‌గా వ్యవహారించి,సుజానాయర్,మదుమతి,చెంచురెడ్డి, మంత్రి కాకాణి గోవర్దన్‌రెడ్డి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# ఉన్నత స్థాయికి చేరేందుకు నిర్దిష్టమైన లక్ష్యాలు ఏర్పరచుకోవాలి

## - విద్యార్థులకు అంతర్జాతీయ హాకీ క్రీడాకారిణి కుమారి రజిని పిలుపు



**తిరుపతి (క్రీడా),జూన్ 9 ప్రభాతవార్త :** విద్యార్థినీ విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరేందుకు విద్యార్థి దశలోనే నిర్ధిష్టమైన లక్ష్యాలను ఏర్పరచుకోవాలని, విజయం సాధించేదాకా విరామం ఇవ్వరాదని అంతర్జాతీయ హాకీ క్రీడాకారిణి కుమారి రజని విద్యార్థినిలకు పిలుపునిచ్చారు. అనంతరం కుమారి రజని ఎస్‌వి ఆర్ట్స్ కాలేజ్ శ్రీ పద్మావతి మహిళా జూనియర్ కళాశాల, ఎస్వీ డిగ్రీ కళాశాల విద్యార్థులతో ఇంటరాక్షన్ విత్ రజని కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కుమారి రజని మాట్లాడుతూ తాను తిరుపతి లోనే చదివి నిరంతర శ్రమతో అనేక పరాజయాల నడుమ అంతర్జాతీయ క్రీడాకారిణిగా విజయం సాధించానని చెప్పారు. శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దయతో తాను ఈ రోజు ఈ స్థాయికి చేరుకోగలగానన్నారు. జీవితంలో సమస్యలు ఎన్ని వచ్చినా వెనుకంజవేయకుండా లక్ష్యసాధన దిశగా దూసుకుపోవాలని ఆమె పిలుపునిచ్చారు. ముఖ్యంగా మహిళలు మానసికంగా అత్యంత ధైర్యంగా ఉండి సమస్యలను ఎదిరించాలని చెప్పారు. తన జీవితంలో ఉన్నత స్థాయికి ఎదిగిన విధానాన్ని హాకీలోని మెలకువలను, క్రీడలు వల్ల లభించే కీర్తి ప్రతిష్టలను, ఉద్యోగ ఉన్నత అవకాశాలను గురించి వివరించారు. డిఈఓ డాక్టర్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యాన్ని నిరంతరం గుర్తు పెట్టుకోవాలని, జీవితంలో ఎన్ని ఇబ్బందులు వచ్చిన నిరాశ చెందకూడదని చెప్పారు. అకుంఠిత దీక్ష, శ్రమతో ఎంతటి కష్టాన్నైనా ఎదుర్కోవచ్చన్నారు. విద్యార్థులకు టిటిడి అందించే సౌకర్యాలను ఉపయోగించకుని ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. ఎస్వీ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ నారాయణమ్మ ప్రసంగిస్తూ విద్యార్థులు చదువులతో పాటు క్రీడల్లోనూ నైపుణ్యం సాధించాలన్నారు. అప్పుడే శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ప్రముఖ హాకీ క్రీడాకారుడు శ్రీ ధ్యాన్ చంద్ తాను ఉద్యోగం చేస్తూనే భారతదేశ హాకీ జట్టుకు పాతినిధ్య వహించి దేశానికి ఎనలేని కీర్తి ప్రతిష్టలు తెచ్చాడన్నారు. ఆ విధంగా విద్యార్థులు కూడా చదువుతో పాటు క్రీడల్లోనూ ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీ పద్మావతి మహిళా జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ భువనేశ్వరి, ఎస్వీ డిగ్రీ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ మస్తాక్ అహ్మద్, అధ్యాపకులు డా. భాస్కర్, డా. భీమన్న, కిరణ్ కుమార్, రామకృష్ణారెడ్డి, విజయశ్రీ, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# మాంసం ఎగుమతి చేసే స్థాయికి ఎదిగిన తెలంగాణ

## కుల వృత్తులకు ప్రభుత్వ ప్రోత్సాహం

## గొర్రెల పంపిణీ కార్యక్రమంలో మంత్రి జగదీశ్‌రెడ్డి

**ప్రభాతవార్త, సూర్యాపేట :** మాంసాన్ని దిగుమతి చేసుకునే స్థాయిలో ఉన్న తెలంగాణ నేడు ఎగుమతి చేసే స్థాయికి ఎదిగిందని, నల్లగొండ పొట్టేలు మాంసానికి మంచి డిమాండ్ ఉందని, తెలంగాణలో కులవృత్తులను ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంతకండ్ల జగదీశ్వర్‌రెడ్డి అన్నారు. సూర్యాపేట నియోజకవర్గ పరిధిలోని టేకుమట్ల గ్రామంలో శుక్రవారం రెండవ విడత గొర్రెల పంపిణీ చేసిన అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మాంసం ఉత్పత్తులకు డిమాండ్ పెరిగిందన్నారు. మాంసానికి ఉన్న డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకుని గొర్రెలను పెంచగలిగితే గొర్రెల కాపరులు ఆర్థికంగా బలపడతారన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ సంకల్పం కూడా అదే అన్నారు. గొర్రెల పంపిణీపై కొందరు చేస్తున్న విమర్శలు సరైంది కాదన్నారు. అధికారంలో ఉన్నప్పుడు ప్రజా సంక్షేమాన్ని పట్టించుకోని నేతలు దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా నేడు విమర్శలు చేయడం ఎంత వరకు సమంజసమన్నారు. రానున్న రోజుల్లో గొర్రెల పెంపకం రాష్ట్రానికి పెద్ద పెట్టుబడిగా మారనుందన్నారు. గొర్రెల పెంపకానికి అనుబంధంగా పరిశ్రమలు ఏర్పాటు చేసే వెసులుబాటు ఉందన్నారు. ప్రతి లబ్దిదారుడికి గొర్రెలు పంపిణీ చేస్తామన్నారు. కలెక్టర్ ఎస్. వె ంకట్రావ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపిపి రవీందర్‌రెడ్డి, జడ్పీటీసి భిక్షం, జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

### రాజకీయాలకతీతంగా సంక్షేమ పథకాలు

సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ అగ్రభాగాన నిలిచిందని ప్రజాసంక్షేమమే ధ్యేయంగా రాజకీయాలకతీతంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు ప్రజారంజక పాలన అందిస్తున్నామని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీష్‌రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానికంగా దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సంక్షేమ దినోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. నేడు తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందన్నారు. తెలంగాణలో రైతుబంధు, దళిత బంధు, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, గృహాలు, పారిశ్రామిక రంగాలకు నిరంతర విద్యుత్ సరఫరా, రైతాంగానికి ఉచితంగా విద్యుత్ సరఫరా అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి కెసిఆర్‌కు దక్కుతుందన్నారు. గత పాలకుల పాలనలో విద్యుత్ రంగం అస్తవ్యస్తంగా తయారైందన్నారు. 2014 తరువాత జిల్లాలో రూ. 34 వేల కోట్లతో ఎనో న్ని సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేశామన్నారు. గిరిజన సంక్షేమ అభివృద్ధి శాఖ నుండి రూ. 5 లక్షల నిధులతో సూపర్ మార్కెట్ ఏర్పాటుకు, చికెన్, మటన్ సెంటర్లతో పాటు టిఫిన్ సెంటర్లు పెట్టుకునేందుకు గాను ఒక్కొక్కరికి లక్ష రూపాయల చొప్పున చెక్కులను అందజేశారు. సూర్యాపేట నియోజకవర్గానికి చెందిన 215 మందికి కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను అందజేశారు.

# పక్కా మోసగాడు జగన్ - కడప ఉక్కు ఫ్యాక్టరి ఏమైంది?

## కడప అభివృద్ధిపై జగన్ సిద్ధమా? సాగనిస్తే పాదయాత్ర.. అడ్డుకొంటే దండయాత్రే

## 100 సంక్షేమ పథకాలు రద్దు చేసిన చరిత్ర వైఎస్సార్సీది

## దమ్ముంటే జగన్ స్టిక్కర్ కరెంటు బిల్లుపై అతికించాలి సిద్ధవటం బహిరంగ సభలో నారా లోకేష్ ధ్వజం




శుక్రవారం రాత్రి బహిరంగసభలో మాట్లాడుతున్న నారా లోకేష్ రాజంపేట నియోజకవర్గ నేత పక్కనే చమర్తి జగన్‌రాజు, నరహరి

**రాజంపేట అర్బన్, జూన్ 9 ప్రభాత వార్త** ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పక్కా మోసగాడని... 10 రూపా యలు బటన్ నొక్కి జనం ఖాతాలో వేసి 100 రూపాయలు దోచుకుంటున్న దగాకోర్ అని... దమ్ముంటే ప్రజల ఇళ్లపై కాదు... నెల నెలా కరెంటు బిల్లుపై స్టిక్కర్ వేసే దమ్ము ఉందా అని తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ధ్వజమెత్తారు. కడప జిల్లా రాజంపేట నియోజకవర్గం సిద్దవటం మండలంలో లోకేష్ యువగళం పాదయాత్రలో పాల్గొన్నారు. శుక్రవారం రాత్రి సిద్దవటంలో జరిగిన రోడ్‌షోలో లోకేష్ మాట్లాడుతూ జగన్‌పై విరుచుకుపడ్డారు. ఉమ్మడి కడప జిల్లాలో ముఖ్యమంత్రి అయ్యాక జగన్ ఏమి అభివృద్ధి చేశారో చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు. జగన్ కడప బిడ్డ కాదని కడపజిల్లాకు పట్టిన శని ధ్వజమెత్తారు. కడప ఉక్కు ఫ్యాక్టరి ఏమైందని ప్రశ్నించారు. దేశంలో 100 సంక్షేమ పథకాలు రద్దుచేసిన ఘనత ఆంధ్రా సిఎం జగన్ దక్కుతుందని ఎద్దేవా చేశారు. సొంత బాబాయి హత్యను కూడా రాజకీయ లబ్ది కోసం వాడిన ఘన చరిత్ర ఆయనదేనన్నారు. ఉద్యోగులను మోసగించిన పచ్చి మోసగాడు అన్నారు. అధికారంలోకి వస్తే పాత పింఛను పథకాన్ని పునరుద్ధరిస్తామని చెప్పి జిపిఎస్ ప్రకటించి దగా చేశారని మండి పడ్డారు. పాదయాత్రను అడ్డుకునేందుకు అడుగడుగునా పన్నాగాలు పన్నుతున్నారన్నారు. అందులో భాగమే ప్రొద్దుటూరులో కోడిగుడ్డు దాడి అని పేర్కొన్నారు. ప్రతిరోజు వందల మందితో సెల్ఫీలు తీసుకునే తాను సెల్ఫీ ఇవ్వలేదని కోడిగుడ్డు విసిరారని పోలీసు అధికారితో జగన్ చర్చించడం సిగ్గుచేటు అన్నారు. కోడిగుడ్డు వేయించి ఎక్కడికి పారిపోతావో జగన్ అంటూ లండన్‌కు పారిపోయినా కోడిగుడ్డుతో సన్మానం ఖాయమని ఎద్దేవా చేశారు. నా దారి రహదారి అని అడ్డువస్తే అడ్రస్ లేకుండా చేస్తానని వ్యాఖ్యానించారు. సాగనిస్తే పాదయాత్ర... అడ్డుకుంటే దండయాత్రేనని హెచ్చరించారు. బెంగుళూరులో ఫ్యాలెస్, హైదరాబాదులో ఫ్యాలెస్, తాడేపల్లెలో ఫ్యాలెస్, ఇడుపులపాయలో ఫ్యాలెస్, వైజాగ్‌లో తాజాగా మరో ఫ్యాలెస్ కడుతున్న జగన్ తాను పేదవాడినని చెప్పుకోవడం ఎంత నాటకమో... ఎంత మోసగాడో పేర్కొన్నారు. జగన్ కటింగ్ అండ్ పిటింగ్ మాస్టర్ అని వ్యాఖ్యానించారు. జగన్ దగ్గర 2 బటన్‌లు ఉంటాయని బ్లూ బటన్ నొక్కితే జనం ఖాతాలో 10 రూపాయలు పడుతుందని, రెడ్ బటన్ నొక్కగానే అకౌంట్ నుండి 100 రూపాయలు పోతుందని అన్నారు. ఎలా అంటే విద్యుత్తు ఛార్జ్ లు ఎన్నిసార్లు బాదాయన్నారు. ఆర్‌టిసి ఛార్జీలు 3 సార్లు, ఇంటిపను ్న, చెత్తపన్నులతో ప్రజలను దోచుకుంటున్నారని ధ్వజమెత్తారు. జగన్‌కు దమ్ము ఉంటే కరెంట్ బిల్లుకు బస్సు టిక్కెట్ మీద పెట్రోల్ డీజిల్ మీద, కరెట్ బిల్లు మీద స్టిక్కర్ వేసుకునే దమ్ము ఉందా అని హెచ్చరించారు. రాజంపేట నియోజకవర్గాన్ని ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరడ్డి, జడ్‌పి చైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డిలు దోచుకుంటున్నారని ధ్వజమెత్తారు. ఇద్దరు నందలూరు, రాజంపేట మండలాల్లో వందల ఎకరాల భూములు కబ్జా చేశారని ధ్వజమెత్తారు. కలెక్టర్ భూముల కబ్జాపై ఆర్‌డిఒపై చర్యలు తీసుకున్నారు తప్ప భూములు కొట్టేసిన వారిపై చర్యలు ఉండవా అని ప్రశ్నించారు. జడ్‌పి ఛైర్మన్ అమర్‌నాథ్‌రెడ్డి జగన్‌ను ఆదర్శంగా తీసుకుని ఆకేపాడులో ప్రభుత్వభూమిని ఆక్రమించి ఫ్యాలెస్ కట్టారని మండిపడ్డారు. ఎమ్మెల్యే మల్లికార్జునరెడ్డి చిన్నాన్న వెయ్యి ఎకరాల ప్రభుత్వ భూమిని ఆక్రమించాడని పేర్కొన్నారు. స్వార్థ ప్రయోజనాల కోసం వీరిద్దరు రాజంపేట జిల్లా కాకుండా అడ్డుకున్నారని మండిపడ్డారు. ఇసుకను దోచేస్తున్నారని ధ్వజమెత్తారు. 100 కోట్లు రాజంపేట మున్సిపాలిటికి నిధులు ఇస్తామని చెప్పిన సిఎం హామీ ఏమైందని ప్రశ్నించారు. అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకుపోయి 18 నెలలు కావస్తున్నా ఒక్క ఇళ్లు పూర్తి చేయకపోవడం సిగ్గుచేటు అనా న్నరు. తెలుగుదేశంపార్టీ అధికారంలోకి వస్తే రాజంపేట నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లోకేష్ వెంట పొలిట్‌బ్యూరో సభ్యులు ఆర్.శ్రీనివాసులరెడ్డి, రాజంపేట నియోజకవర్గ సీనియర్ నేత చమర్తి జగన్‌రాజు, రాజంపేట పార్లమెంట్ ఇన్‌ఛార్జి గంటా నరహరి, అసెంబ్లి ఇన్‌ఛార్జి బత్యాల చెంగల్‌రాయుడు తదితరులతో పాటు పాదయాత్రకు బహిరంగ సభకు పెద్దఎత్తున ప్రజలు వేలాదిగా తరలివచ్చారు.

# అభివృద్ధి - సంక్షేమం రెండు కళ్లుగా ఆంధ్రప్రదేశ్ ప్రగతిపథంలో పయనిస్తోంది

## -ప్రభుత్వవిప్, ఎమ్మెల్యే సామినేని ఉదయభాను



**జగ్గయ్యపేట, జూన్ 9, ప్రభాతవార్త :** ఏపి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి సారథ్యంతో అభివృద్ధి-సంక్షేమం రెండు కళ్ళుగా ఆంధ్రప్రదేశ్ ప్రగతిపథంలో పయనిస్తోందని ప్రభుత్వవిప్, ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలో కనసాగుతున్న ఊరచెర్వు సుందరీకరణ పనులను శుక్రవారం ఆయన పరిశీలించారు. నియోజకవర్గ అభివృద్ధిలో ఎక్కడా రాజీపడే ప్రసక్తేలేదని, ప్రజలకు మేలు చేయటమే లక్ష్యంగా పనులు నిర్వహిస్తున్నామని అన్నారు. సిఎం జగనన్న పరిపాలనపట్ల ప్రజల్లో హర్షం వ్యక్తమవుతుందని, దీంతో ప్రతిపక్షపార్టీలు ఓర్వలేక అర్థంలేని ఆరోపణలు, విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. రూ.5 కోట్లతో హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్ మాదిరిగా, ఖమ్మంలోని లకారం పార్కు మాదిరిగా వాకింగ్ ట్రాక్, గ్రీనరీ, బోటు షికారు, విద్యుదీకరణ తదితర హంగులతో సుందర నందన వనంలా తీర్చిదిద్దుతున్నామన్నారు. రానున్న రోజుల్లో జగ్గయ్యపేటను జిల్లాలో ప్రముఖ పర్యాటక కేంద్రంగా సుందరీకరిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో వైఎస్ఆర్‌సిపి నాయకులు సాధుపాటి రాజు, తన్నీరు నాగేంద్ర, దువ్వల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# 14 నుంచి పోలీసు కొలువుల భర్తీ ప్రక్రియ

## ఎస్ఐ, కానిస్టేబుల్ తత్సమాన పోస్టులకు అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన

**హైదరాబాద్, జూన్ 9, ప్రభాతవార్త:** రాష్ట్రంలో పోలీసు కొలువుల భర్తీ తుది అంకానికి చేరుకుంది. గత మార్చి, ఏప్రిల్ నెలలో జరిగిన తుది రాత పరీక్షలో అర్హత సాధించిన లక్షా 9906 మంది అభ్యర్థుల సర్టిఫికేట్లను ఈ నెల 14వ తేదీ నుంచి 26వ తేదీ వరకు జరగనున్నాయి. ఇందుకోసం రాష్ట్ర వ్యాప్తంగా 18 కేంద్రాలను ఎ ంపిక చేశారు. ఆయా ప్రాంతాలకు చెందిన అభ్యర్థులు ఆయా ప్రాంతాలలోని కేంద్రాలలో హాజరయ్యే విధంగా పోలీసు నియామక మండలి ఏర్పాట్లు చేసింది. ఇందు కోసం ఆదిలాబాద్‌లో ఎస్‌పి కార్యాలయంలో గల ఏఆర్ హెడ్ క్వార్టర్స్‌లో మొదటి కేంద్రాన్ని ఏర్పాటు చేయగా ఇక్కడ 4918 మందికి సర్టిఫికేట్లను పరిశీలించనున్నా రు. గచ్చిబౌలిలోని సైబరాబాద్ సిటిసి గ్రౌండ్స్‌లో రెండవ కేంద్రాన్ని ఏర్పాటు చేయగా ఇక్కడ 8509 మంది సర్టిఫికేట్లను పరిశీలించనున్నారు. హైదరాబాద్‌లోని గో షామహాల్‌లో గల శివకుమార్‌లాల్ స్టేడియంలో మూడవ కేంద్రాన్ని ఏర్పాటు చేయగా ఇక్కడ 7459 మంది అభ్యర్థుల సర్టిఫికేట్లను పరిశీలించనున్నారు. కరీంనగర్‌లో పోలీసు జిల్లా కేంద్రంలో నాలుగవ కేంద్రాన్ని ఏర్పాటు చేయగా ఇక్కడ 5814 మంది అభ్యర్థుల సర్టిఫికేట్లను పరిశీలించనున్నారు.

ఖమ్మం జిల్లాలో సాయుధ బలగం కేంద్రంలో ఐదవ కేంద్రాన్ని ఏర్పాటు చేయగా ఇక్కడ 5814 మంది అభ్యర్థుల సర్టిఫికేట్లను పరిశీలించనున్నారు. కొత్తగూడెం జిల్లా పోలీసు కేంద్రంలో ఆరవ కేంద్రాన్ని ఏర్పాటు చేయగా ఇక్కడ నాలుగు వేల మంది అభ్యర్థుల సర్టిఫికేట్లను పరిశీలించనున్నారు. మహబూబాబాద్ జిల్లా పోలీసు కేంద్రంలో ఏడవ కేంద్రాన్ని ఏర్పాటు చేయగా ఇక్కడ 7034 మంది అభ్యర్థుల సర్టిఫికేట్లను పరిశీలించనున్నారు. మహబూబ్‌నగర్ జిల్లా సాయుధ బలగం కేంద్రంలో ఎనిమిదవ కేంద్రాన్ని ఏర్పాటు చేయగా ఇక్కడ 4896 మంది అభ్యర్థుల సర్టిఫికేట్లను పరిశీలించనున్నారు. నాగర్‌కర్నూలు జిల్లా పోలీసు కేంద్రంలో తొమ్మిదవ కేంద్రాన్ని ఏర్పాటు చేయగా ఇక్కడ 3865 మంది అ భ్యర్థుల సర్టిఫికేట్లను పరిశీలించనున్నారు. గద్వాల్ జిల్లా పోలీసు కేంద్రంలో పదవ కేంద్రాన్ని ఏర్పాటు చేయగా ఇక్కడ 4967 మంది అభ్యర్థుల సర్టిఫికేట్లను పరిశీలిం చనున్నారు. నల్లగొండ జిల్లా పోలీసు కేంద్రంలో 11వ కేంద్రాన్ని ఏర్పాటు చేయగా ఇక్కడ 7480 మంది అభ్యర్థుల సర్టిఫికేట్లను పరిశీలించనున్నారు.

నిజామాబాద్ జిల్లా పోలీసు పరేడ్ గ్రౌండ్స్‌లో 12వ కేంద్రాన్ని ఏర్పాటు చేయగా ఇక్కడ 5313 మంది అభ్యర్థుల సర్టిఫికేట్లను పరిశీలించనున్నారు. రాచకొండ కమిషనరేట్ వరకు వస్తే అంబర్‌పేట్‌లోని సాయుధ బలగం కేంద్రంలో 13వ కేంద్రాన్ని ఏర్పాటు చేయగా ఇక్కడ 7737 మంది అభ్యర్థుల సర్టిఫికేట్లను పరిశీలించనున్నారు. రామగుండం కమిషనరేట్ కార్యాలయంలో 14వ కేంద్రాన్ని ఏర్పాటు చేయగా ఇక్కడ 6341 మంది అభ్యర్థుల సర్టిఫికేట్లను పరిశీలించనున్నారు.

సంగారెడ్డి జిల్లా సాయుధ బలగం కేంద్రం లో 15వ కేంద్రాన్ని ఏర్పాటు చేయగా ఇక్కడ 7065 మంది అభ్యర్థుల సర్టిఫికేట్లను పరిశీలించనున్నారు. సిద్దిపేట్ పోలీసు కమిషనరేట్‌లో 16వ కేంద్రాన్ని ఏర్పాటు చే యగా ఇక్కడ 4409 మంది అభ్యర్థుల సర్టిఫికేట్లను పరిశీలించనున్నారు. సూర్యాపేట్ జిల్లా పోలీసు కేంద్రంలో 17వ కేంద్రాన్ని ఏర్పాటు చేయగా ఇక్కడ 5968 మంది అభ్యర్థుల సర్టిఫికేట్లను పరిశీలించనున్నారు. వరంగల్ జిల్లా పోలీసు కమిషనరేట్‌లో 18 కేంద్రాన్ని ఏర్పాటు చేయగా ఇక్కడ 7706 మంది అభ్యర్థుల సర్టిఫికేట్లను పరిశీ లించనున్నారు. కాగా సర్టిఫికేట్ల పరిశీలన నిమిత్తం హాజరయ్యే అభ్యర్థులు ఇందుకు సంబంధించిన లెటర్‌ను పోలీసు వెబ్‌సైట్ నుంచి ఈ నెల 11వ తేదీ ఉదయం ఎని మిది గంటల నుంఇచ 13వ తేదీ రాత్రి ఎనిమిది గంటల వరకు డౌన్‌లోడ్ చేసుకోవచ్చని పోలీసు నియామక మండలి తెలిపింది.

సర్టిఫికేట్ల పరిశీలన నిమిత్తం వచ్చే అ భ్యర్థులు ఉదయం తొమ్మిది గంటలకు తమకు కేటాయించిన కేంద్రాల వద్దకు హాజరు కావాల్సి వుంటుంది. ఇదే సమయంలో తమ విద్యార్హత సర్టిఫికేట్లతో పాటు కుల ధృవీకరణ పత్రాలు, ఇతర సర్టిపికేట్లను ఒరిజినల్ తేవాల్సి వుంటుంది.

# ప్రపంచ కాలుష్య దేశాల్లో భారత్‌కు రెండోర్యాంక్

## మొదటి స్వచ్ఛ దేశంగా డెన్మార్క్

**న్యూఢిల్లీ, జూన్ 7:** పర్యావరణ పరిరక్షణ పనితీరు సూచీలోభారత్ అధ్వాన్నంగా ఉంది. యేల్ అండ్ కొలంబియా యూనివర్సిటీ పరిశోధకులు నిర్వహించిన సర్వేలో ప్రపంచవ్యాస్తంగా సుస్థిర పర్యావరణం ఉన్న దేశాలపరంగా భారత్ చివరిలో ఉంది. మొత్తం 180 దేశాల్లో వాతావరణ మార్పులు, పర్యావరణపరంగా ప్రజారోగ్యం, జీవవైవిధ్యం వంటిఅంశాలపై చేసిన పరిశోధనల్లో 40 పనితీరు అంశాలను పరిగణనలోనికి తీసుకున్నారు. ఆప్రకారం పర్యావరణ పరిరక్షణ పరంగా 180 దేశాలకు ర్యాంకులు ఇచ్చారు. మొత్తంగాచూస్తే భారత్ 18.9 స్కోరుతో ఉంది. డెన్మార్క్ ప్రపంచంలోనే అత్యుత్తమ సుస్థిర పర్యావరణదేశంగా నిలిచింది. అమెరికా మొత్తం 22 సంపన్నదేశాల్లో 20వ ర్యాంకుతో ఉంది.మొత్తంప్రపంచ వ్యాప్తంగాచూస్తే 43వ ర్యాంకుతో ఉంది. ఈ సర్వేలో భారత్, నైజీరియా దేశాలు పర్యావరణ పనితీరుసూచీపరంగా అధ్వాన్న ర్యాంకులతో ఉన్నాయి.

చివరినుంచి రెండుర్యాంకులతో ఉన్నాయి. కేవలం కొన్ని దేశాలు డెన్మార్క్, యునైటెడ్ కింగ్‌డమ్‌వంటి దేశాలు కర్బన ఉద్గారాల లక్ష్యాలను ఛేదించే స్థాయిలో ఉన్నాయి. 2050 నాటికి ఈ దేశాలు పూర్తిస్థాయిలో కాలుష్య ఉద్గారాలను తప్పించుకోగలవని తెలుస్తోంది. హరితవాయు ఉద్గారాలపరంగాచూస్తే చైనా, భారత్; రష్యా దేశాలు లోపభూయిష్టంగా ఉన్నట్లు తేలింది. పర్యావరణ పనితీరుసూచీ (ఇపిఐ)పరంగా చైనా, భారత్; అమెరికా, రష్యా దేశాలో ప్రపంచంలోని కలుషితవాయు ఉద్గారాల్లో 50శాతం వాటాతో ఉన్నాయి.

# సీనియర్ జర్నలిస్ట్ పుల్లలరేవు రామచంద్రారెడ్డి అనారోగ్యంతో మృతి

**అనంతపురం, జూన్ 9 ప్రభాతవార్త బ్యూరో**

సీనియర్ జర్నలిస్టు వాచ్ ఆన్ మీడియా మేనేజింగ్ డైరెక్టర్ పుల్లలరేవు రామచంద్రారెడ్డి (63) క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ, ఈ నెల 8వ తేది గ ు ం ు ా ం హైదరాబాదులోని నివాసంలో మరణించారు. ఆయన అంత్యక్రియలను శుక్రవారం సాయంత్రం అనంతపురం జిల్లా కంబదూరు మండలం కదిరిదేవరపల్లి స్వగ్రామంలో నిర్వహించారు. రామచంద్రారెడ్డికి భార్య విజయలక్ష్మి, కుమార్తెలు తనాలిక, మణిక, కుమారుడు దీరజ్‌రెడ్డి ఉన్నారు. ఆయన కొంత కాలం ఆర్డిటి సంస్థ హార్టికల్చర్ విభాగంలో పని చేశారు. అనంతరం కంబదూరు మండల రిపోర్టర్‌గా కొంత కాలం పని చేసిన అనంతరం, హైదరాబాద్‌లో పలు పత్రికల్లో పని చేశారు. అనంతరం సొంతంగా మీడియా సంస్థను ఏర్పాటు చేసారు. దివంగత నేత డాక్టర్ వైఎస్.రాజశేఖర్‌రెడ్డి ఆశీస్సులతో కొంత కాలం మీడియా సలహాదారుగా పని చేసి, 2008 నుంచి 2014 వరకు బ్రాహ్మణి స్టీల్ ఇండస్ట్రీస్‌లో మైనింగ్ కింగ్ గాలి జనార్ధన్‌రెడ్డి దగ్గర పనిచేశారు.



# పంచాయతీరాజ్ ఉపాధ్యాయ ప్రధాన సంపాదకుడుగా ఇన్నారెడ్డి

**హైదరాబాద్, జూన్ 9, ప్రభాత వార్త:** ప్రోగ్రెసివ్ రికగ్నైజ్డ్ టీచర్స్ యూనియన్ తెలంగాణ స్టేట్ సంఘంకు సంబంధించిన అధికార మాసపత్రిక పంచా యతీరాజ్ ఉపాధ్యాయ ప్రధాన సంపాదకుడుగా తిరుమలరెడ్డి ఇన్నారెడ్డి నియమితులయ్యారు. హైదరా బాద్‌లోని పీఆర్‌టీయూ టీఎస్ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శుల సమావేశంలో జరిగిన తీర్మానం మేరకు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పి శ్రీపాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి బీరెల్లి కమలాకర్‌రావులు శుక్రవారం నియామక ఉత్తర్వులు జారీ చేశారు. 30వేల పత్రికలతో అత్యధిక సర్క్యులేషన్ కలిగిన మాసపత్రికగా పంచాయతీరాజ్ ఉపాధ్యాయ పత్రికకు ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. మాస పత్రిక ఉపాధ్యాయులకు ఎంతో ఉపయోగ కరంగా ఉంటుందని తెలిపారు. ప్రతి విషయాన్ని ఉపాధ్యాయులకు తెలిసేలా చేయనున్నట్టు చెప్పారు. పత్రిక ప్రధాన సంపాదకులుగా ఎన్నికైన ఇన్నారెడ్డి ప్రస్తుతం మంచిర్యాల జిల్లా పీఆర్‌టీయూ టీఎస్ జిల్లా అధ్యక్షుడిగా పని చేస్తున్నారని సంఘం నాయకులు తెలిపారు. నియామకానికి సహక రించిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కూర రఘోత్తమ్‌రెడ్డి ఇతరులకు ఇన్నారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

# కాంగ్రెస్ నేతలపై కల్వకుంట్ల కవిత ధ్వజం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 9:** కాంగ్రెస్ పార్టీపై బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పార్టీ వాస్తవాలను ఎప్పటికీ గమనించలేదని విమర్శించారు. ట్విట్టర్ వేదికగా కాంగ్రెస్ పార్టీ చేసిన ఆరోపణలను తిప్పికొడుతూ ఆమె ట్వీట్ చేశారు. కాంగ్రెస్ నేతలు ‘టూరిస్టులు’ అని చురకలంటించారు. సిఎం కెసిఆర్ నేతృత్వంలోని ప్రభుత్వ పరిపాలన మోడల్‌ని... ఏ పార్టీకి విమర్శించే నైతికత లేదని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను,కల్పిస్తున్న ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలను ప్రతి పౌరుడు ‘టూరిస్టులు’ ప్రశంసించిన విషయాన్ని కాంగ్రెస్ నేతలు గుర్తించుకుంటే మంచిదని కవిత హితవు పలికారు.

# వైద్య కళాశాల నిర్మాణ పనుల పరిశీలన



విజయనగరం, జూన్9 (ప్రభాత వార్త) : విజయనగరం ప్రభుత్వ వైద్య కళాశాల తరగతి గదులు, హాస్టల్ భవనం నిర్మాణ పనులను వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి. కృష్ణబాబు క్షుణ్ణంగా పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. కళాశాలను ప్రారంభించే నాటికి అన్ని వసతులను పూర్తిగా కల్పించాలని ఆదేశించారు. తరగతి గదుల్లో స్మార్ట్ టీచింగ్ విధానాలను ఏర్పాటు చేయాలన్నారు. విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగకుండా, రెండు చోట్ల నుంచి విద్యుత్‌ను తీసుకోవాలని సూచించారు. నీటి వసతి కోసం రూ.10 కోట్లతో ప్రతిపాదించిన పనులను వీలైనంత త్వరగా ప్రారంభించాలన్నారు. బోధనకు అవసరమైన అన్ని రకాల పరికరాలు, ఫర్నీచర్, ఇతర సామగ్రి అంతా ప్రారంభం నాటికే సిద్ధం చేయాలని స్పష్టం చేశారు. అందుబాటులో ఉన్న అత్యుత్తమ బోధనా పద్ధతులను ఈ కళాశాలలో ఏర్పాటు చేయాలని, దీనికోసం నిపుణుల బృందం ఇతర వైద్య కళాశాలలను సందర్శించి నివేదిక తయారు చేయాలని సూచించారు. విద్యుత్, ఫాల్స్ సీలింగ్, ప్లంబింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలని, దీనికి అవసరమైన నిపుణుల సంఖ్యను పెంచాలని ఆదేశించారు. ఈ తనిఖీలో ఎపిఎంఎస్ఐడిసి ఎండి మురళీధరరెడ్డి, జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, డిఎంఈ వరప్రసాద్, ఎపిఎంఎస్ఐడిసి ఎస్ఈ అంకమ్మ చౌదరి, ఇఇ బిఎన్ ప్రసాద్, వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పద్మలీల, సూపరింటిండెంట్ డాక్టర్ అప్పలనాయుడు, డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ భాస్కరరావు, ఇన్‌ఛార్జి మున్సిపల్ కమిషనర్ ప్రసాదరావు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# 11న అయోధ్య శ్రీరామ పాదుకలకు అభిషేకం



విజయనగరం, జూన్ 9 ప్రభాతవార్త : ప్రముఖ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రం శ్రీమద్రామాయణ ప్రాంగణం రామనారాయణంలో ఈనెల 11న అయోధ్య శ్రీరామ పాదుకలకు అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు ఎన్‌సిఎస్ ట్రస్ట్ సభ్యులు నారాయణం శ్రీనివాస్ పేర్కొన్నారు. సుమారు 8 కిలోల వెండితో చేసిన అయోధ్యలో నిర్మిస్తున్న శ్రీ సీతారామ చంద్రుల పాదుకలకు శృంగేరి జగద్గురువులు కొన్ని నెలలపాటు నిత్యపూజలు చేశారని, 108 పుణ్య క్షేత్రాలలో పూజలు చేసిన అనంతరం అయోధ్య శ్రీ సీతారాముల ఆలయమునకు సమర్పించ బడతాయన్నారు. ఈ సందర్భంగా ఈనెల 11వ తేదీ ఆదివారం సాయంత్రం ఐదు గంటలకు శ్రీరామనారాయణం పుణ్యక్షేత్రంలో ఆ పవిత్ర శ్రీరామపాదుకలకు అభిషేకం, పూజలు జరుగుతాయని,అనంతరం భక్తులకు స్పర్శ దర్శనాలు (పాదుకలను తాకే అవకాశం కల్పిస్తున్నా మన్నారు. కాబట్టి భక్తులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకుని శ్రీ సీతారామచంద్రుల కృపకు పాత్రులు కాగలరని కోరారు.

# ఇంకెన్నేళ్లు.. మా గ్రామానికి బ్రిడ్జి రాదా?



మెంటాడ, జూన్ 9 ప్రభాతవార్త : మెంటాడ మండలం జగన్నాధపురం పంచాయతీ ఆనుకొని ఉన్న చంపావతి నది చినుకు పడితే ఎటు వెళ్లలేని పరిస్థితి ఏర్పడింది. ప్రజలకు ఆసుపత్రికైనా స్కూలుకైనా కాలేజీకైనా ఎటువంటి కష్టసుఖాలకైన ఈ చంపావతి నది తీరం దాటి వెళ్ళాలి అయితే పంచాయతీ ప్రజలు కష్టాలను గత మూడు సంవత్సరాల క్రితం 1గుడిసి దయ. 2.జెర్రీ సింహాచలం గర్భిణీతో విశాఖపట్నం కెజిహెచ్ నుంచి మృత దేహాన్ని తీసుకురావాలన్న ఈ నది ప్రమాదకరస్థాయిలో ప్రవహించినది గత పత్రికలో వచ్చి ఉన్నది పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లాం చేస్తామన్నారు మరి ఈ పంచాయతీకి ఆనుకొని ఉన్న గ్రామాలలో షాకివలస.పుల్లేటి వలస.గజం గుడ్డువలస. మామిడివలస.రెడ్డి వానవలస లింగాలవలస తదితర గ్రామ ప్రజలు ఈ నది దాటి వెళ్ళాల్సి ఉంది. అయితే అధికారుల దృష్టికి పెద్దల దృష్టికి జగన్నాధపురం పంచాయతీ తిలో ప్రజలకు రాధారిని అలాగే వంతెనను ఏర్పాటు చేస్తారని ఆశిస్తున్నారు. తొందరలోనే ఈ చంపావతి నది బ్రిడ్జిని ఏర్పాటు చేస్తారని గ్రామ ప్రజలు ఆశిస్తున్నారు.

# ఎమ్మెల్యే జోగారావుకు ఘన సన్మానం



బలిజిపేట, జూన్ 9 ప్రభాతవార్త : ప్రజాభిమాన్ని చూరగొన్న పార్వతీపురం ఎమ్మెల్యే అలజంగి జోగారావు శుక్రవారం మండలంలో పి.చాకరాపల్లి గ్రామస్తులు గ్రామానికి రోడ్డులేక నానా అవస్థలు పడుతుండడంతో తారు రోడ్డు సౌకర్యం కల్పించినందుకు గ్రామస్తులు ఎమ్మెల్యేకు పాలాభిషేకం చేశారు. ఆశ్వవాహనంపై ఊరేగించి, జేజేలు పలికారు. అజ్జాడ-పి.చాకరాకరాపల్లి గ్రామాలకు 4.5 కిలోమీటర్లు బిటి రోడ్డు 2.80 కోట్లరూపాయులతో నిర్మించారు. ఈ రోడ్డు నిర్మాణంతో జిల్లా కేంద్రం పార్వతీపురం వెళ్లేందుకు అనువుగా తయారైందని గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తూ ఇంతటి రవాణా సౌకర్యం కలిగించిన ఎమ్మెల్యేకు ప్రజలు జేజేలు పలికారు.

# 26 లక్షలతో దత్తి హైస్కూల్ అభివృద్ధి పనులు




దత్తిరాజేరు, జూన్ 9 ప్రభాతవార్త : మండలంలోని పేజ్ -2 కింద నాడు-నేడు పనులను దత్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధి పనులు పూర్తిచేస్తానని హై స్కూల్ హెచ్ఎం బి.ఈశ్వరరావు అన్నారు. శుక్రవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం వారు జూన్ 12 లోపు పనులు పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. వారి మాట ప్రకారం నేను పనిచేస్తానని మాట ఇచ్చాను మాట ప్రకారం సెలవుల్లో కూడా ఉదయం 7 గంటలకు వచ్చి సాయంత్రం ఏడు గంటల వరకు దగ్గర ఉండి.నా సూచనలు సలహాలు మేరకు పనులు చేయించానన్నారు. మండలంలో నాడు-నేడు పనులలో నేనే ఫస్టు అన్నారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా ఉండాలని తపనతో ఈ పని చేయించానన్నారు. నాకు చాలా గర్వంగా ఆనందంగా ఉందన్నారు. చుట్టూ ప్రహరి గోడ కట్టించానని నాకిచ్చిన 26 లక్షల రూపాయలతో పనులు పూర్తి చేశానని నేను పాచిపెంట జిల్లా పరిషత్ హై స్కూల్ కి బదిలీపై వెళ్లడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ కేశవ పాల్గొన్నారు.

# గంట్యాడలో వ్యవసాయ సలహా మండలి సమావేశం



గంట్యాడ, జూన్ 9 ప్రభాతవార్త : గంట్యాడ మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం వ్యవసాయ సలహా మండలి సమావేశం చైర్మన్ రంది రామునాయుడు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎంపీపీ పీరు బండి హైమావతి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ పచ్చిరొట్ట విత్తనాలను రైతులకు సకాలంలో రైతు భరోసా కేంద్రాల వద్ద ఉంచి సబ్సిడీపై అందజేయాలన్నారు. వరి విత్తనాలను ముందుగానే రైతు భరోసా కేంద్రంలో నిల్వ ఉంచాలని విత్తనం మొలకశాతం రైతు భరోసా కేంద్రాల వద్ద తనిఖీ చేసిన తర్వాత మాత్రమే రైతులకు అందజేయాలన్నారు. ప్రైవేటు డీలర్ల వద్ద ఉన్న విత్తనాలను అధికారుల తనిఖీ చేసి నాణ్యమైన విత్తనాలుగా నిర్ధారణ చేసుకున్న తర్వాత మాత్రమే రైతులకు అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్‌అధ్యక్షులు పి.జైహింద్ కుమార్, జడ్పిటిసి వి.నరసింహామూర్తి, సలహా మండలి సభ్యులు ఏవో శ్యామ్ కుమార్, అధికారులు పాల్గొన్నారు.

# గరుగుబిల్లి గ్రామంలో ఐ క్యాంపు



మెరకముడిదాం, జూన్ 9 ప్రభాతవార్త : మండలంలోని గరుగుబిల్లి గ్రామంలో రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో గోవింద రాజులు, గ్రామ ఎంపిటిసి చిరంజీవి నాయుడు, విజయనగరం పుష్పగిరి ఆసుపత్రి సౌజన్యంతో ఐ క్యాంపు నిర్వహించమైంది. 60 మందికి ఓపి నిర్వహించగా 36 మందిని ఎంపిక చేసి 30 మందిని కేటారాక్ట్ ఆపరేషన్లకు పంపడమైంది.

# రెండు బైకులు ఢీ.. ముగ్గురికి తీవ్ర గాయాలు



కురుపాం, జూన్9 (ప్రభాత వార్త) : కురుపాం సమీపంలో గల నాగమ్మగుడి వద్ద రెండు బైకులు ఢీకొన్నాయి. ఈ సంఘటనలో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. శుక్రవారం ఉదయం కురుపాం నుండి ఒరిస్సా కెరడా వెళుతున్న కోలక బంటు బైక్, కొరిసెల నుంచి కురుపాం వస్తున్న పాలక వినోద్ బైక్‌లో ఢీ కొండంతో తీవ్ర గాయాలపాలయ్యారు. తోడుం వద్ద ఏనుగులు గ్రామాల్లో చొరబడకుండా కాపలాకాస్తున్న సిబ్బంది డ్రావర్ బి.అప్పారావు, కురుపాం త్రాగునీటి కోసం పాలకు వినోద్ బండిపై వస్తుండగా ఆయనకి తీవ్రంగా గాయాలయ్యాయి. అలాగే పాలక వినోద్, కోలక బెంటులకు తీవ్రంగా గాయాలు కావడంతో కురుపాం ఆసుపత్రిలో ప్రధమ చికిత్స చేసిన వైద్యాధికారులు మెరుగైన వైద్యం కోసం జిల్లా ఆసుపత్రి పార్వతీపురం తరలించారు. ఈ సంఘటన తెలుసుకున్న ఎస్ఐ సి.హెచ్.ప్రసాద్ సిబ్బందితో వెళ్లి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# నవజీవన్ 'అన్నలక్ష్మీ స్కీం'తో పేదమహిళల ఆనందం



సాలూరు, జూన్9 (ప్రభాత వార్త) : సాలూరు పట్టణ గవర్నమెంట్ జూనియర్ కాలేజీ ఎదురుగా ఉన్న నవజీవన్ పూర్ చిల్డ్రన్ హాస్టల్ మేనేజర్ చిక్కాల చిన్నమ్మలు (శాంతి) ఆధ్వర్యంలో పేద ఒంటరి మహిళలకు అన్నలక్ష్మి స్కీం ద్వారా నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తిరుపతి నవజీవన్ ట్రస్ట్ ఫౌండర్ కె.శ్రీధర్ ఆచార్య ఆర్థిక సహాయంతో ప్రతి నెల రెండో శుక్రవారం అన్న లక్ష్మి స్కీం తో 35 మంది ఒంటరి మహిళలకు 10 కేజీల రైస్ బ్యాగ్, వన్ లీటర్ ఆయిల్, కేజీ కందిపప్పు, పంచదార ఆఫ్ కిలో, టీ పొడి వంటి నిత్యవసర సరుకులు అందిస్తున్నామన్నారు. నవజీవన్‌లో గత 7 ఏళ్ల నుండి ఎందరో పేద మహిళలు సహాయం అందుకుంటున్నారని తెలిపారు. నవజీవన్ హాస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

# అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ శంబంగి

**- 15 ఏళ్ళ సర్వీసులో చేసిన అభివృద్ధి చూపగలరా...**

**- నియోజకవర్గంలో శంబంగి చేసిన అభివృద్ధి కనబడలేదా**



బొబ్బిలి, జూన్ 9 ప్రభాతవార్త : రాజులు 15 ఏళ్ళు సర్వీసులో చేసిన అభివృద్ధి చూపించగలరా అని వైఎస్ఆర్ పార్టీ నాయకులు మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళీకృష్ణారావు అన్నారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలంలో చైర్మన్ అద్యక్షతన విలేకరుల సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సమావేశంలో ఇటీవల తెలుగుదేశం పార్టీ నియోజక వర్గ ఇన్‌చార్జి బేబినాయన ఎమ్మెల్యే శంబంగి వలన అభివృద్ధి లేదని తెలియజేయడంపై వైఎస్ఆర్ పార్టీ వర్గాలు భగ్గుమన్నాయి. నియోజకవర్గంలో ఆయన రాజకీయ ప్రస్థానం నుంచి ఇప్పటి వరకు మన బొబ్బిలి నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి అంటే కేరాప్ శంబంగి అని నిత్సఒకోచంగా తెలియజేయగలమన్నారు. ఈ ప్రాంతానికి గ్రోత్ సెంటర్ తెచ్చింది ఎవరు, గురుకుల పాఠశాల తెచ్చింది ఎవరు, ఏళ్ళతరబడి ట్రాఫిక్‌తో నరకం అనుభవిస్తున్న బొబ్బిలి ప్రజల రోడ్డు విస్తరణ చేసింది మీరేనా అని ఎద్దేవా చేసారు. ప్రజల కష్టాలు తెలియని మీరు అభివృద్ధి గూరించి మాట్లాడడం మంచింది కాదన్నారు. పుట్టుకతో రైతుబిడ్డ రైతులు సామాన్యులు కష్టసుఖాలు తెలియనివికాదన్నారు. మీ ప్రభుత్వంలో మీ చుట్టూ తిరిగిన మనుషులకే ప్రభుత్వ ఫలాలు అందేవి, ఇప్పుడు కుల, మత, రాజకీయాలకు అతీతంగా సచివాలయ వ్యవస్థలో ఎమ్మెల్యేను కూడా లెక్క చేయకుండా ప్రభుత్వ పథకాలు అందజేస్తుండం మా పార్టీ యొక్క నిజాయితీకి ప్రతీక అన్నారు. ఎల్లప్పుడు ప్రజలతో రాత్రనక పగలనక అన్నదమ్ములు చేసిన సేవలు మీకు కానరావాలన్నారు. నియోజకవర్గంలో ప్రతీ గ్రామానికి ఒక సచివాలయం దానిద్వారా అబివృద్ధి జరుగడం మీరు చూడలేదా అని గుర్తు చేసారు. మీపరిపాలన సమయంలో సామాన్యులకు ఎక్కడ న్యాయం చేసారన్నది మీరు చూపించగలరా అని నిలదీశారు. తాగునీరుకు కోటి రూపాయులు ఖర్చు చేస్తున్న అబివృద్ధి చూడలేదా అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ తమ్మి రెడ్డి దామోదరరావు, కౌన్సిలర్ చోడిగంజి రమేష్ నాయుడు, ఏఎంసి చైర్మన్ బొమ్మి శ్రీనివాసరావు, పట్టణ పార్టీ కన్వీనర్ రేజేటి విస్సు, వైస్ చైర్మన్ గొలగాని రమాదేవి తదితరులు పాల్గొన్నారు.


# బిసి కులవృత్తుల వారికి ప్రభుత్వం ఆర్థిక సాయం చేయాలి

**- జిల్లా రజక కుల సంఘం అధ్యక్షుడు భాస్కరరావు**



నెల్లిమర్ల, జూన్ 9 ప్రభాతవార్త : బిసి కుల వృత్తుల వారికి రాష్ట్ర ప్రభుత్వం లక్ష రూపాయిల వంతున ఆర్థిక సాయం అందించి ఆర్థిక అభ్యున్నతికి సహకరించాలని జిల్లా రజక కుల సంక్షేమ సంఘం అద్యక్షుడు, బిసి సంక్షేమ సంఘం నాయకుడు తంగేటి భాస్కరరావు కోరారు. ఈ విధానం తెలంగాణ ప్రభుత్వం అమలు చేసిందని ఆయన వివరించారు. నెల్లిమర్లలో శుక్రవారం భాస్కరరావు విలేకర్లతో మాట్లాడారు. తెలంగాణ తరహాలోనే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా బిసి కుల వృత్తుల వారిని ఆదుకునేందుకు ముందుకు రావాలని భాస్కరరావు సూచించారు. బిసిల్లో ప్రధానంగా కుల వృత్తుల వారు ఆర్థికంగా వెనుకబడి ఉన్నారని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం ఏదో కార్యక్రమంతో కులవృత్తులకు ఆర్థిక ప్రోత్సాహం అందించి ఆదుకోవాలన్నారు. కులవృత్తుల వారి తలసరి ఆదాయం పెరిగేవిధంగా ప్రభుత్వం తోడ్పాడునందించాలని భాస్కరరావు అన్నారు.

# జగనన్న కాలనీ మురుగునీటి సమస్యపై వినతి



మక్కువ, జూన్ 9 (ప్రభాత వార్త) : తూరుమామిడిలో నిర్మిస్తున్న జగనన్న కాలనీ మురుగు నీరు పోవడానికి త్రోవలేదు గ్రామానికి చెందిన మచ్చ తిరుపతి రావు స్థలంలోకి ఆయన అనుమతి లేకుండా జగనన్న కాలనీ మురుగు పోవడానికి గృహనిర్మాణ శాఖ అధికారులు 6 అడుగుల వెడల్పుతో కాలువ తవ్వారు ఆకాలువ తన అనుమతి లేకుండా తన జిరాయితీ పొలం మీదుగా ఇవ్వడం వలన తనకి పూర్తిగా నష్టం అని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొల్లి గంగు నాయుడుతో కలిసి మక్కువ మండల తహశీల్దార్ ఆవాల సూర్యనారాయణ మోమూరాండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ నాయుకులు కొల్లి గంగు నాయుడు మాట్లాడుతూ తూరుమామిడి గ్రామంలో నిర్మిస్తున్న జగనన్న కాలనీకి భద్రతా ఏర్పాట్లు లేకుండా నిర్మిస్తున్నారన్నారు. మురుగు నీరు పోవడానికి ఏర్పాట్లు లేకుండా మచ్చ తిరుపతిరావు జిరాయితీ భూమి మీదుగా కాలువ తవ్వారు అని రైతు అనుమతి లేకుండా గ్రామ సర్పంచ్ రెడ్డి కృష్ణంనాయుడు దౌర్జన్యంగా కాలువ నిర్మాణం చేయడానికి ప్రయత్నం చేస్తున్నారని ఇది దుర్మార్గమన్నారు. ఒక ప్రవేట్ రియల్ ఎస్టేట్ వ్యాపారి లే అవుట్ వేస్తే మురుగు నీరు ఎలా వెళుతుంది, వరద నీరు ఎలా వెళుతుంది, రోడ్ ఎలా వేశారు అనేవి చూడకుండా రెవిన్యూ అధికారులు అనుమతులు ఇవ్వరని అలాంటిది రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న జగనన్న కాలనీ నిర్మాణంలో తూరుమామిడి కాలనీ నిర్మాణంలో అన్నీ తప్పులు తడకలు అని రెండు సంవత్సరాల క్రితం వచ్చిన గులాబ్ తుఫాన్‌కు 10 అడుగుల మేర సువర్ణ ముఖీ నది నీరు సుమారు 10 అడుగుల మేర నీరు చేరిందని, చౌడు భూమి అని ఆటువంటి భూమి లో అధికారులు లక్షల రూపాయలు పోసి జగనన్న కాలనీ నిర్మిస్తున్నారని ఈ భూమి అమ్మకాల్లో తూరు మామిడి సర్పంచ్ రెడ్డి కృష్ణం నాయుడు లక్షల రూపాయలు అవినీతి కి పాల్పడ్డాడని సాక్షాత్తు సిఎం జగన్ మోహన్ రెడ్డి గారికి ఫిర్యాదు చేసినా కనీసం రెవిన్యూ అధికారులు విచారణ కూడా చేయలేదన్నారు.

# ఇంటింటికి సంక్షేమ పథకాలు : ఎమ్మెల్యే శంబంగి



రామభద్రపురం,జూన్ 9 ప్రభాతవార్త : ఇంటింటికి సంక్షేమ పథకాలు అందిస్తామని ఎమ్మెల్యే శంపంగి వెంకట చిన్నప్ప నాయుడు అన్నారు. రామభద్రపురంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాలు వివరించారు పేదలకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేస్తామన్నారు. తాగునీరుకు సాగునీరుకు ప్రభుత్వం పెద్ద వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లక్ష్మణరావు, జడ్పిటిసి సరస్వతి, వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం విజయనగరం
25 Glorious years
వార్త
శనివారం, 10 జూన్ 2023

# గ్రీన్ ఎనర్జీవైపు అడుగులు వేద్దాం

**- జెడ్పీ చైర్మన్ శ్రీనివాసరావు పిలుపు**





విజయనగరం, జూన్9 (ప్రభాత వార్త) : ప్రతీ ఒక్కరూ పర్యావరణ హిత గ్రీన్ ఎనర్జీవైపు అడుగులు వేయాలని జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. ఈ మేరకు అందరిచేతా ప్రతిజ్ఞ చేయించారు. గోఎలక్ట్రిక్.. గోగ్రీన్ నినాదంతో జిల్లాపరిషత్ ఆవరణలో నెడ్‌క్యాప్ ఏర్పాటు చేసిన విద్యుత్ వాహనాల ప్రదర్శన, అవగాహనా కార్యక్రమాన్ని ఆయన శుక్రవారం ప్రారంభించారు. ఎలక్ట్రిక్ ద్విచక్రవాహనాలు, ఆటోలను, కార్లను ఆయన ఆసక్తిగా పరిశీలించారు. వాహనాలను స్వయంగా నడిపి చూశారు. ఈ ప్రదర్శన గురించి, ఎలక్ట్రిక్ వాహనాలను వినియోగించాల్సిన ఆవశ్యకతను, నెడ్‌క్యాప్ జిల్లా నిర్వాహకులు ఎం.వి.కె.రాజు వివరించారు. ఈ సందర్భంగా చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతీఒక్కరూ తప్పనిసరిగా విద్యుత్ వాహనాలను వినియోగించాల్సిన అవసరం ఉందన్నారు. పెట్రోలు, డీజిల్ లాంటి సాంప్రదాయ ఇంధనాల వల్ల కాలుష్యం రోజు రోజుకూ పెరిగిపోతోందని, ఫలితంగా అనేక ఆరోగ్య సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని చెప్పారు. ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం పెరగాలంటే, ఛార్జింగ్ స్టేషన్ల సంఖ్య పెరగాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. దీనికోసం జిల్లా పరిషత్ ఆవరణలో ఒక ఛార్జింగ్ స్టేషన్‌ను ఏర్పాటు చేస్తామని ఆయన ప్రకటించారు. ఈ కార్యక్రమంలో నెడ్‌క్యాప్ డైరెక్టర్ పద్మావతి, జెడ్‌పిటిసి గార తవుడు, జెడ్‌పి సిఇఓ ఎం.అశోక్‌కుమార్, డిప్యుటీ సిఇఓ కె.రాజ్‌కుమార్, జెడ్‌పి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులకు జగనన్న కానుకలు పంపిణీ



గరివిడి, జూన్ 24 ప్రభాతవార్త : ఈ నెల 12న మండలంలోని 5124 మంది విద్యార్థులకు జగనన్న విద్యా కానుక పంపిణీ చేపడుతున్నట్లు మండల విద్యాశాఖాధికారి పి.రామారావు తెలిపారు. 12న అన్ని పాఠశాలలు ప్రారంభం కానున్నాయన్నారు. ఇప్పటికే పాఠశాలలకు జగనన్న విద్యాకానుక కిట్లు చేర వేశామన్నారు. కాగా మండలంలోని వెదుళ్ళవలస, దేవాడ, కాపు శంభాం, తాటిగూడ ఉన్నత పాఠశాలకు నలుగురు ప్రధానోపాధ్యాయులు బాధ్యతలు చేపట్టారన్నారు. వెదుళ్ళవలసకు విజయలక్ష్మి, దేవాడకు ఎం.భానుమతి, కాపుశంభాంకు డి.రాము, తాటిగూడకు మధుసూదన్ హెచ్.ఎంలుగా బాధ్యతలు స్వీకరించారు. కొత్త హెచ్ఎంలకు ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు స్వాగతించి హర్షం వ్యక్తం చేశారు. కాగా మిగతా ఉపాధ్యాయుల బదిలీలు ప్రక్రియ త్వరలో జరుగుతుందని ఎంఇఓ తెలిపారు.

# కాశీవిశ్వేశ్వరస్వామి ఆలయ ప్రతిష్ట కార్యక్రమంలో గొంప



శృంగవరపుకోట,జూన్ 9 ప్రభాతవార్త : మండలంలోని సీతంపేట గ్రామంలో శ్రీఅన్నపూర్ణ సమేత కాశీవిశ్వేశ్వరస్వామి ఆలయ(శివాలయం)స్థిర మూర్తి ప్రతిష్ట మహోత్సవం కార్యక్రమంలో ఎస్.కోట నియోజకవర్గ టీడీపీపార్టీ యువనేత గొంపక్రిష్ణ శుక్రవారం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈమేరకు ఆలయ కమిటీ సభ్యులు గొంపక్రిష్ణకు స్వాగతం పలికి సాలువా కప్పి సత్కరించారు. ఆలయ అర్చకులు గొంపక్రిష్ణ గోత్ర నామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా యువనేత గొంప క్రిష్ణ ఆలయ కమిటీ సభ్యులకు 10 వేల రూపాయలు విరాళాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**రాయితీపై పంపిణీ చేస్తున్న**

# విత్తనాలను సద్వినియోగం చేసుకోండి

**- వ్యవసాయ సలహా మండలి చైర్మన్ చిన్నారావు**



గుమ్మలక్ష్మీపురం జూన్ 9 (ప్రభాత వార్త ) : మండలంలోని గిరిజన రైతులకు ప్రభత్వం రాయితీపై అందజేస్తున్న విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని గుమ్మలక్ష్మీపురం మండలం వ్యవసాయ సలహా మండలి చైర్మన్ అడ్డాకుల చిన్నారావుకోరారు. శుక్రవారం ఎల్విన్ పేట రైతు భరోసా కేంద్రంలోని పలువురు గిరిజన రైతులకు 90% రాయితీపై వరి విత్తనాలు, పచ్చిరొట్ట విత్తనాలను ఆయన చేతుల మీదగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలానికి1128 క్వింటాలు వరి విత్తనాలు 90% రాయితీపై గిరిజన రైతులకు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. 80 కింటలు పచ్చిరొట్టవిత్తనాలు 90% రాయితీపైపంపిణీ చేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా ప్రకృతి వ్యవసాయ ప్రబంధుకులు పి షణ్ముఖ రాజ్ ప్రకృతి వ్యవసాయంలో నవధాన్యాల సాగు వాటి ప్రాముఖ్యతను గిరిజన రైతులకు వివరించారు. పశు బీమా పథకం, పశు దాన పంపిణీ గురించి వెటర్నరీ అసిస్టెంట్ పవన్ గిరిజన రైతులకు వివరించారు.అదేవిధంగా చిరుధాన్యాల సాగువాటి సాగుకు అవసరమైన విత్తనాలు రాగులు, కొర్రలు, సాములు100% రాయితీపై మినీ కిట్లు త్వరలో పంపిణీ చేయనున్నట్లు చైర్మన్ చిన్నారావు తెలిపారు ఈ మేరకు మండలంలోని అన్ని రైతు భరోసా కేంద్రాలలో ఎరువులు నిల్వ చేయుటకు ప్రణాళికలు తయారు చేయడం జరిగిందని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి ప్రసాద్, వివిఎ దివ్య, పలువురు గిరిజన రైతులు పాల్గొన్నారు.

# ఎరువులు విత్తనాలకు లోటు లేకుండా చూడాలి

**- వ్యవసాయ సలహా మండలి సమావేశంలో ఎంపీపీ**



ఎల్.కోట, జూన్9 (ప్రభాత వార్త) : మండలంలో రానున్న ఖరీఫ్ సీజన్‌కి సంబందించి విత్తనాలు ఎరువులకు కొరకు రైతులు ఇబ్బంది పడకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఎల్.కోట ఎంపీపీ గేదెల శ్రీనివాసరావు అధికారులకు సూచించారు. శుక్రవారం ఎంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరంలో మండల వ్యవసాయ సలహా మండలి సమావేశం వ్యవసాయ అధికారిని స్వాతి కుమారి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఎంపీపీ ఖరీఫ్‌లో ప్రభుత్వం సబ్సిడీపై అందించే విత్తనాలు ఎరువులు రైతులకు అందుబాటులో ఉంచుతూ ఎప్పటికప్పుడు రైతులకు అధిక దిగుబడులు సాదించేందుకు వ్యవసాయ అధికారులు సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల్ సలహా మండల చైర్మన్ చనుమూరి మాధవరావు, గంగుబుడి సర్పంచ్ గొలగాని హరిప్రసాద్, ఏఎంసి డైరెక్టర్ కొట్యాడ శ్రీనివాసరావు, పశువర్ధక అధికారిని, అగ్రికల్చరల్ అసిస్టెంట్లు, రైతులు పాల్గొన్నారు.

# అటవీశాఖలో అడ్డగోలుగా బదిలీలు?

## బదిలీల్లో డబ్బులు చేతులు మారినట్లు ప్రచారం



**విజయనగరం, జూన్ 9 (ప్రభాత వార్త) :** ఉమ్మడి విజయనగరం జిల్లా ప్రాతిపదికన జరిగిన అటవీశాఖ పరిధి లోని ఉద్యోగుల బదిలీలు అడ్డగోలుగా జరిగినట్లు తెలుస్తోంది. అయితే బదిలీలు జరిగిన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. రెండేళ్ల సర్వీసు పూర్తికాని ఉద్యోగులను నిబంధనలకు విరుద్ధంగా జిల్లా అటవీ శాఖ అధికారి అధికారి బదిలీ చేయడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ బదిలీల వెనుక భారీగా పైరవీలు, నగదు చెల్లింపులు జరిగాయని ప్రచారం జరుగుతోంది. పరిపాలనా సౌలభ్యం కోసం ప్రభుత్వం గత ఏడాది అటవీశాఖ డివిజన్ల పునర్విభజన చేపట్టింది. ఈ నేపథ్యంలో జిల్లా కార్యాలయం పరిధిలోని ఉద్యోగుల బదిలీల్లో రెండేళ్ల పూర్తికాని వారిని, తప్పనిసరిగా బదిలీ చేయాల్సిన ఐదేళ్ల పూర్తి అయినవారిని బదిలీ చేయకుండా ఇష్టారాజ్యంగా బదిలీలు చేసినట్లు ప్రచారం జరుగుతోంది. రెండేళ్ల సర్వీసు పూర్తయిన వారిని బదిలీ చేయాలని నిబంధనను తుంగలో తొక్కి నచ్చినవారిని వారు కోరుకున్న స్థానం కల్పించినట్లు తెలుస్తోంది. వాస్తవానికి జిల్లా కార్యాలయంలో రెండేళ్లలో ఒకరు, మరో ఏడాదిలో ఒకరు బదిలీ కానున్నారు. వారికి ఐదేళ్ల సర్వీస్ పూర్తయినప్పటికీ, వారిని బదిలీ చేయకపోవడం పట్ల అనేక విమర్శలు వినిపిస్తున్నాయి. వారిని ఎందుకు బదిలీ చేయలేదని అడిగితే అడ్మినిస్ట్రేషన్ గ్రౌండ్‌లో చేయలేదని సమాధానం చెబుతున్నట్లు సమాచారం. వాస్తవానికి వారు యూనియన్ నాయకులుగా ఉంటూ వారి పలుకుబడి ద్వారా జిల్లా అధికారులను మేనేజ్ చేసుకొని బదిలీ కాకుండా జాగ్రత్త పడినట్లు ఉద్యోగుల్లో చర్చ సాగుతోంది. మరో వైపు టి.రామబ్రహ్మం, ఎం.గాయత్రి, అవతారం అనే ఉద్యోగులకు రెండేళ్ల సర్వీస్ పూర్తి కాకుండానే, మరో 8 మంది కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ ప్రాతిపదిక ఉద్యోగంలో చేరి, ప్రొహిబిషన్ పీరియడ్ పూర్తి కాకుండానే బదిలీ చేసినట్లు ఉద్యోగులు ఆరోపిస్తున్నారు. బదిలీ తప్పకుండా చేయాల్సిన వారిని చేయకుండా, అనర్హులను బదిలీ చేయడం ద్వారా లక్షలు రూపాయిలు చేతులు మారినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇలా జిల్లాలో అటవీ శాఖలో బదిలీల్లో నిబంధనలకు విరుద్ధంగా బదిలీ చేసినట్లు ఉద్యోగులలో ప్రచారం జరుగుతోంది. ఇంకొక వైపు తన కులం వారికి అధిక ప్రాధాన్యత, ఇష్టమొచ్చినట్లు జిల్లా అధికారి బదిలీ చేశారని విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

# గర్భిణీ స్త్రీలకు ఆరోగ్య తనిఖీలు



**దత్తిరాజేరు, జూన్ 9 ప్రభాతవార్త :** మండలంలోని కె.కొత్తవలస ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి డాక్టర్ స్రవంతి గర్భిణీ స్త్రీలకు చికిత్స, రక్త పరీక్షలు చేసి గర్భిణీ స్త్రీలు పోషకాహార పదార్థాలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. స్త్రీలకు ఆరోగ్య విద్యను సరైన పోషకాహారం తీసుకోవాలని విటమిన్-ఏకి సంబంధించి క్యారెట్ వంటి పదార్థాలు వాడాలని ఐరన్ సమృద్ధిగా ఉండే ఆహార పదార్థాలు తీసుకోవాలని అప్పుడే తల్లి బిడ్డ క్షేమంగా ఉంటారని అత్యవసర పరిస్థితుల్లో 108 వాహనాన్ని ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ కె.రత్నమ్మ ఏఎన్ఎంలో ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# శభాష్ ! మైపాడ ప్రసాద్

## స్వంత నిధులతో రోడ్డు అభివృద్ధి చేసిన కౌన్సిలర్‌కు ప్రశంసలు



**నెల్లిమర్ల, జూన్ 9 ప్రభాతవార్త :** ఆయనో అధికార పార్టీ నాయకుడు. అంతకు మించి చెప్పాలంటే నెల్లిమర్ల నగర పంచాయితీ 7వ వార్డు కౌన్సిలర్. తన ప్రాంత అభివృద్ధి కోసం ప్రభుత్వం నుంచి వచ్చే నిధులు కోసం ఆయన వేచిచూడడు. తను అనుకున్న లక్ష్యాలను సాధించేందుకు తన స్వంత నిదులను, యంత్రాలను సైతం ఎప్పటికప్పుడు వినియోగించి అందరితో శభాష్ అనిపించుకుంటారు. ఆయనే వైసిపి నాయకుడు, కౌన్సిలర్ మైపాడ ప్రసాద్. గతంలో తన వార్డులో సుమారు 2 లక్షల రూపాయిలు ఖర్చు చేసి వీధి స్థంభాలకు ఎల్ఇడి లైట్లు కొనుగోలు చేసి తన పర్యవేక్షణలోనే స్థంభాలకు ఏర్పాటు చేశాడు. అలాగే తన వార్డు పరిధిలోని రోడ్లలో గుంతలు కప్పి వాహన చోదకులకు ఇబ్బందులు లేకుండా చూశాడు. తాజాగా తన సతీమణి, వైసిపి నాయకురాలు మైపాడ మహేశ్వరి సలహాలతో శుక్రవారం తన వార్డుకు సమీపంలో చంపావతి నదిలో స్మశాన స్థలాన్ని బాగు చేశారు. ప్రధానంగా తన జెసిబి యంత్రాలను ఉపయోగించి రోడ్డు వెడల్పు చేయడంతో పాటు జంగిల్ క్లియరెన్స్ చేయడంతో స్థానికులు ఎంతో సంతోషం వ్యక్తం చేశారు. ప్రసాద్‌ను ప్రశంసలతో ముంచెత్తారు.

# నిరుపేద దివ్యాంగురాలికి రేషన్ అందజేత



**విజయనగరం, జూన్ 9 ప్రభాతవార్త :** నేడు స్థానిక రైల్వే స్టేషన్ సమీపంలో ఉన్న రాయల్ క్యాబ్స్ వద్ద విజయనగరం యూత్ ఫౌండేషన్, ఆధ్వర్యంలో నెల్లిమర్ల కీర్తివీధికి చెందిన దివ్యాంగురాలు నాకన మంగమ్మ (30) ఆమె తల్లిదండ్రులు చిన్నప్పుడే చనిపోయారు. ప్రభుత్వం ఇచ్చిన వికలాంగ పెన్షన్ 3000 మీదే ఆమె జీవనాధారం సాగిస్తోంది. ఆమె పోషణకి ఇబ్బంది పడుతుందని, దివ్యాంగుల పరిరక్షణ సమితి సెక్రెటరీ శ్రీనివాసరావు అభ్యర్థన మేరకు ఆమెకు రెండు నెలలకు సరిపడే నిత్యవసర సరుకులు ఆమెకి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో విజయనగరం యూత్ ఫౌండేషన్ అధ్యక్షులు షేక్ ఇల్తామష్, సభ్యులు అశోక్, సాయి, రాయల్ క్యాబ్స్ శరత్, రాము, రఘు, విజయ్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# డిఇఇ సెట్‌కు పకడ్బంధీ ఏర్పాట్లు : డీఆర్ఓ



**విజయనగరం, జూన్9 (ప్రభాత వార్త) :** డైట్ కాలేజీల్లో ప్రవేశాలకోసం ఈ నెల 12న జరిగే డిఇఇ సెట్‌కు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని అధికారులను, జిల్లా రెవెన్యూ అధికారి ఎం.గణపతిరావు ఆదేశించారు. డిఈఈ సెట్ నిర్వహణపై తన ఛాంబర్‌లో శుక్రవారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ ఎంట్రన్స్ పరీక్ష సోమవారం ఉదయం 10 నుంచి 12.30 గంటలు మధ్య, స్థానిక అయాన్ డిజిటల్ సెంటర్‌లో జరుగుతుందని తెలిపారు. ఉమ్మడి జిల్లాకు సంబంధించి ఏర్పాటు చేసిన ఈ సెంటర్‌లో సుమారు 175 మంది పరీక్ష రాసేందుకు దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. పరీక్ష ఆన్‌లైన్ విధానంలో జరుగుతుందని, అందుకు తగ్గ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. విద్యార్థుల కోసం త్రాగునీరు, ఇతర సౌకర్యాలను ఏర్పాటు చేయాలన్నారు. పరీక్షా కేంద్రం వద్ద తగిన పోలీసు బందోబస్తును ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ పరీక్షల సహాయ కమిషనర్ లక్ష్మీకుమారి, కలెక్టరేట్ సూపరింటిండెంట్ దేవ్ ప్రసాద్, పోలీసు, ఆర్‌టిసి, ఎపిఇపిడిసిఎల్, వైద్య ఆరోగ్యశాఖల ప్రతినిధులు పాల్గొన్నారు.

# కార్మికవర్గ పోరాటానికి ప్రభుత్వం బాధ్యత వహించాలి



**సాలూరు, జూన్ 9 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్ట్ కార్మికులతో పాటు, మున్సిపాలిటీ, కార్పొరేషన్ అవుట్‌సోర్సింగ్ కార్మికుల పర్మినెంట్ చేయాలని మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం ఉదయం ఉప ఖజానా కార్యాలయానికి వెళ్లి ఎస్టీఓ నాయుడుకు వినపత్రం అందించారు. అనంతరం కార్మిక నాయకులు మాట్లాడుతూ ఎన్నికలకు అందరినీ పర్మినెంట్ చేస్తామని చెప్పి దానికి విరుద్ధంగా ప్రభుత్వం, అధికారులు వెళితే లాభం రోజుల్లో కార్మిక వర్గం చేసే పోరాటానికి ప్రభుత్వం బాధ్యవహించాలని హెచ్చరించారు. ప్రభుత్వం ఇస్తున్న హెల్త్ అలెవెన్సులు అధికారుల మధ్య సమన్వయ లోపం ఉన్నందువల్ల పేరుకు పోతున్నాయని వెంటనే విడుదల చేయాలని కోరారు. యూనియన్ అధ్యక్షుడు టి.శంకర్రావు, టి.రాముడు తదితరులు పాల్గొన్నారు.

# మెగాజాబ్ మేళా నిరుద్యోగుల పాలిట వరం



**చీపురుపల్లి, జూన్ 9 ప్రభాతవార్త :** మెగా జాబ్ మేళా నిరుద్యోగుల పాలిట వరమని జిల్లా పరిషత్ అధ్యక్షులు మజ్జి శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం చీపురుపల్లి నియోజకవర్గం చీపురుపల్లిలో జాబ్ మేళా నిర్వహించారు. ఈ జాబ్ మేళా కార్యక్రమనికి ముఖ్య అతిధులుగా విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు. విజయనగరం పార్లమెంట్ సభ్యులు బెల్లనా చంద్రశేఖర్ పాల్గొన్నారు. అనంతరం జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ ఆదేశాల మేరకు మన చీపురుపల్లి నియోజకవర్గంలో చీపురుపల్లి పట్నంలో ఉన్నటువంటి ప్రభుత్వ బాలుర పాఠశాలలో మెగా జాబ్ మేళా నిర్వహించడం జరిగిందన్నారు. ఈ మెగా జాబ్ మేళాలో 1700 నిరుద్యోగులకు ఉద్యోగం కల్పించడం కోసం ఈ మెగా జాబ్ మేళా అనేది నిర్వహించడం జరిగిందన్నారు. ఈ మెగా జాబ్ మేళా అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# వీరఘట్టం వ్యవసాయశాఖ అధికారిగా సౌజన్య



**వీరఘట్టం, జూన్ 8 ప్రభాతవార్త :** వీరఘట్టం మండల వ్యవసాయశాఖ అధికారిణిగా జక్కువ సౌజన్య గురువారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈమె శ్రీకాకుళం జిల్లా బూర్జ మండలం లోని పెద్దపేట విత్తనాభివృద్ధి క్షేత్రం నుంచి బదిలీపై ఇక్కడకు వచ్చారు. ఇంత వరకు ఇక్కడ ఇన్‌చార్జ్ ఏఓగా పనిచేసిన మన్మథరావు తిరిగి పాలకొండకు బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా ఎఓగా నూతన బాధ్యతలు చేపట్టిన సౌజన్య విలేకరులతో మాట్లాడారు. రానున్న ఖరీఫ్ సీజన్‌లో రైతులకు కావల్సిన విత్తనాలు, ఎరువులు కొరవత లేకుండా చూస్తానన్నారు. రైతులకు ఎక్కడా ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపడతానని ఎఓ స్పష్టం చేశారు.

# ఫోటోల పిచ్చి పీక్స్‌కు వెళ్తోంది..!



## ఫోటో సెషన్..నయా ఫ్యాషన్

**విజయనగరం కలెక్టరేట్, జూన్ 9 ప్రభాతవార్త :** పెళ్లిల్ల సీజన్ వచ్చిందంటే పెళ్లి వారింట ఒకటే సందడి..వధూవరులతో పాటు ఇరుగు పొరుగు, బంధువులు, స్నేహితులు ఇలా అంతా ఒక దగ్గరకు చేరి ఎంతో ఆనందోత్సాహాలతో వేడుకగా జరుపుకొనే ఒక మధురమైన ఘట్టం పెళ్లి..ఇక పెళ్లికొడుకు, పెళ్లి కూతురు ఇళ్లల్లో జరిగే వివాహ సంబరాల గురించి వేరేగా చెప్పనక్కర్లేదు. ముఖ్యంగా హిందూ వివాహ సంప్రదాయంలో పెళ్లికి వేడుకలకు ఒక ప్రత్యేకత ఉంది. ఎంతో సాంప్రదాయ బద్దంగా జరిగే వివాహ వేడుకలో పెళ్లి చూపులు మొదలుకొని వివాహ తంతు పూర్తయ్యేవరకు జరిగే ప్రతిఘట్టం అపురూపమైనది. ఇక పెళ్లింటి వారు చేసే హడావుడి అంతా ఇంతా కాదు. ఆ హడావుడిలో ఒక భాగమే ఫోటో సెషన్..నయా ఫ్యాషన్.. జీవితంలో ఒక్కసారే జరిగే వివాహ మధుర ఘట్టాలను పదిలంగా భద్రపరచుకుని జీవితాంతం వాటిని నెమరువేసుకునేందుకు ఫోటోలు ఎంతగానో ఉపకరిస్తాయి. పెళ్లి వేడుకల్లో ఫోటోలు తీసుకోవడం అనేది అనాదిగా వస్తున్న ఒక సాంప్రదాయం. అయితే ఫోటో సెషన్, ప్రీ వెడ్డింగ్ షూట్ ఇలా పేరు ఏదైనా ఇటీవల గత కొంతకాలంగా పెళ్లికి ముందు వివాహం కాబోయే అబ్బాయి, అమ్మాయి క్లోజ్‌గా మూవ్ అవుతూ తెగ ఫోటోలు దిగిపోతున్నారు. అది కూడా కొత్త కొత్త భంగిమలు, వేరు వేరు వెరైటీలతో తీసుకుని వాటిని ఫ్లెక్సీలు వేయిస్తుండడం నేడు ఒక ఫ్యాషన్. ఇది అన్ని కులాలు, మతాల్లోనూ ఇటీవల గత కొన్నేళ్లుగా కొనసాగుతూ వస్తోంది..సినిమా ప్రచారాన్ని, వాణిజ్య ప్రకటనలను తలదన్నేలా ఉన్న ఆ ఫోటోలను చూస్తుంటే ఔరా అనిపించకమానదు. అయితే ఇది కొన్ని సార్లు విపరీత పోకడలకు పోయి పిచ్చి పీక్స్‌కి వెళ్తోంది. మొన్నామధ్య ఒక జంట బురదగుంటలో దిగి ఏదో సెంటు రాసుకున్నట్లు ఒళ్లంతా బురద పూసుకొని ఫోటోలు తీసుకుని ప్రచారం చేసుకుంటే చూసిన వారు నవ్వుకున్నారు. అయితే ఈ మధ్య ఒక జంట నిలువెత్తు గొయ్యిని తీసుకుని అందులో శవ భంగిమలో పడుకోవడం చూసిన వారు అవాక్కయ్యారు. అయ్యో ఏం సమస్య వచ్చి పడిందో ఏంటో అని అనుకుంటుండగా దీన్ని ఎవరో సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో అంతటా వైరల్ అవుతోంది. అది చూసిన వారు ముక్కున వేలేసుకోవడం సహజమే కదా మరి.. అదే చేసారు మరి..!

# ఇళ్ల నిర్మాణాల్లో మరింత పురోగతి సాధించాలి

## – జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి



**చీపురుపల్లి, జూన్ 9 ప్రభాతవార్త :** పేదలందరికీ సొంత ఇళ్లు ఇవ్వాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న జగనన్న పేదలందరికీ ఇళ్లు పథకంలో భాగంగా చేపట్టిన ఇళ్ల నిర్మాణాల్లో మరింత పురోగతి సాధించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి ఆదేశించారు. చీపురుపల్లి డివిజన్ పరిధిలో అన్ని మండలాల్లో నిర్దేశిత లక్ష్యాలు చేరుకునేందుకు అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని పేర్కొన్నారు. అలాగే నాడు నేడు పనుల్లో ఆశాజనక ఫలితాలు సాధించేందుకు ప్రణాళికతో ముందుకు వెళ్లాలని నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు. చీపురుపల్లి రెవెన్యూ డివిజన్ పరిధిలో నాడు-నేడు, జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణాలు ఇతర అభివృద్ధి పనులపై శుక్రవారం స్థానిక ఎంపీడీఓ కార్యాల యంలో ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై ఆమె మార్గ నిర్దేశకాలు జారీ చేశారు. వారాంతపు లక్ష్యాలను నిర్దేశించుకొని వాటిని చేరుకునేందుకు ప్రణాళి కాయుత కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ క్రమంలో ఆమె మండలాల వారీగా అధికారులను, సచివాలయం ఇంజీరింగ్ అసిస్టెంట్లను సాధించిన ప్రగతి గురించి ఆరా తీశారు. నివేదికలను పరిశీలించి తగు సూచనలు చేశారు. వారం వారం స్టేజ్ అప్డేషన్ జరిగేలా చర్యలు తీసుకోవాలని అవసరం అనుకుంటే లబ్ధిదారులతో స్వయంగా మాట్లాడి ప్రోత్సహం అందించాలని చెప్పారు. నాడు నేడు మన బడి పథకంలో భాగంగా చేపట్టిన పనుల్లో వేగం పెంచాలని పాఠశాలలు పునః ప్రారంభం నాటికి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. విద్యుత్, టాయ్లెట్, కిచెన్ షెడ్స్ పనులను వీలైనంత వేగంగా ముగించాలని చెప్పారు. జిల్లాలో 390 పాఠశాలల్లో ఇంటరాక్టివ్ కిట్ ఏర్పాటు చేయాల్సి ఉంది కాబట్టి సంబంధిత పనులను ముందుగా చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఆర్డీవో అప్పారావు, గృహ నిర్మాణ శాఖ పి.డి. రమణ మూర్తి, డిఈవో లింగేశ్వర రెడ్డి, అన్ని మండలాల ఎంపీడీఓలు, గృహ నిర్మాణ, ఇతర శాఖల అధికారులు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

# కలుపు మందును క్రయ విక్రయాలు చేస్తే చర్యలు



**పాచిపెంట, జూన్ 9 ప్రభాతవార్త :** గట్టి పిక్కల పత్తిపై రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థాయి నిషేధం విధించిందని దీనిని విక్రయించిన వాళ్లు నాటిన వాళ్లు కూడా శిక్షార్హులు అని వ్యవసాయ అధికారి కె.తిరుపతిరావు తెలిపారు. మండలంలో శుక్రవారం కొటికపెంట రైతు భరోసా కేంద్రంలో ఏర్పాటు చేసిన గ్రామ వ్యవసాయ సహాయకులు ప్రకృతి సేద్య సిబ్బంది కి ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయనమాట్లాడుతూ గ్రామాలలో రైతులకు అవగాహన కల్పించాలని గడ్డిపికల పత్తి పర్యావరణాన్ని పాడు చేయడమే కాకుండా అధిక వర్షాలు కు తట్టుకుని నిలబడలేదని కావున సాధారణ బిటి పత్తి రకాలను మాత్రమే వాడేటట్లుగా రైతులను ప్రోత్సహించాలని ఎవరైనా అమ్మినట్లు రుజువైతే చట్ట ప్రకారం నాన్ బెయిలబుల్ కేసుగా పరిగణిస్తారని తెలిపారు.

**గ్లైఫోసైట్ కలుపు మందుపై నిషేధం:**

గ్లైఫోసైట్ కలుపు మందు మనుషుల ఆరోగ్యానికి హానికరమని అలాగే భూమిని మెత్తపరిచి భూమిని నిస్సారం చేయడమే కాకుండా భూమిలో ఉన్న జీవ వైవిధ్యాన్ని పూర్తిగా నాశనం చేసి పంటలకు పనికిరాకుండా చేస్తుందని కాబట్టి సాధారణ పంటలలో రాష్ట్ర ప్రభుత్వం గ్లైఫు సెట్ వాడకాన్ని నిషేధించిందని ఈ విషయంపై కూడా రైతులలో అవగాహన కల్పించాలని తెలిపారు .మార్కెట్లో గ్లైఫ్ సెట్ విక్రయాలపై కూడా మెగా ఉంచాలని ఎవరైనా అమ్మినట్లయితే చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడతాయని అన్నారు. రైతు భరోసా కేంద్రాలలో కషాయాల తయారీ లో భాగంగా పి కొనవలస రైతు భరోసా కేంద్రంలో అన్ని పంటలపై అన్ని రకాల పురుగులను నివారించే పంచ పత్ర కషాయాన్ని తయారు చేశారు దీని తయారీకి 40 రోజులు సమయం పడుతుంది కాబట్టి ముందుగానే సిద్ధం చేసుకుని ఉంచాలని వ్యవసాయ సిబ్బందిని ఆదేశించారు ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు ప్రకృతి సిబ్బందితో పాటుగా ఏఈఓ రెడ్డి హైమావతి పాల్గొన్నారు.

# ప్రయారిటీ భవనాల నిర్మాణాలు త్వరితగతిన పూర్తి కావాలి

## – నెల రోజుల్లో నిర్మాణ దశ మారకుంటే చర్యలు : కలెక్టర్ హెచ్చరిక



**విజయనగరం, జూన్ 9 (ప్రభాత వార్త) :** ప్రభుత్వ ప్రయారిటీ భవనాలైన సచివాలయాలు, ఆర్‌బికేలు, హెల్త్ క్లినిక్స్‌ల నిర్మాణాలను త్వరిత గతిన పూర్తి చేసి ఆయా శాఖలకు అప్పగిం చాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ఆదేశిం చారు. చిన్న చిన్న పనులు పెండింగ్ ఉన్న భవనాలను 15 రోజులలో పూర్తి చేసి హ్యాండ్ ఓవర్ చేయాలని సూచించారు. కలెక్టరేట్ ఆడిటోరియంలో శుక్రవారం ప్రయారిటీ భవనాల పురోగతిపై ఎంపిడిఓలు ఇంజనీరింగ్ అధికారులతో మండల వారీగా, పథకం వారీగా కలెక్టర్ సమీక్షించారు. ఆన్‌లైన్‌లో పూర్తైనట్లు చూపించారంటే వినియోగానికి సిద్ధంగా ఉన్నట్లు భావించాలని, ఎలాంటి పెండింగ్ పనులు లేవని అర్థం చేసుకోవాలని స్పష్టం చేసారు. పూర్తి కాకుండా పూర్తి చేసినట్లు అప్‌లోడ్ చేయవద్దన్నారు. వచ్చే 15 రోజుల్లో ప్రతి పని స్టేజి మారాలని, వర్క్ వారీగా భవనం వారీగా అడుగుతానని, స్టేజి మారకపోతే చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు. మండల ప్రత్యేకాధికారులతో ప్రజా ప్రతినిధులతో మాట్లాడు కుని పూర్తైన వాటిని ప్రారంభోత్స వాలకు సిద్ధం కావాలన్నారు. ఈ ఏడాది విత్తనాలు, ఎరువులు 50 శాతం వరకు ఆర్.బి.కేల ద్వారానే సరఫరా జరుగుతాయని, దీనిని దృష్టిలో పెట్టుకొని ఆర్.బి.కే భవనాలకు అత్యంత ప్రాధాన్యత నివ్వాలన్నారు. అదేవిధంగా ఫ్యామిలీ ఫిజిషియన్ కార్యక్రమం అందుబాటులోకి వచ్చినందున హెల్త్ క్లినిక్స్ భవనాలను కూడా త్వరగా పూర్తి చేయవలసిన అవసరం ఉందన్నారు. ఈ ఏడాది జిల్లాలో 45 హెల్త్ క్లినిక్స్ నిర్మాణానికి అనుమతి వచ్చినందున జనాభాను బట్టి ఎక్కడ అత్యంత అవసరం ఉందో గుర్తించి సోమవారంలోగా ఎంపిడిఓలు, ఇంజనీరింగ్ అధికారులు సంయుక్తంగా రిపోర్ట్ అందించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ సిఈఓ డా.అశోక్ కుమార్, డుమా పిడి ఉమాపరమేశ్వరి, ఆర్‌డబ్లుఎస్, పంచాయతీ రాజ్ ఎస్ఈలు ఉమాశంకర్, గుప్తా, డిపిఓ శ్రీధర్ రాజా పాల్గొన్నారు.

# సీఎం జగన్‌ను ఎన్నటికీ మరువలేం



**కురుపాం, జూన్9 (ప్రభాత వార్త) :** ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డిని ఎన్నటికీ మారువలేమని, ఋణపడి ఉంటామని రెగ్యులర్ ఆయన అధ్యాపకులు అన్నారు. శుక్రవారం మాజీ ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణికి కురుపాం, చిన్నమేరరంగి, గుమ్మలక్ష్మీపురం కళాశాలలకు చెందిన కాంట్రాక్టు అధ్యాపకులు కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి ధన్యవాదాలు తెలియచేసి, హర్షం వ్యక్తం చేశారు. మమ్మలని రెగ్యులర్ చేసేందుకు కాబినెట్‌లో ఆమోదం తెలిపినందుకు హర్షం వ్యక్తం చేశారు.

# విధుల్లో అలసత్యం వహిస్తే కఠిన చర్యలు

## – కలెక్టర్ నిశాంత్ కుమార్



**బత్తిలి/పార్వతీపురం, జూన్9 (ప్రభాత వార్త) :** విధుల్లో అలసత్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అన్నారు. భామిని మండలం బత్తిలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లా కలెక్టర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రికార్డులను తనిఖీ చేశారు. రికార్డులలో స్వల్ప తేడాలు గమనించిన జిల్లా కలెక్టర్ ఇకపై రికార్డుల నమోదు పక్కాగా ఉండాలని స్పష్టం చేశారు. ఇకమీదట ఇలా జరిగితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సిబ్బంది హాజరులో భాగంగా జూనియర్ అసిస్టెంట్ శశికాంత్ బహుదూర్‌ను గూరించి వాకాబు చేయగా ట్రెజరరీ ఆఫీసుకు వెళ్లారని తెలియజేయగా, ట్రెజరరీ ఆఫీసుకు ఫోన్‌లో వివరాలు అడిగారు. హాస్పటల్ సిబ్బంది ఎవరూ ట్రెజరీకి రాలేదని నిర్ధారించడంతో జీతం నిలుపుదల చేయాలని అధికారులకు ఆదేశించారు. నైట్ వాచ్ మాన్ వెంకటరావు గత 8 మసాల నుండి విధులకు రాకపోవడం గమనించిన కలెక్టర్ తగిన చర్యలు వెంటనే చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. గత 6 మసాలుగా 15 మాత్రమే కుటుంబ నియంత్రణ ఆపరేషన్స్ జరగడానికి గల కారణాలను ప్రశ్నించారు. శానిటేషన్, ఆపరేషన్ గది, ఓపి కార్డ్స్ క్షున్నంగా పరిశీలించారు. ప్రతీ శుక్రవారం ప్రభుత్వం నిర్దేశించిన గ్రామాలకు శానిటేషన్ చేయవలసి వుండగా ఇంతవరకు ఎందుకు జరగలేదని ప్రశ్నించారు. గత 6 మసాలా నుండి ఒక్క ప్రసవం కూడా జరగక పోవడంపై ఆరా తీయగా సరైన సమాధానం చెప్పక పోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక మీదట ఇలా జరగకుండా చూసుకోవాలని డాక్టరు రవీంద్రను హెచ్చరించారు. ఆసుపత్రి ప్రసవాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలని ఆయన ఆదేశించారు. హై రిస్క్ గర్భిణీలను గుర్తించి ప్రసవ తేదీలను తెలియజేసి ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. రక్త హీనత కలిగినవారిపై పౌష్ఠికాహారం గూర్చి తెలియజేయాలని ఆయన సూచించారు. ఫ్యామిలీ డాక్టరు వైద్య ఆరోగ్య సేవలు పక్కాగా అమలు చేయాలని ఆయన ఆదేశించారు. అంటు వ్యాధులు, అంటువ్యాధులు కాని బిపి, మధుమేహం వంటి వాటిపై అవగాహన కల్పించాలని ఆయన చెప్పారు. రానున్న వర్షాకాలంలో దోమలు ఎక్కువగా ప్రభల కుండా స్ప్రేయింగ్ పక్కాగా జరిగే విధంగా పర్యవేక్షణ చేయాలని ఆయన ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సిబ్బంది మంచి వైద్యం అందించాలని సూచించారు. దూర ప్రాంతాల నుండి ప్రజలు వస్తారని వారికి వైద్య సేవలు అందించడం అదృష్టంగా భావించాలని ఆయన పేర్కొన్నారు.

**పాఠశాల పనులు వేగవంతం చేయాలి :** నాడు-నేడు పనులు జరుగుతున్న పాఠశాల భవనాలను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. త్వరగా పనులు పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. విద్యార్థులకు అసౌకర్యం కలగకుండా ఉండేందుకు అన్ని చర్యలు చేపట్టాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# అధికారుల దృష్టిలో పెట్టి సమస్యలు పరిష్కరిస్తా!



**రేగిడి, జూన్ 9 ప్రభాతవార్త :** రేగిడి మండలం డిప్యూటీ తహశీల్దార్‌గా జి.సత్యన్నారాయణ నూతన బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన 'ప్రభాతవార్త'తో మాట్లాడుతూ తెర్లాం మండలం డిప్యూటీ తహశీల్దార్‌గా బాధ్యతలు చేపట్టి రేగిడి మండలం డిప్యూటీ తహశీల్దార్‌గా ప్రభుత్వ ఆదేశాల మేరకు నూతన బాధ్యతలు తీసుకున్నట్లు తెలిపారు. తమ దృష్టికి ఎటువంటి సమస్యలు వచ్చినా పై అధికారులు దృష్టిలో పెట్టి సమస్యను తక్షణమే పరిష్కరిస్తానని తెలిపారు. తన విధులు సక్రమంగా నిర్వహిస్తానని తెలిపారు.

# విత్తనాలు పంపిణీ చేసిన ఎంపీపీ



**కురుపాం, జూన్9 (ప్రభాత వార్త) :** కురుపాం రైతు భరోసా కేంద్రంలో మండలంలో రైతులకు విత్తనాలు, ఎరువులు శుక్రవారం పంపిణీ చేశారు. గుమ్మలక్ష్మీపురం అగ్రికల్చర్ అసిస్టెంట్ డైరెక్టర్ ఆలజంగి నిర్మల జ్యోతి, మండల వ్యవసాయ అధికారి పువ్వల నాగేశ్వర రావు ఆధ్వర్యంలో కురుపాం మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు శెట్టి పద్మావతి ముఖ్య అతిధిగా మండల వ్యవసాయ సలహా మండలి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో విత్తనాలు, ఎరువుల లభ్యత గురించి, సాగు విస్తీర్ణం గురించి వ్యవసాయ అధికారి నాగేశ్వరరావు వివరించారు. కురుపాం మండలానికి గాను జనరల్ సీడ్ 109 క్వింటాలు, గిరిజన రైతులకు 90% రాయితీ విత్తనాలు 1200 క్వింటాలు, మొత్తం 1309 క్వింటాలు ఇండెంట్ ఇవ్వడం జరిగిందన్నారు. దానికి గాను 1193 క్వింటాళ్ల విత్తనాలు వివిధ రైతు భరోసా కేంద్రాలలో అందుబాటులో ఉన్నాయన్నారు. కురుపాం మండలానికి 185 టన్నుల వివిధ ఎరువులు ఇండెంట్ ఇవ్వడం జరిగిందని తెలిపారు. దానికి గాను 121 టన్నులు ఎరువులు వివిధ రైతు భరోసా కేంద్రాలలో అందుబాటులో ఉన్నాయన్నారు. ఖరీఫ్ 2023కి గాను మండలంలో 3523 హెక్టార్లు వారి సాగు జరుగుతుందని అంచనా వేశారు. అలాగే అపరాలు,186, మేజర్ మిల్లెట్స్ 36 హెక్టార్లలో సాగు అవుతుందని అంచనా వేయడం జరిగిందన్నారు. ఎంపీపీ శెట్టి పద్మావతి చేతుల మీదుగా రైతులకు వరి విత్తనాలు, ఎరువుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ శ్రీమతి గొర్లి సుజాత, పిఏసిఎస్ చైర్మన్ కోదమగొల్ల గౌరీశంకర్, సర్పంచ్ గార్ల సుజాత, వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## సంస్కృతి సాంప్రదాయాలు తెలియజేయడమే తమ లక్ష్యం

### -దుర్హాం తెలుగు అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు స్వాతి

విశాఖపట్నం, జూన్ 9, ప్రభాతవార్త



కెనడా దేశంలో తెలుగు వారిచే కాకుండా మన దేశ సంస్కృతి సంప్రదా యాలు ఉట్టిపడేలా అనేక కార్యక్రమాలను నిర్వహి స్తున్నామని దుర్హాం తెలుగు అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్చరల్ అసోసియేషన్ ఆఫ్ గ్రేటర్ టొరంటో సహ వ్యవస్థాపక అధ్యక్షులు డైరెక్టర్ స్వాతి మిరియాల తెలిపారు. విశాఖ నగరంలో జరిగిన పాత్రికేయుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ కోవిడ్ ప్రభంజనం ప్రారంభానికి ముందు తమ అసోసియేషన్ ప్రారంభించామని చెప్పారు. కెనడాలోని దుర్హాం ఏరియాలో మొట్టమొదటి రిజిస్టర్ తెలుగు అసోసియేషన్ తమదేనని చెప్పారు. అసోసియేషన్ రపారంభించిన తర్వాత తొలిసారిగా సంక్రాంతి సంబరాలు అట్టహాసంగా నిర్వహించామని తెలిపారు. ఆన్లైన్లో పూజలు కూడా చేయించామని చెప్పారు. 12అడుగుల గణనాధుడు విగ్రహాన్ని తీసుకువచ్చి జిటిఏ లో ఘనంగా వినాయక చవితి ఉత్సవాలు నిర్వహించామని స్వామి తెలిపారు. మన సంస్కృతి సంప్రదాయాలను తెలియజేయడంతో పాటు వినోదాన్ని అందిస్తున్నామని అన్నారు. ఇలా అనేక కార్యక్రమాలు పండుగలను నిర్వహిస్తున్నామని చెప్పారు. ఏడాది భారీ ఎత్తున కైట్ ఫెస్టివల్తో పిక్నిక్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. కెనడాలో ఉంటున్న తెలుగువారికి మన సంస్కృతి ఆచార సంప్రదాయాలు తెలియజేసే విధంగా అనేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. తెలుగు వారు జరుపుకునే ప్రతి పండుగను కెనడాలో తమ అసోసియేషన్ అత్యంత ఘనంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రదానంగా అక్కడి స్థిరపడిన మన తెలుగు వారికి పుట్టిన పిల్లలకు మన సంస్కృతి మన దేశ సంస్కృతిని తెలియజేయడమే లక్ష్యంగా తమ అసోసియేషన్ పరిచేస్తుందన్నారు. అక్కడున్న తెలుగు వారందరికీ వినోదాన్ని అందించటంతో పాటు మన సంస్కృతిని తెలియజేస్తున్నామని చెప్పారు. అక్కడి ప్రభుత్వ సహకారంతో సమ్మర్ జాబ్స్ కూడా నిర్వహించినట్టు స్వాతి తెలియజేశారు. తమ అసోసియేషన్ కు అక్కడి ప్రజలు అందిస్తున్న సహాయ సహకారాలకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.





ఆంధ్రప్రదేశ్ సివిల్ సప్లై డైరెక్టర్గా అమరావతిలో పదవి బాధ్యతలు చేపట్టి తొలి సమావేశానికి హాజరైన భోగాది సన్యాసిరావు అనంతరం జిఎం చైర్మన్ను మర్యాదపూర్వకంగా కలిసారు.

గాజువాక-ప్రభాతవార్త

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందజేసిన కె కె రాజు



విశాఖపట్నం, జూన్ 9, ప్రభాతవార్త

విశాఖ ఉత్తర నియోజకవర్గంలో ముఖ్యమంత్రి సమాయనిధి నుంచి అనారోగ్యం బారినపడి చికిత్స పొందిన వారికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా 8మంది కి 14లక్షల 30వేల రూపాయలు విశాఖ నియోజకవర్గం పార్టీ కారా ్యలయంలో అందజేసిన విశాఖ ఉత్తర నియోజకవర్గం పార్టీ కారా ్యలయంలో ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు మాట్లాడుతూ మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి తన సహృదయంతో ఆరోగ్యశ్రీ లో సుమారు 2,396వ్యాధులను చేర్చారని అయినప్పటికీ ఇంకా ఆరోగ్యవర్తించని వ్యాధులు ఉంటే వారి హాస్పిటల్ వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా వాళ్లకు సహాయం అందజేస్తున్నారని అన్నారు. నిరంతరం ప్రజా శ్రేయస్సు కోసం శ్రమిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి కి మీ చల్లని దీవెనలు ఎల్లప్పుడూ ఉండాలని ఈసందర్భంగా కె కె రాజు కోరారు. ఈకార్యక్రమంలో జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కంపా హనుక్, 14వ వార్డు కార్పొరేటర్లు కె అనిల్‌కుమార్‌రాజు, కో-ఆప్షన్ సభ్యులు సేనాపతి అప్పారావు, వార్డు అధ్యక్షులు పైడి రమణ మహిళా విభాగం జోనల్ ఇంచార్జి పీలా వెంకటలక్ష్మి, సీనియర్ నాయకులు మహదస్య గోపి, హరిపట్నాయక్, చిన్నా, గణపతి తదితరులు పాల్గొన్నారు.

## టౌన్ ప్లానింగ్ ఫిర్యాదులకు టోల్ ఫ్రీ నంబర్ 8187897569

### -టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరంలో 16 ఫిర్యాదులు

విశాఖపట్నం, జూన్ 9, ప్రభాతవార్త

జివిఎంసీ పరిధిలో ఎనిమిది జోన్లలో ఉన్న పట్టణ ప్రణాళిక విభాగంలో ఫిర్యాదులు అధికంగా వస్తున్న నేపథ్యంలో జీవిఎంసీ కమిషనర్ సి ఎం సాయికాంత్ వర్మ టౌన్ ఫిర్యాదల కోసం ప్రతి శుక్రవారం ప్రత్యేకంగా టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరం కార్యక్రమాన్ని నిర్వహించాలని నిర్ణయం తిసికోవడంలో భాగంగా అధికంగా పట్టణ ప్రణాళిక విభాగపు ఆధ్వర్యంలో డిసిపిలు నరేంద్రనాద్ రెడ్డి, కె ఎస్ రత్నకుమార్ పద్మజ, ఎసిపిలు టౌన్ ప్లానింగ్ సిబ్బంది, డబుల్యూపిఆర్ఎస్ సిబ్బంది శుక్రవారం నిర్వహించిన టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరం కార్యక్రమంలో జోన్-2 (01) జోన్-4 (01) జోన్-5 (05) జోన్- 6 (06), జోన్-6 (03) మొత్తం-16 ఫిర్యాదులు అందినట్లు కమిషనర్ ఒక ప్రకటనలో తెలియజేశారు. మహా విశాఖ నగరపాలక సంస్థ పరిధిలో ఉన్నటువంటి ఎనిమిది జోన్లలో ఎలాంటి అనాధికార నిర్మాణాలు జరుగుతున్నా నిబంధనలు ఉల్లంఘించి భవనాలు నిర్మించినా భవన నిర్మాణ వ్యర్థాలపై టౌన్ ప్లానింగ్ విభాగంపై ఎలాంటి ఫిర్యాదుల గురించి తెలియజేయాన్నా జివిఎంసీ ఉన్న టోల్ ఫ్రీ ఫోన్ నెంబర్ 180042500009కు ఫోన్ చేసి నేరుగా తమ సమస్యను తెలియజేయవచ్చు జివిఎంసీ టౌన్ ప్లానింగ్ విభాగం వారు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వాట్స్యాప్ నంబర్ 8187897569కు మొబైల్ నుంచి తమ పిర్యాదులను పూర్తి వివరాలతో అనగా పేరు, డోర్ నెంబర్,



వార్డ్ నెంబర్ చిరునామా సమస్య యొక్క వివరములను వాట్సాప్ పంపిన యెడల వాటిని సంబంధిత జోన్ అసిస్టెంట్ సిటీ ప్లానర్ ద్వారా పై అధికారులకు నివేదించి ఆ సమస్య పై సత్వర చర్యలు చేపడతామని తెలిపారు.

## సమస్యలు లేని వార్డుగా తీర్చిదిద్దడమే లక్ష్యం : గంకల కవిత

### నేడు అర్బన్ ప్రైమరీ హెల్త్‌సెంటర్ ప్రారంభం

జగదాంబ, జూన్ 9, ప్రభాతవార్త



స్థానిక 48వ వార్డు ప్రజలకు ఎటువంటి సమస్యలు లేకుండా తీర్చిదిద్దడమే గుడ్‌మార్నింగ్ గంకల లక్ష్యంగా పెట్టుకున్నామని వార్డు కార్పొరేటర్ గంకలకవితా అప్పారావు పేర్కొన్నారు. శుక్రవారం 48వవార్డు ప్రజలకు చేరువలో 63 రకాల వైద్య పరీక్షలతో కూడుకున్న 19 మంది వైద్యసిబ్బందితో అందుబాటులోకి రానున్న అర్బన్ ప్రైమరీ హెల్త్‌సెంటర్‌ను వార్డు ప్రజల అత్యవసర వైద్య సేవల నిమిత్తం వినియోగించుకోవాలని గంటకల కవిత అప్పారావు పిలుపునిచ్చారు. శనివారం ఉదయం వైద్యశాఖ మంత్రి విడుదల రజని,నగర మేయర్ గొలగాని హరివెంకట కుమారి, బిజెపి ఫ్లోర్‌లీడర్ గంకల కవిత అప్పారావు చేతుల మీదుగా ప్రారంభించనున్నారు. ఈ సందర్భంగా వార్డు కార్పొరేటర్ గంకల కవితా అప్పారావు మాట్లాడుతూ 48వ వార్డులోని ప్రజలకు ఆరోగ్యపరంగాను సామాజికంగా ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడడమే తమ ముఖ్యోద్దేశ్యంగా తెలిపారు.



## జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గం సభ్యుల శిక్షణ తరగతులకు హాజరైన అనురాధ

విశాఖపట్నం, జూన్ 9, ప్రభాతవార్త

జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గం సభ్యులు శిక్షణ తరగతులకు సామర్లకోట మండలంలో నిర్వహించారు. ఈకార్యక్రమానికి అనకాపల్లి జిల్లా కె.కోటపాడు మండలం జడ్పిటీసీ అనురాధ హాజరై శిక్షణ తరగతులలో పాల్గొన్నారు.

## ఘనంగా 'జగడమే' చిత్ర ప్రీమియర్ షో

### -ఆకట్టుకున్న సినీ గీతాలు



జగదాంబ, జూన్ 9, ప్రభాతవార్త

భువనేశ్వరి సినీ ఆర్ట్స్ పతకంపై నిర్మింఇన 'జగడమే' చిత్ర ప్రీమియర్‌షో శు క్రవారం దాబాగార్డెన్స్ అల్లూరి సీతారామరాజు విజ్ఞానకేంద్రం మినీ ఆడిటోరియంలో ప్రదర్శించారు. ఈ చిత్రాని కిస్రీ న్స్ప్లే,మాటలు దర్శకత్వం రమేష్‌పోతినవహించారు. కో డైరెక్టర్‌గా బొట్టానాగేశ్వరరావు, నిర్మాతగా బి.జయప్రకాష్బఆబు, ఫోటోగ్రఫీ విక్టర్, ఎడిటింగ్‌వ్యామ్‌కుమార్, సంగీతం షేక్‌సారుఖ్,సౌండ్స్ రోషన్ అందించారు. ఈ కార ్యక్రమంలో కంచర్ల చిత్ర డైరెక్టర్ యాద్‌కుమార్, నటుడు ప్రసన్నకుమార్, విజయ్‌నిర్మాణ్ కంపెనీ అధినేత విజయకుమార్, నటుడు పొట్టిమూర్తి, హీరోరామ్‌సాయి, రాజేశ్వరి, రవినాగ్,ఎడిటర్‌శ్యామ్ తదితరులు పాల్గొన్నారు. ఈ చిత్రంలో హీరోయిన్‌గా విశాలి నటించారు.ఈ శుభసందర్భంను పురస్కరించుకుని బొట్టానాగేశ్వరరావు,గాయని జ్యోతిలు పలు చిత్రాల్లోని సినీ గీతాలను మధురంగా ఆలపించి ప్రేక్షకులకు హాయిని ఆనందాన్ని పంచారు.

## బాధిత కుటుంబానికి వైఎస్సాఆర్ బీమా అందజేత

ఆరిలోవ, జూన్ 9, ప్రభాతవార్త



స్థానిక 13వ వార్డు జెఎన్ ఎన్‌యుఆర్ఎం నగర్ నివాసముండే రామభక్తరఘు (45) అనే వ్యక్తి గత కొంత కాలంగా కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతూ గురువారం మృతిచెందారు. మృతుడు భార్య రామభక్త జయకు వైఎస్సాఆర్ భీమా పధకం ద్వారా లక్ష రూపాయులు ఆర్థిక సహాయంలో భాగంగా 10వేల రూపాయులు వార్డు అధ్యక్షులు కెల్ల సత్యనారాయణ చేతుల మీదుగా అందజేశారు. ఆయనతో పాటు సచివాలయం వెల్ఫేర్ సెక్రటరీ రామకృష్ణ, పార్టీ నాయకులు పిల్లి వీర్రాజు, రాజు తదితరులు పాల్గొన్నారు.

## బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు అందరూ సహకరించాలి



జగదాంబ, జూన్ 9, ప్రభాతవార్త

బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు అందరూ సహకరించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు డా.గొండుసీతారాం పేరొ ్కన్నారు. జాతీయ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఆదేశాలతో గత వారంరోజులుగా కార్మిక శాఖ, 1098 చైల్డ్‌లైన్,స్త్రీ, శిశు సంక్షేమవాఖ, పరిశ్రమలు, విద్యాశాఖ, వైద్య, ఆరోగ్యశ్శాఖ, ఎపిసమగ్రశిక్ష, పోలీసు, ప్రభేత్వతర సంస్థలు (ఎన్జీఒలు) వివిధ ప్రభుత్వశాఖల సమన్వయంతో జిల్లా టాస్క్‌ఫోర్స టీమ్ నిర్వహిస్తున్న చైల్డ్ లేబర్ డ్రైవ్‌ను గురువారం జిల్లాకలెక్టర్ కార్యాలయ ఆవరణలో సీతారాం పరిశీలించారు ్రత్యేక బస్‌లో వివిధప్రాంతాలకు డ్రైవ్‌కు వెళ్ళనున్న వివిధ శాఖల అధికారులతో ఇప్పటి వరకు జిల్లాలో నమోదైన కేసులువివరాలు, ఎఫ్ఐఆర్‌లు నమోదుపై అడిగి తెల్సు కున్నారు. బాలల బంగారుభవితకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో వేల కోట్లు రూపాయలు ఖర్చుచేసి చక్కని విద్యావసతి సౌకర్యాలు ఏర్పాటు చేస్తునా్రని అన్నారు. ఇటువంటి తరుణంలో బాలలను కార్మికులుగా మార్చి వారి జీవితాలను అగమ్య గోచరంలోకి నెట్టవద్దని అన్నారు. బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన చట్టాన్ని అమలు చేసేందుకు రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్‌పౌరసంఘాలు, అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయంతో అవగాహన కార్యక్రమాలను భారీ స్థాయిలో చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని అన్నారు. పరిశీలనలో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పిటివిలోవకుమార్, సిహెచ్ శ్రీనివాస్,ఎస్‌శిరీష, ఎ.ఆనంద్, లక్ష్మి, ప్రమీల, 1098 చైల్డ్‌లైన్ ప్రతినిధి మీనా కుమారి, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పి.భాస్కరరావు, జ్యోతి, శ్రీదేవి, కె.ఎల్లయ్య, పి.శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి గంటాపై పాసర్లప్రసాద్ చేసిన వ్యాఖ్యలపై క్షమాపణ చెప్పాలి



జగదాంబ, జూన్ 9, ప్రభాతవార్త

తెలుగుదేశంపార్టీ సీనియర్ నాయకుడు,మాజీ మంత్రి,ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే గంటాశ్రీనివాసరావుపై టిడిపి నగర ప్రధానకార్యదర్శి పాసర్లప్రసాద్ చేసిన వ్యాఖ్యలను ఉత్తర నియోజకవర్గం వార్డు అధ్యక్షులు ముక్తకంఠంతో ఖండించారు. ఈ మేరకు తెలుగుదేశంపార్టీ రాష్ట్ర మహిళా అధికార ప్రతినిధి డా.ఈతలపాక సుజాత కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో విశాఖ తెలుగుదేశంపార్టీ పార్లమెంటరీ అధికార ప్రతినిధి సనపల వరప్రసాద్ గంటాపై పాసర్లప్రసాద్‌చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు.పాసర్లప్రసాద్ వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేసారు. నగర అధ్యక్షులు, రాష్ట్ర అధ్యక్షులు పాసర్లప్రసాద్ నుండి వివరణ కోరారని తెలిపారు. ఈ సందర్భంను పురస్కరించుకుని రాష్ట్ర మహిళా అధికార ప్రతినిధి డా.ఈతలపాక సుజాత మాట్లాడుతూ సమాజంలో పేరు,ప్రతిష్టలున్న వ్యక్తులు పలు కార్యక్రమాలకు రావడం సమహజమేనని దీన్ని సాకుగా చూపించి పాసర్లప్రసాద్‌చేసిన వ్యాఖ్యలు సమర్థనీయంగా లేవని వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేసారు. ఈకార్యక్రమంలో ఉత్తర నియోజకవర్గం పలు వార్డులకు సంబంధించిన తెలుగుదేశంపార్టీ వార్డు అధ్యక్షులు హాజరయ్యారు.

## శ్రీ వెంకటేశ్వరస్వామి వారి దేవస్థానం వారు పత్రికా ప్రకటన

విశాఖపట్నం, జూన్ 9, ప్రభాతవార్త

అల్లిపురం, వెంకటేశ్వర మెట్టలో వేంచేసియున్న శ్రీ వెంకేటేశ్వర స్వామి వారి దేవస్థానం యొక్క హక్కుభుక్తంలో వెంకటేశ్వర మెట్టలో టి.యస్.నెం.1450లో ఎ.3.82 సెంట్లు టియస్‌నెం.1261 లో ఎ.0.42సెంట్లు దొండపర్తిలో టి యస్ నెం 329లో ఎ.0.53సెంట్లు అస్సాంగార్డెన్స్ (పూతివారి మాన్యం) లో టియస్ 709లో ఎ.3.21సెంటుల భూమి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దేవాదాయ ధర ్మదాయ శాఖకు చెందినది సదరు భూముల యందు క్రయ విక్రయములు రిజిస్ట్రేషన్ శాఖ సెక్షన్ 22 (ఏ) (1) (సి) ద్వారా సదరు భూములపై అక్రమ నిర్మాణములు చేపట్టరాదని అట్టి చర్యలు చేసిన యెడల వారిపై దేవాదాయ ధర్మదాయ చట్టం ప్రకారం చర్యలు తీసుకోనబడునని యావన్మందికి తెలియజేయడమైనది. శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం అల్లిపురంనకు చెందిన పై సర్వే నెంబర్లుఓ అక్రమణదారుల వద్ద నుంచి దేవస్థానం సిబ్బంది, అధికారుల పేర్లు చెప్పి కొందరు అనధికార వసూళ్ళుకు పాల్పడుతున్నారని ఇటీవల దేవస్థానం వారి దృష్టికి పలు ఆరోపణలు వచ్చినవి అట్టి అనధికార వసూళ్ళతో దేవస్థానమునకు ఏ విధమైన సంబంధము లేదని తెలియచేయుచూ దేవస్థానమునకు చెల్లించు ప్రతి పైకమునకు దేవస్థానం వారు రశీదు ఇచ్చెదరని తెలియజేయడమైంది. కావున ఎవరైనా దేవస్థానము పేరు చెప్పి చేయు తప్పుడు ప్రచారములు నమ్మి మోసపోవద్దని కోరడమైనందని శ్రీ వెంకటేశ్వరస్వామి వారి దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఒక ప్రకటనలో తెలిపారు.


**పంజాబ్ నేషనల్ బ్యాంక్**
(భారత ప్రభుత్వ రంగ సంస్థ) ... విశ్వాసానికి మరో పేరు !

**CIRCLE SASTRA CENTRE : VIZAG**
డి.నెం.9-13-45/2/9/1, 8వ అంతస్తు, ఎంవిఆర్ వినాయగర్ సెంటర్, విఐపి రోడ్డు, విశాఖపట్నం-530003.
ఫోన్ : 77991 12666 E-Mail: cs8333@pnb.co.in

**స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన**

**(సెక్యూరిటీ ఇంటరస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6)లోని నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్థుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)**

ఇందుమూలముగా నోటీసు జారీచేస్తూ, యావన్మంది ప్రజానీకానికి మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు) & హామీదారు(లు)కు నోటీసు జారీచేస్తూ తెలియజేయునది ఏమనగా, దిగువ సెక్యూర్డు క్రెడిటార్ గారికి తనఖా ఉంచిన / ఛార్జిలో ఉన్న స్థిరాస్తులను నిర్మాణాత్మకంగా / భౌతికంగా / లాంఛనాత్మకంగా బ్యాంకు అధీకృత అధికారిగారు సెక్యూర్డు క్రెడిటార్ గారు స్వాధీనత తీసుకుని వాటిని **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలానే పద్ధతి, అక్కడ ఏమున్నదో అదే పద్ధతిపై"** దిగువ పట్టికలో తెలిపిన తేదీలలో బ్యాంకు / సెక్యూర్డు క్రెడిటార్ గారు సదరు ఋణగ్రహీత(లు) / హామీదారు(లు) నుండి రావలసిన బకాయిలను వసూలు నిమిత్తం ఈ నోటీసు జారీచేస్తున్నారు. ప్రతి ఆస్తికి ఎదుట దిగువ పట్టికలో రిజర్వు ధర & ధరావత్తు వివరములు తెలుపబడినవి.

**బ్రాంచ్ ఆఫీస్: పంజాబ్ నేషనల్ బ్యాంక్, ఆశీల్‌మెట్ట, విశాఖపట్నం : ఋణగ్రహీత పేరు/బ్యాంకుకు మొత్తం బకాయిలు: మెస్సర్స్ వి5 ఆగ్రో ఫుడ్స్ (అకౌంట్ నెం.10564015010096 & 10567015010089 & 10567011000490 & 10567121000212 & 10567201000293) (ప్రొప్రయిటర్:శ్రీమతి సిహెచ్.లక్ష్మి, భర్త: సిహెచ్.ఎస్.ఆర్.సి.మూర్తి)** ఫ్లాట్ నెం.503, డి.నెం.14-37-18/4, ఎంపైర్ ఎస్టేట్స్, గోఖలే రోడ్డు, మహరాణిపేట, విశాఖపట్నం-530002, **హామీదారు: శ్రీ కొప్పురవారి ప్రవీణ్ కుమార్,** తండ్రి: కె. మాణిక్యాలరావు, డి.నెం.27-3-12, డైకెస్ ట్యాంక్ రోడ్డు, విశాఖపట్నం - 530002. **డిమాండ్ నోటీసు తేది.12-04-2021, బకాయి మొత్తం: తేది.31-03-2021 నాటికి రూ.2,81,84,619.38 పై.** (అక్షరాల రెండు కోట్ల ఎనభై ఒక లక్షల ఎనభై నాలుగు వేల ఆరు వందల పంతొమ్మిది రూపాయల ముప్పై ఎనిమిది పైసలు మాత్రమే) మరియు తదుపరి వడ్డీ మరియు ఇతర ఛార్జీలు మొదలగునవి. (డిమాండ్ నోటీసు తరువాత ఏవైనా చెల్లింపు ఉన్న యెడల మినహాయించబడును).

| బయానా చెల్లింపునకు ఆఖరు తేది : 27-06-2023, సాయంత్రం 4 గం॥ల లోపు | బిడ్ పెంపుదల మొత్తం : 10,000/- |
|---|---|

**ఇ -వేలం తేది మరియు సమయం : 28-06-2023 ఉ॥ 10.00 గం॥ల నుండి సా॥ 4.00 గం॥ల వరకు**

| సెక్యూరిటీ / ఆస్తుల వివరాలు మరియు ఆస్తుల యజమాని / తనఖా పెట్టిన వ్యక్తి పేరు | రిజర్వు ధర | బయానా (ఇఎండి) |
|---|---|---|
| **ఆస్తి నెం.1: లాంఛనాత్మక స్వాధీనతా తేది : 18-11-2021 : (రిజిష్టర్డు సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.9497/2007, తేది.15-12-2007 ప్రకారం) కొప్పురవారి మాణిక్యాలరావు, తండ్రి: కె.నాగేశ్వరరావు గారి పేరున గల ఆస్తి:** విశాఖపట్నం, భీమునిపట్నం మండలం, చిప్పాడ గ్రామం మరియు పంచాయితీ, సర్వే నెం.22/2లోని డిటిసిపి ఎల్.పి.నెం.26/2006/విశాఖపట్నం ప్రకారం భీమిలి ప్యారడైజ్ 1 లోని **ప్లాటు నెం.12**తో గల 200 చ॥గ॥లు లేదా 168 చ॥మీ॥ల స్థలం. **సేల్ డీడ్ నెం.9497/2007 ప్రకారం. హద్దులు: తూర్పు:** ప్లాటు నెం.13, **పడమర:** ప్లాటు నెం.11, **ఉత్తరం:** ప్లాటు నెం.3, **దక్షిణం:** 33 అ॥ల వెడల్పు రోడ్డు. | రూ. 10.05 లక్షలు | రూ. 1.01 లక్షలు |
| **ఆస్తి నెం.2: లాంఛనాత్మక స్వాధీనతా తేది : 18-11-2021 : కొప్పురవారి ప్రవీణ్ కుమార్, తండ్రి: మాణిక్యాల రావు గారి పేరున గల ఆస్తి :** విశాఖపట్నం, భీమునిపట్నం మండలం, చిప్పాడ గ్రామం మరియు గ్రామ పంచాయితీ, సర్వే నెం.22/2లోని డిటిసిపి యల్‌పి నెం.26/2006/విశాఖపట్నం ప్రకారం భీమిలి పారడైజ్-1 లోని **ప్లాట్ నెం.8**తోగల 224 చ॥గ॥లు లేదా 188.16 చ॥మీ॥ల స్థలం. **(సేల్ డీడ్ నెం.9500/2007 ప్రకారం). హద్దులు: తూర్పు:** ప్లాట్ నెం.9, **పడమర:** 40 అ॥ల వెడల్పు రోడ్డు, **ఉత్తరం:** ప్లాట్ నెం.7, **దక్షిణం:** 33 అ॥ల వెడల్పు రోడ్డు. | రూ. 11.26 లక్షలు | రూ. 1.13 లక్షలు |
| **ఆస్తి నెం.3: లాంఛనాత్మక స్వాధీనతా తేది : 18-11-2021 : కొప్పురవారి మాణిక్యాలరావు, తండ్రి: కె.నాగేశ్వర రావు గారి పేరున గల ఆస్తి :** విశాఖపట్నం, పరవాడ మండలం, రావాడ రెవిన్యూ గ్రామం, సర్వే నెం.400 భాగంలోని ఉడా అప్రూవ్డ్ లేఅవుట్ యల్‌పి.నెం.29/2006 (ఆర్‌సి నెం.10058/05/యల్3), తేది.24-03-2006 ప్రకారం గల లేఅవుట్ నందు **ప్లాట్ నెం.6** తోగల 267 చ॥గ॥లు లేదా 223.24 చ॥మీ॥ల స్థలం. **(సేల్ డీడ్ నెం.2627/2008 ప్రకారం). హద్దులు: తూర్పు:** 40 అ॥ల వెడల్పు రోడ్డు, **పడమర:** ప్లాట్ నెం.5, **ఉత్తరం:** ప్లాట్ నెం.7, **దక్షిణం:** 40 అ॥ల వెడల్పు రోడ్డు. | రూ. 11.90 లక్షలు | రూ. 1.20 లక్షలు |
| **ఆస్తి నెం.4: లాంఛనాత్మక స్వాధీనతా తేది : 18-11-2021 : కొప్పురవారి ప్రవీణ్ కుమార్, తండ్రి: మాణిక్యాల రావు గారి పేరున గల ఆస్తి :** విశాఖపట్నం, పరవాడ మండలం, రావాడ రెవిన్యూ గ్రామం, సర్వే నెం.400 భాగంలోని ఉడా అప్రూవ్డ్ లేఅవుట్ యల్‌పి.నెం.29/2006 (ఆర్‌సి నెం.10058/05/యల్3), తేది.24-03-2006 ప్రకారం గల లేఅవుట్ నందు **ప్లాట్ నెం.5**తోగల 358 చ॥గ॥లు లేదా 299.32 చ॥మీ॥ల స్థలం. **(సేల్ డీడ్ నెం.2626/2008 ప్రకారం). హద్దులు: తూర్పు:** ప్లాట్ నెం.6, **పడమర:** పరవాడ-నునపర్తి రోడ్డు, **ఉత్తరం:** ప్లాట్ నెం.4, **దక్షిణం:** 40 అ॥ల వెడల్పు రోడ్డు. | రూ. 15.95 లక్షలు | రూ. 1.60 లక్షలు |

సెక్యూర్డ్ క్రెడిటర్ వారికి తెలిసినంత వరకు ఉన్న ఎన్‌కంబరెన్స్ వివరములు : బ్యాంక్ రికార్డ్స్ ప్రకారం ఏవిధమైన ఎన్‌కంబరెన్స్ లేవు

**నియమ నిబంధనలు:**

1. సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 లోని నియమ & నిబంధనలను అనుసరించి దిగువ తదుపరి తెలిపిన నిబంధనలను అనుసరించి అమ్మకం జరుపబడును.
2. ఆస్తులను **'ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే పద్ధతి, అక్కడ ఏమున్నవో అదే పద్ధతిపై"** విక్రయించబడతాయి.
3. అధీకృత అధికారి గారి వద్దగల పైన తెలిపిన షెడ్యూలులోని సెక్యూర్డు ఆస్తికి సంబంధించిన ఉత్తమ వివరముల మేరకు తెలుపబడినవి. కాని సదరు వివరములలోని తప్పులకు, తప్పుడు వివరములకు, వదిలివేయబడుటలకు అధికృత అధికారి గారి సమాధానం తెలుపవలసిన అవసరం లేదు.
4. అమ్మకం ఇ-వేలం పోర్టల్ https://www.mstcecommerce.com ద్వారా ఆన్‌లైన్‌లో దిగువ సంతకందారు **తేది.28-06-2023 ఉదయం 10.00 గం॥ల నుండి సా॥ 4.00 గం॥ల** వరకు నిర్వహించబడును.
5. అమ్మకం యొక్క పూర్తి వివరములతో నియమ నిబంధనల కొరకు దయజేసి www.ibapi.in, www.mstcecommerce.com, https://eprocure.gov.in/epublish/app & www.pnbindia.in వెబ్‌సైటులు చూడవలెను.

తేది : 08-06-2023
ప్రదేశం : విశాఖపట్నం

**SARFAESI చట్టం 2002 లోని రూలు 8(6) ప్రకారం చట్టబద్ధమైన అమ్మకం ప్రకటన**

సం/- అధీకృత అధికారి
పంజాబ్ నేషనల్ బ్యాంక్

## 21న వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ యోగ డే వేడుకలు

చోడవరం, జూన్ 9, ప్రభాతవార్త



చోడవరం వాసవి క్లబ్, పతంజలి యోగా శిక్షణ కేంద్రం ఆధ్వర్యంలో ఈనెల జూన్ 21న ఇంటర్నేషనల్ యోగ డే సందర్భంగా చోడవరం ఉషోదయ విద్యాసంస్థల నందు మెగా క్యాంపు, అనకాపల్లి జిల్లాలో ఉన్న యోగ గురువులు అందరికీ సన్మాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చోడవరం వాసవి క్లబ్ ప్రెసిడెంట్ పసుమర్తి అశోక్, వాసవి క్లబ్ సెక్రెటరీ భోగవిల్లి గణేష్ శుక్రవారం తెలిపారు. క్లబ్ క్యాంపులో పాల్గొనాలని అనుకున్న వారు, అనకాపల్లి జిల్లాలో ఉన్న యోగ గురువులను సంప్రదించవలసిందిగా పతంజలి యోగా శిక్షణ కేంద్రం యోగ గురువు పుల్లేటి సతీష్ కోరారు.

## సత్యా కళాశాలలో కరాటేలో వేసవి శిక్షణ శిబిరం ముగింపు

మాధవధార, జూన్ 9, ప్రభాతవార్త



స్థానిక తోటపాలెంలో గల సత్య డిగ్రీ, పీజీ కళాశాలలో తేదీ 1 నుండి 31 మే వరకు కరాటే వేసవి శిక్షణ శిబిరం విజయనగరం జిల్లా తరఫున స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ శిక్షణ శిబిరంలో సుమారుగా 40 మంది విద్యార్థులు కోచ్ సంతోష్ ఆధ్వర్యంలో శిక్షణ తీసుకున్నారు. ఈ శిక్షణ పూర్తయిన సందర్భంగా స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్, జిల్లా స్పోర్ట్స్ అథారిటీ సంయుక్తంగా విద్యార్థులందరికీ పార్టిసిపేషన్ సర్టిఫికెట్స్ ఇచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థులందరినీ అభినందిస్తూ కళాశాల సంచాలకులు డా.మజ్జి శశిభూషణ్ రావు ఈ సర్టిఫికెట్స్ విద్యార్థులందరకు ఎంతో ఉపయోగకరమని, ఈ శిక్షణ ఇంతటితో వదిలేయకుండా దీనిని కొనసాగిస్తూ అనేక పోటీల్లో పాల్గొని పతకాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎంవి సాయిదేవమణి కోచ్ సంతోష్ పాల్గొన్నారు.

## జాతీయ మినీ సబ్ జూనియర్ సాఫ్ట్ బాల్ ఛాంపియన్ షిప్‌లో గోల్డ్ మెడల్ సాధించిన కోలా బాగ్యేష్

భీమునిపట్నం, జూన్ 9, ప్రభాతవార్త



అనంతపురం జిల్లాలో మినీ సబ్ జూనియర్ జాతీయ స్థాయి సాఫ్ట్ బాల్ ఛాంపియన్ షిప్ పోటీలు ఈనెల 6,7,8 తేదీల్లో నిర్వహించారు. అండర్-13 విభాగంలో ఆంధ్రప్రదేశ్ తరుపున ఈ పోటీలకు కోలా బాగ్యేష్ ఎంపిక అయ్యి పోటీల్లో పాల్గొని గోల్డ్ మెడల్ సాధించాడు. గోల్డ్ మెడల్ సాధించిన విషయం తెలుసుకున్న సెయింట్ ఫ్రాన్సిస్ స్కూల్ యాజమాన్యం కోలా బాగ్యేష్ చదువులో స్కూల్ సాంస్కృతిక కార్యక్రమాలలో కూడా ఆటల్లో చాలా చురుకుగా పాల్గొనేవాడని క్రమశిక్షణతో మెలిగేవాడని జాతీయ స్థాయిలో ఆడి గోల్డ్ మెడల్ సాధించినందుకు బాగ్యేష్‌ని చూసి మేమంతా సంతోషంతో గర్విస్తున్నామని క్రీడల్లో దేశం తరుపున ఆడి భవిష్యత్తులో మరిన్ని పతకాలు సాధించాలని ఆయన ఆటలో ఉన్న నైపుణ్యతను వాల్తేర్ సాఫ్ట్ బాల్ అసోసియేషన్ వారితో పాటు తన తండ్రి చంద్రశేఖర్ వెనుక ఉండి ఇచ్చిన ప్రోత్సాహం అని హర్షం వ్యక్తం చేశారు. మాజీ మంత్రి, భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు, వాల్తేర్ సాఫ్ట్ బాల్ అసోసియేషన్ చైర్మన్ మామిడి రమణ, కార్యదర్శి సూర్యనారాయణ, సాఫ్ట్ బాల్ అసోసియేషన్ సభ్యులు కోలా బాగ్యేష్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు.

## యలమంచిలి వ్యవసాయ అధికారిగా పి.మోహన్‌రావు

యలమంచిలి, జూన్ 9 ప్రభాతవార్త



యలమంచిలి వ్యవసాయ అధికారిగా పి.మోహన్ రావు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల జరిగిన సాధారణ బదిలీల్లో భాగంగా ఏఎస్ఆర్ జిల్లా ముంచంగిపుట్టు నుండి మోహన్‌రావు యలమంచిలి వ్యవసాయ అధికారిగా బదిలీపై వచ్చారు. బాధ్యతలు స్వీకరించిన మోహన్‌రావు సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం ఎంపీపీ బోదెపు గోవిందును మర్యాద పూర్వకంగా కలిశారు. ప్రజాప్రతినిధులు రైతులు సహకారంతో ప్రభుత్వ పథకాలు అందరూ వ్యవసాయ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు. ఏడీఏ రవి ప్రకాష్, సీనియర్ సహాయకులు లక్ష్మినారాయణ ఏఈఓ దేవుడు, అరుణ పాల్గొన్నారు.

## ప్రభుత్వం నూతన వేతన కమిటీ ఏర్పాటుకు సన్నాహాలు చేయడం చారిత్రాత్మకం

### ఏపీజేఏఫ్ విశాఖ జిల్లా అధ్యక్షులు జెఎం నాయుడు

పీఎం పాలెం, జూన్ 9, ప్రభాతవార్త





ప్రభుత్వం నూతన వేతన కమిటీ ఏర్పాటుకు సన్నాహాలు చేయడం చారిత్రాత్మకమని ఏపీజేఏఫ్ విశాఖ జిల్లా అధ్యక్షులు జెఎం నాయుడు ప్రధాన కార్యదర్శి సుదర్శన్ పట్నాయక్ హర్షం వ్యక్తం చేశారు. సీఎం జగన్ ఉద్యోగుల సమస్యల పై కేబినెట్ మీటింగ్ ఏర్పాటు చేసి పలు వరాలు ఇచ్చినట్టు ప్రయత్నం చేసిన ఏపీజేఏఫ్ చైర్మన్ వెంకట్రామిరెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ తీర్మానం చేశారు. కాంట్రాక్ట్ ఉద్యోగులు పర్మినెంట్ చేయడం సీపీఎస్ రద్దు వంటి విప్లవాత్మక నిర్ణయాలుగా కొనియాడారు. త్వరలో జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అభినందన సమావేశం ఏర్పాటు చేసి ప్రభుత్వ నిర్ణయాలు పట్ల స్వాగతం తెలియచేస్తామని వివరించారు.

## లింగ నిర్ధారణ చట్ట రీత్యా నేరం : జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి

పీఎం పాలెం, జూన్ 9, ప్రభాతవార్త



జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ వారి అధ్యక్షతన జిల్లా లెవల్ మల్టీ మెంబర్ అప్రోప్రియేట్ అథారిటీ, డిస్ట్రిక్ట్ లెవల్ అడ్వైజరీ కమిటీ సంయుక్త సమావేశం నిర్వహించారు. డా.ఏ.మల్లికార్జున, జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 5% ఉచిత స్కాన్స్ అన్ని ప్రైవేటు స్కానింగ్ కేంద్రాల (క్లినిక్/ ల్యాబ్స్/హాస్పిటల్స్) నందు విధిగా చేయాలని, ఆ వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేస్తూ జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారి కార్యాలయంలో విధిగా సమర్పించాలని ఆదేశించారు. రెన్యువల్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాల్సిన వారు నెల మొత్తంలో గర్భిణులకు సంబంధించిన చేసిన స్కాన్స్‌లో 5% ఉచిత స్కాన్స్ వివరాలు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారి కార్యాలయంలో సమర్పించిన రెన్యువల్ రిజిస్ట్రేషన్ పొందాలని ఆదేశించారు. డా.పి.జగదీశ్వర రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారు మాట్లాడుతూ లింగ నిర్ధారణ చట్ట రీత్యా నేరమని ఈ విషయంలో అన్ని డిపార్ట్మెంట్స్ వారు సహకరించాలని దిశ సమావేశాలలో పాల్గొని అవగాహన కలగచేయాలని పురుషులలో సమానంగా స్త్రీ నిష్పత్తి పెంచాలని కోరారు. ఈ సమావేశంలో డా.సంధ్యా దేవి, డా.పి.ఋజ్జితలు, డా.చక్రవర్తి, పీడియాట్రీషియన్, డా.ఎస్.జీవన రాణి, పి.లక్ష్మి, దిశ పోలీస్‌స్టేషన్, వెంకటేశ్వర రావు, సునీల్, ఎల్.వి.రమణి, డా.బి.ఉమావతి, మహిళా ఆరోగ్య అధికారి, డెమో బి.నాగేశ్వర రావు, డెమో విభాగ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రమాదానికి గురైన వ్యక్తికి పైలా ఆర్థిక సాయం

మాడుగుల, జూన్9, ప్రభాతవార్త



మాడుగుల నియోజకవర్గం పరిధిలో గల కోటపాడుకు చెందిన ఒక వికలాంగుడు నేమాల సతీష్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో కాలుకి తీవ్ర గాయాలై విశాఖ పట్నంలో ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో సర్జరీ చేసుకొని చికిత్స తీసుకుంటున్నారు. అతడు శుక్రవారం మాడుగుల నియోజకవర్గం తెలుగుదేశం నాయకులు పైలా ప్రసాదరావు ఆసుపత్రికి వెళ్లి పరామర్శించి రూ.10వేలు ఆర్థిక సహాయం అందజేశారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టో అద్భుతం

### చంద్రబాబును సీఎం చేయడమే లక్ష్యం: మేనిఫెస్టో కరపత్రం విడుదలలో సీనియర్లు

పాడేరు, జూన్ 9,ప్రభాతవార్త



పాడేరు నియోజకవర్గం పాడేరులో తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. మహానాడులో విడుదల చేసిన తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టో కరపత్రాలను ఆవిష్కరిస్తూ 2024లో జరుగబోయే సార్వత్రిక ఎన్నికల్లో పాడేరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ జెండా ఎగురవేసి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి చేయడమే తమ లక్ష్యమన్నారు. చంద్రబాబు నాయుడుతోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి, గిరిజన ప్రాంతం అభివృద్ధి సాధ్యమన్నారు. నియోజకవర్గంలో ఉన్న మండలాల్లో అన్ని గ్రామాల్లో విస్తారంగా పర్యటించి తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టోను ప్రజల్లో అవగాహన కల్పించి, తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. గిరిజన ప్రాంతంలో ప్రత్యేకంగా ఉన్న వివిధ విద్య, బెస్ట్ అవైలబుల్ స్కూల్, ఆశ్రమ పాఠశాలల్లో హెల్త్ అసిస్టెంట్లను తీసివేసి గిరిజన ప్రాంతంలో గిరిజన విద్యార్థుల మరణాలకు పరోక్షంగా ప్రభుత్వం కారణమవుతుందన్నారు. బాబుతోనే గిరిజన ప్రాంతం అభివృద్ధి గిరిజన సంక్షేమం అని టిడిపి సీనియర్లు మాజీ మంత్రి మణికుమారి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గిరిజన సహకార సంస్థ మాజీ చైర్మన్ ఎంవివి ప్రసాద్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి బొర్రా నాగరాజు, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ వంజంగి కాంతమ్మ, టిడిపి రూరల్ జిల్లా అధికార ప్రతినిధి కొట్టగుళ్లి సుబ్బారావు, తెలుగు మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొర్రా విజయరాణి, చింతపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దువ్వరి చిట్టిబాబు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు లోతా భీమరాజు, నాయుడు, దొర పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

### ఇంటినే వ్యవసాయ క్షేత్రంగా మార్చుకోవాలి -మిద్దెపై సేంద్రియ వ్యవసాయం శుభపరిణామం -ప్రతీ ఒక్కరూ మొక్కలను పెంచి కాలుష్యాన్ని నివారించండి -జానుస్ నేచర్ మిద్దె తోటను సందర్శించిన విశాఖ నగర మేయర్ హరివెంకట కుమారి

విశాఖపట్నం, జూన్ 9, ప్రభాతవార్త



ప్రతీ ఇంటిని వ్యవసాయ క్షేత్రంగా మార్చుకోవడం ద్వారా రాబోయే తరాలకు ఆరోగ్యాన్ని అందిచే వాళ్ళు అవుతారని విశాఖ నగర మేయర్ గొలగాని హరివెంకట కుమారి అన్నారు. శుక్రవారం జీవీఎంసీ, జోన్-2, 7వ వార్డులో, ఐ టైలర్స్ కోలనీలో గల జానుస్ నేచర్ మిద్దె తోటను ఆమె సందర్శించారు. 60 గజాల మిద్దె మీద అనేక రకాల పండ్లు, కూరగాయలు, ఆకుకూరలు, ఔషధ మొక్కలను పెంచుతున్న ఝాన్సీని మేయర్ హరివెంకట కుమారి అభినందించారు. ఝాన్సీని ప్రతీ ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని కొంచెం సమయం వెచ్చించి సేంద్రియ పద్ధతుల్లో ఎవరికి కావాల్సిన కూరగాయలు, పండ్లను పండిచుకొని ఆరోగ్యంగా జీవించాలని సూచించారు. ప్రతీ ఒక్కరూ ఇళ్లపైన, కాంపౌండ్ పరిసరాల్లో మొక్కలను పెంచడం ద్వారా కాలుష్యాన్ని నియంత్రించవచ్చని తద్వారా భావితరాలకు మంచి పర్యావరణాన్నీ అందించగలమని నగర ప్రజలు పిలుపునిచ్చారు. అనంతరం జోన్-2 కమిషనర్ కనకమహాలక్ష్మి మాట్లాడుతూ తక్కువ స్థలంలో ఎక్కువ మొక్కలను పెంచుతూ వాటి ద్వారా పండ్లు, కూరగాయలను పండించడం శుభపరిణామమని అన్నారు. ప్రతీ ఒక్కరూ బంగారు ఝాన్సీని ఆదర్శంగా తీసుకొని మిద్దె తోటలను సాగు చేసుకోవాలని సూచించారు. అనంతరం జానుస్ నేచర్ ఝాన్సీ మిద్దె తోట నిర్వహణలో తాను అవలంభిస్తున్న పూర్వీకుల నాటి సేంద్రియ పద్ధతులను మేయర్ హరివెంకట కుమారికి వివరించారు. రసాయనిక అవశేషాలు లేని ఆకుకూరలు, కాయలు, పండ్లు పండిస్తూ తన కుటుంబ సభ్యులకు ఆరోగ్యం అందించడంతో పాటుగా సేంద్రియ వ్యవసాయం పట్ల అందరిని చైతన్యం చేస్తున్నాని అన్నారు. తనను చూసి కొందరైన మిద్దె తోటలను సేంద్రియ విధానంలో పండిచుకొని ఆరోగ్యంగా జీవించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం మేయర్ దంపతులు గొలగాని హరి వెంకట కుమారి, శ్రీనివాసరావులను దుశ్శాలువాతో సత్కరించి మిద్దె తోటలో కాసిన పండ్లను అందజేశారు. సేంద్రియ విధానం ద్వారా పండించిన పండ్లను రుచి చూసిన మేయర్ దంపతులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు బంగారు ప్రకాష్, వట్టికుల నాగమ్మ, పసుపులేటి గోపి, నూకవరపు బాబ్జి, బెల్లాన పాపారావు, బట్టాన రాజు, ఇజ్జాడ సత్యన్నారాయణ, దత్తి వాసు, ఆర్పీలు తెంటు మాధవి, లావణ్య, రూప, 67వ సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 2024లో జరిగే ఎన్నికలకు పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేస్తాం

### విజయసాయి రెడ్డికి తెలిపిన జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షుడు శామ్యేల్

హుకుంపేట, జూన్ 9, ప్రభాతవార్త



హుకుంపేట 2024లో జరగనున్న ఎన్నికలకు వైఎస్ఆర్సీపి పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేస్తామని రాజ్యసభ సభ్యులు విజయసాయి రెడ్డిని జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షుడు ఒంటుబు సామ్యేల్ తెలిపారు. శుక్రవారం తాడేపల్లి పార్టీ కార్యాలయంలో రాజ్యసభ సభ్యులు విజయసాయి రెడ్డి అధ్యక్షతన వాణిజ్య విభాగాల రాష్ట్రా అధ్యక్షులు, జోనల్ ఇన్‌చార్జీలు, జిల్లా అధ్యక్షులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సమావేశం అనంతరం విజసాయిరెడ్డిని మర్యద పూర్వకంగా ఆయన కలిశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన ప్రాంతం సమస్యలను ఆయనకు వివరించారు. గిరిజన ప్రాంతంలో ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు ప్రభుత్వం నేరవేర్చిందని, అంతే కాకుండా గిరిజనులకు సంక్షేమ పథకాలు అందించటంతో పాటు ఇళ్ళ పట్టాలు, పేద ప్రజలకు కొండపోడు పట్టాలు పంపిణీ చేసిన ఘనత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి మాత్రమే దక్కుతుందని, గిరిజనులంతా ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. రానున్న ఎన్నికలకు మళ్లీ సిఎం జగన్మోహన్ రెడ్డిని గెలిపించుటకు గిరిజనులు సిద్ధంగా ఉన్నారన్నారు. అల్లూరీ సీతారామ రాజు జిల్లాలో ఉన్న ప్రదాన పార్టీ నేతలతో సమేష్టిగా పని చేస్తూ రానున్న ఎన్నికలకు వైఎస్ఆర్సిపి పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేస్తామని ఆయన అన్నారు.

## నేచర్ సంస్థ ఆధ్వర్యంలో వాలీబాల్ టోర్నమెంట్

అరకులోయ, జూన్ 9, ప్రభాతవార్త



అరకులోయ సిఏహెచ్ స్కూల్ క్రీడా మైదానంలో నేచర్ సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంటు జరిగింది. అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఇప్పటికే అనేక సేవా కార్యక్రమాలు చేపట్టిన నేచర్ సంస్థ, సమ్మర్ క్యాంపులో భాగంగా వాలీబాల్ క్రీడాకారులను ఉత్సాహ పరిచేందుకు గాను మొదటగా పంచాయితీ స్థాయిలో వాలీబాల్ టోర్నమెంట్‌ను నిర్వహించింది. పంచాయతీ స్థాయిలో గెలుపొందిన జట్లకు ఒక్కరోజు పాటు మండల స్థాయి టోర్నమెంట్‌ను నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేసింది. ఈ సందర్భంగా నేచర్ సంస్థ చైర్మన్ వికాస్ బాలరాజు, ప్రోగ్రాం కోఆర్డినేటర్ షెరిన్ థామస్‌లు మాట్లాడుతూ క్రీడాకారులను ఉత్సాహపరచాలన్న ఉద్దేశంతో తమ సంస్థ ఆధ్వర్యంలో వాలీబాల్ టోర్నమెంట్‌ను నిర్వహించినట్లు తెలిపారు. గత నెల 28 నుండి పంచాయతీ స్థాయిలో టోర్నమెంట్ను నిర్వహించామని అక్కడ గెలుపొందిన జట్లతో ఒక్కరోజు మండల స్థాయి గవర్నమెంట్ను నిర్వహించినట్లు తెలియజేశారు. పంచాయితీ స్థాయిలో గెలుపొందిన జట్లకు వాలీబాల్ నెట్, వాలీబాల్ బాల్‌ను అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నేచర్ సంస్థ ప్రతినిధులు సంతోష్, బంగారు బాబు, ప్రసాద్, రామ్ చందర్, పట్నాయక్, సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

## నిస్వార్ధ సేవలకు గుర్తింపు ఇవ్వండి

### ఉగాది పురస్కారాల జాబితాలో పేర్లు లేని వాలంటీర్ల ఆవేదన

పాడేరు, జూన్9,ప్రభాతవార్త



ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే మొట్ట మొదటిగా సంక్షేమ పథకాలు నేరుగా ప్రజలకు అందాలని ఐదువేల రూపాయలు గౌరవవేతనం అందిస్తూ వాలంటీర్స్ వ్యవస్థ ఏర్పాటు చెయ్యటం జరిగింది. ఈ వ్యవస్థ మంచి ఫలితాలను అందిస్తూ దేశవ్యాప్తంగా గుర్తింపు పొందింది. ఈ నేపథ్యంలో కేవలం ఐదువేల రూపాయలతో కుటుంబపోషణ నెట్టడం కష్టంగా భావించిన వాలంటీర్లు గతంలో మా వేతనం పెంచాలని ఆందోళనలు చేపట్టారు. దీనికి స్పందించిన ప్రభుత్వం మీది ఉద్యోగం కాదని సేవ మాత్రమే అని పెంచడం కుదరదని తేల్చిచెప్పింది. అనంతరం ప్రతి ఏటా ఉత్తమ సేవలు అందించిన వారికి ఉగాది పురస్కారాలు మూడు కేటగిరిలో సేవవజ్ర ముప్పైవేల, ఇరవైవేలు, ఏడాది పూర్తి చేసిన వాలంటీర్స్‌కి సేవమిత్ర పదివేల రూపాయలు నగదు అందజేస్తామని గత మూడు సంవత్సరాలుగా ఉగాదినాడు ఇస్తూ వస్తుంది ప్రభుత్వం. ఈ ఏడాది ఉగాది నాడు ఇవ్వాల్సిన పురస్కారాలు నెల రోజుల లేటుగా విజయవాడ ఎప్లస్ కన్వెన్షన్ సెంటర్‌లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేతుల మీదుగా అందించడం జరిగింది. ఇదిలా ఉండగా అల్లూరి సీతారామరాజు జిల్లా వాలంటీర్లకు ప్రభుత్వం మొండిచెయ్యి చూపించింది. జిల్లా వ్యాప్తంగా 352 సచివాలయాలలో 5547 మంది వాలంటీర్లు విధులు నిర్వహిస్తుండగా కేవలం 3100 మంది వాలంటీర్లకు మాత్రమే సేవామిత్రాగా, 53 మందికి సేవా రత్నగా, 108 మందికి సేవావజ్రగా పురస్కారాలు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అందించడం జరిగింది. పాడేరు నియోజక వర్గం నుండి 589 మందికి సేవ మిత్రలుగా 25 మందికి సేవా రత్నాలుగా 5 గురికి సేవా వజ్రలు ఎంపిక చెయ్యటం జరిగింది. అరకు నియోజకవర్గం పరిధిలో గల ఆరు మండలాల్లో 624 మందిని సేవా మిత్రగా 30 మందికి సేవా రత్నాలుగా ఐదుగురికి సేవా వజ్రలుగా ఎంపిక చెయ్యటం జరిగింది. అలాగే రంపచోడవరం పరిధిలోని 11 మండలాల్లో 1887 మందికి సేవా మిత్రలుగా 108 మందికి సేవా రత్నలుగా ఐదుగురికి సేవా వజ్రలుగా ప్రభుత్వం ఎంపిక చెయ్యటం జరిగింది. మరి మిగిలిన మొత్తంగా 3223 మందికి మాత్రమే పురస్కారాలు అందించి మిగిలిన వారికి ఇవ్వకపోవడం ఏంటని శుక్రవారం జిల్లా కేంద్రం పాడేరులో స్పందన కార్యక్రమంలో జాబితాలో పేర్లు లేని వాలంటీర్లు చేరుకొని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్‌కి వినతిపత్రం సమర్పించారు. దీనికి స్పందించిన కలెక్టర్ అతి త్వరలో మీ సమస్యకు పరిష్కారం చూపుతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వాలంటీర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొమ్ము సురేష్‌బాబు, అల్లూరి సీతారామరాజు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాంబాబు, కొండబాబు పెద్దసంఖ్యలో వాలంటీర్లు పాల్గొన్నారు.

## సకాలంలో రీ సర్వే పూర్తి చేయండి : ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి వి.అభిషేఖ్

పాడేరు, జూన్ 9, ప్రభాతవార్త




సకాలంలో రీ సర్వే పూర్తి చేయాలని ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి వి.అభిషేఖ్ ఆదేశించారు. శుక్రవారం ఐటిడిఏ సమావేశ మందిరంలో జరిగిన రీ సర్వే సమీక్షలో పిఓ మాట్లాడుతూ రీ సర్వే ప్రగతి పెంపొందాలని, రోవర్స్ ఖాళీ లేకుండా అన్ని రోవర్స్ పనిచేసేటట్లు ఉపయోగించాలని ఆదేశించారు. నిర్ధేశించిన ఆరు వేల ఎకరాలు నిర్ధేశించిన కాలంలో పూర్తి చేయాలని సర్వేయర్లు, గ్రామ సర్వేయర్లను ఆదేశించారు. సర్వేయర్లు సకాలంలో గ్రామంనకు చేరుకొని సర్వే ప్రారంభించాలని ఆదేశించారు. డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ వారు క్రింద స్థాయి సిబ్బందికి తగు సూచనలు ఇస్తూ నిర్దేశించిన లక్ష్య సాధనకు కృషి చేయాలని, లేని పక్షమున తగు చర్య తీసుకోబడునని హెచ్చరించారు. ఈ సమావేశమునకు సహాయ కలక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఎడి వై.మోహనరావు, ఇన్‌స్పెక్టర్ ఎస్.నాగేశ్వరరావు, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్లు జి.వెంకట రావు, కె.కృష్ణ మోహన్, కె.లక్ష్మణ రావు, మండల రెవెన్యూ అధికార్లు, మండల సర్వేయర్లు సంబంధిత సర్వే ఏజెన్సీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలి

### ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు పరుచూరి రాజేంద్రబాబు

పాడేరు, జూన్ 9, ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలనీ, యువజన సమస్యల పరిష్కారం కోసం పోరాటాలకు సిద్ధం కావాలి అని అఖిల భారత యువజన సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు పరుచూరి రాజేంద్ర బాబు డిమాండ్ చేశారు. అఖిల భారత యువజన సమాఖ్య అల్లూరి జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం జిల్లా కో-కన్వీనర్ అనిక రాము అధ్యక్షతన రేకుల కాలనీలోని భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యాలయం నందు జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర అధ్యక్షులు పరుచూరి రాజేంద్రబాబు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ పాదయాత్రలు చేసి నిరుద్యోగ సమస్య పరిష్కరిస్తాను ప్రభుత్వ శాఖల్లో ఖాళీ పోస్టులు భర్తీ చేస్తానని హామీ ఇచ్చి సుమారు నాలుగు సంవత్సరాలు గడుస్తున్న ప్రభుత్వ శాఖల్లో ఖాళీ పోస్టుల గురించి మాట్లాడే పరిస్థితి లేదని జాబ్ క్యాలెండర్ తప్ప ఒక ఉద్యోగం కూడా భర్తీ చేసినటువంటి పరిస్థితి రాష్ట్రంలో లేదని రాష్ట్రవ్యాప్తంగా నిరుద్యోగులు ఎదుర్కొంటున్నారు. సమస్యల పరిష్కారం కోసం పోరాటాలకు సిద్ధం కావాలని గిరిజన ప్రాంతంలో మౌలిక సదుపాయాల కల్పన కోసం యువజన సమైక్య కార్యకర్తలు పెద్ద ఎత్తున పోరాడాలని కోరారు. అఖిలభారత యువజన సమాఖ్య రాష్ట్రస్థాయి యువజన విద్య వైజ్ఞానిక సాంస్కృతిక సమ్మేళనాలు జూన్ 27 నుండి 30వ తేదీ వరకు గుంటూరు నగరంలో నిర్వహించడం జరుగుతుందని ఈ సమ్మేళనాలలో కేరళ మాజీ అటవీశాఖ ఎంపీ బినయ్ విశ్వం, మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి సంతోష్ కుమార్ సిపిఐ జాతి కార్యదర్శి నారాయణ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ ఏఐవైఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్.తిరుమలై రామన్ జాతీయాధ్యక్షులు సుఖేందర్ మహేశ్వరి ఏఐవైఎఫ్ మాజీ రాష్ట్ర అధ్యక్షులు ముప్పాల నాగేశ్వరరావు, ఈశ్వరయ్య, ప్రముఖ వాగ్గేయకారులు ఎమ్మెల్సీ గోరేటి వెంకన్న, సినీ నేపథ్య గాయకులు వందేమాతరం శ్రీనివాస్ మాదాల రవి జంగాల అజయ్ కుమార్‌లతోపాటుగా వీక్షణం ఎడిటర్ వేణు గోపాల్, ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ కాసిం, నాస్తిక సమాజం జాతీయ నాయకులు బీడీ సారయ్య, పెనుమత్స సుబ్బరాజు, ప్రముఖ వైద్యులు జనవిజ్ఞాన వేదిక నాయకులు డా.బ్రహ్మానందరెడ్డి లాంటి ప్రముఖులు విద్యావేత్తలు పాల్గొని దేశవ్యాప్తంగా రాష్ట్రవ్యాప్తంగా నిరుద్యోగ యువత ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం యువజన సమైక్య బలోపేతం కోసం చేపట్టవలసినటువంటి కార్యక్రమాలపై చర్చించి భవిష్యత్ పోరాట కార్యక్రమాలు రూపొందించడం జరుగుతుందన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ అల్లూరి సీతారామరాజు జిల్లా కార్యదర్శి పొట్టిక సత్యనారాయణ, ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి మోజ్జాడ యుగంధర్, ఏఐవైఎఫ్ జిల్లా కన్వీనర్ మువ్వల లక్ష్మణ్, కృష్ణ, చంటి తదితరులు పాల్గొన్నారు.

## చిరు వ్యాపారస్తులకు జిల్లా కలెక్టర్ హామీ

పాడేరు, జూన్ 9, ప్రభాతవార్త



పాడేరులో చిరు వ్యాపారస్తులకు, వీధి విక్రయ దారులకు మార్కెట్ స్థలం కేటాయించాలని ఆంధ్ర ప్రదేశ్ వీధివిక్రయదారుల కార్మిక ఫెడరేషన్ ఏఐటీయూసీ అనుబంధం ఆధ్వర్యంలో స్థానిక ఓల్డ్ బస్టాండ్ నుంచి ఐటిడిఏ వరకు ర్యాలీగా వెళ్లి అనంతరం కలెక్టర్‌కి వినతి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తెడ్డు వెంకటేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరై సుదీర్ఘంగా జిల్లా కలెక్టర్‌తో చర్చించడం జరిగిందని దీనికి కలెక్టర్ సుమిత్ కుమార్ స్పందించి పాడేరు అభివృద్ధిలో భాగంగా చిరు వ్యాపారస్తులకి వీధివిక్రయదారులకి ప్రభుత్వ ఇతర డిపార్ట్‌మెంట్ అధికారులతో చర్చించి అతి త్వరలోనే ప్రజలకు అందుబాటులో ఉండేలా మార్కెట్‌ని ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని అన్నారు. అలానే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాల ద్వారా వస్తున్న రుణాలను చిరు వ్యాపారస్తులకు, వీధివిక్రయ దారులకు అందుతున్నాయా లేదని సంబంధిత వెలుగు డిపార్ట్‌మెంట్ అధికారిని కనుక్కొని త్వరలోనే చిరు వ్యాపారస్తులకు ప్రభుత్వ పథకాల ద్వారా వస్తున్న రుణాలు అందజేసి వారిని ఆదుకుంటామని ఖచ్చితంగా వారికి న్యాయం చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని అన్నారు. అలానే ఉన్నత స్థాయి జిల్లా అధికారులతో కమిటీ ఏర్పాటు చేసి ఈ మార్కెట్ ఏర్పాటుపై చర్యలు తీసుకుంటామని తెలిపారని అన్నారు. జిల్లా కో-కన్వీనర్ అమర్ మాట్లాడుతూ కలెక్టర్ సానుకూలంగా స్పందించి చిరువ్యాపారుల కు, వీధి విక్రయదారులకు న్యాయం చేస్తామనటం అనేది చిరువ్యాపారుల జీవితాలలో వెలుగులు నింప టమేనని ఆనందాన్ని వ్యక్తపరిచారు. కావున చిరు వ్యాపారులకు భరోసా ఇచ్చి వీరికి న్యాయం న్యాయం చేస్తామనటంతో సంఘ సభ్యులు హర్షం తెలిపారని అన్నారు. ఈ కార్యక్రమంలో వరలక్ష్మి, వసంత, రంభ, మని, మచ్చుమ్మ, శివ, శ్రీను, లక్ష్మణ్, చుట్టుపక్కల గ్రామాల నుండి వ్యాపారాలు పాల్గొన్నారు.

## గిరిజన సంఘం రాష్ట్ర నూతన అధ్యక్ష, కార్యదర్శులుగా లోతా రామారావు, కిల్లో సురేంద్ర

అరకులోయ, జూన్ 9, ప్రభాతవార్త



గిరిజన సంఘం రాష్ట్ర నూతన అధ్యక్ష కార్యదర్శులుగా లోతా రామారావు, కిల్లో సురేంద్ర ప్యాకేజీ గ్రీవంగా ఎంపికయ్యారు. అరకులోయలో గిరిజన సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న 8వ రాష్ట్ర మహాసభలు శుక్రవారం ముగిశాయి. ఈ సందర్భంగా గిరిజన సంఘం రాష్ట్ర నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఆంధ్రప్రదేశ్ గిరిజన సంఘం 8వ రాష్ట్ర మహాసభ 8, 9 తేదీల్లో జరిగిన మహాసభలో అధ్యక్ష వర్గంగా పి.బాలదేవ్, రామకృష్ణలు వ్యవహరించగా, ముఖ్య అతిథిగా ఆదివాసి అధికార రాష్ట్రీయ మంచ్ జాతీయ ఛైర్మన్ డాక్టర్ మీడియం బాబురావు హాజరయ్యారు. ఆయన ఆధ్వర్యంలో ఏపీ గిరిజన సంఘం నూతన రాష్ట్ర అధ్యక్షుడుగా లోతా రామారావు, ప్రధాన కార్యదర్శిగా కిల్లో సురేంద్ర ఎన్నికయ్యారు. అలాగే రాష్ట్ర ఉపాధ్యక్షుడుగా వి.తిరుపతిరావు, పి.అప్పలనర్స, బొప్పెన కిరణ్, తెలం రామక్రిష్ణలు, సహాయ కార్యదర్శులుగా ఏ.అశోక్, పుల్లి సంతోష్, ధర్మాల రమేష్, కె.చిన్నం నాయుడు, పి.బాలదేవ్‌లు ఎంపికయ్యారు. అదే విధంగా వీరితో పాటు 37 మంది రాష్ట్ర కమిటీ సభ్యులు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన నాయకులు మాట్లాడుతూ తమపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పనిచేస్తామన్నారు.

## నక్కపల్లిలో మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు

నక్కపల్లి, జూన్ 9, ప్రభాతవార్త



వేసవిని దృష్టిలో ఉంచుకొని నక్కపల్లి జాతీయ రహదారి పక్కన ఆంజనేయస్వామి గుడి వద్ద శుక్రవారం సత్య సాయి బాబా భజన మండలి ఆధ్వర్యంలో మజ్జిగ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. జాతీయ రహదారిపై ప్రయాణం చేసే ప్రతి ఒక్కరికి బాబా భక్తులు దగ్గరుండి ఉదయం నుంచి సాయంత్రం వరకు మజ్జిగను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భజన మండలి నిర్వాహకులు కక్కిరాల సురేష్, కొత్త భగవాన్, నున్న కాశీ విశ్వనాథ్, పోలినాటి నానాజీ, నున్న విశ్వేశ్వరరావు, పోలినాయుడు తదితరులు పాల్గొన్నారు.

## నక్కపల్లి ఆసుపత్రిలో సౌకర్యాలు కల్పించండి

నక్కపల్లి, జూన్ 9, ప్రభాతవార్త

నక్కపల్లి 50 పడకల ఆసుపత్రిలో రోగులకు అవసరమైన సౌకర్యాలను కల్పించాలని జనసేన పార్టీ నాయకులు పిక్కి స్వామి, కురందాస అప్పలరాజు సంయుక్తంగా కోరారు. గురువారం రాత్రి ఆసుపత్రిలో బాత్రూంలో నీరు లేక రోగులు ఇబ్బందులు పడ్డారని, ఇదే కాకుండా గర్భిణులకు చిన్న పిల్లలకు సరైన సౌకర్యాలు లేవని తక్షణమే వారికి అవసరమైన సౌకర్యాలను కల్పించాలని కోరారు. ఆసుపత్రి విషయంలో స్థానిక శాసనసభ్యులు గొల్లబాబూరావు దృష్టిలో పెట్టాలని లేనియెడల ఉద్యమిస్తామని హెచ్చరించారు.

## ఘనంగా ఆలయ వార్షికోత్సవం

### పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే బాబురావు... తరలివచ్చిన భక్తులు... భారీగా అన్న సమారాధన...

నక్కపల్లి, జూన్ 9, ప్రభాతవార్త



మండలంలోని ఉద్ధండపురంలో ఉన్న సిద్ధి వినాయక ఆలయ ప్రథమ వార్షికోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ వార్షికోత్సవం సందర్భంగా చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇదిలా ఉండగా పాయకరావుపేట శాసనసభ్యులు గొల్ల బాబూరావు పట్టణ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ ప్రభుత్వ శాఖ డైరెక్టర్, రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్, విశాఖ దక్షిణ నియోజకవర్గపు ఎన్నికల పరిశీలకులు వీసం రామకృష్ణ దర్శించు కోవడానికి రాగా సర్పంచ్ పొడగట్ల వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ బచ్చల రాజు, మండల పార్టీ అధ్యక్షులు పొడగట్ల పాపారావులతోపాటు పలువురు పార్టీ నాయకులు స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో ఎమ్మెల్యే పేరు మీద ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీటితోపాటు ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, వెలగా ఈశ్వరరావు, పార్టీ నాయకులు, పిఎసిఎస్ అధ్యక్షులు సురకాసులు గోవిందు, యలమంచిలి తాతబాబు, సీరం నరసింహమూర్తి, మన బాలు తాతారావులు కలిసి దర్శించుకు న్నారు. ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అన్న సమారాధన కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని ప్రసాదాలు స్వీకరించారు.



10-06Pg5:Layout 1 6/10/23 12:24 AM Page 1




# జులై 1 నుంచి అమర్‌నాథ్ యాత్ర

**న్యూఢిల్లీ, జూన్ 9:** అమర్‌నాథ్ యాత్ర షెడ్యూల్ ఖరారైంది. జులై 1 నుంచి ఆగస్టు 31, వరకు 62 రోజుల పాటు అమర్‌నాథ్ యాత్రకు కేంద్రం ఏర్పాటు చేసింది. దక్షిణ కశ్మీర్‌లోని హిమాలయ పర్వతాల్లో, భూమికి 3,880 మీటర్ల ఎత్తులో అమర్‌నాథ్ ఆలయం ఉంది.



అమర్‌నాథ్ గుహలోని శివలింగాన్ని దర్శించుకునేందుకు యేటా లక్షలాది మంది భక్తులు దేశ నలుమూల నుంచి తరలి వెళ్తుంటారు. అనంతనాగ్ జిల్లా పహల్గామ్, గందర్‌బాల్ జిల్లా బల్తాల్ మార్గాల్లో 2023 అమర్‌నాథ్ యాత్ర కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో ఎవరికీ ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఉదయం, సాయంత్రం ప్రార్థనలను ఈ సారి లైవ్ టెలికాస్ట్ చేసి ప్రపంచ వ్యాప్తంగా ఉన్న భక్తులు చూసేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు.



# ప్రధాని మోడీతో చాట్‌జిపిటి రూపకర్త భేటీ

**న్యూఢిల్లీ, జూన్ 9:** ఓపెన్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సిఇఒ శామ్ ఆల్ట్‌మాన్ ప్రధాని మోడీతో చర్చలు జరిపారు. చాట్‌జిపిటి రూపకర్త అయిన శామ్ ఆల్ట్‌మాన్ భారత్‌తోపాటు ఈ వారంలో ఇజ్రాయిల్ జోర్డాన్, ఖతార్ , యుఎఇ, దక్షిణకొరియా దేశాల్లో పర్యటించి ఆయా దేశాల అధినేతలతో చర్చలు జరపనున్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న చట్టపరమైన నియంత్రణలపై ప్రధానిమోడీతో కృత్రిమ మేధపరంగా చర్చలు జరిపినట్లు తెలుస్తోంది. ఆల్ట్‌మాన్‌తో కలిసిన తర్వాత ప్రధాని మోడీ మాట్లాడుతూ సాంకేతికపరంగా కృత్రిమ మేధకు పెరుగుతున్న ప్రాధాన్యతను పరిగణనలోనికి తీసుకోవాల్సిన తరుణం వచ్చిందని, యువతకు ప్రత్యేకించి చాట్‌జిపిటి వంటివాటిపై ఆసక్తి పెరుగుతోందన్నారు. ట్రిపుల్ ఐటి ఢిల్లీ సంస్థలో జరిగిన సదస్సులో ఆల్ట్‌మాన్ మాట్లాడుతూ కృత్రిమమేధకు ఉన్న అవకాశాలను ప్రస్తావిస్తూ భారత్ ఆధిశగా ముందుకు పోవాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌కు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఆంక్షలు, పరిమితులపై ఆలోచనచేయాల్సి ఉందని, అయితే తమకంపెనీ ప్రస్తుతం తనకుతానుగానే నియంత్రిత వ్యవస్థతో నడుస్తోందని అన్నారు. జిపిటిపైతాము సుమారు ఎనిమిదినెలలపాటు పని చేసామని, సురక్షితం అన్న తర్వాత మాత్రమే విడుదల చేసామని, అప్పటికే కొన్ని కంపెనీలు, సంస్థలను సంప్రదింపులు జరిపామని, వాటితో కలిసి పనిచేస్తూ ఆంక్షలు, పరిమితులను కూడా నిర్ణయించి పరీక్షలుజరిపినట్లు తెలిపారు. కృత్రిమమేధ పరంగా స్వీయ నియంత్రణ ఎంతో అవసరం అవుతుందని, అన్నారు. ప్రపంచం మొత్తం కంపెనీల చేతుల్లోకి వెళ్లకూడదని అందువల్లనే కొన్ని పరిమితులు, ఆంక్షలతో కూడిన వ్యవస్థలు అమలు అవసరం అవుతుందన్నారు. భారత్‌పరంగా ఆల్ట్‌మాన్ మాట్లాడుతూ స్టార్టప్‌లకు ఆర్థికపరిపుష్టిని చేకూర్చడంపైనే ప్రస్తుతం ఫోకస్‌పెట్టామన్నారు. ఇప్పటికే పనిచేస్తున్న కొన్ని స్టార్టప్‌లతో చర్చలు కూడా జరిపినట్లు ఆల్ట్‌మాన్ చెప్పారు. భారత్‌లో పటిష్టమైన ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ రంగం పనిచేస్తోందని, కృత్రిమమేధను వినియోగంలోకి తెస్తే మరింతగా వృద్ధిలోకి వస్తుందన్నారు. నాస్కామ్ గణాంకాలప్రకారం ఈ ఏడాదిఫిబ్రవరినాటికి భారత్‌లో సుమారు 4.16 మందికి వృత్తిపరంగా ఉపాధి లభించినట్లు తేలింది. భారత్‌లో కృత్రిమమేధ వృద్ధి 20 నుంచి 25శాతం ఉన్నట్లు ఆల్ట్‌మాన్ చెప్పారు. 2035 నాటికి భారత ఆర్థికవ్యవస్థకు కృత్రిమమేధ వల్ల అదనంగా 957 బిలియన్ డాలర్లు అందుతాయన్న అంచనాలు కూడా ఉన్నాయి. ఇప్పటికే ప్రపంచంలోని ఎక్కువ శాతం దేశాలు కృత్రిమమేధ టెక్నాలజీలను మేలైన సేవలందించేందుకు వినియోగిస్తున్నాయి. అయితే దీనివల్ల మానవవనరుల్లో కోతపడుతుండటం ఉద్యోగాల్లో కోత పడటం వంటివి జరుగుతున్నాయి.

## నేను అమాయకుడిని ఏ తప్పూ చేయలేదు: డొనాల్డ్ ట్రంప్

**వాషింగ్టన్, జూన్ 9:** అగ్రరాజ్యం అమెరికాకు ప్రెసిడెంట్‌గా సేవలందించిన డొనాల్డ్ ట్రంప్‌పై తాజాగా మరో క్రిమినల్ కేసు నమోదైంది. పదవి నుంచి దిగి పోయాక వైట్ హౌస్ ఖాళీ చేస్తూ పలు కీలక డాక్యుమెంట్లను తీసుకెళ్లాడని ట్రంప్‌పై అమెరికా పోలీసులు కేసు నమోదు చేశారు. వాషింగ్టన్‌లో దాడులు చేసేందుకు అనుచరులను ప్రోత్సహించడం సహా ట్రంప్ ఇప్పటికే పలు క్రిమినల్ కేసులను ఎదుర్కొంటున్నారు. ఈ కేసులకు సంబంధించిన విచారణకు ఆయన కోర్టుకు కూడా హాజరయ్యారు. తనపై మరో కేసు నమోదు చేయడంపై ట్రంప్ గురువారం స్పందించారు. తాను అమాయకుడినని, ఏ తప్పూ చేయలేదని తన సోషల్ మీడియా ట్రూత్ సోషల్‌లో పోస్టు చేశారు. ఓ మాజీ అధ్యక్షుడికి ఈ పరిస్థితి ఎదురవుతుందని తాను కలలో కూడా ఊహించలేదని ట్రంప్ వ్యాఖ్యానించారు. తప్పుడు కేసులు బనాయించి తనను అధ్యక్ష పదవి రేసులో నుంచి తప్పించాలని కుట్ర పన్నారని ఆయన ఆరోపించారు. ఈ కుట్రలో అవినీతితో నిండిపోయిన బైడెన్ సర్కారు హస్తం ఉందని విమర్శించారు. అయితే 2024లో జరిగే అమెరికా ప్రెసిడెంట్ ఎన్నికలలో పోటీ పడకుండా ఏ శక్తీ తనను అడ్డుకోలేదని ఈ సందర్భంగా ట్రంప్ స్పష్టం చేశారు. అమెరికాకు ఇదొక చీకటి రోజని ట్రంప్ వ్యాఖ్యానించారు. నిన్న మొన్నటి వరకు ప్రపంచంలోనే అగ్రరాజ్యంగా కొనసాగుతున్న అమెరికా నేడు వేగంగా పడిపోతోందని, దీనికి బైడెన్ అవినీతి సర్కారే కారణమని మండిపడ్డారు. అయితే మనమంతా కలిసి అమెరికాకు పునర్వైభవనం తీసుకు రావచ్చని ప్రజలనుద్దేశించి కామెంట్ చేశారు. ప్రెసిడెంట్ పదవి నుంచి దిగిపోయాక వైట్ హైస్ ఖాళీ చేసే సమయంలో ప్రభుత్వ పత్రాలను తనతో తీసుకెళ్లారని అధికారులు ఆరోపిస్తున్నారు. కీలక డాక్యుమెంట్లను ఆయన తన ప్రైవేట్ కార్యాలయంలో దాచేసారిన అంటున్నారు. ఈ విషయంలో ట్రంప్‌పై క్రిమినల్ కేసు నడుస్తోంది. 2021లో ట్రంప్ మద్దతు దారులు వాషింగ్టన్‌లో అల్లర్లకు పాల్పడ్డారు. ప్రెసిడెంట్ ఎలక్షన్స్‌లో ఓటమిని తట్టుకోలేక తన అనుచరులను హింసకు ఉసిగొల్పారని ట్రంప్‌పై మరో కేసు దాఖలైంది. గతేడాది పోలీసులు ఆయనను అరెస్టు చేసి కోర్టులో ప్రవేశపెట్టారు. ఇది కూడా ఆందోళనలకు దారితీసింది.

# మణిపూర్‌లో మళ్లీ హింస

## కాల్పుల్లో మహిళ సహా ముగ్గురు మృతి, ఇద్దరికి గాయాలు

### ఎమ్మెల్యే ఇంటిపై బాంబు విసిరిన ఆగంతకులు

**ఇంఫాల్, జూన్ 9:** అల్లర్లు, హింసతో అట్టుడికిపోతున్న మణిపూర్‌లోశుక్రవారం కూడా హింసాత్మక సంఘటనలు చోటుచేసుకున్నాయి.ఒక మహిళతోసహా ముగ్గురు వ్యక్తులు చనిపోయారు. మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. ఖోకెన్‌గ్రామంలో ఈ కాల్పులసంఘటన చోటుచేసుకుంది. కుకీలు ప్రాబల్యం అధికంగా ఉన్న కాంగ్పోక్పి జిల్లాలోను, మైతీ తె మెజార్టీ ఉన్న ఇంఫాల్ తూర్పు జిల్లాల సరిహద్దుల్లో ఈసంఘటన చోటుచేసుకుంది. గుర్తుతెలీని సాయుధ దుండగులు గ్రామంలోకి ప్రవేశించి హాల్‌చేయడంతో స్థానికులు వారిని ఆర్మీసిబ్బందివద్దకు తీసుకెళ్లారు.



వెంటనే వారు కాల్పులకు తెగబడటంతో కాల్పుల్లు ముగ్గురుగ్రామస్తులు చనిపోగా మరో ఇద్దరు తీవ్రగాయాలపాలయ్యారు. ఖోకెన్ గ్రామంలో మైతీ మిలిటెంట్లు ఆర్మీ యూనిఫాంలలో వచ్చి ఆర్మీ వాహనాలను వినియోగించి తెల్లవారురూమునే కుకీజో గ్రామస్తులపై కాల్పులకు తెగబడ్డారని ఐటిఎల్ఎప్ ప్రకటించింది. ఆర్మీ గాలింపుచర్యలుచేపడుతున్నదనట్లుగా నమ్మించారని ఐటిఎల్ఎప్ ప్రకటించింది. ఆర్మీ యూనిఫాంలు ధరించడం, ఆర్మీ వాహనాలను వినియోగించడంపై ఈ చర్యల్లో ఆర్మీ హస్తం కూడా ఉన్నట్లు అనుమానించాల్సివస్తోందని, ఈ కుట్రదారులను బయటికి తెచ్చి చట్టంముందు నిలపాలని ఐటిఎల్ఎప్ కేంద్రాన్ని డిమాండ్‌చేసింది. వేర్పాటు వాదులు, విప్లవగ్రూపులు ఇలాటి చర్యలకు తెగబడుతున్నాయని, మైతీ కులస్తుల ఆధ్వర్యంలోని ప్రభుత్వం 15రోజులపాటు శాంతి పిలుపునిచ్చినా ఆచరణలో వేరుగా ఉందని ఐటిఎల్ఎఫ్ విమర్శించింది. మైతీకులస్తులు రాష్ట్రంలో కుకీజో తెగలను పూర్తిగా నిర్మూలించాలన్న లక్ష్యంతో ఉంటే ఆత్మరక్షణార్థం చర్యలకు దిగక తప్పదని ఐటిఎల్ఎఫ్ హెచ్చరించింది. ముందురోజు రాత్రికూడా ఇద్దరు బైక్‌పై వచ్చిన ఆగంతకులు ఆధునిక పేలుడు సామగ్రిని ఎమ్మెల్యే సొరైసామ్‌కెబి నివాసంపైకి విసిరారు. అయితే తక్కువ తీవ్రతతో పేలడంతో ఎలాంటి విధ్వంసం జరగలేదు.మణిపూర్ అల్లర్లలో ఇప్పటివరకూ వందమందికిపైగా చనిపోగా 35 వేలమందివరకూ నిరాశ్రయులయ్యారు. కేవలం కుకీలు, మైతీ తెగలమధ్య జరుగుతున్న హింసాకాండ రాష్ట్రాన్ని అతలాకుతలంచేస్తోంది.

## మణిపూర్ బిజెపి ఎమ్మెల్యే ఇంటిపై ఐఇడి బాంబుల దాడి!

**మణిపూర్, జూన్ 9:** మణిపూర్‌లో నౌరియా పఖాంగ్ లక్పా అసెంబ్లీ నియోజక వర్గం బిజెపి ఎమ్మెల్యే కెబి దేవి నివాసంపై బైక్‌పై వచ్చిన గుర్తుతెలియన దుండగులు ఐఇడి బాంబులతో దాడిచేశారు. ఈ బాంబుల దాడిలో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని పోలీసులు అంటున్నారు. హింసాత్మకమైన మణిపుర్‌లో భారతీయ జనతా పార్టీ ఎమ్మెల్యే కెబి దేవి నివాసం మీద బైక్‌పై వచ్చిన ఇద్దరు దుండగులు



ఐఇడి బాంబులతో దాడి చేశారు. ఈ దాడిలో ఎమ్మెల్యే నివాసం గేటు పూర్తిగా ధ్వంసం అయ్యింది. జూన్ 8 గురువారం అర్ధరాత్రి బిజెపి ఎమ్మెల్యేని దుండగులు టార్గెట్ చేశారు. ఇంఫాల్ వెస్ట్‌లోని నింగ్థెమ్చా కరోంగ్‌లో బిజెపి ఎమ్మెల్యే కెబి దేవి నివాసం ఉంటున్నారు. నౌరియా పఖాంగ్ లక్పా నియోజక వర్గం నుంచి బిజెపి ఎమ్మెల్యే అయిన కెబి దేశి నివాసంపై గుర్తు తెలియని దుండగులు బాంబు విసిరారని శుక్రవారం మణిపుర్ పోలీసు అధికారులు తెలిపారు. బాంబు విసిరిన తర్వాత బైక్‌పై వచ్చిన దుండగులు ఘటనా స్థలం నుంచి పారిపోయారు. ఈ పేలుడులో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని మణిపుర్ పోలీసులు తెలిపారు. అయితే పేలుడు జరిగినప్పుడు బిజెపి ఎమ్మెల్యే కెబి దేవి ఆమె నివాసంలో ఉన్నారు. ఈ మొత్తం ఘటనకు సంబంధించి సమీపంలో ఏర్పాటు చేసిన సిసిటివిల్లో రికార్డు అయిందని, సిసిటివి ఫుటేజీలు స్వాధీనం చేసుకుని విచారణ చేస్తున్నామని పోలీసులు తెలిపారు. సిసిటివిల్లో ఇద్దరు దుండగులు దేవి ఇంటి మీద బాంబులు విసురుతున్న దృశ్యాలు రికార్డు అయ్యాయని అంటున్నారు.

# ప్రపంచంలో 69.07 కోట్లమందికి వైరస్

## 68.89 లక్షలమంది మృతి

## 66.25 కోట్లకు పెరిగిన వైరస్ రికవరీలు

**జెనీవా, జూన్ 9:** ప్రపంచదేశాల్లోకరోనా కేసులు స్వల్పంగా పెరుగుతూ వస్తున్నాయి. వ్యాక్సినేషన్‌తో సాధ్యమైనంతగా కట్టడిచేసినా కొత్తకేసులు పుట్టుకు వస్తున్నాయి. అయితే కొత్తకేసులకంటే రికవరీలు ఎక్కువ నమోదవుతుండటం కొంత ఉపశమనం కలిగించే అంశం. ప్రపంచ వ్యాప్తంగా 69.07 కోట్లమందిక కరోనాసోకి వారిలో 68.89 లక్షలమంది చనిపోయారు. మరో 35,650 మందిపరిస్థితి విషమంగా ఉంది. ఇక రికవరీలపరంగాచూస్తే 66.25 కోట్లమందివరకూ కోలుకున్నట్లు తేలింది. మరో 2.06 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాడుతున్నారు. మొత్తం బాధితులు 69 కోట్లమందివరకూ ఉంటే రికవరీలే 66.25 కోట్లవరకూ ఉన్నాయి. అంటేవైరస్ రానురాను దూరం అవుతున్నట్లు ప్రస్తుతపరిస్థితి స్పష్టంచేస్తోంది. యూరోప్ దేశాల్లో 24.95 కోట్లమందికి కరోనాసోకి వారిలో 20,.63 లక్షలమందిచనిపోయారు. మరో 5652 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.55 కోట్లకుపైగా నమోదుకాగా మరో 19.34 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాడుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో 12.68కోట్లమందికి కరోనాసోకి వారిలో 16.35 లక్షలమంది చనిపోయారు. మరో 6005 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.27 కోట్లకుపైగా నమోదు కాగా మరో 24.09 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఆసియా దేశాల్లో 21.77 కోట్లకుపైగా బాధితులుంటే 15.47 లక్షలమంది చనిపోయారు. మరో 15,239 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 20.14 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.47 కోట్లకుపైగా బాధితులు ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.87 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 13.56 లక్షలమంది చనిపోయారు. మరో 10,107మంది పరిస్థితి విష మించింది. రికవరీలు 6.64కోట్లకుపైగా నమోదుకాగా మరో 9.30 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటంచేస్తున్నారు. ఆఫ్రికా దేశాల్లో 1.28 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 2,58,781 మంది చని పోయారు. రికవరీలు 1.21 కోట్లకుపైగా నమోదు కాగా మరో 4,80,110 మందిపరిస్థితి విషమంగా ఉన్నట్లు ప్రపంచ ఆరోగ్య సంస్థకు ఆదేశాలు నివేదిక లిచ్చినట్లు సమాచారం.

# భారత్‌లో ప్రపంచ సుందరి పోటీలు!

**న్యూఢిల్లీ,జూన్ 9:** ప్రపంచ సుందరి పోటీలకు భారత్‌మరోసారి ఆతిథ్యం ఇస్తోంది. ఈ ఏడాది నవంబరులో జరిగే తుదిపోటీలు భారత్‌లో జరుగుతాయి. దీనితో సుమారు మూడు దశాబ్దాల తర్వాత మిస్ వరల్డ్‌పోటీలకు భారత్ ఆతిథ్యం ఇస్తున్నట్లయింది. మొదటిసారి 1996లో ఈ అంతర్జాతీయ పోటీలు భారత్ వేదికగా జరిగాయి. 71వ ప్రపంచసుందరి 2023 ఫైనల్‌పోటీలు నవంబరులో జరగనున్నాయి. తుది తేదీలు మాత్రం ఇంకా ఖరారుకాలేదు. ఈపోటీల నిర్వాహకులే స్వయంగా ప్రకటించారు. మిస్ వరల్డ్ ఆర్గనైజేషన్ సిఇఒ జులియా మోర్లే మాట్లాడుతూ మిస్‌వరల్డ్‌పోటీలు భారత్ వేదికగా జరుగుతాయనిప్రకటించడానికి ఎంతో సంతోషంగా ఉందని, 130 దేశాల జాతీయ ఛాంపియన్లు అద్భుతమైన భారత దేశంలో నెలరోజులపాటు విడిదిచేస్తారని పలుప్రతిభా ప్రదర్శనలు, క్రీడాసవాళ్లు, సేవా కార్యక్రమాలతో ఈపోటీలు కొనసాగుతాయని ,మార్పునకు రాయబారులుగా నిలిచే పోటీదారుల ప్రత్యేకతలను ప్రదర్శించడమే వీటి ఉద్దేశ్యమని ఆమె వివరించారు. ప్రచారంకోసం భారత్‌కు వచ్చిన ప్రపంచ సుందరి విజేత కరోలినా బియెలావ్‌స్కా(పోలెండ్) మాట్లాడుతూ గొప్ప ఆతిథ్యానికి విలువలకు ప్రతిరూపమైన ఈ అందమైన దేశంలో నాకిరీటాన్ని తదుపరి విజేతకు అలంకరించేందుకు ఎంతో ఆసక్తితో ఉన్నానని, నేను ఇక్కడకు రావడం ఇది రెండోసారి అని నా సొంత ఇంటికి వచ్చిన భావన కలుగుతున్నదని చెప్పింది. మీరు విలువలకోసం నిలబడతారని, భిన్నత్వంలో ఏకత్వం, కుటుంబసంబంధాలు, గౌరవం ప్రేమ దయ వంటి మీ ప్రధాన విలువలను మేం ప్రపంచానికి చూపించాలని భావిస్తున్నట్లు తెలిపారు. ఇక్కడ చూసేందుకు ఎన్నో ఉన్నాయని, నెలమొత్తంప్రపంచాన్ని ఇక్కడికి తీసుకురావడం భారత్ అందించే ప్రతి అంశాన్ని చూపించాలనేది మా ఆలోచన అని ఆమె వెల్లడించింది. ఈపోటీల్లో భారత్ తరపున ప్రాతినిధ్యం వహిస్తున్న మిస్ ఇండియా వరల్డ్ సినీశెట్టికూడా మాట్లాడింది. భారత్ అంటే ఏమిటో మన వైవిధ వాతావరణ ంఏమిటోచూపించేందుకు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న నా సోదరీమణులందరినీ భారత్‌కు స్వాగతించి వారిని కలిసేందుకు ఎంతో ఆతృతగా చూస్తున్నట్లు చెప్పింది. ఇప్పటివరకూ భారత్‌నుంచి ప్రపంచ సుందరిగా ఆరుగురు ఎంపికయ్యారు. మొదటిసారి రీటాపరియా 1966లో ఎంపిక కాగా 1994లో ఐశ్వర్యారాయ్, 1997లో డయానా హెడెన్, న1999లో యుక్తాముః, 2000వ సంవత్సరంలోప్రియాంక చోప్రా, 2017లో మానుషి చిల్లర్‌లు ప్రపంచ సుందరి కిరీటం దక్కించుకున్నారు.



# ఏక్‌నాథ్ షిండేను ట్రాప్ చేయాలన్నది మీరేగా! అమృతా ఫడ్నవీస్‌కు బుకీ మెసేజ్

**ముంబయి, జూన్ 9:** మహారాష్ట్ర ఉపముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ సతీమణి అమృతను డబ్బుకోసం బ్లాక్‌మెయిల్ చేసిన కేసులో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ కేసులో ప్రధాన నిందితుడైన క్రికెట్ బుకీ అనిల్ జైసింఘానీని అమృతా ఫడ్నవీస్ సాయంతోనే పట్టుకున్నట్లు పోలీసులు తమ చార్జిషీట్‌లో వెల్లడించిన విషయం తెలిసిందే. అయితే అంతకుముందు అనిల్ ఆమెను బ్లాక్‌మెయిల్ చేస్తూ పంపించిన



మెసేజ్‌లను కూడా పోలీసులు చార్జిషీట్‌లో ప్రస్తావించారు.' ఉద్ధవ్ ఠాక్రే నేతృత్వంలోని సంకీర్ణ కూటమిని కూల్చింది మీరేనంటూ ఆ బుకీ అమృతకు మెసేజ్ చేసి బెదిరించినట్లు తెలుస్తోంది. ఈ మేరకు పలు జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. అమృతా ఫడ్నవీస్‌ను బెదిరించి బ్లాక్‌మెయిల్ చేసి డబ్బులు డిమాండ్ చేసిన కేసులో అనిల్ జైసింఘానీ, ఆయన కుమార్తె అనిక్షపై పోలీసులు ఈ యేడాది మార్చిలో అరెస్టు చేశారు. ఈ కేసుకు సంబంధించి ముంబయి పోలీసులు ఇటీవల 793 పేజీల చార్జిషీట్‌ను దాఖలు చేశారు. ఇందులో ఫిబ్రవరి 20న అనిల్‌పై కేసు నమోదు చేయడానికి ఒకరోజు ముందు అతడు అమృతకు పంపిన మెసేజ్‌లను కూడా జత చేశారు.మహావికాస్ అఘాడీ కూటమి ప్రభుత్వాన్ని పడగొట్టాలని ఏక్‌నాథ్ షిండే, అనిల్‌పరాబ్‌ను ట్రాప్ చేయాలని గత శివరాత్రి రోజున మీరు మీ వాళ్లకు చెప్పారు. అందుకు సంబంధించిన అన్ని రికార్డులు, ఆధారాలు నా వద్ద ఉన్నాయి. నేను పంపిన వీడియోలన్నీ నిజమైనవే. అవన్నీ తప్పుడు వీడియోలైతే అని మీరు అనొచ్చు. కానీ మీరో విషయాన్ని గుర్తుంచుకోవాలి. కెమెరాలు ఎప్పుడూ అబద్ధాలు చెప్పవు. నేను నార్కో పరీక్షలకైనా సిద్ధమే. మరి మీరు? అని అనిల్ జైసింఘానీ అమృతకు సందేశం పంపినట్లు పోలీసులు ఆ చార్జిషీట్‌లో పేర్కొన్నారు. దీనికి అమృత బదులిస్తూ ఏంటి డబ్బు? మీకు తెలియని వ్యక్తితో ఎందుకు ఇవన్నీ చేస్తున్నారు? అని బుకీని అడినట్లు తెలిపారు. కాగా ఈ కేసులో ప్రధాన నిందితుడైన అనిల్ జైసింఘానీని పట్టుకునేందుకు అమృతా ఫడ్నవీస్ సాయం తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. అనిల్‌పై కేసు నమోదు చేసిన తర్వాత అమృత అతడితో నిరంతరం టచ్‌లో ఉన్నారని, దీంతో అతడి లొకేషన్ పట్టుకోగలిగామని పోలీసులు చార్జిషీట్‌లో పేర్కొన్నారు. తమ సూచనల మేరకే అమృత అతడికి మెసేజ్‌లు పంపినట్లు తెలిపారు. తానొక డిజైనరంటూ అమృతా ఫడ్నవీస్‌లో పరిచయం చేసుకున్న అనిక్ష తరచూ ఆమె ఇంటికి వెళ్లేది. అలా ఓ సారి తన తండ్రి గురించి అమృతకు చెప్పింది. బుకీస్ గురించి తన తండ్రి పోలీసులకు సమాచారం ఇస్తాడని, దాంతో ఎలా డబ్బు సంపాదించవచ్చో చెప్పింది. దీంతో అమృత ఆమెను దూరం పెట్టింది. ఆ తర్వాత నుంచి అనిక్ష అమృతను బెదిరించడం మొదలుపెట్టింది. తన తండ్రిని కేసుల నుంచి బయటపడేందుకు సాయం చేయాలని, లేదంటే పరువు తీస్తానని బెదిరించింది. అమృతకు డబ్బు ఉన్న బ్యాగును ఇస్తున్నట్లు నకిలీ ఆడియో, వీడియో సృష్టించి గుర్తుతెలియని ఫోన్ నంబర్ల ద్వారా బ్లాక్‌మెయిల్ చేసింది. దీంతో అమృత పోలీసులను ఆశ్రయించారు.

# కఖోవ్కా డ్యాంను సందర్శించిన జెలెన్‌స్కీ

**కీవ్, జూన్9:** ఉక్రెయిన్‌లో జరిగిన నోవా కఖోవ్కా డ్యాం ప్రమాదం వల్ల ఇప్పటి వరకు అయిదుగురు మరణించారని రష్యా నియమించిన నోవా కఖోవ్కా మేయర్ లెంటీవ్ తెలిపారు. గల్లంతయిన మరో ఇద్దరి ఆచూకీని కనుగొన్నట్లు వెల్లడించారు. మరోవైపు ఉక్రెయిన్ అధీనంలో ఉన్న డ్యాం పశ్చిమ భాగాన్ని ఆ దేశ అధ్యక్షుడు జెలెన్‌స్కీ సందర్శించారు. అక్కడి ప్రజలకు అందుతున్న సహాయాన్ని పరిశీలించానని, ఈ ప్రమాదం వల్ల పర్యావరణానికి జరిగిన నష్టాన్ని అంచనావేశానని ఆయన పేర్కొన్నారు. బాధితులకు నష్టపరిహారం అందించే అంశాన్ని ఆయన ప్రస్తావించారు. డ్యాం చుట్టు పక్కల ప్రాంతాల్లో భారీగా నీరు నిలిచి ఉందని 600 చదరపు కిలోమీటర్ల ప్రాంతం పూర్తిగా మునిగిపోయిందని స్థానిక అధికారి ఒకరు తెలిపారు. ఈ విపత్తు వల్ల సుమారు 60 వేల మంది తమ నివాసాల నుంచి తరలిపోయారన్నారు. ఈ ఘటనపై ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్ స్పందించారు. ఇది ఘోరమైన దాడి అని ట్వీట్ చేశారు. తక్షణమే ఉక్రెయిన్ ప్రజలకు 5 లక్షల నీటిశుద్ధి మాత్రలు, యంత్రాలు, కిట్లను ఒపపిస్తున్నట్లు తెలిపారు. మరోవైపు ఉక్రెయిన్ సైన్యమే కఖోవ్కా డ్యాంపై దాడికి పాల్పడిందని రష్యా మిత్రదేశం బెలారస్ ఆరోపించింది. ఆనకట్ట తెగిపోయినందున నీట ముగిని నగరంపై రష్యా బలగాలు దాడులకు తెగబబడ్డాయని ఉక్రెయిన్ అధికారులు తెలిపారు. దీంతో సహాయ కార్యక్రమాలను కొన్ని గంటలపాటు నిలిపివేయాల్సి వచ్చిందని అధ్యక్షుడు జెలెన్‌స్కీ వచ్చి వెళ్లాక ఈ దాడులు జరిగాయని వివరించారు. దాడుల కారణంగా ఎనిమిది మంది గాయపడినట్లు తెలిపారు. పోలండ్ తీసుకొచ్చిన వివాదాస్పద చట్టానికి సంబంధించి ఐరోపా సమాఖ్య చట్టపరమైన చర్యలను ప్రారంభించింది. రష్యా ప్రభావాన్ని ఎదుర్కొనేందుకే ఈ చట్టం అంటూ పోలండ్‌లోని జాతీయవాద ప్రభుత్వం చెబుతుండగా విపక్షాలను పీడించేందుకు ఉద్దేశించిందంటూ విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దీనిపై స్పందించిన ఈయు కొత్త చట్టం ప్రజాస్వామ్య ప్రక్రియలో అనవసర జోక్యాలకు ఆస్కారం ఇస్తుంది. ప్రజాస్వామ్య సూత్రాలను, సమర్ధమైన న్యాయ రక్షణ హక్కులను ఉల్లంఘిస్తుంది అని విమర్శించింది.

ఈ మేరకు పోలండ్‌కు ఆ తర్వాత ఇయు నిబంధనల ప్రకారం వ్యవహరించినట్లు తేలితే భారీ జరిమానా విధించే అవకాశాలు ఉన్నాయి. క్రిమియా స్వాధీన ప్రక్రియపై తమపై ఉక్రెయిన్ దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టేయాలని అంతర్జాతీయ న్యాయస్థానానికి రష్యా సూచించింది. ఆ ఆరోపణలకు ఎలాంటి చట్టబద్ధత లేదని, కనీసం ఆరోపణలకు బలం చేకూర్చే ఆధారాలు వారి వద్ద లేవని నెదర్లాండ్స్‌లో రష్యా రాయబారి ఐసిజెకు వెల్లడించారు. మరోవైపు ఐసిజెలో విచారణ ప్రారంభం కాగానే రష్యా తన దుష్ప్రచారాన్ని ప్రారంభించిందని ఉక్రెయిన్ ప్రతినిధులు వాదించారు. ఈ కేసులో వాదనలు మరో వారంలో ముగియనుండగా తీర్పు వెలువడడానికి మరికొన్ని నెలలు పట్టనుంది.



# రాహుల్ గాంధీని టార్గెట్ చేసిన స్మృతి ఇరానీ

**న్యూఢిల్లీ, జూన్ 9:** ఇటీవల కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ యుఎస్ పర్యటనలో భాగంగా నిర్వహించిన మొహబ్బత్ కీ దుకాన్ కార్యక్రమంలో ప్రస్తుత ముస్లింల పరిస్థితి 80వ దశ కంలో దళి తులను పోలి ఉందని చేసిన వ్యాఖ్యలతో మొదలు, అదేపనిగా బిజెపి ప్రభుత్వాన్ని టార్గెట్ చేస్తూ పర్యటనను కొనసాగిస్తున్నారు. రాహుల్ చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ 'నీ ప్రేమంతా రాజకీయాలు చేయడం మీదే ఉంది తప్ప దేశం మీద కొంచెమైనా లేదు..ఇదేం ప్రేమ' అంటూ ఎద్దేవా చేశారు కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ. ఆమె మాట్లాడుతూ, ప్రేమతత్త్వం గురించి మాట్లాడేటప్పుడు అందులో సిక్కుల హత్యల గురించి మాట్లాడారా? ప్రేమ గురించి మాట్లాడేటప్పుడు మీ హయాంలో జరిగిన రాజస్థాన్ మహిళల కిడ్నాపుల గురించి మాటాడారా? హిందువుల జీవన విధానం అస్తవ్యస్తం చేయడం కూడా మీ ప్రేమలో భాగమేనా? దాని గురించి మాట్లాడరేం? భారత దేశం ఎదుగుదలను సహించలేని వారితో చేతులు కలపడం, మన ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా బయటవారి మద్దతు కోరడం ఇవన్నీ మీ ప్రేమలో భాగమేనా?



నీ దేశంపై కాకుండా కేవలం నీ రాజకీయ ప్రయోజనాల కోసం ఒలకబోసే ప్రేమ..ఇదేమీ ప్రేమ? అంటూ ప్రశ్నించారు. పది రోజుల యుఎస్ పర్యటనలో ఉన్న కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ బిజెపి, ఆర్ఎస్ఎస్‌లను టార్గెట్ చేస్తూ అనేక ప్రశ్నలు లేవనెత్తారు.

# అక్రమ బొగ్గు గని కూలి ముగ్గురి మృతి

## శిథిలాల కింద చిక్కుకున్న కార్మికులు

**రాంచీ, జూన్9:** ఝార్ఖండ్‌లోని ధన్‌బాద్‌లో అక్రమంగా నిర్వహిస్తున్న బొగ్గుగనిలో ప్రమాదం చోటుచేసుకుంది. బొగ్గు గనిలో అక్రమంగా తవ్వకాలు కొనసాగుతుండగా ఒక్కసారిగా కూలిపోయింది. ఈ ఘటనలో కనీసం ముగ్గురు మృతిచెందగా అనేక మంది శిథిలాల కింద



చిక్కుకుని ఉంటారని అదికారులు వెల్లడించారు. భారత్ కోకింగ్‌కోల్ లిమిటెడ్‌లోని భౌరా కాలరీ ప్రాంతంలో చోటుచేసుకోగా సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఈ ఘటనపై సింద్రీ డిఎస్పీ అభిషేక్ కుమా మాట్లాడుతూ సహాయక చర్యలు పూర్తయిన తర్వాతే ఎంతమంది మృతిచెందారు? గాయపడిన వారెందరు అనే వివరాలను చెప్పగలమన్నారు. గనిలోకి అక్రమంగా మైనింగ్ చేపడుతున్నప్పుడు స్థానిక గ్రామస్తులు అనేక మంది పనుల్లో ఉన్నట్లు ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. ఈ ప్రమాదం అనంతరం స్థానికుల సహాయంతో ముగ్గురిని శిథిలాల నుంచి బయటకు తీసుకొచ్చామని, ఆ తర్వాత వారిని ఆసుపత్రికి తరలించగా వారు అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు వెల్లడించినట్లు తెలిపారు. భౌరా పోలీసులు ఆధ్వర్యంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.

# బాలేశ్వర్‌లో మృతదేహాలను పెట్టిన స్కూల్ కూల్చివేత

**బాలేశ్వర్, జూన్ 9:** ఒడిశాలో మూడు రైళ్లు ఢీకొని వందల మంది ప్రాణాలు కోల్పోయిన ఘోర ప్రమాదం బాలేశ్వర్ ప్రజలకు ఇంకా కళ్లముందే కదలాడుతోంది. ఆ ప్రమాదానికి సంబంధించిన వార్తలు వింటేనే వారు ఆందోళనకు గురవుతున్నారు. ఇక ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి మృతదేహాలను బహానగా ప్రభుత్వ పాఠశాలలో భద్రపర్చారు. దీంతో ఇప్పుడు ఆ స్కూల్‌కు వెళ్లేందుకు విద్యార్థులు భయపడుతున్నారు. ఈ క్రమంలోనే అధికారులు ఆ పాఠశాల భవనాన్ని తాజాగా కూల్చేశారు. జూన్ 2న బాలేశ్వర్‌లోని బహానగా రైల్వే స్టేషన్ సమీపంలో మూడు రైళ్లు ఢీకొన్న ఘటన యావత్ దేశాన్ని దిగ్భ్రాంతికి గురిచేసింది. ఈ ప్రమాదం గురించి తెలియగానే బహానగా వాసులు ఘటనా స్థలానికి చేరుకుని ప్రయాణికులను కాపాడేందుకు ప్రయ త్నించారు. ఈ ఘటనలో 288 మంది దుర్మరణం చెందగా, ఈ మృతదేహాలను తొలుత బహానగా హైస్కూల్‌కు తరలించారు. ఈ పాఠశాలను తాత్కాలిక శవాగారంగా మార్చారు. అనంతరం మృతదేహాలను ఇక్కడి నుంచి భువనేశ్వర్ ఆసుపత్రికి తరలించారు. ఆ తర్వాత స్కూల్‌ను శుభ్రం చేశారు. అయితే అనేక మృతదేహాలను ఒకే చోట చూసిన స్థానికులు భయభ్రాంతులకు గురయ్యారు. దీంతో ఆ ప్రదేశానికి వచ్చేందుకు జంకుతున్నారు. ఈ స్కూల్‌ను జూన్ 16న తిరిగి తెరవనున్నారు. అయితే పాఠశాలకు వచ్చేందుకు విద్యార్థులు ధైర్యం చేయట్లేదని, వారి తల్లిదండ్రులు చిన్నారులను పంపించేందుకు నిరాకరిస్తున్నారని స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు ప్రమీలా స్వేన్ తెలిపారు. మరోవైపు 65 యేళ్ల క్రితం నిర్మించిన ఈ పాఠశాల భవనం కూడా దెబ్బతిందని ఆమె అన్నారు. దీంతో ఈ స్కూల్ భవనాన్ని కూల్చాలని పాఠశాల యాజమాన్యం రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది. ఈ నేపథ్యంలోనే బాలాసోర్ జిల్లా కలెక్టర్ దత్తాత్రేయ శిందే గురువారం స్కూల్‌కు వెళ్లి పరిశీలించారు. అనంతరం కూల్చివేతకు అనుమతులు మంజూరు చేశారు. దీంతో ఈ భవనాన్ని శుక్రవారం కూల్చివేశారు. ఈ ప్రదేశంలోనే మరో కొత్త భవనాన్ని నిర్మిస్తామని, అప్పుడు విద్యార్థులు ఎలాంటి భయం లేకుండా వస్తారని స్కూల్ యాజమాన్యం తెలిపింది.




# బాలయ్య అభిమానుల నుంచి వచ్చిన సాంగ్ 'మాస్ మంత్ర' : బి.గోపాల్

మా బాలయ్యబాబు బంగారు కొండ..ఫ్యాన్స్ అంటే బాలయ్యబాబుకి చాలా ఇష్టం.. అభిమానుల మనసులోంచి వచ్చిన పాట మాస్ తంత్ర అని ప్రముఖ దర్శకుడు బి.గోపాల్ అన్నారు.నటసింహ నందమూరి బాలకృష్ణ పుట్టినరోజు (ఈనెల 10) సందర భ్ంగా రూపొందించిన మాస్ మంత్ర స్పెషల్ సాంగ్ లాంచింగ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు. అనంతపురం జగన్ సమర్పణలో రూపొందిన ఈ పాట లాంచింగ్ ఈవెంట్‌లో బ్లాక్‌బస్టర్ దర్శకుడు బి.గోపాల్, గోపీ చంద్ మలినేని, అనిల్ రావిపూడి, నిర్మాత శివలెంక కృష్ణ ప్రసాద్, సాహుగారపాటి, ప్రసన్న



తదితరులు పాల్గొన్నారు. సాంగ్ లాంచ్ ఈవెంట్‌లో దర్శకుడు బి.గోపాల్ మాట్లాడారు.. గ్రేట్ హీరో బాలయ్యకు అడ్వాన్స్ హ్యాపీ బర్త్‌డే అన్నారు.. రామారావుఆరంటే నాకు చాలా అభిమానమని, అలాగే బాలయ్యబాబు అంటే అంత అభిమానం అన్నారు. ఆయనతో తానుచేసిన మొదటి సినిమా లారీడ్రైవర్ అందులో బాలయ్య బాలయ్య ..అనే లిరిక్‌తో పాట ఉండాలని ముందే నిర్ణయించుకున్నానని అన్నారు. బాలయ్య అంటే అంత ఇష్టం అన్నారు. ఏపాత్ర చేసినా బాలయ్య అద్భుతంగా ఉంటారన్నారు. మా బాలయ్య బంగారు కొండ, ఫ్యాన్స్ అంటే ఆయనకు చాలా ఇష్టం అన్నారు. ఈ పాట అద్భుతంగా ఉందన్నారు. బాలయ్యబాబు వ్యక్తిత్వాన్ని అద్భుతంగా చూపించారన్నారు.. అనిల్ రావిపూడి బాలయ్యబాబుతో భగవంత్ కేసరి చేస్తున్నాడని, టైటిల్ అద్భుతంగా ఉందన్నారు. బాలయ్య లుక్ అదరిపోయేలా ఉంటుందన్నారు. కచ్చితంగా ఈసినిమా పెద్ద హిట్ అవుతుందన్నారు. కార్యక్రమంలో దర్శకుడు గోపీచంద్ మలినేని మాట్లాడుతూ, బాలయ్యగారితో వీరసింహా రెడ్డి సినిమా చేసే అదృష్టం దక్కిందన్నారు. ఆయన మనసు బంగారమని, చాలా మంచి మనిషి అని అన్నారు. ఆయన నుంచి చాలా నేర్చుకున్నానని అన్నారు. బాలయ్యగారికి తాను ఒక అభిమానిని అని అన్నారు. దర్శకుడు అనిల్‌రావిపూడి, నిర్మాత శివలెంక కృష్ణప్రసాద్, సాహు గారపాటి, అనంతపురం జగన్ తదితరులుమాట్లాడారు.. మాస్ మంత్ర పాటకు ఈశ్వర్ దత్ సంగీతం అందించారు.. రాంబాబు గోసాల సాహిత్యం అందించారు. కరిముల్లా, చైతు, సబిహ కలిసి ఆలపించారు.

# ముగ్గురు ముద్దుగుమ్మలు ప్రధానపాత్రల్లో 'కార్తీక'



అందాల భామలు కాజల్, రెజీనా, జనని అయ్యర్ ప్రధానపాత్రల్లో నటించిన చిత్రం 'కార్తీక'.. తమిళంలో కరుంగాపియం పేరుతో ఇది తెరకెక్కింది.. డి.కార్తికేయన్ (డీకే) ఈచిత్రానికి దర్శకత్వం వహించారు. వెంకట సాయి ఫిల్మ్స్ పతాకంపై ముత్యాల రామదాసు సమర్పణలో టి.జనార్ధన్ తెలుగు ప్రేక్షకులకు అందిస్తున్నారు.. హారర్ సస్పెన్స్‌థ్రిల్లర్ కథాంశంతో సాగే ఈ చిత్రంలో అయిదుగురు వ్యక్తుల జీవితాలను చూపించే క్రమంలో రెజీనా ఒకసారి లైబ్రరీకి వెళ్లి వందఏళ్ల క్రితం నాటి కాటుక బొట్టు అనే బుక్ చదువుతుంది.. భవిష్యత్‌లో ఏం జరుగుతుందో చెప్పే పుస్తకం అంది.. అందులోని పాత్రల గురించి ఆమె చదువుతుంటే అవి దెయ్యాలుగా మారి ఆమె ముందుకు రావటం ఎంతోథ్రిల్‌ను కల్గిసు ంది.. ఈ నేపథ్యంలో తనకు హాని కల్గించే వ్యక్తులపై దెయ్యంగా మాని పగ తీర్చుకునే పాత్రను కాజల్ పోషించారు.. అలాగే మిగతా కథా నాయికలు రెజీనా, జననీ అయ్యర్ పాత్రలు కూడ ప్రేక్షకులను అలరిస్తాయి. హారర్ సస్పెన్స్ థ్రిల్లర్‌చిత్రాలు తీయటంలో స్పెషలిస్టు అయిన దర్శకుడు కార్తికేయన్ అద్భుతంగా చిత్రాన్ని తీశారు.. అనువాద కార్యక్రమాలు పూర్తి అయ్యాయి.. త్వరలో విడుదలకానున్న ఈచిత్రంలోని ఇతర ప్రధానపాత్రల్లో రైజా విల్సన్ (బిగ్‌బాస్ తమిల్ ఫేం), ఇరానియన్ నటి నోయిరికా నటించా.. ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు.

# షూటింగ్ పూర్తిచేసుకున్న 'రేవ్ పార్టీ'

యువతకు నచ్చేలా వినూత్నమైన సినిమాలను అలరించే ప్రేక్షకుల కోసం ఎంతో వైవిధ్య భరితమైన కొత్త కథతో తెరకెక్కుతున్న తాజా చిత్రం రేవ్‌పార్టీ.. బొనగాని ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై రాజు బొనగాని దర్శకత్వంలో తెరకెక్కుతోంది.. రేవ్‌పార్టీ నేటితో దిగ్విజయంగా షూటింగ్ పూర్తిచేసుకుంది. క్రిష్ సిద్ధపల్లి, రతిక చక్రవర్తి, ఐశ్వర్య గౌడ, సుచంరద ప్రసాద్, తారక్ పొన్నప్ప తదితరులు నటిస్తున్నారు..మైసూర్, ఉడిపి, బెంగళూరు, మంగళూరు తదితర ప్రాంతాల్లో 35 రోజులు ఏకధాటిగా షూటింగ్ జరుపుకుంది.. రేవ్‌పార్టీ సినిమాను



పాన్‌ఇండియా రేంజ్‌లో కన్నడ, తెలుగు, హిందీ, తమిళ, మలయాళ భాషల్లో విడుదల చేస్తున్నారు. క్రిష్ సిద్దిపల్లి హీరోగా, రితిక చక్రవర్తి హీరోయిన్‌గా నటిస్తోంది.. ఐశ్వర్యగౌడ రేవ్‌పార్టీ చిత్రం ద్వారా తెలుగుతెరకు పరిచయం అవుతోంది.. షూటింగ్ పూర్తిచేసుకున్న సందర్భంగా డైరెక్టర్ రాజు బొనగాని మాట్లా డారు.. ఒకే ఒక షెడ్యూల్లఓ దాదాపు 35 రోజుల్లో రేవ్‌పార్టీ సినిమాను పూర్తిచేయటం సంతోషంగా ఉందన్నారు. ఒకే షెడ్యూల్‌లో సినిమా పూర్తి అవ్వటానికి సహకరించిన నటీనటులకు, సాంకేతిక నిపుణులకు ధన్యవాదాలు అన్నారు. ప్రస్తుతం పోస్ట్‌ప్రొడక్షన్ పనులు జరుగున్నట్టు దర్శకుడు రాజు బొనగాని తెలిపారు. రేవ్ పార్టీలు ఎలా జరుగుతాయని. ఆ రేవ్ పార్టీల వెనుక ఎవరెవరు ఉంటారు.. వాటి వల్ల యువతకు జరిగే నష్టం ఏంటన్నది ఈచిత్రంలో స్పష్టంగా చూపించినట్టు తెలిపారు. యువతకు,ప్రేక్షకులకు కచ్చితంగా నచ్చుతుందని అన్నారు.. ఆగస్టులో చిత్రాన్ని విడుదల చేయటానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.

# సూపర్‌స్టార్ స్టైలిష్ లుక్స్ వైరల్



సూపర్‌స్టార్ మహేష్‌బాబు.. తాజాగా త్రివిక్రమ్ దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం షూటింగ్ దశలో ఉంది.. దీని తర్వాత ఆయన రాజమౌళి దర్శకత్వంలో పాన్ ఇండియా మూవీ ఌచేయబో తున్నారు. అంతేకాకుండా ఈసినిమాతో ఆయన హాలీవుడ్ దృష్టిని కూడ ఆకర్షించ టానికి రాజమౌళి ఓ ప్రయత్నమేచేస్తున్నారు. ఈచిత్రం వరల్డ్ అడ్వంచర్ ట్రావెలర్‌గా ఉండబోతుందని తెలి సింది..మహేష్‌బాబు ఓ వైపు సినిమాలుచేస్తూనే మరోవైపు కమర్షియ ల్ యాడ్స్‌లోఅడపాదడపా కన్పిస్తున్నారు.. ఈ యాడ్స్ కోసం ఎప్పటికపుడు సరికొత్త లుక్స్‌లో సూపర్ స్టార్ అలరిస్తూనే ఉన్నారు. తాజాగా సూపర్ స్టార్ మహేష్‌బాబు ట్విట్టర్‌లో సరికొత్త లుక్స్‌లో ఫొటోలను పంచు కున్నారు. ఈ ఫొటోలు ఇపుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.. సూపర్‌స్టార్ అభిమా నులకు అయితే పండగే అయ్యింది.. ఈఫొటోలను ట్రెండ్ చేస్తున్నారు. ఇలాంటి స్టైలిష్ లుక్స్ కేవలం సూపర్ స్టార్‌కు మాత్రమే సాధ్యమని అభిమానులు కామెంట్లు చేస్తున్నారు.



# బాలీవుడ్‌లో బ్యూటీ పాగా!

సౌత్‌స్టార్ బ్యూటీ సమంత రూత్‌ప్రభు.. తాజాగా బాలీవుడ్‌పై ఫోకస్ పట్టినట్టు తెలుస్తోంది.. ఇదిలా ఉండగా ఆమె ప్రస్తుతం తెలుగులోఖుషి సినిమాచేస్తున్న సంగతి విదితమే.. హిందీ, ఇంగ్లీషుసినిమాలు చేస్తూ వస్తోంది. ప్రస్తుతం రాజ్ అండ్ డీకే దర్శకత్వంలో 'సిటాడెల్' వెబ్‌సిరీస్‌లో నటిస్తోంది.. త్వరలో ఈ వెబ్‌సిరీస్ ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. ఈ సిరీస్ తర్వాత సమంత పలు పాన్‌ఇండియా రేంజ్ సిరీస్‌ల్లో నటించేందుకు ఆసక్తి చూపినట్టు తెలిసింది. ఇప్పటికే ఒకటి రెండు కమిట్ అయ్యిందనే టాక్ విన్పిస్తోంది.. ఇదిలా ఉండగా బాలీవుడ్‌లో ఆమెతో సినిమాలు, వెబ్‌సిరీస్‌లు చేసేందుకు మేకర్స్ తీవ్రంగా ప్రయత్నాలు చేస్తున్నారని సమాచారం.. తనకు ఉన్న డిమాండ్‌కు తగ్గట్టుగా హీరోయిన్ సమంత భారీగానే పారితోషికం డిమాండ్ చేస్తుందని తెలిసింది.. ప్రస్తుతం ఒక్కో పాన్‌ఇండియా ప్రాజెక్టుకు ఏకంగా రూ.10 కోట్లు డిమాండ్ చేస్తున్నందని అనధికారిక సమాచారంగా ఉంది.. ప్రస్తుతం విజయ్ దేవరకొండతో చేస్తున్న ఖుషి మూవీ విజయం సాధించినట్లయితే ఆమె క్రేజ్, డిమాండ్ మరింత పెరగటం ఖాయం అనే వ్యాఖ్యలు విన్పిస్తున్నాయి.

# మరో వివాదానికి దారితీసిన వైనం!



తాజాగా మరో సెలబ్రిటీ కపుల్ ఓ పవిత్రస్థలంలో చేసిన పని ఇపుడు తీవ్ర విమర్శలకు దారితీసింది.. గదర్2 మూవీ నటీనటులు అమీషా పటేల్, సన్నీడియోల్ ఇటీవల గురుద్వా ర్‌కు వెళ్లారు.. మూవీ షూటింగ్ లోభాగంగా యూనిట్ అక్కడకు చేరుకున్నారు. ఆ సమయంలో హీరో హీరోయిన్ల మధ్య కౌగిలింతలు, లిప్‌లాక్ సన్నివేశాలు చిత్రీకరించారు.. దీనికి సంబంధించిన వీడియోలు ఇపుడు సోషల్‌మీడియాలో వైరల్‌గామారాయి.. దీంతో సోషల్ మీడియాలో పలు విమర్శ లు వ్యక్తమవుతున్నాయి. సిక్కులు తీవ్ర విమర్శలు చేస్తున్నారు.. తమ పవిత్ర ప్రదేశంలో ఇలాంటి సీన్లు ఎలా తీస్తారని వారు ఫైర్ అవుతున్నారు. ఈ ఘటనపై గురుద్వారా మేనేజర్ సత్బీర్‌సింగ్ , సెక్రటరీ శివ కన్వర్ సింగ్ సంధుస్పందించారు.. అమీషా పటేల్, సన్నీడియోల్‌పై కొన్ని సన్ని వేశాలు చిత్రీకరిస్తామని యూనిట్ తమను కోరిందని, అయితే మూవీ షూటింగ్ చేసేటపుడు ఎలాంటి దురద్దేశ పూర్వక సన్నివేశాలు తీయటం లేదని వారుచెప్పారని అన్నారు. భైసాఖి పండుగ ప్రాముఖ్యత దృష్ట్యా కొన్ని సన్నివేశాలు తెరకెక్కిస్తామని చెప్పారు అయితే ఇపుడు ఇలాంటి సన్ని వేశాలు తీయటమేంటని ఆయన మండిపడ్డారు. శిరోమణి గురుద్వార్ పర్బంధక్ కమిటీ కార్యదర్శి గురుచరణ్ సింగ్‌గ్రేవాల్ కూడ ఈ విషయంపై స్పందించారు. గురుద్వారలో నమస్కరించే దృశ్యాన్ని చిత్రీకరిస్తామని యూనిట్ చెప్పిందన్నారు. కానీ ఆ తర్వాత రొమాంటిక్ సన్నివేశాలు చిత్రీకరించటం తమకు తెలీదన్నారు. ఇది కరెక్ట్ కాదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు దర్శకుడు,నటీనటులపై చర్యలు తీసుకుంటామన్నారు.

# సెల్‌ఫోన్ కథ ఆధారంగా 'మాయా పేటిక'

విరాజ్ అశ్విన్, పాయల్‌రాజ్‌పుత్, సిమ్రత్‌కౌర్, రజత్ రాఘవ్ ప్రధానపాత్రల్లో నటించిన చిత్రం 'మాయాపేటిక' రమేష్ రాపర్తి దర్శకత్వంలో జస్ ఆర్డినరీ ఎంటర్‌టైన్‌మెంట్స్ ఎల్‌ఎల్‌పి బ్యానర్‌పై మాగుంట శరత్‌చంద్రారెడ్డి, తారక్‌నాథ్ బొమ్మిరెడ్డి ఈచిత్రాన్ని నిర్మించారు.. ఈచిత్రాన్ని జూన్30న విడుదల చేస్తున్నారు.. ఈసినిమా రిలీజ్ డేట్‌ను స్టార్‌హీరోయిన్ కీర్తిసురేష్ రివీల్ చేశారు.. ఈసందర్భంగా దర్శకుడు రమేష్ రాపర్తిమాట్లాడారు. మాయా పేటిక సినిమా రిలీజ్ డేట్‌ను



రివీల్ చేసి సపోర్ట్ అందించిన స్టార్‌హీరోయిన్ కీర్తిసురేష్‌గారికి థంక్స్ అన్నారు. ఓ సెల్‌ఫోన్ కథ ఆధారంగా రూపొందిన చిత్రమన్నారు. సాధారణంగా మన సెల్‌ఫోన్‌లో ఏయే ఫీచర్లు ఉన్నాయో ఈసినిమాలోనూ మంచి విజువల్స్, మంచి సాంగ్స్, మంచి కామెడీ ఉన్నాయన్నారు. ఫుల్ ప్యాకేజీలా అన్ని కమర్షియల్ ఎలిమెంట్స్ సినిమా అన్నారు. జూన్ 30న సినిమాను రిలీజ్ చేస్తున్నా మని అన్నారు. ఆడియెన్స్‌కు సినిమా తప్పకుండా నచ్చుతుందన్నారు.. నిర్మాతలు మాగుంట శరత్ చంద్రారెడ్డి, తారకనాథ్ కొమ్మిశెట్టి మాట్లాడుతూ, రొటీన్‌కు భిన్నంగా ఈచిత్రం ఉంటుంద న్నారు. కరోనా సమయంలో థ్యాంక్ యూ బ్రదర్ చిత్రం ద్వారా కొత్త కథను, కొత్తసినిమా ను మీ ముందుకు తీసుకొచ్చామని, అపుడు సినిమాను ఆదరించి ప్రేక్షకులకుఓ ధైర్యానిచ్చారన్నారు. అదే నమ్మకంతో ఇపుడు మాయా పేటికను నిర్మించామన్నారు. ఓ సెల్‌ఫోన్ కథ ఆధారంగా తెరకెక్కించిన చిత్రమన్నారు. ఇప్పటికే రిలీజ్ అయిన పాటలు, టీజర్‌కు మంచి స్పందన వచ్చిందన్నారు. జూన్ 30న ఈచిత్రాన్ని గ్రాండ్‌గా విడుదల చేస్తున్నామని తెలిపారు.



# 'ఐక్యా'కు అనూహ్య స్పందన

సాయిచరణ్,పల్లవి జంటగా నటించిన చిత్రం 'ఐక్యా'.. జిఎల్‌బి శ్రీనివాస్ దర్శకత్వం వహించారు. కెఎల్‌పి మూవీస్ పతాకంపై కాయగూరల లక్ష్మీపతి నిర్మించారు.. ఇటీవల విడుదలైన ఈచిత్రం విజయవంతంగా రెండోవారం పూర్తిచేసుకుంది. ఈసందర్భంగా సక్సెస్‌మీట్ నిర్వహించారు. అంతే కాకుండా నటసింహ నందమూరి బాలకృష్ణ పుట్టినరోజు వేడుక కూడ జరిపారు. నిర్మాత మాట్లాడుతూ, సరైన థియేటర్లు దొరుకుతాయో లేదో అన్న డైలామాలో ఉన్నామని, బాలకృష్ణగారు ట్రైలర్‌ను విడుదల చేశాక మా సినిమాకు క్రేజ్ పెరిగిందన్నారు. 99 థియేటర్లు దొరికాయని అన్నారు. సినిమా కథ జనాలకు బాగా కనెక్ట్ అయ్యిందన్నారు.. రెండోవారం కూడ సక్సెస్‌ఫుల్‌గా నడుస్తోందన్నారు..



ఇదంతా బాలయ్యగారి వల్లే సాధ్యమైందన్నారు. త్వరలోనందమూరి ఫ్యామిలీ హీరోలతో ఓ సినిమా చేస్తానని అన్నారు. మా సినిమాకు సహకరించిన బాలయ్యగారికి, ప్రసన్నకుమార్‌గార్లకు కృతజ్ఞతలు అన్నారు.. తమ రెండో సినిమా విశేషాలు త్వరలో తెలియజేస్తానని అన్నారు. కార్యక్రమలో ప్రసన్న కుమార్ మాట్లాడుతూ, చిన్న సినిమా సక్సెస్ అయితే ఇండస్ట్రీ బాగుంటుందన్నారు. లక్ష్మీపతి లాంటి నిర్మాతలు వస్తారని అన్నారు. ఆయనకు సినిమా అంటే చాలా ఇష్టం అన్నారు. ఈసినిమా సక్సెస్‌తో మరిన్ని సినిమాలు ప్లాన్ చేస్తున్నారని అన్నారు.. బాలయ్యగారు ఈసినిమాకు ఇచ్చిన సపోర్ట్ మరవలేని దని అన్నారు. డిఓపి సురేందర్‌రెడ్డి, అనంతపురం జగన్, యూనిట్ సభ్యులు పాల్గొన్నారు.

# 'తలకోన' షూటింగ్ కంప్లీట్

అక్షర క్రియేషన్ పతాకంపై , స్వప్న శ్రీధర్‌రెడ్డి సమర్పణలో దేవర శ్రీధర్‌రెడ్డి (చేవెళ్ల) నిర్మాతగా, నగేష్ నారదాసి దర్శకుడిగా, అప్సరరాణి ప్రధానపాత్రలో రూపొందిన సస్పెన్స్‌థ్రిల్లర్ తలకోన.. ఈ చిత్రం ఇటీవలే తలకోనలో షూటింగ్ పూర్తిచేసుకుని, ప్రస్తుతం పోస్ట్‌ప్రొడక్షన్ పనుల్లో ఉంటూ డబ్బింగ్ శరవేగంగా జరుగుతోంది. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో దర్శకుడు నగేష్ నారదాసి మాట్లాడారు.. క్రైమ్ థ్రిల్లర్ నేపథ్యంలో సాగే ఈ కథాంశం మొత్తం ఫారెస్ట్ బ్యాక్‌డ్రాప్‌లో ఉండబోతోందని అన్నారు. అయతే ఫారెస్ట్ అనగానే కేవలం ప్రకృతి అందాలే కాదు.. అందులో ఇంకో కోణం కూడ ఉంటుందని తెలిపారు. అదేవిధంగా పాలిటిక్స్‌ను కూడ మిక్స్ చేసి



చూపించటం జరిగిందని అన్నారు. అంతేకాకుండా ప్రకృతికి విరుద్ధంగా వెళితే జరిగే పరిణామాలు కూడ తెలిపే ప్రయత్నాలు చేశామన్నారు. మెయిన్ కథాంశం ఏంటంటే.. తలకోన ఫారెస్ట్‌లోకి హీరోయిన్ కొంతమంది స్నేహితులతో కలిసి వెళ్తుంది.. ఎంత మంది వెళ్లారు ఎంతమంది తిరిగొచ్చారు. అనేది ప్రధానాంశంగా హీరోయిన్ ఓరియెంటెండ్ సినిమాగా రూపందిస్తున్నామని తెలిపారు. అందుకు తగ్గ టీంను, టెక్నికల్ టీంను కూడ సినిమాకు తీసుకోవటం జరిగిందన్నారు. అంతేకాకుండా కంప్లీట్‌గా ఫ్యామిలీ ఎంటర్‌టైన్‌మెంట్‌గా ఈసినిమా రాబోతోందని తెలిపారు. నిర్మాత దేవర శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ, మొదటిసారి సినిమా పరిశ్రమలోకి అడుగుపెట్టానని అన్నారు. మంచి స్టోరీ కుదిరిందని, షూటింగ్ తలకోనలో అద్భుతంగా జరిగిందన్నారు.. అప్సరరాణి యాక్షన్ సన్నివేశాలు అద్భుతంగా ఉంటాయన్నారు. ఈ సినిమా తప్పక విజయం సాధిస్తుందని అన్నారు.కార్యక్రమంలో అప్సర రాణి మాట్లాడుతూ మంచి స్క్రిప్టుకు నేను ఫ్యాన్‌ని అని అన్నారు. అదే ఇపుడు తలకోన చేయాటానికి కారణమని అన్నారు. ఈచిత్రం మంచి విజయంతోపాటు పేరును తీసుకొస్తుందని ఆశిస్తున్నానని అన్నారు.

## ఏపీఆర్‌జేసీ ఫలితాల్లో విజ్ఞాన్ విద్యార్థికి రాష్ట్రస్థాయి ర్యాంకు



పాతపట్నం, జూన్ 9 ప్రభాతవార్త

గురువారం విడుదలైన ఏపీఆర్‌జేసీ ఫలితాల్లో పాతపట్నం విజ్ఞాన్ స్కూల్ విద్యార్థి కె.వెంకటసాయి ఇంటర్మీడియెట్ బైపీసీ గ్రూప్ రాష్ట్రస్థాయి 54వ ర్యాంకు సాధించి సత్తా చాటాడు. ఈ విద్యార్థి ఓపెన్ కేటగిరిలో ఎంపికైనట్లు ఈ నెల 13న గుంటూరులో జరగనున్న కౌన్సిలింగ్‌కు హాజరు కానున్నట్లు ప్రిన్సిపాల్ శ్రీధర్ పట్నాయక్ మీడియాకు తెలిపారు. అలాగే రాష్ట్రస్థాయి 54వర్యాంకు సాధించిన విద్యార్థికి ప్రిన్సిపాల్ శ్రీధర్‌పట్నాయక్, కరస్పాండెంట్ గంగాధర్, ఇతర ఉపాధ్యాయసిబ్బంది అభినందనలు తెలిపారు. కరస్పాండెంట్ గంగాధర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వందలోపు ర్యాంకులు సాధించడం గత 23 సంవత్సరాలుగా ఆనవాయితీగా వస్తుందని ఆయన తెలిపారు. అంతే కాకుండా ప్రతి సంవత్సరం ఏపీఆర్‌జేసీ నందు 10నుంచి 15మంది వరకు ఉచితంగా ఎంపిక అవుతున్నట్లు తెలిపారు.

## శ్రీనీలమణి దుర్గ అమ్మవారిని దర్శించుకున్న ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి

పాతపట్నం, జూన్ 9 ప్రభాతవార్త



ఉత్కళాంధ్రుల ఆరాధ్య దైవం, పాతపట్నంలో వెలసియున్న నశ్రీనీలమణి దుర్గ అమ్మవారిని శుక్రవారం ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి గేదెల తుషారావు కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ మర్యాదలతో అధికారులు, అర్చకులు పూర్ణకుంభంతో వారికి స్వాగతం పలికారు. అమ్మవారికి కుటుంబ సభ్యులతో కలిసి విశేష పూజలు చేసిన అనంతరం అద్దాల మండపాన్ని వారు సందర్శించారు. అర్చకులు ఆశీర్వచనాలు అందించి అమ్మవారి విశిష్టత గూర్చి వివరించారు. ఆలయ చైర్మన్ నూలు ఈశ్వరరావు, ఎంపీటీసీ కొండాల ఎరకయ్య ఆయనకు దుశ్శాలువతో సత్కరించి,అమ్మ చిత్రపటాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సుప్రీంకోర్టు న్యాయవాది రాజగోపాల్, పాతపట్నం ఎజీపీ గేదెల సూర్యం, ఆలయ ఈఓ టి.వాసుదేవరావు, చైర్మన్ నూలు ఈశ్వరరావు, అర్చకులు గానుగుల సంతోష్‌కుమార్, రాయల శ్రీనివాసరావు, ఆలయ సిబ్బంది కోడి సుదర్శనరావు, ఎస్సై మహమ్మద్ యాసీన్ తదితరులు ఉన్నారు.

## సమాజంలో చేసిన సేవలు గుర్తింపునిస్తాయి

ఆమదాలవలస, జూన్ 9 ప్రభాతవార్త



సమాజంలో నాయకులకు చేసిన సేవలు గుర్తింపునిస్తాయని జిల్లా టీడీపీ పార్లమెంటరీ అధ్యక్షులు, ఆమదాలవలస మాజీ శాసనసభ్యురాలు కూన రవికుమార్ అన్నారు. శుక్రవారం ఆమదాలవలస మండలం అక్కులపేట గ్రామంలో మాజీ పార్లమెంట్ సభ్యులు స్వర్గీయ బొడ్డేపల్లి రాజగోపాలరావు శతజయంతి ఉత్సవాల సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో ఏ వ్యక్తికైనా చేసిన సేవలు గుర్తింపునిస్తాయని జిల్లా పార్లమెంట్ సభ్యుడిగా స్వర్గీయ బొడ్డేపల్లి రాజగోపాలరావు తన పదవీకాలంలో అనేక ప్రజాహిత కార్యక్రమాలు చేపట్టి ప్రజలగుండెల్లో చిరస్థాయిగా స్థానం సంపాదించారని ఆయన సేవలను కొనియాడారు. సహకార రంగంలో చక్కెర కర్మాగారం స్థాపన, రాగోలు ఆమదాలవలస ప్రాంతాల్లో రైతు సంక్షేమం కోసం పరిశోధన కేంద్రాలు స్థాపనలతో పాటు మరెన్నో అభివృద్ధి పనులు జిల్లాకు అందించిన ఘనత బొడ్డేపల్లి రాజగోపాలరావు అని ఆయనను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బొడ్డేపల్లి సత్యవతి, మాజీ ఎమ్మెల్సీ పీరుకట్ల విశ్వప్రసాద్, శ్రీనివాసాచార్యులుపేట సర్పంచ్ బొడ్డేపల్లి గౌరీపతిరావు, కట్యాచార్యులపేట ఎంపీటీసీ ప్రతినిధి బొడ్డేపల్లి లక్ష్మీనారాయణలతో పాటు టీడీపీ నాయకులు, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తమ్మినేని గీతావిద్యాసాగర్, మొదలవలస రమేష్, ఎండ అప్పలనాయుడు, బొడ్డేపల్లి మల్లేశ్వరరావు, బి.చిరంజీవి, బి.గోవిందరావు, బి.వి.రమణమూర్తిలతో పాటు టీడీపీ శ్రేణులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## స్టేట్ ఫస్ట్ ర్యాంకర్ అచ్యుత్‌ను అభినందించిన అధ్యాపక బృందం

నరసన్నపేట, జూన్ 9 ప్రభాతవార్త



ఏపీఆర్ డిగ్రీ కళాశాల ప్రవేశపరీక్ష ఫలితాల్లో స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించిన కింజరాపు అచ్యుతరావును సంపత్‌సాయి జూనియర్ కళాశాల అధ్యాపక బృందం ఘనంగా సత్కరించారు. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల డైరెక్టర్ గణపతిరావు మాట్లాడుతూ హెచ్ఈసీ విభాగంలో ఇంటర్మీడియెట్ ఫలితాల్లో 890 మార్కులు సాధించాడని వివరించారు. నేడు జరిగిన ఏపీఆర్డీసీ పరీక్షలలో 150 మార్కులకు గాను 119 మార్కులు సాధించి రాష్ట్రంలోనే ఫస్ట్‌ర్యాంక్ సాధించడం, అంతే కాకుండా తమ కళాశాల విద్యార్థి ఉత్తమ ఫలితాలలు సాధించడం తమకెంతో ఆనందాన్ని కలిగించిందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

## మర్రిపాడు ఫీల్డ్ అసిస్టెంట్ సస్పెండ్...

### నౌపడ ఫీల్డ్ అసిస్టెంట్‌లకు షోకాజ్ నోటీసులు

సంతబొమ్మాళి, జూన్ 9 ప్రభాతవార్త



మండలం మర్రిపాడు, నౌపడ పంచాయతీల పరిధిలో పనిచేస్తున్న ఉపాధిహామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్‌లకు సోకాజ్ నోటీసులు ఇచ్చామని ఎంపీడీఓ ప్రేమలీల, ఎపిఓ వాసునాయుడు శుక్రవారం తెలిపారు. మర్రిపాడు ఫీల్డ్ అసిస్టెంట్ గున్న సుదర్శనరావును సస్పెండ్ చేశామని, నౌపడ ఫీల్డ్ అసిస్టెంట్‌లు నీలాపు ప్రసాద్‌రెడ్డి, రామారావు అక్రమాలపై వేతనదారులు చేసిన ఫిర్యాదు మేరకు డ్వామా ఏపీడీ మురళీకృష్ణ దర్యాప్తు జరిపి వాటిలో కొన్ని రుజువైనందున డ్వామా పీడీ ఆదేశాల మేరకు ముందుగా షోకాజ్ నోటీసులు ఇచ్చామని వారు తెలిపారు. పనికి రాని వారికి బినామీ మస్టర్లు వేయడం, అలాగే చనిపోయిన వారు పేర్లు మస్టర్లు నమోదు చేయడం తదితర అభియోగాలు రుజువైనందున నోటీసులు ఇచ్చామని ఈ నోటీసులకు వారు ఇచ్చిన సమాధానం బట్టి చట్టరీత్యా తదుపరి చర్యలు ఉన్నతాధికారులు తీసుకుంటారని వారు వెల్లడించారు.

## నౌపడలో గాలి వాన భీభత్సం



సంతబొమ్మాళి, జూన్ 9 ప్రభాతవార్త

నౌపడ గ్రామంలో శుక్రవారం సాయంత్రం గాలివాన వడగళ్లతో భీభత్సం సృష్టించింది. ఈదురుగాలులు వీయడంతో ఇల్లు, దుఖాణాలపై రేకులు ఎగిరిపోయాయి. ఇందిరాకాలనీలో ఏదూరు అప్పలస్వామి ఇంటివెనుక రేకులశాలపై తాటిచెట్టు పడి ధ్వంసం నాశనం అయ్యింది. ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద ఉన్న కూర్మాపు బాలకృష్ణ బడ్డీ వీచిన గాలికి తిరగబడింది. అలాగే పలుచోట్ల చెట్లు, విద్యుత్ స్తంభాలు నేలకూలి విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది.

## గార గ్రంథాలయంలో పోటీ పరీక్షలు

గార, జూన్ 9 ప్రభాతవార్త

గార శాఖా గ్రంథాలయంలో సమ్మర్ క్యాంపులో భాగంగా శుక్రవారం 6, 7, 8 తరగతి విద్యార్థులకు జనరల్ నాలెడ్జ్, కరెంట్ ఎఫైర్స్‌పై పోటీపరీక్షలు గార గ్రంథాలయ అధికారి ఎస్.రామకృష్ణ నిర్వహించారు. ఈ పరీక్షలో విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించడం నేరం

గార, జూన్ 9 ప్రభాతవార్త

బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే చర్యలు తప్పవని గార ఎస్సై ఎన్.కామేశ్వరరావు అన్నారు. శ్రీకూర్మం జంక్షన్‌లో బహిరంగంగా మద్యం సేవించిన వారిని పట్టుకుని కౌన్సిలింగ్ నిర్వహించారు. ఇంకెప్పుడు బహిరంగంగా మద్యం సేవించడం గాని, మద్యం సేవించి వాహనాలు నడిపితే వాహనాలను సీజ్ చేస్తామని తెలిపారు.

## బదిలీపై వెళ్లిన ఎంపీడీఓకు సన్మానం



నందిగాం, జూన్ 9 ప్రభాతవార్త

నందిగాం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓగా పని చేస్తూ టెక్కలి బదిలీపై వెళ్లిన హెచ్‌వి రమణమూర్తిని స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ నడుపూరు శ్రీరామ్మూర్తి మాట్లాడుతూ ప్రతి ఒక్క ఉద్యోగి తన పదవీకాలంలో చేసిన సేవలే వారికి గుర్తింపునిస్తాయని అన్నారు. ఈ సందర్భంగా స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో 20 సంవత్సరాలు పాటు అటెండర్‌గా పని చేసిన గాయత్రిని మండల పరిషత్ సిబ్బంది పంచాయతీ కార్యదర్శులు సన్మానించారు. అలాగే నూతనంగా ఎంపీడీఓగా బాధ్యతలు స్వీకరించిన శివప్రసాద్‌ను, ఏఓగా బాధ్యతలు స్వీకరించిన ధనలక్ష్మిని, మండల కోఆర్డినేటర్‌గా బాధ్యతలు స్వీకరించిన పేరాడ ఆనందరావును స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ పద్మావతి, పిఎసిఎస్ అధ్యక్షులు కురమాన బాలకృష్ణారావు, ఈఓఆర్‌డి రాజారావు, ఎంఈఓ నరసింహులు, ఎపిఓ నాగరాజు, నందిగాం ఎంపీటీసీ అంబోడి విష్ణు, మండల పరిషత్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## 'మావారు మాస్టారు' జూన్ 12న ప్రారంభం

సరుబుజ్జిలి, జూన్ 9 ప్రభాతవార్త

చదువుపై ఇష్టంతో నలుగురికి బోధించే టీచర్నే పెళ్లాడాలని కలలు కనే ఓ అమ్మాయి, తన కొడుకు నలుగురికీ బతకడం నేర్పించే బడి పంతులని గర్వపడే ఓ తల్లి వారిద్దరి అంచనాలకు అందని ఉద్యోగం చేస్తూ వేదన చెందే వ్యక్తి జీవితంతో ముడిపడిన కథతో సాగే దారావాహిక ప్రేక్షకులకు తమ స్కూల్ డేస్‌ను గుర్తు చేస్తూ మనసుకి హత్తుకునే కథనంతో సాగే మావారు మాస్టారు సోమవారం నుంచి శనివారం ప్రతిరోజు 7.30 గంటలకు జూన్ 12న జీతెలుగులో ప్రసారం కానున్నదని మీడియా ప్రతినిధి తెలిపారు. శ్రీవిద్యగా సంగీత, కళ్యాణ్‌కుమార్ పార్వతిగా మీనాకుమారి, పృద్వీరాజ్ నటిస్తున్నారన్నారు.

## అన్ని దానాల్లోకి నేత్రదానం మిన్న

ఆమదాలవలస, జూన్ 9 ప్రభాతవార్త



మరణానంతరం మట్టిలో కలిసిపోయే నేత్రాలను దానం చేయడం ప్రతిఒక్కరూ బాధ్యతగా భావించాలని రెడ్‌క్రాస్ చైర్మన్ పి.జగన్మోహనరావు పిలుపునిచ్చారు. స్వచ్ఛందంగా నేత్రదానానికి ముందకు రావాలని కోరారు. ఈ నేపథ్యంలో మరణానంతరం నేత్రదానం చేసేందుకు రోటేరియన్ జె.కె.వెంకుబాబు, మాజీ ఎంపీపీ బి.గోవిందగోపాల్, సిటిజన్ ఫోరం, ప్రధాన కార్యదర్శి బి.మోహనరావు, పివికె.రాజు, మరణానంతరం తమ నేత్రాలను దానం చేసేందుకు స్వచ్ఛందంగా ముందుకొచ్చి ఇందుకు సంబంధించిన పత్రాలను రెడ్‌క్రాస్ చైర్మన్ పి.జగన్మోహన్‌రావుకు అందజేశారు. తమ మిత్రులు పి.వి.కె.రాజు జన్మదినం సందర్భంగా ఈ మంచి నిర్ణయాన్ని తీసుకోవడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరూ ఇదే స్ఫూర్తితో స్వచ్ఛంద నేత్రదానానికి ముందుకొచ్చి మరో పది మందికి ఈ లోకాని చూసే అవకాశం కల్పించాలని వారు కోరారు. కార్యక్రమంలో పెంకి చైతన్యకుమార్, రెడ్‌క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే వైసీపీ సర్కార్‌తోనే సాధ్యం

### వైసీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తమ్మినేని వెంకట చిరంజీవి నాగ్



ఆముదాలవలస, జూన్ 9 ప్రభాతవార్త

ఇచ్చిన మాటకు కట్టుబడి, ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రతి హామీని తూచా తప్పకుండా అమలు పరిచిన ఖ్యాతిని దక్కించుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ధన్యుడని వైసీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తమ్మినేని వెంకట చిరంజీవినాగ్ పేర్కొన్నారు. శుక్రవారం ఆమదాలవలస మండలం చిట్టివలస గ్రామంలో నిర్వహించిన జగనన్న మాట.. నాని అన్న బాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఆ గ్రామ మహిళలు ప్రజలతో మమేకమై ఇష్టగోష్టిగా మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ సర్కార్ హయాంలో అన్ని వర్గాల ప్రజానీకం సుఖసంతోషాలతో ఉన్నారన్నారు. 23 ఏళ్ల సుధీర్ఘ సేవలు అందించిన కాంట్రాక్ట్ ఉద్యోగుల సేవలను క్రమబద్ధీకరించిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. సిపిఎస్ రద్దుతో జిపిఎస్ అనే సరికొత్త పెన్షన్ విధానం రూపకల్పన ద్వారా ఉద్యోగుల మనస్సులను గెలిచారన్నారు. కరోనా కష్టకాలంలోనూ ప్రజలసంక్షేమమే లక్ష్యంగా పాలన సాగించిన మనసున్న ముఖ్యమంత్రిని వచ్చే ఎన్నికల్లో అఖండ విజయం అందించాలని పిలుపునిచ్చారు. ప్రతిపక్ష నేత హోదాలో పాదయాత్ర సమయంలో అన్ని వర్గాలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్నారన్నారు. ముఖ్యంగా అక్క చెల్లెమ్మలకు ఇచ్చిన హామీలను నెరవేర్చుతున్నారన్నారు. ఎన్నికల సమయానికి ఉన్న డ్వాక్రా రుణాలను నాలుగు విడతలుగా మాఫీ చేస్తామని చెప్పి మూడు విడతలుగా నిధులను మంజూరు చేశారన్నారు. వేల కోట్ల రూపాయలను నేరుగా ప్రజల ఖాతాల్లో జగన్ ప్రభుత్వం జమ చేయడం చరిత్రాత్మకమన్నారు. స్థానిక నాయకులు బమ్మిడి అచ్యుత్, శ్యామలరావు, గురుగుబెల్లి నీలారావు, తాండ్ర ధనుంజయ్, బెండి జయరాం, ఎపిఎం కూర్మారావు, తదితర వైఎస్సార్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం


### పలాస పిఎసిఎస్ అధ్యక్షులు చిట్టిబాబు

పలాస, జూన్ 9 ప్రభాతవార్త



పలాస పిఎసిఎస్ ద్వారా శుక్ర వారం పిఎసి ఎస్ కార్యాలయం నందు షెడ్యూల్ కులా లకు, ఇతరులకు రుణాలు అందించారు. పలాస పిఎసిఎస్ అధ్యక్షులు పైల చిట్టిబాబు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. రుణాలు పొందిన వారిలో ఎస్‌టి అదర్స్ స్కీం ద్వారా శాప మన్మధరావు (మున్సిపాలిటీ) రూ.5లక్షలు, జడ్డే పాపారావు (మామిడిపల్లి) రూ.3లక్షలు, మల్లా నాగభూషణరావు (మున్సిపాలిటీ) రూ.5లక్షలు, సవర సురంగి (లోత్తూరు) రూ.5లక్షలు పిఎసిఎస్ అధ్యక్షులు పైల చిట్టిబాబు చేతుల మీదుగా రుణాలు మంజూరు చేసి చెక్కులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీఈఓ శ్రీనివాసరావు, డిసిసిబి బ్యాంక్ మేనేజర్ డి.కృష్ణారావు, సూపర్‌వైజర్ ఎర్రయ్య, బొడ్డపాడు ఎంపీటీసీ మద్దిల పాపారావు, కేదారిపురం సర్పంచ్ ధనుంజయ్, బొడ్డపాడు ఉపసర్పంచ్ మురళీ, లంబాడ మోహనరావు, పిఎసిఎస్ కార్యాలయ సిబ్బంది శ్రీనివాసరావు, విజయ్‌లు పాల్గొన్నారు.

## గ్రోమోర్ కేంద్రంలో వరి విత్తనాల నమూనాలు సేకరించిన వ్యవసాయాధికారి



కొత్తూరు, జూన్ 9 ప్రభాతవార్త

మండల కేంద్రమైన కొత్తూరులోని గ్రోమోర్ కేంద్రంలో వరి విత్తనాల నమూనాలు సేకరించినట్లు కొత్తూరు మండల వ్యవసాయాధికారి ఎన్.శ్రీనివాసరావు స్థానిక విలేకర్లకు వెల్లడించారు. ఈ మేరకు ఆయన నూజివీడు సీడ్స్, జైగణేష్ సీడ్స్ కంపెనీలకు సంబంధించిన సంపద హైబ్రీడ్ నమూనాలు సేకరించడం జరిగిందన్నారు. అలాగే సేకరించిన నమూనాలు తాడేపల్లిగూడెంలోని రీజినల్ కోడింగ్ సెంటర్‌కి పంపించడం జరుగుతుందన్నారు. అక్కడ మొలకశాతం,తేమశాతం మరియు భౌతిక స్వచ్ఛత పరీక్షలు జరుగుతాయన్నారు. నాణ్యత ప్రమాణాలకు లోబడి లేకపోతే విత్తన చట్టం ప్రకారం చర్యలు తీసుకోబడతాయన్నారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి నర్సీపురం శ్రీనివాసరావు, వ్యవసాయ విస్తరణాధికారి బూడిద రమేష్, గ్రామ వ్యవసాయ సహాయకులు దివాకర్, షన్ముఖ మరియు గ్రోమోర్ సెంటర్ నిర్వాహకులు అల్లువెంకటనాయుడు పాల్గొన్నారు.

## ఎండ తీవ్రతకు 30 గొర్రె పిల్లలు మృతి

పలాస/నందిగాం, జూన్ 9 ప్రభాతవార్త



మందస మండలం మకరజోల గ్రామంలో గొర్రెలను మేపుతున్న తరుణంలో గొర్రె పిల్లలను గూటిలో ఉంచిన తరుణంలో శుక్రవారం మధ్యాహ్నం 35 డిగ్రీల మండుటెండ తీవ్రతను తట్టుకోలేక సుమారుగా 30కి పైగా గొర్రె పిల్లలు చనిపోయాయి. నందిగాం మండలం పోతులూరు రథజన బొడ్డపాడు, మదనాపురం గ్రామాలకు చెందిన బుడ్డ రామయ్య, ఈది గవరయ్య, నమ్మి లచ్చయ్య గొర్రె కాపరులకు చెందినవి కాగా శుక్రవారం కాపలాదారులుగా ఉన్న వారంతా కన్నీరు మున్నీరు పెడుతున్నారు. ఎండనక వాననక బ్రతుకు తెరువు కోసం మూగజీవాలను నమ్ముకుని బ్రతికే గొర్రెల కాపరులు సుమారు 3 లక్షలు విలువ చేసే జీవాలను కోల్పోవడంతో వారి బాధ వర్ణనాతీతం.

శ్రీకాకుళం వార్త 25 Glorious years

## రాష్ట్ర భవిష్యత్తు చంద్రబాబుతోనే సాధ్యం

### టీడీపీ రాష్ట్రష ప్రధాన కార్యదర్శి శిరీష

పలాస, జూన్ 9 ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భవిష్యత్తు టీడీపీ అధినేత మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుతోనే సాధ్యం అవుతుందని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతు శిరీష అన్నారు. శుక్రవారం పలాస టీడీపీ కార్యాలయం వద్ద నియోజకవర్గంలో గల ముఖ్య నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ అధికారమే లక్ష్యంగా మొదటినుంచి టీడీపీకి అన్ని వర్గాల ప్రజలు, నాయకులంతా కలిసికట్టుగా పని చేయాలని సంపూర్ణ మద్దతు అందించాలని పిలుపునిచ్చారు. జగన్మోహన్‌రెడ్డి ఒక్కఛాన్స్ అనే మాయ మాటలకు ప్రలోభాలకు ప్రజలు గురయ్యారని నేడు ఆ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల పట్ల ప్రజా వ్యతిరేకత ఉందన్నారు. టీడీపీకి రానున్న ఎన్నికల్లో అత్యధిక మెజార్టీ అందించాలనే ఆలోచనతోనే మనమందరం కలిసికట్టుగా పని చేయాలని కోరారు. టీడీపీ విజయమే లక్ష్యంగా చంద్రబాబునాయుడు నాయకత్వాన్ని బలపరుస్తూ ప్రభుత్వ ఏర్పాటుకు అంతా కృషిచేయాలని ఆమె పిలుపునిచ్చారు. అనంతరం 10వ తేదీ నుంచి నియోజకవర్గంలో భవిష్యత్తుకు గ్యారెంటీ చంద్రబాబుతోనే పోస్టర్లను ఆవిష్కరించారు. మాజీ మంత్రి గౌతు శివాజీ మాట్లాడుతూ తన రాజకీయ జీవితంలో అందరితో కలిసికట్టుగా ప్రజల్లోకి వెళ్లి సంక్షేమ కార్యక్రమాలు మరియు అభివృద్ధి కార్యక్రమాలు చేశానన్నారు.చంద్రబాబును తిరిగి ముఖ్యమంత్రి చేసుకోవల్సిన అవసరం మన అందరిపై ఉందని పిలుపునిచ్చారు. టీడీపీ అధినేత చంద్రబాబు ప్రకటించిన మేనిఫెస్టోతో వైకాపా నేతల గుండెల్లో రైళ్లు పరిగెత్తుతున్నాయని అన్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుంచి రాష్ట్ర ప్రజలకు భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, అటువంటి భయాన్ని పోగొట్టాలంటే టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి రావల్సిన అవసరం ఎంతైనా ఉందని అందుకు ప్రతి కార్యకర్త టీడీపీ గెలుపుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి ఇంటికి కొళాయిల ద్వారా తాగునీరు అందించి నీటి సమస్యను పరిష్కరిస్తామన్నారు. చంద్రబాబు ప్రవేశపెట్టిన పథకాలను అమలు చేసేందుకు రాష్ట్రంలో సంపద సృష్టించి పథకాలను అమలు చేయడం జరుగుతుందన్నారు. టీడీపీ మేనిఫెస్టో విడుదల చేసిన పథకాలను గ్రామాల్లో ప్రతి ఒక్కరికి తెలిసే విధంగా కార్యకర్తలు ప్రచారం చేయాలన్నారు. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వజ్జ బాబూరావు, బీసీ సెల్ టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లొడగల కామేశ్వరరావు, గురిటి సూర్యనారాయణ, గాలి కృష్ణారావు, నాగరాజు, టంకాల రవిశంకర్‌గుప్తా, జోగ మల్లి, దొక్కరి శంకర్, పలాస, మందస, వజ్రపుకొత్తూరు మండలాల అధ్యక్ష, కార్యదర్శులు, నియోజకవర్గ స్థాయి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ కార్యాలయ ప్రారంభోత్సవం విజయవంతం చేయాలి



కోటబొమ్మాళి, జూన్ 9 ప్రభాతవార్త

మండలం పరిధిలోని కొత్తపేటలో నూతనంగా నిర్మించిన తెలుగుదేశంపార్టీ కార్యాలయం నేడు శనివారం ప్రారంభోత్సవం కానున్న నేపథ్యంలో శ్రేణులంతా విజయవంతం చేయాలని మండలంలోని దంత గ్రామానికి చెందిన సీనియర్ టీడీపీ కార్యకర్త చల్ల సింహాచలం కోరారు. టెక్కలి నియోజకవర్గం పరిధిలో కార్యకర్తలు, అభిమానులే కాక జిల్లా నలుమూలల నుంచి కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున పాల్గొంటారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమాన్ని కార్యకర్తలంతా విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## నేడు టీడీపీ నూతన కార్యాలయం ప్రారంభం

కోటబొమ్మాళి, జూన్ 9 ప్రభాతవార్త



నేడు శనివారం మండలం కొత్తపేట పరిధిలో నిర్మించిన తెలుగుదేశంపార్టీ నూతన కార్యాలయం ప్రారంభం కానుంది. టెక్కలి నియోజకవర్గం పరిధిలోని కోటబొమ్మాళి మండలం తెలుగుదేశం పార్టీకి కంచుకోట ప్రతిష్టాత్మకంగా భావించి కార్యాలయ నిర్మాణం జరిగింది. జిల్లా నలుమూలల నుంచి నాయకులతో పాటు వేలాదిమంది కార్యకర్తలు హాజరు కానున్నట్లు శ్రేణులు అంచనాలు వేస్తున్నారు. జిల్లాలోని ప్రధాన నాయకులు పార్టీ ప్రముఖులకు మండల టీం ఇటీవల స్వయంగా వెళ్లి ఆహ్వాన పత్రికలు అందజేశారు. అన్ని హంగులతో కూడిన పార్టీ కార్యాలయం అదే ప్రాంగణంలో అన్నా క్యాంటీన్ కూడా ప్రారంభించనున్నారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు సొంత మండలంలో కార్యాలయం నిర్మాణం వలన పార్టీకి మరింత బలం చేకూరే అవకాశం ఉంది. నియోజకవర్గంలోని ప్రతి కార్యకర్తకు అచ్చెన్నాయుడు అందుబాటులో ఉండే అవకాశం ఉంటుంది.

## ఘనంగా సాయిబాబా ఆలయ ప్రతిష్ఠ



కోటబొమ్మాళి, జూన్ 9 ప్రభాతవార్త

మండలం పట్టుపురం గ్రామంలో ఆ పంచాయతీ సర్పంచ్ ప్రతినిధి మెట్ట సింహాచలం ఆధ్వర్యంలో గురువారం శ్రీసద్గురు సాయిబాబా ఆలయ ప్రతిష్ట కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు పాల్గొని ప్రత్యేకపూజలు నిర్వహించారు.

## రత్తకన్నలో విత్తనాలు పంపిణీ

ఇచ్ఛాపురం, జూన్ 9 ప్రభాతవార్త



మున్సిపాలిటీ పరిధి రత్తకన్న గ్రామంలో విత్తనాలనుపంపిణీ చేశారు.రాయితీపై రైతులకు ఖరీఫ్ సీజన్‌లో పచ్చిరొట్ట వరివిత్తనాలను అందజేశారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షులు మరియు 20వవార్డు కౌన్సిలర్ తాడి ఆదిరెడ్డి, 18వ వార్డు కౌన్సిలర్ చిడిపోతు జగన్, అగ్రికల్చర్ అసిస్టెంట్ భవానీ పాల్గొన్నారు.

## వ్యవసాయశాఖ సలహాలు పాటించాలి



ఇచ్ఛాపురం, జూన్ 9 ప్రభాతవార్త

ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో రైతులు వ్యవసాయశాఖ సలహాలు, సూచనలు తప్పనిసరిగా పాటించాలని వ్యవసాయాధికారి పి.శ్రీదేవి చెప్పారు. మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో నెలవారీ వ్యవసాయ సలహా మండలి సమావేశం నిర్వహించారు. రైతుభరోసా కేంద్రాల ద్వారా పంపిణీ చేస్తున్న వరివిత్తనాలు, పచ్చిరొట్ట విత్తనాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వైఎస్సార్‌యంత్ర సేవా పథకం మరియు ఇతర పథకాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కారంగా మోహనరావు పాల్గొన్నారు.

# ముగిసిన టీమిండియా తొలి ఇన్నింగ్స్

## 296 పరుగులకు ఆలౌట్



**లండన్:** ఆస్ట్రేలియాతో జరుగుతున్న ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌లో టీమిండియా తొలి ఇన్నింగ్స్ పోరాటం ముగిసింది. ఐదు వికెట్ల నష్టానికి 151 పరుగుల ఓవర్‌నైట్ స్కోరుతో మూడోరోజు ఆటను కొనసాగించిన టీమిండియా తొలి ఇన్నింగ్స్‌లో 296 పరుగులకే కుప్పకూలింది. అజింక్యా రహానె 129 బంతుల్లో 11 ఫోర్లు సిక్స్‌తో 89 పరుగులుచేసాడు. శార్దూల్ ఠాకూర్ 109 బంతుల్లో ఆరుఫోర్లతో 51పరుగులుచేసిఅర్ధసెంచరీలతో జట్టును ఆదుకోగా రవీంద్రజడేజా 51 బంతుల్లో ఏడుఫోర్లు, సిక్స్‌తో 48 విలువైన పరుగులుచేసాడు. ఆస్ట్రేలియా బౌలర్లలో ప్యాట్‌కమిన్స్ మూడు వికెట్లు తీయగా మిచెల్‌స్టార్క్, స్కాట్ బోలాండ్, కామెరూన్‌గ్రీన్ రెండేసి వికెట్లుతీసాడు. నాథన్ లయన్ ఒక వికెట్‌తీసాడు. మూడో రోజు ఆట రెండో బంతికే ఓవర్‌నైట్ బ్యాటర్‌కెఎస్‌భరత్ ఐదు పరుగుకే ఔట్ అయ్యాడు. బోలాండ్ వేసిన బంతికి భరత్‌క్రీజులో నిలబడలేక క్లీన్‌బౌల్డ్ అయ్యాడు.

అనంతరం క్రీజులోకి వచ్చిన శార్దూల్‌ఠాకూర్‌తోకలిసి అజింక్యా రహానె ఇన్నింగ్స్ ముందుకు నడిపించాడు. ఈ క్రమంలో ఆతను 92 బంతుల్లో అర్థసెంచరీపూర్తిచేసు కున్నాడు. రో ఎండ్‌లో శార్దూల్‌ఠాకూర్ కూడా అద్భుతంగా బ్యాటింగ్ చేయడంతో టీమిండియా 260/6 స్కోర్‌తో లంచ్ బ్రేక్‌కువెళ్లింది. రెండో సెషన్‌ప్రారంభంలోనే రహానెను కామెరూన్‌గ్రీన్ స్టన్నింగ్ క్యాచ్‌సాయంతో కమిన్స్ పెవిలియన్‌కు చేర్చాడు. దాంతో ఏడో వికెట్‌కు నమోదయిన 109 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. తర్వాత క్రీజులోకి వచ్చిన ఉమేస్ యాదవ్‌ను ఐదు పరుగులతోనే కమిన్స్ బౌల్డ్‌చేయగా మహ్మద్ షమీ సాయంతో శార్దూల్‌ఠాకూర్ 108 బంతుల్లో అర్ధసెంచరీ పూర్తిచేసుకున్నాడు.



## టీమిండియా ఆపద్బాంధవుడు రహానె

**లండన్:** టీమిండియా స్టార్ అజింక్యా రహానె టెస్టు పునరాగమనం ఘనంగా చాటాడు. సుమారు 512 రోజుల తర్వాత నేరుగా డబ్ల్యుటిసి ఫైనల్‌ద్వారా టెస్టు ఆడుతున్న రహానె అద్భుత ఇన్నింగ్స్‌తో మెరిసాడు. ఆస్ట్రేలియాతో డబ్ల్యుటిసి ఫైనల్‌లో టీమిండియా కష్టకాలం ఎదుర్కొంటున్న సమయంలో రహానె ఆపద్బాంధవుడి పాత్రపోషిస్తూ సూపర్‌ఫిఫ్టీతో మెరిసాడు. ఆసీస్ పేసర్ల ధాటికి బ్యాటింగ్‌చేయడానికి ప్రతికూలంగా ఉన్న పరిస్థితుల్లో రహానె 92 బంతుల్లో అర్ధసెంచరీ మార్క్‌సాధించాడు. రహానె టెస్టు కెరీర్‌లో ఇది 26వ అర్ధశతకం. ఈక్రమంలోనే అజింక్యా రహానె టీమిండియా తరపున డబ్ల్యుటిసి ఫైనల్‌లో అర్ధసెంచరీ నమోదుచేసిన తొలి ఆటగాడిగానిలిచాడు. 2021లో టీమిండియా కివీస్‌తో తొలి డబ్ల్యుటిసి ఫైనల్ ఆడినప్పటికీ ఆ మ్యాచ్‌లో ఒక్కభారత్ బ్యాటర్‌కూడా అర్ధసెంచరీ అందుకోలేకపోయాడు. అప్పటి మ్యాచ్‌లోనూ రహానె 49 పరుగులతో టాప్‌స్కోరర్‌గా నిలవడం విశేషం. తాజాగా ఆసీస్‌తో జరుగుతున్న డబ్ల్యుటిసి ఫైనల్‌లోనూ టీమిండియా బ్యాటింగ్ లైనప్ కుదేలయినా రహానె ఒక్కడే ఒంటరిపోరాటంచేస్తూ టీమిండియాకు రక్షణగా నిలిచాడు. ఐపిఎల్‌లో సిఎస్కేతరపున మంచి ప్రదర్శనతో ఆకట్టుకున్న రహానె అదే ఫామ్‌ను ఇక్కడా కంటిన్యూచేస్తున్నాడు. టి20ల్లో తన వేగవంతమైన ఆటతో అలరించిన రహానె టెస్టులకు వచ్చేసరికి తనలోని టెస్టు స్పెషలిస్టును బైటికి తీసాడు. అలాగే టెస్ట్ మ్యాచ్‌ల్లో ఐదువేల పరుగులుతీసిన క్రికెటర్‌గా అజింక్యా రికార్డుసాధించాడు. తన కెరీర్‌లో 83వ టెస్టు ఆడుతున్న రహానె 49.70 సగటుతో 5020 పరుగులుచేసాడు. ఈ ఘనతసాధించిన 13వ భారత క్రికెటర్ అజింక్య రహానె.టెస్టుల్లో 12 సెంచరీలు చేయగా సెంచరీచేసిన ఏ టెస్టులోనూ భారత్ ఓడిపోలేదని తెలుస్తోంది.

## లబుషేన్ మత్తు వదిలించిన సిరాజ్



**లండన్:** టీమిండియా, ఆస్ట్రేలియా జట్లమధ్య జరుగుతున్న డబ్ల్యుటిసి ఫైనల్‌లో లబుషేన్‌కు నిద్రమత్తు వదిలించాడు మన పేసర్ మహ్మద్‌సిరాజ్. తొలి ఇన్నింగ్స్‌లో ఆసీస్‌కు 173 పరుగులు ఆధిక్యం లభించింది. రెండో ఇన్నింగ్స్‌లోనే ఫీల్డింగ్‌చేసి అలిసిపోయిన లబుషేన్ డ్రెస్సింగ్‌రూమ్‌లో కునుకు తీసాడు. కూర్చున్న కుర్చీలోనే రిలాక్స్ అయ్యాడు. కళ్లుమూసుకుపోతుండటంతో చిన్నకునుకు తీసాడు. కానీ సిరాజ్ లబుషేన్ మత్తును వదిలించాడు. మైదానంలో సిరాజ్ డేవిడ్ వార్నర్‌ను ఔట్‌చేసాడు. ఇన్నింగ్స్ మూడో ఓవర్ సిరాజ్ వేసాడు. ఆ ఓవర్‌మూడో బంతిని వార్నర్ ఫ్లిక్‌చేసే క్రమంలో బ్యాట్ ఎడ్జ్ తాకి కీపర్‌భరత్‌చేతుల్లోపడింది. నిద్రకళ్లతోనే చూసిన లబుషేన్ వార్నర్ ఔట్ అయ్యాడని తెలియ గానే ఉలిక్కిపడి లేచాడు. మంచిగా రెస్టుతీసుకుందామనుకుంటే సిరాజ్ మొత్తం మత్తు వదిలించాడు. వార్నర్ తర్వాత క్రీజులోకి వచ్చిన లబుషేన్ నిద్రమత్తును సిరాజ్ తన బౌలింగ్‌తో పూర్తిగా వదిలించాడు. అదే ఓవర్‌లో ఐదో బంతిని సిరాజ్ బౌన్సర్ వేసాడు. లబుషేన్ ఫ్రంట్‌ఫుట్ వచ్చి షాట్ ఆడే క్రమంలో విఫలం అయ్యాడు. అంతే బంతి వేగంగావచ్చి వేలుకు బలంగాతాకింది. ఆదెబ్బకు బ్యాట్ వదిలేసి లబుషేన్ నొప్పితో విలవిల్లాడాడు. కొన్ని సెకన్లముందు ఉన్న నిద్రమత్తును సిరాజ్‌పూర్తిగా వదిలించాడని నెటిజన్లు జోకులు పేల్చారు.

## ఫ్రెంచ్ ఓపెన్‌లో ఫైనల్‌కు ముకోవా



పారిస్: చెక్‌రిపబ్లిక్‌కు చెందిన అన్‌సీడెడ్ క్రీడాకారిణి కరోలినా ముకోవా ఫ్రెంచ్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టెన్నిస్ టోర్నీలో ఫైనల్‌లోకి ప్రవేశించింది. మహిళల సింగిల్స్ తొలతి సెమీఫైనల్‌లో ప్రపంచ 43వ ర్యాంకర్ ముకోవా 7-6(7-5),6-7(5/7),7-5 స్కోరుతో ప్రపంచ రెండో ర్యాంకర్ రెండో సీడ్ బెలారస్ క్రీడాకారిని సబలెంకాపై సంచలన విజయం సాధించింది. తన కెరీర్‌లో 17వ గ్రాండ్‌స్లామ్ టోర్నీ ఆడుతునన 26 ఏళ్ల ముకోవా తొలిసారి ఓ గ్రాండ్‌స్లామ్ టోర్నీలో ఫైనల్ బెర్త్‌ను ఖరారుచేసుకుంది. సబలెంకాతో మూడు గంటల 13 నిమిషాలపాటు సెమీఫైనల్ పోరులో నిర్ణాయక మూడోసెట్‌లో ముకోవా 2-5 స్కోరువద్ద తన సీరిస్‌లో 30-40 పాయింట్లవద్ద ఓటమి ముంగిట నిలతిచింది. ఈ కీలక తరుణంలో ముకోవా ఫోర్‌హ్యాండ్ విన్నర్‌తో 40-40తో సమం చేసింది. అనంతరం సబలెంకా రెండు అనవసర తప్పిదాలుచేయడంతోముకోవా తన సర్వీస్‌ను నిలబెట్టుకుంది. అనంతరం సబలెంకా తన సర్వీస్‌ను బ్రేక్‌చేసింది. ముకోవా తన సర్వీస్‌ను కాపాడుకు 5-5 స్కోరుతో సమంచేసింది. 11వ గేమ్‌లో సబలెంకా సర్వీస్‌ను మళ్లీబ్రేక్‌చేసిన ముకోవా 12వ గేమ్‌లో తన సర్వీస్‌ను నిలబెట్టుకుని సెట్‌తోపాటు చిరస్మరణీయ విజయం దక్కించుకుంది. రెండో సెమీఫైనల్‌లో డిఫెండింగ్ చాంపియన్ టాప్‌సీడ్ ఇగా స్వియాటెక్‌తో, 14వ సీడ్‌బీత్రిజ్ హదాద్‌మయా బ్రెజిల్‌క్రీడాకాటిణిపై గెలిచి మూడోసారి ఫైనల్‌లోకి ప్రవేశించింది. 2020, 2022లలో విజేతగా నిలిచిన స్వియాటెక్ శనివారం జరిగే ఫైనల్‌లోముకోవాతో తలపడుతుంది.



## ఇంటివాడైన యువపేసర్ ప్రసిద్‌కృష్ణ

**బెంగళూరు:** టీమిండియా యువపేసర్ ప్రసిద్‌కృష్ణ ఇంటివాడయ్యాడు. ఇరుకుటుంబాల సభ్యులు, పరిమితఅతిథుల మధ్య దక్షిణాది సాంప్రదాయం ప్రకారం వివాహంచేసుకున్నాడు. తన స్నేహితురాలు రచనాకృష్ణను ప్రసిద్ వివాహంచేసుకున్నాడు. ఇటీవలే హల్దీ వేడుకను ఈ జంట ఘనంగా జరుపుకుంది. ప్రసిద్ భార్య పేరు రచనాకృష్ణ. ఈమె సాఫ్ట్‌వేర్ ప్రొడక్ట్‌మేనేజర్‌గా అమెరికాలోపనిచేస్తున్నట్లు సమాచారం. ఈ వివాహ వేడుకకు పలువురు భారత క్రికెటర్లు హాజరయ్యారు. జస్ప్రీత్‌బుమ్రా, శ్రేయస్ అయ్యర్, మయాంక్ అగర్వాల్, కృష్ణప్పగౌతమ్‌సహా పలువురు ఆటగాళ్లు ప్రసిద్‌పెళ్లికి హాజరయ్యారు. కర్ణాటకకు చెందిన 27 ఏళ్ల ప్రసిద్‌కృష్ణ. 2021లో టీమిండియా తరపున వన్డేల్లో అరంగేట్రంచేసాడు. ఇప్పటివరకూ 14 మ్యాచ్‌లు ఆడి 5.32 సగటుతో 25 వికెట్లు తీసాడు. దేశవాళీ సీజన్లఓ అద్భుత ప్రదర్శన చూపించిన ఈపేసర్ ఐపిఎల్‌లోనూ రాణించాడు. 2018లో కోల్‌కత్తానైట్‌రైడర్స్ తరపున లీగ్‌లోకి అడుగుపెట్టాడు. ముంబయి ఇండియన్స్‌తోజరిగిన ఆ మ్యాచ్‌లో నాలుగుఓవర్లువేసి వికెట్‌లు ఏమీ తీయకుండా 39 పరుగులు ఇచ్చాడు. ఐపిఎల్‌లోప్రస్తుతం రాజస్థాన్ రాయల్స్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. ఐపిఎల్ 2023 సీజన్‌కు గాయం కారణంగా దూరం అయ్యాడు. ఐపిఎల్‌లోమొత్తంగా 51 మ్యాచ్‌లాడిన ప్రసిద్ 49 వికెట్లు తీసాడు.

## ఐసిసి టోర్నీల్లో భారత్‌కు లోపించిన ధైర్యం: హర్బజన్‌సింగ్

**లండన్:** టీమిండియాలో ఐసిసి టోర్నీలను సాధించే ధైర్యం లోపించిందని టర్బోనేటర్ హర్భజన్‌సింగ్ అన్నాడు. డబ్ల్యుటిసి ఫైనల్స్‌కు నలుగురుపేసర్లతో బరిలోకి దిగడం కొంచెం ఎక్కువచేసినట్లయిందన్నాడు. నైపుణ్యం లేకపోవడం అనేప్రశ్నేలేదు. ఎన్నికీలక మ్యాచ్‌లు ఆడితే అంతగా మెరుగవుతారు. ఈ పెద్దమ్యాచ్‌ల్లో మరింత స్వేచ్ఛగా ఆడాలని భావిస్తున్నా. భారత్‌జట్టు ఒత్తిడికి గురైందని, పలితం కోసం ఆలోచించకుండా మన ఆటగాళ్లు స్వేచ్ఛగా ఆడాలని సూచించాడు. ప్రస్తుతం హర్భజన్ డబ్ల్యుటిసి ఫైనల్స్‌లో వాఖ్యాతగా ఉన్నాడు. 2013 తర్వాత ఐసిసిట్రోఫీ నాకౌట్ మ్యాచ్‌ల్లో విజయం అందుకోలేకపోతున్న భారత్ ఈమ్యాచ్‌లో మొదటినుంచే రక్షణలో పడింది. అత్యంత నాణ్యమైన పేసర్లధాటికి భారత్ టాపార్డర్ కుప్పకూలడంతో మ్యాచ్‌పై ఆసీస్‌కు బలమైన పట్టు లభించింది. ఆస్ట్రేలియాకు 469 పరుగులభారీ స్కోరు ఇచ్చిన భారత్ అనంతరం తొలి ఇన్నింగ్స్‌లో రెండోరోజు ఆట చివరికి 151/5తోనే నిలిచింది. టాపార్డర్ వైఫల్యంతో ఒకదశలో పీకల్లోతు కష్టాల్లోపట్ట జట్టును జడేజా రహానె,శార్ధూల్ ఠాకూర్‌లు ఆదుకున్నారు.

# వాణిజ్యం

## టాప్ ఎగ్జిక్యూటివ్‌ల జీతాల పెంపు

**ముంబై, జూన్ 9:** దేశంలోని టాప్ ఐటి సేవల కంపెనీల్లో పనిచేస్తున్న అనేక మంది ఉద్యోగులు జీతాల పెంపు కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలో దిగ్గజ సంస్థ టిసిఎస్ కంపెనీలోని టాప్ ఎగ్జిక్యూటివ్‌ల కోసం జీతం స్కేల్ వివరాలను స్టాక్ మార్కెట్ ఫైలింగ్స్‌లో వెల్లడించింది. ఒకపక్క ఐటి కంపెనీలకు కీలకమైన అమెరికా, యూరప్ మార్కెట్లలోని ఆర్థిక పరిస్థితులు దిగజారుతున్న తరుణంలో ఈ సంవత్సరం జీతాల పెంపులు సాధారణం కంటే తక్కువగా ఉండొచ్చని పరిశ్రమ వర్గాల ద్వారా తెలుస్తోంది. అయితే మరోపక్క కంపెనీలో పెద్ద స్థానాల్లో పనిచేసే ఉద్యోగులకు మాత్రం టిసిఎస్ యాజమాన్యం వేతనాలను భారీగా పెంచిందని వెల్లడైంది. ఇన్ఫోసిస్ ఇటీవల విడుదల చేసిన వార్షిక నివేదికలో ఇన్ఫోసిస్ సిఇఒ సలీల్ పారిఖ్ 2022-23 ఆర్థిక సంవత్సరంలో తన వార్షిక వేతనాన్ని 21శాతం తగ్గించి రూ.56.4 కోట్లకు తగ్గించారు. 2022 ఆర్థిక సంవత్సరంలో సలీల్ పారిఖ్ 71 కోట్ల రూపాయల వేతనం పొందడం విశేషం. ఇటీవల టిసిఎస్ మాజీ సిఇఒ రాజేష్ గోపీనాథన్ మార్చి మధ్యలో తన రాజీనామాను ప్రకటించారు. ఆయన స్థానంలో కె కార్తివాసన్ జూన్ 1 నుంచి బాధ్యతలు చేపట్టారు. అయితే గత సిఇఒ రాజేష్ గోపీనాథన్ 2023 ఆర్థిక సంవత్సరంలో దాదాపు రూ.30 కోట్ల వేతనాన్ని అందుకున్నారు. ఇది అంతకు ముందు యేడాది జీతం రూ.25.76 కోట్లతో పోలిస్తే దాదాపు 13 శాతం అధికం. గోపీనాథన్ జీతం రూ.1.73 కోట్లు, అలవెన్సులు ఇతరాలు రూ.2.43 కోట్లు, కమీషన్ రూపంలో దాదాపు రూ.25 కోట్లను అందుకున్నారు. వీటన్నింటితో కలిపి వార్షిక వేతనం రూ.30 కోట్ల ప్యాకేజీని పొందారు. అలాగే టిసిఎస్‌కు ఎన్ గణపతి సుబ్రమణ్యం 2023లో రూ.24 కోట్లను జీతంగా పొందుతున్నారు. ఇది గతంలో ఆయన పొందిన వేతనం కంటే ఎక్కువ కాగా దీనిని దాదాపు 19.50 కోట్లను కమిషన్ రూపంలో అందుకుంటున్నారు. 2017లో రాజేష్ గోపీనాథన్ వేతనం కేవలం రూ.13.37కోట్లు మాత్రమే. చివరిగా ఆయన 120 శాతం అధిక వేతనాన్ని పొందారు.




## నిధుల కోసం ఎస్‌బిఐ మెగా వేట..

**న్యూఢిల్లీ, జూన్ 9:** గత యేడాదిగా రిజర్వ్ బ్యాంకు దేశంలో వడ్డీ రేట్లను పెంచడం బ్యాంకులకు కొంత మేర ఇబ్బందులను కలిగిస్తోంది. ఈ చర్య వారి వద్ద ఉండే లిక్విడిటీని దెబ్బతీసింది. ఈ క్రమంలో అనేక బ్యాంకులు తమ మూలధన అవసరాల కోసం నిధుల వేటలోపడ్డాయి. అప్రమత్తమైన దేశీయ ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ దిగ్గజం స్టేట్ బ్యాంకు తన అవసరాల కోసం నిధుల సమీకరణకు ప్లాన్ చేస్తోంది. ఈ క్రమంలో 2024 ఆర్థిక సంవత్సరంలో ప్రైవేట్ ప్లేస్‌మెంట్ పద్ధతిలో డెట్ ఇన్‌స్ట్రుమెంట్ల జారీ ద్వారా రూ.50వేల కోట్ల వరకు నిధుల సమీకరించాలని నిర్ణయించింది. తాజాగా బ్యాంకు బోర్డ్ కూడా ఇందుకు ఆమోదం తెలిపింది. అయితే ఇవి భారత ప్రభుత్వ ఆమోదానికి లోబడి ఉంటుందని స్టాక్ ఎక్ఛేంజీకి అందించిన వివరాల్లో వెల్లడించింది. శుక్రవారం ఎస్‌బిఐ స్టాక్ ఎన్ఎస్ఇలో 1.69 శాతం తగ్గి రూ.578.55 వద్ద ట్రేడవుతోంది. గత నెలలో దేశంలోని అతిపెద్ద ప్రభుత్వ రంగ రుణదాత అయిన ఎస్‌బిఐ తన విదేశీ వ్యాపార వృద్ధికి నిధులు సమకూర్చడానికి 10 బిలియన్ డాలర్ల గ్లోబల్ మీడియం నోట్ ప్రోగ్రామ్ కింద 750 మిలియన్ డాలర్లను సేకరించింది. గ్లోబల్ ఇన్వెస్టర్ల నుంచి గాంధీనగర్‌లోని ఐఎన్ఎక్స్ గ్లోబల్ సెక్యూరిటీస్ మార్కెట్ (జిఎస్ఎం), జిఐఎఫ్‌టి ఇంటర్నేషనల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ సెంటర్ (ఐఎఫ్ఎస్‌సి) వద్ద ఈ ఫండ్ సేకరించబడింది. ఆఫ్‌షోర్ వ్యాపార వృద్ధికి నిధులు సమకూర్చడానికి ఎస్‌బిఐ తన లండన్ బ్రాంచ్ ద్వారా బాండ్‌లను జారీ చేసింది. ఇది ఇండియాలోని అతిపెద్ద బ్యాంకుపై బలమైన పెట్టుబడిదారుల విశ్వాసాన్ని ప్రదర్శించింది. ఇది ఈ యేడాది చేపట్టే విదేశీ కరెన్సీ బాండ్ జారీకి బలమైన పైప్‌లైన్‌కు మార్గం సుగమం చేస్తుందని బ్యాంకు భావిస్తోంది.




## విడుదలకు రెడీ అవుతున్న మారుతి 'ఎంపివి'

**ముంబై, జూన్ 9:** రోజు రోజుకి దేశీయ మార్కెట్లో విడుదలవుతున్న కొత్త వాహనాల సంఖ్య క్రమంగా పెరుగుతోంది. ఇటీవల జిమ్నీ ఆఫ్-రోడర్ విడుదల చేసిన మారుతి సుజుకి వచ్చే నెలలో మరో ఎంపివి విడుదల చేయడానికి సన్నద్ధమవుతోంది. మారుతి సుజుకి 2023 జులై 5న విడుదల చేయనున్న సరికొత్త ఎంపివి పేరు 'ఎంగేజ్'. ఇది ఇప్పటికే ప్రజాదరణ పొందుతున్న టయోటా ఇన్నోవా హైక్రాస్ మాదిరిగానే తప్పకుండా మంచి అమ్మకాలు పొందే అవకాశం ఉందని భావిస్తున్నారు. ఇది జులై చివరి నాటికి నెక్సా డీలర్‌షిప్‌ల ద్వారా అమ్మకానికి రానున్నట్లు తెలిసింది. మారుతి సుజుకి విడుదల చేయనున్న ఎంగేజ్ భిన్నమైన డిజైన్ కలిగి చూడగానే ఆకర్షించే విధంగా ఉంటుంది. ఈ ఎంపివి ముందు భాగంలో హనీ కూంబ్ మెష్ గ్రిల్, గ్రిల్ మధ్యలో క్రోమ్ బార్‌లు, ఇరువైపులా హెడ్‌ల్యాంప్‌లు ఉండనున్నాయి. ఫ్రంట్ బంపర్ ట్వీక్‌చేసిన విధంగా కనిపిస్తుంది. స్కిడ్ ప్లేట్ మాదిరిగా కనిపించేలా చేయడానికి ఫాక్స్ బ్రష్డ్ అల్యూమినియం ఫినిషింగ్ పొందుతుంది. కంపెనీ దీనికి సంబంధించిన చాలా వివరాలు ఇంకా అధికారికంగా వెల్లడించలేదు. మారుతి సుజుకి కొత్త ఎంపివి టిఎన్‌జిఎ-సి ఆర్కిటెక్చర్ ఆధారంగా తయారవుతుంది. కావున ఇన్నోవా హైక్రాస్‌లో కనిపించే నాచురల్లీ ఆస్పిరేటెడ్ పెట్రోల్ అండ్ స్ట్రాంగ్-హైబ్రిడ్ పెట్రోల్ ఇంజిన్‌లు ఇందులో ఉండే అవకాశం ఉంటుంది. పెర్ఫామెన్స్ కూడా ఉత్తమంగా ఉంటుందని భావిస్తున్నాం.



## యూరోజోన్‌లో మాంద్యం..

**యూరోజోన్, జూన్ 9:** మొన్నటి వరకు అమెరికా ప్రపంచ ఆర్థిక వ్యవస్థలను వణికించగా, ఇప్పుడు ఐరోపా వల్ల ఆందోళనలు మొదలయ్యాయి. తాజాగా యూరోపియన్ జోన్‌లోని 20 దేశాలు మాంద్యంలోకి జారుకున్నాయి. ఐరోపా ఆర్థిక వ్యవస్థ జనవరి నుంచి మార్చి మధ్యకాలంలో దాదాపు 0.1శాతం క్షీణించటం ఇప్పుడు ప్రపంచ దేశాలను కుదిపేస్తోంది. ఇదే సమయంలో అక్కడ ద్రవ్యోల్బణం కారణంగా పెరుగుతున్న ధరలతో ప్రజలు తన డబ్బు ఖర్చు చేయడాన్ని తగ్గించారని తెలుస్తోంది. ఇది రానున్న కాలంలో మరింత తీవ్రతరం అయ్యే అవకాశం ఉందని ఆర్థిక నిపుణులు అంచనా వేస్తున్నారు. వరుసగా రెండో త్రైమాసికంలో ఆర్థిక తిరోగమనం ఇబ్బందులను సూచిస్తోందని వారు అంటున్నారు. ప్రధానంగా రష్యా-ఉక్రెయిన్ యుద్ధం, ప్రపంచ బ్యాంకింగ్ సంక్షోభం, భారీగా పెరిగిన ద్రవ్యోల్బణం, పెరిగిన ఇంధన వ్యయాలు వంటి అంశాలు యూరోపియన్ దేశాలకు అతిపెద్ద సవాళ్లను తెచ్చిపెట్టాయి. ఇవి వారి ఆర్థిక వ్యవస్థను భారీగా దెబ్బతీస్తున్నాయి. ఇక్కడ గమనించాల్సిన విషయం ఏమిటంటే, యూరోపియన్ దేశ్శాల మాంద్యం ప్రభావం భారత్‌పై కూడా ఉండడం. యూరోజోన్‌లో డిమాండ్ తగ్గితే దేశ ఎగుమతులు కూడా తగ్గుతాయి. దీని ప్రభావం ఉపాధి కల్పనపై కూడా కనిపిస్తుంది. యూరోపియన్ మాంద్యం వల్ల దేశంలోని కాన్పూర్ లెదర్ ఉత్పత్తులకు డిమాండ్ రెండు నెలలుగా దాదాపు 25శాతం పడిపోయింది. 2022-23 ఆర్థిక సంవత్సరంలో రూ.7వేల కోట్ల విలువైన లెదర్ ఎగుమతులు జరిగాయి. ఇదే క్రమంలో ఇంజినీరింగ్, ప్లాస్టిక్, టెక్స్‌టైల్, రక్షణ ఉత్పత్తుల ఎగుమతులు కూడా 20శాతం మేర క్షీణించాయి. అలాగే మీరట్ నుంచి ఎగుమతయ్యే చేనేత, హస్తకళ మరియు క్రీడా వస్తువుల ఎగుమతులు 25-30శాతం మేర ప్రభావితమ య్యాయి. అలాగే సహరాన్ పూర్ చెక్క బొమ్మల వ్యాపారం 25శాతం, మొరాబాద్ హస్తకళల వ్యాపారం 30 శాతం, అగ్రా రాతి హస్తకళల వ్యాపారం 30శాతం, జార్ఖండ్ నుంచి జరిగే వస్త్ర పరిశ్రమ ఉత్పత్తుల ఎగుమతి 5-8శాతం మేర ప్రభావితం అయ్యాయి. వీటన్నింటితో పాటు ప్రధానంగా భారత ఐటి పరిశ్రమ ఎక్కువ శాతం ఎగుమతులను యూరోపియన్ మార్కెట్లకు అందిస్తుంది. ఐటి ఎగుమతుల్లో 90శాతం అమెరికా, యూరప్ దేశాలకు ఉన్నందున ఇప్పుడు అక్కడి ఆర్థిక వ్యవస్థలు దిగజారడం ఇక్కడి వారిని ఆందోళనలకు గురిచేస్తోంది. ఇప్పటికే గడ్డుకాలం ఎదుర్కొంటున్న టెక్కీలు రానున్న కాలంలో మరిన్ని ఇబ్బందులను ఎదుర్కోవాల్సి ఉంటుందని అంచనాలు చెబుతున్నాయి.



## 2వేల నోట్ల మార్పిడికి గడువు పెంచలేం..

**ముంబై, జూన్ 9:** రూ.2వేల నోట్లపై ఆర్‌బిఐ మరోసారి కీలక ప్రకటన చేసింది. 50 శాతం రూ.2వేల నోట్లు వెనక్కి వచ్చాయని తెలిపింది. 85శాతం డిపాజిట్ల రూపంలో, 15 శాతం క్యాష్ బదలీ రూపంలో వెనక్కి వచ్చాయని పేర్కొంది. మార్పిడికి గడువు పెంచే అవకాశాలు లేవని మరోసారి స్పష్టం చేసింది. కేవలం ఎన్ఆర్ఐలకు మాత్రమే వెసులుబాటు కల్పించే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. కాగా రెండు వేల రూపాయల నోట్లను మార్కెట్ చలామణీ నుంచి ఉపసంహరించుకుంటున్నట్లు ఆర్‌బిఐ ప్రకటించాక, పింక్ నోట్ డిపాజిట్లు బ్యాంకులను ముంచెత్తాయి. మార్చుకోవడానికి ఈ యేడాది సెప్టెంబరు 30వ తేదీ వరకు ఆర్‌బిఐ గడువు ఇచ్చింది. అయితే ఇటీవల గడువు పెంచే అవకాశాలు ఉన్నాయని పలు మీడియా ఛానళ్లలో వార్తలు ప్రచురితం అవుతుండడంతో ఆర్‌బిఐ స్పందించి ఎట్టి పరిస్థితుల్లో గడువు పెంచే అవకాశం లేదని తేల్చి చెప్పింది.

## వారాంతంలో స్టాక్ సూచీలకు నష్టాలే

**ముంబై, జూన్ 9:** దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్ర వారం నష్టాల్లో ముగిసాయి. ఉద యం అంతర్జాతీయ మార్కె ట్లలోని సానుకూల సంకేతాల మధ్య మార్కెట్లు లాభా లతో ప్రారంభమయ్యాయి. కానీ కాసేపటికే ఊగిసలాట ధోరణిలోకి జారుకున్నాయి. మధ్యాహ్నం తర్వాత అమ్మకాలు ఎక్కువవడంతో పూర్తి గా నష్టాల్లోకి జారుకున్నాయి. చివరికి సెన్సెక్స్ 223.01 పాయింట్లు క్షీణించి 62,625.63 పాయింట్ల వద్ద నిలవగా, నిఫ్టీ కూడా 71.15 పాయింట్లు నష్టపోయి 18,563.40 పాయింట్ల వద్ద నిలిచింది. ఇండస్ ఇండ్ బ్యాంకు, యాక్సిస్ బ్యాంకు, ఎల్‌అండ్‌టి, పవర్ గ్రిడ్ కార్పొరేషన్, అల్ట్రాటెక్‌సిమెంట్స్, టాటామోటార్స్, ఎన్‌టిపిసి, బజాజ్ ఫైనాన్స్, ఐసిఐసిఐ బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు వంటి షేర్లు పుంజుకు న్నాయి. టాటాస్టీల్, ఎస్‌బిఐ, హిందుస్థాన్‌యూనిలీవర్, ఇన్ఫోసిస్,ఐటిసి, ఏసియన్‌పెయింట్స్, టిసిఎస్, కోటాక్‌మహీంద్రాబ్యాంకు, రిలయన్స్ ఇండస్ట్రీస్ వంటి షేర్లు క్షీణించాయి. తమిళనాడులో కొత్త తయారీ కేంద్రాన్ని ప్రారంభించినట్లు గ్రీన్‌ల్యామ్ ప్రక టించింది. పూర్తి సామర్థ్యాన్ని వినియోగించు కుంటే ఇక్కడ యేటా రూ.400కోట్ల ఆదా యం సమకూరుతుందని పేర్కొంది. కంపెనీ షేరు శుక్రవారం 20శాతం పెరిగి రూ. 482.45 వద్ద నిలి చింది.






Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942-271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: NoJ/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.